iraswati Series No. 10.

ANARGHARAGHAAMU.

A DRAMA IN SEVEN ACTS.

5 3

BY

MAHAKAVI MURARI

Translated into Telugu.

BY

AKUNDI VYASAMURTY SASTRY

Sancrit teacher, Government Training College,

Rajahmundry.

FIRST EDITION, 500 COPIES

COCANADA:

RINTED AND PUBLISHED BY THE PROPRIETOR P. BRAHMANANDA ROW, AT THE SUJAÑARANJANI PRESS,

1900.

ice 12 annas.]

శ్రీ రస్తు.

సకలపండిత సంఘసతత సంస్తూయమాన

శ్రీమురారి మహాకవి ప్రణీతా నర్ఘరాఘవ నాటకాంధ్రము

రాజమహేంద్రవరపు ట్రైనింగుకాలేజీ సంస్కృతోపాధ్యాయుండైన

యాకుండి వ్యాసమూర్తి శాస్త్రిచే

విరచితము.

కాకినాడ:

శ్రీ సుజనరంజనీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ప్రకటింపంబడియె.

౧ సూత్రధారుఁడు—ప్రధాననటుఁడు. కొందఱు, పూర్వరంగము చేయువాఁడొకఁడు తత్సమానవేషభాషలు గలిగి స్థాపకుఁడను నామాంతరము గలవాఁడు వే ఱొకఁడనందురు

౨. మారిషుఁడు—సూత్రధారునికంటె విద్యయందుఁ గొంచెము తక్కువవాఁడు

౩. విశ్వామిత్రుఁడు—రామునకస్త్రగురు వగు నొకమహాముని.

౪ దశరథుఁడు—కథానాయకుఁడు రామునితండ్రి.

౫ వామదేవుఁడు—వసిష్ఠశిష్యుఁడు.

౬. యజమానధర్మపుత్రుఁడు ౧ పెద్ద ౨ పిన్న—విశ్వామిత్రశిష్యులు.

౭-౮. రామలక్ష్మణులు—కౌసలేయసౌమిత్రులు దశరథుని ప్రథమతృతీయపుత్రులు

౯. తాటక—రాక్షసస్త్రీ. సుకేతుసుత. సుందపత్ని.

౧౦-౧౧. సుబాహుమారీచులు—తాటకాసుతులు.

౧౨. కంచుకి—అంతఃపురరక్షకుఁడు.

౧౩. కలహంసిక—సీతపరిచారిక.

౧౪. జనకుఁడు—మిథిలాధిపతి. కథానాయిక సీతతండ్రి.

౧౫. శతానందుఁడు—జనకపురోహితుఁడు గౌతమాహల్యాపుత్రుఁడు.

౧౬. శౌష్కలుఁడు—రావణపురోహితుఁడు.

౧౭. మాల్యవంతుఁడు—రావణుని కనిష్ఠమాతామహుఁడు. మంత్రియు.

౧౮. శూర్పణఖ—రావణుని చెలియలు.

౧౯. జామదగ్న్యుఁడు—పరశురాముఁడు. రేణుకాపుత్రుఁడు. భార్గవుఁడు.

౨౦. జాంబవంతుఁడు—బ్రహ్మపుత్రుఁడు. భల్లూకరాజు. సుగ్రీవమంత్రి.

౨౧. శ్రమణ—కిరాతస్త్రీ. సన్యాసిని.

౨౨. జటాయువు—గృధ్రరాజు. సంపాతితమ్ముఁడు. దశరథమిత్రము.

౨౩. గుహుఁడు—నిషాదరాజు. లక్ష్మణమిత్రము.

౨౪. వాలి—వానరరాజు. ఇంద్రపుత్రుఁడు. రావణమిత్రము. సుగ్రీవునియన్న. తారాపతి. అంగదజనకుఁడు. దుందుభిధ్వంసి

౨౫-౨౬. శుకసారణులు—లంకారాజువేగులవాండ్రు, చారులు.

౨౭-౨౮. హేమాంగద, రత్నచూడులు—విద్యాధరులు. రామరావణసమరసూచకులు.

౨౯. సీత—రామురాణి. జానకి.

3౦. సుగ్రీవుఁడు—వాలితమ్ముఁడు. సూర్యపుత్రుఁడు. రామమిత్రము.

3౧. విభీషణుఁడు. రావణుని చిన్నతమ్ముఁడు.

3౨. వసిష్ఠుఁడు—రామునకుఁ గురువు. అరుంధతీపతి.

33-3౪. భరతశత్రుఘ్నులు—కైకేయీసుమిత్రాపుత్రులు. దశరథుని తృతీయచతుర్థసూనులు.

ధ్రువ—ఇదిగీతి. విశ్వామిత్రప్రవేశము ప్రయోజనముగలదిగా నం బ్రావేశికి.

ప్రస్తావన—కావ్యార్థసూచకము నటులసంభాషణము.

నాంది—ఆశీర్వచనరూపమైన వాక్కు—ప్రస్తావనకుఁ బ్రధానాంగము.

అనర్ఘరాఘవము.

ఇందు మొదటిశ్లోకమందు విష్ణునికన్ను లనుట విష్ణ్వంశములైన రామలక్ష్మణులును అవి సూర్యచంద్రతేజస్సులు గలవి యనుటం జంద్రవంశజురాలై సూర్యవంశముం జొచ్చిన సీతయు, సగము వికాసము అర్ధనిమీలనము ననుటవలన నసంపూర్ణదృష్టి గల రావణుఁడు సగముకాలము నిద్ర సగముకాలము మేలుకువ యుఁ గల కుంభకర్ణుఁడును సూచింపఁబడిరి.

రెండవశ్లోకమునఁ బ్రళయమైన తరువాతఁ బునస్సృష్టికై బ్రహ్మ విష్ణుపురమునఁ బ్రవేశించె ననుటచే రావణసంహారానంతరము రాముఁ డయోధ్యం బ్రవేశించుట ధ్వనితమయ్యె.

కలహకందళుఁడను నటుఁడు వీరభద్రవిజయమను డిమము రౌద్రరసప్రధానమైన రూపకము నభినయించి సభకు మనఃక్లేశము గలిగించె. సభికులప్రీతి, మత్ప్రియ. దాని నపహరించిన వాని గెలిచి మరలఁ దెత్తును విదేశస్థునకైన సుజనోపకారికి నవివేకులును సహాయు లగుదురు. అన్యాయపరుని సోదరుఁడును విడుచును. అనుటచే రావణుఁడు లోకములకు క్షోభ మొనరించి సాధుల బాధలపాలు సేయ రాముఁ డవతరించి యపహృతభార్యుఁడై వానరభల్లూకసహాయమునఁ గెలుచుటయుఁ బాపప్రవృత్తుఁడైన పఙ్క్తికంఠుని విభీషణుఁడును విడుచుటయును వ్యంగ్యములయ్యె.

కథాసంగ్రహము.

వసిష్ఠప్రేషితుఁడైన వామదేవుఁడు దశరథునితో సద్ధమనోరథపూరణ మావశ్యకమని యుపదేశించుచు గురుప్రభావముననే సగరభగీరథాదులు మీపూర్వులకు మీకును సర్వదా యభ్యుదయము గలిగె. ఆమహానుభావుని యాజ్ఞోల్లంఘనము చేతనే త్రిశంకునరపతికి, విశ్వామిత్రుఁ డవలంబించినను భువిదివియు ననుభవనీయములు కావయ్యె నని పొగడుచుండఁ గౌశికుండేతెంచె. దౌవారికునివలన నెఱింగి దశరథుండు సంభ్రమపడ వామదేవుఁడు నేఁజని పూజించి తోడ్కొనివచ్చెద నని వెడలెను. విశ్వామిత్రుఁడు వసిష్ఠుని కుశలమడుగ మిత్రులు మీరు వీరియింటికి విచ్చేయుటచే నిపుడు కడుఁగుశలమనియు, దశరథుం గనవలె నని బహుకాలమునుండి మనోరథము వృద్ధిపొందుచున్నది యనం, త్రిభువనమహనీయులు మీ రిట్లనుగ్రహించు నీరాజు ధన్యుఁ డనియు సంభాషించుచుఁ గొనివచ్చెను. దశరథుండు ప్రత్యుత్థానాభివందనము లొనరింప నందఱు గూర్చుం

డిరి. దశరథుఁడు. ఆగమనప్రయోజన మదుగనేల రఘుకులతపఃఫలమే యనం, గౌశికుం డింద్రాదిలోకపాలురకు నారాయణునకును సుకముగ నీవేలుచుండ మాకు భయహేతువులు గలుగునే. కాని యీయుధమాత్రసహాయుఁ డగు రామభద్రుఁడు మాయాశ్రమము రక్షింపనొనర్చి కీర్తి వృద్ధి నొందించికొను మనెను. దశరథుండు, బాలుం డన హేళిదృష్టాంతమున నిరాకరించె. అనభ్యస్తాస్త్రుఁ డన మే ముపదేశింతు మనియె. వామదేవు నడిగిన వసిష్ఠాదేశ మిదియె యనె. దశరథుఁ డింద్రసహాయుం డని, విశ్వామిత్రుఁడు పునస్సృష్టయని, వసిష్ఠుఁడు తపోధికుఁడని ఋశ్యశృంగుఁడు మహానుభావుఁడనియు నొండొరులఁ బొగడికొనిరి. రామలక్ష్మణులు సిద్ధాశ్రమమున కేగిరి.

విశ్వామిత్రుని పెద్దశిష్యుఁడు వచ్చి వేళ నిరూపించి చిరుగులు దెచ్చుటకు వెడలుచుండఁగా, రామతేజమున శాపాంధకారవిముక్తురాలై రాతిబొమ్మ నాఁతియై యెదుటరా, వెఱచి పరువెత్తికొని వచ్చిన పిన్నవిద్యార్థి యడుగ నహల్యాసుకృతము రామభద్రప్రవాసమునకు మొదటికారణముగఁ జెప్పె. వాలి పఙ్క్తిముఖునితోఁ జెలిమి సేయుచుండ జాంబవంతుఁడు నిపుణముగ వలదని విన్నవింప నంగీకరింపమిఁ దద్రహస్యంబు తెలిసి హనుమంతుఁడు సుగ్రీవుం దోడ్కొని ఋశ్యమూకముం బ్రవేశింప రావణుఁడు వాలిరక్షణమునకు ఖరాదిరక్షితము సైన్యమంపె. అదండునుండి తాటకవచ్చి సిద్ధాశ్రమముదండ నున్నది. దానివలన యజ్ఞవిఘ్న మూహించి కౌశికుఁడు రామలక్ష్మణులఁ దెచ్చుట రెండవకారణముగ నుడివెను. రామలక్ష్మణులు సిద్ధాశ్రమమున సాయంకాలమునసుక విహరించుచుండిరి. అపుడు రాముఁడు యజ్ఞవిఘ్నము సేయ సన్నద్ధులైన తాటకాదుల గీటడంపఁ గౌశికుం డానందమొంది మిత్రుఁడు జనకుని యజ్ఞమునకుఁ దోడ్కొనిపోయెను.

కంచుకి కలహంసికతో విశ్వామిత్రుఁడు దోడ్కొనివచ్చిన బాలు రిద్దఱు దశరథపుత్త్రులు రామలక్ష్మణులు వీరితమ్ములు భరతశత్రుఘ్నులనఁ గలహంసిక మనయింట సీతోర్మిళలు మాండవీశ్రుతకీర్తులు వలె నని వారిఘటనమునకుఁ జింతింపఁ గంచుకి, శతానందుఁడు సౌభాగ్యదేవత నారాధింపు మనుటచేతను, విశ్వామిత్రుఁడు దండ్రికిఁ బ్రాణతుల్యుఁడైన రాముని దనయజ్ఞము సమాప్తమయిన నొప్పగింపక యిచటికి వెంటఁబెట్టుకొని విజయము చేయుటచేతను రాముఁడు శివధనురారోపణసమర్థుఁ డౌట నిర్ణయించె.

కలహంసిక కౌష్కలుఁడు వరింపవచ్చె ననువార్త వినుట వైదేహి, వ్యాకులత
నొంది వినోదమునకై బొమ్మలాటాడు నప్పుడు తనకంటెఁ జిన్నపిల్లలు, బొమ్మల పాలు
మగలఁ గూర్చు మనఁ జెప్పులు గురుపాడువ నూరకుండి యాకూనలు మాటిమాటి ని
ర్బంధింప సిగ్గుపడుటకును సిగ్గుపడుచున్నది. అని యౌవనావిర్భావము వ్యక్తపఱిచె.
కౌశిక జనకశతానందశౌష్కలరామలక్ష్మణుల సంభాషణము- శైవచాపాకర్షణము-
సీతాదులకళ్యాణములు తరువాత, రావణమంత్రి మాల్యవంతునకుఁ దెలుప కౌష్క-
లుండరిగెను.

మాల్యవంతుఁడు శౌష్కలునివలన రామప్రతాపము విని యుమ్మలికం బ్రజాగరమొ
నర్చి రావణుం జింతానిమగ్నుంగాంచి తరువాత వచ్చిన శూర్పణఖవలన సీతాకల్యాణ
మాకర్ణించి విశ్వామిత్రునిందించి సర్వబంధు మధ్యమున రామసంనిధినున్న సీతను బలిమి
నపహరింప రావణుఁడు సనఁగడఁగుట యుక్తము గాదనియు, జాంబవంతుఁడు శ్రీ
మణయొద్దకేగి "వాలిచే నపకారమొందిన ప్రజలు సుగ్రీవుదొర నొనరింప రామభద్రుని
సాయము గోరుచున్నారు. అయోధ్యనుండి కైకేయి వార్త యందింపఁ బంపిన మన్థర
యను వృద్ధదాసి యతితీక్ష్ణాతప మూర్ఛితయై మిథిలాప్రాంత నిర్జనారణ్యమున నున్నది
యని యేక గురుఁడైన యాజ్ఞవల్క్యుని భజించివచ్చిన సూర్యాంతేవాసి హనుమం
తుఁడు తెలిపె. నీవు మన్థరాశరీరమునం బ్రవేశించి యీవార్త దశరథునకుఁ . దెలిపిన
రాముఁడు. జనకాజ్ఞా విధేయత గహనమునకువచ్చి వానింజంపుట మనకు మేలుచేసి
ప్రత్యుపకారవాంఛ సుగ్రీవు నవలంబించును" అని వేఁడెను ఈ జాంబవంతుని పన్ను
గడ నడపింబడిన రాముని కామిని నపహరింప ననువగుననియుఁ జెప్పెను గుణ శరాస
న భంగమొనర్చిన రామునిపైఁ గోపమున జామదగ్న్యుఁడు వచ్చెనని మిథిలనుండి వచ్చు
నపుడు వింటినని శూర్పణఖ తెలుప, నీభార్గవుఁడు సకలరాజక సంహార ఘోర కుఠా
రుఁడైనం ద్రిపురారి చాపభంజను రఘునందనుం గెలువఁ జాలఁడయని మాల్యవంతుఁడన
వెడలిరి.

భార్గవరాఘవ జనక దశరథ శతానంద సౌమిత్రి సంభాషణ ప్రముఖము పరశురా
మ విజయముకలిగిన యానందావసరమునందె రాముఁబట్టాభిరాముంజేయ దశరథుండు
త్వరపడుచుండ మన్థర దాసి కైక పత్రికనందింప నందు మున్నిచ్చిన రెండువరమ్ములకు
భరతాభిషేకము రామదండకావాసమును ఫలము లానర్పుమనుట విని రాముఁడు సీ
తా లక్ష్మణులతో దండకకేగెను.

జాంబవంతుఁడడుగ శ్రీమణ వాక్రుచ్చె. సేతుమిథిలాపురము నిర్మించి హనుముఁడు

రక్షించిన నాదేహముంజొచ్చి గంగాతీరముననున్న శృంగిబేరమను బోయపల్లెఁ జేరునప్ప
టికచ్చటికివచ్చిన రామలక్ష్మణులంగని గుహుండడుగఁ బుత్రకామేష్టి చేయించు ఋశ్య
శృంగు ననుగ్రహమున దశరథునకుఁ బొడమిన పరమాత్మాంశముల నాల్గింటం బ్రథమ
తృతీయులు వీరని విన్నవించి యతండలర నందె నిలిచితి. అప్పుడు రాముఁడు సీతాలక్ష్మ
ణులతో గుహుండు కొనివచ్చిన నావయెక్కి గంగందరించె; చిత్రకూటగిరికేగి జడలం
దాల్చిన యన్నదమ్ములు సీతయు నందుండిరి. పిదప బహుదినములకు రెండవ దాశరథి
భరతుఁడు సపరివారుఁడైవచ్చి తండ్రి సురపురికేగుటం దెలిపి రాముననయోధ్యారాజ్యానర్ప
నాదారిసె యూయత్రిఁజేసి రాముఁడను నయముతోఁ బ్రత్యాఖ్యానమొనరింప జడబారి
న్నై, శరభంగముని యిప్పించిన రామపాదుకల రాజపీఠముననునిచి నందిగ్రామమున
నుండి ప్రజలంబాలించె. తరువాతనట మృతాశౌచములోనున్నరాజు వైదుపుపట్టఁగూడ
దని రంధ్రాన్వేషులు జనస్థానస్థులు ఖరాదులు విరాధుననిపిరి. తొందరపనులందు రా
జులకుఁ దత్క్షణశుద్ధిగాన రాముఁడు వానింగోలపాలుసేసి తండ్రి యుత్తరక్రియలాచ
రించి కుంభసంభవుని తపోవనమునకుంబోవుచు దారిని ధారాధరుండను కాకి జానకి
పాలిండ్లుచీరిన వాని నిషీకాస్త్రమునంగాణుంజేసి సుతీక్ష్ణాదులఁగొలిచి యగస్త్యాజ్ఞంబంచ
వటి నివసింపఁగామించి యేతెంచిన చుప్పనాతి చెవి ముక్కు పెదవుల సౌమిత్రికత్తిరిం
చె. పిదప సోదరి యవమతికిఁగినిసి రాముపై నడరిన ఖరాదులు విరాధు దారిపట్టిరి.

జాంబ—రామ రావణులకు వైరము పెరిఁగినది. ఇపుడు సమానవిపత్తియుక్తులగు రామ
సుగ్రీవులకు మైత్రిసుకరము.

శ్రవణ—నాశమ్యునికొడుకు గుహుండు లక్ష్మణునికిఁ జెలి. ఈసోపానమున రామసౌధ
మధిరోహించుట శక్యము.

జాంబ—గుహుని లక్ష్మణునొద్ద కనుపుము. అని, జటాయువువలన, మలయపర్వతగు
హానున్న యన్న సంపాతికిన్ మొక్కి మరలి జనస్థానమునకు వచ్చునపుడు మారీచసహి
తుఁడు లంకాపతి యగపడుట యాలించెను.

జటాయువు, పంచవటికివచ్చి రావణుఁడు మాయలేడిచే రాము వెడలించి, పిన్న
తమ్ముఁడు వేగ నతనిజేరనరుగ, భయాతిశయమున సన్యాసివేసమునఁ బర్ణశాలంజొచ్చి ని
జరూపము గనఁబఱచి యార్యపుత్రా ? యార్యపుత్రా ? యని యడలు జానకి నరదమె
క్కించుకొని తొలంగ నవలించి డీకొనెను.

తరువాత లక్ష్మణుఁడు సీతావిరహవిహ్వలుఁడగు రాముఁడు నెదుట జటాయున
ఖరవజ్రభగ్నను రావణురథముం గాంచెని. లక్ష్మణుఁడు పలవించు రాము మఱపింప

వింధ్యవనములు మాల్యవంతమును సానుమంతము గనఁజేయుచు, వార్షికమయూరరుతాదుల విరహానలము రగుల్కొని రాముని స్తంభాదులనొందించుచుండ గుహునితో జగడమాడు కబంధుని గీటడంచి వాలి నిహతుండైన దుందుభిదానవు శరీరాస్థిరాశి నీక్షించెను.

రావణుండు విమానారూఢుండై సీతనపహరించుకొని చనునపుడాంజనేయుండె గిరియందికొనిన యుత్తరీయము కానుకగ గుహునిచే సుగ్రీవుండంప, సుగ్రీవహనుమంతు లంగనుంగొన ఋష్యమూకమునకు గుహునితో రాముండువచ్చుచు దారిని దుందుభి కంకాళమస్త్రత్కృత్తి కామినీక్రీడాశైలము మీటినవాండెవండని వచ్చిన వాలిని సంహరించి సుగ్రీవు మైత్రి యొనరించె.

మాల్యవంతుండు లంకగాలుటగాంచి రావణుదుర్నయమునకు వగచి, రాముచే ఖరాదులును మారుతిచే నక్షుండును జచ్చుటయు రావణుండు పిన్నతమ్ము విభీషణునివెడలంగొట్టుటయు సూచించి, సముద్రము నచ్చెవిడిసిన వానరసైన్యముతోడి రాముచరితము దెలియంబనిచిన సారణుండువచ్చి రాముండు విభీషణునకు లంకారాజ్యమిచ్చుట నచ్చట మహారాజని వాడంబడుచుండుటయు సేతువుగట్టు వానరులలోఁ దానునొకండై యున్న తన్నుంగట్టి రామునకుం గానిపింప రాముండుగారవించి యనుపవచ్చితినని, యంగదుభేదోపాయమున మనసైన్యములోఁ జేర్చుకొనుట మేలన, సాగదని నిరసించి, కూంతురు కైకసికి రావైన దుర్దశంగుఱించి వందురుచుండ, సంభ్రమంబున శుకుండువచ్చి రాముండు ప్రహస్తాదులంజంపి లంకముట్టడించెను. అంగదుండు నరాంతకుం ద్రుంచె కుంభకర్ణుండు మేల్కొని యింద్రజిత్తుం బురస్కరించికొని మార్కొన రాముండు కుంభకర్ణుని లక్ష్మణుండింద్రజిని దెగటార్చిరి.

రత్నచూడహేమాంగదులను విద్యాధరులిరువురు రామరావణుల వీరాలాపములు వినుచు శస్త్రాస్త్రప్రయోగోపసంహారములు కనుచుం దనరుచువనరుచుండ రాముండు బ్రహ్మాస్త్రమునం బదితలలు నఱికి యెగురవేయ రావణునట్టివీరశయ్యం బన్నుండె.

శ్రీరామ సీతాలక్ష్మణ సుగ్రీవ విభీషణులు పుష్పకమెక్కి లంకను, రణరంగమును, నాగపాశబంధనమును, లక్ష్మణేంద్రజిత్సమరాంగణమును, మారుతి ద్రోణాచలానయన లక్ష్మణోజ్జీవనములును దశరథాజ్ఞనాంజనేయు రాజ్యాభిషేకసంభారసంపాదనమున కయోధ్యకనుపుట, సముద్రమును, సేతువును, మైనాకుని, విమానము మేఘమండలమున కెగయునపుడు వసుధగనవచ్చువిధము, హిమనగమును దుర్గను కామదహనమును, దపమునం బరమేశ్వరుండు గిరిజకు మేనసామిచ్చుట, నోషధిప్రస్థమును నర్ధనారీశ్వరవైచిత్ర్యము మందరగిరిని లక్ష్మీలక్షణముఁ గైలాసమ్ముం బరమేశ్వరునిఁ దచ్చిలోలం

కారుఁజంద్రిని మేరువును సూర్యరథమార్గమును నైరావతమును ఇంద్రలోకమును జంబుద్రిని శ్రీరామకీర్తిని సీతాముఖమును వర్ణించుచువచ్చి, పావని యయోధ్యనుండి పునరాగతుండై వసిష్ఠుఁడు దెలిపిన రాజ్యాభిషేకముహూర్తము డగ్గరుచున్నదని త్వరపెట్టఁగాఁ బుష్కరము, నగస్త్యద్వితీయనివాసము కోహణాచలమును, దామ్రపర్ణిని, మలయాచలముఁ బంచవటిని మారీచునిఁ బ్రస్రవణశైలమును గోదావరిని మాల్యవంతమును మహారాష్ట్రరాజధానియైన కుండినమును నంధ్రదేశలక్ష్మి సప్తగోదావరహారనాయకరుచిర భీమేశ్వరు ద్రవిడమండల శిరోలంకారముఁ గాంచీపురము నవంతిదేశచూడామణి నుజ్జయిని మహాకాళనాథునిఁ జేదిదేశకలచురిక్షత్త్రియ ప్రధాననగరి మాహిష్మతినియమునను గంగను వారాణసిని మిథిలను గౌడరాజధానిఁ జంపను బ్రయాగమును శ్యామనామవటమును సరయువు నయోధ్యను బ్రశంసించుచు నేగుదెంచి యభిషేకసంభారములమర్చికొనియున్న వసిష్ఠుని భరతశత్త్రుఘ్నులం గాంచి పుష్పకము దిగిరి.

వసిష్ఠుఁడిదిగో రావణవిజయి రామభద్రుఁడు కనఁబడె నానందముసంవ్వరతో రాముఁడు గురుని పాదములుపట్టికొని మ్రొక్కెను, నాముని యన్యమేమికోరవలసినదియున్నది. సూర్యచంద్రులఁబోలు కుమారుల నిద్దఱఁ గనుమని దీవించి.

సీతజోతమొనర్చిన మీకిద్దఱకును సమానాశీర్వచనమె చేసితిమని, లక్ష్మణుఁడు నమస్కరించిన నింద్రజిన్మథనా? యింద్రునకు నభయదాతవగు నీకు మేమాశీర్వాదమేమిచ్చెదము. అయిన మీఱంద ఱిద్దఱిద్దఱు కొడుకులఁగని యీరాజవంశ మష్టశాఖమొనర్పుఁడు. అనియె.

భరతుఁడు ప్రణమిల్లిన రాముఁడు కౌఁగిలింతవలచె. సీత భరతనమస్కృతయై నయనానందమొందె.

లక్ష్మణుఁడభివాదనము సేయ భరతుఁడాలింగనము గావించి చలువనెలమిఁ గాంచె.

శత్త్రుఘ్నుఁడు జోహారుపొనర్చిన గాఢాశ్లేషమొనరించి రాముఁడు సీతతో నిదిలక్ష్మణుమొగమో, ఇవి లక్ష్మణు బాహులె యనెను.

శత్త్రుఘ్న ప్రణతయై సీత లక్ష్మణునంత పీరుఁడవగుము. అత్త లెందున్నారు? అనెను.

శత్త్రుఘ్నుఁడు, కైకమ్మయింట మీరాక వేచియున్నారని లక్ష్మణునికి వినతిమొనర్చిన నతఁడు చిరాయువు నీవుమొఱయుచుండ మేమన్న భరతు నేకాకిని విడిచినవారము గామైతిమనె.

రాముఁడు మునితో మహాత్మా? వీరు లంకా కిష్కింధా రాజులు నతులొనర్చుచున్నారన సుగ్రీవ విభీషణులారా? వంశ యశస్కరులరు గండు, అనిదీవించె.

రాముఁడు భరతునితో నాయనా! పులస్త్యసవిత్ర్యపుత్రులఁ బ్రాణమిల్లుమన భరత శ-
త్రుఘ్నులు విభీషణ సుగ్రీవులును దగుకార్యములు చేసిరి.

వసిష్ఠుఁడు, ఇది శుభలగ్నము, రఘుసింహ సింహాపీఠము నలంకరింపుమని, రాముండ
ట్లు సేయ, నైంద్ర మహాభిషేకము సమంత్రకముగ నొనర్చె.

పండితులందఱు పఠన పాఠనములు చేయు నీయనుపమానమైన మురారి మహాకవి కృ-
తా నర్ఘరాఘవము శ్రీభట్టోజీదీక్షిత కృతవైయాకరణ సిద్ధాంత కౌముదియందు, ర-
ఘు వంశకుమార సంభవ కిరాతార్జునీయ భట్టికావ్యాదుల వలెనుదాహరింపఁ బడినది
గాన, నంతకంటెఁ బ్రాచీనము. ఈయుత్తమ నాటకము శ్రీమద్ద్వివేది సోమనాథ శాస్త్రు-
లుపదేశింపఁ జదువుటయేగాక రామానందాశ్రమ హరిహరపండితాది కృతములైన యి-
ష్టార్థ కల్పవల్లరీ పంచికాది వ్యాఖ్యలు చూచి నిశ్చితార్థుఁడనై యాంధ్రీకరించితి నీయాం-
ధ్రమును బోలవరము జమీనుదారు శ్రీకొచ్చెర్లకోట రామచంద్ర వేంకట కృష్ణరావు బహ-
దరు బి. ఏ. గారు తమ సరస్వతియను పత్రికామతల్లికం బ్రకటించి గ్రంథకర్త కొసంగం
బంచి శతపరిమిత పుస్తకముల ముద్రింపించిరి గానఁ బరమానంద భరితుఁడనై వారి కా-
యురారోగ్యైశ్వర్యాద్యభీష్టములు ఫలింపఁగుల దైవములం బ్రార్థించెదను.

ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి,
రాజమహేంద్రవర పురబోధనాభ్యసన కలాశాలా
సంస్కృతోపాధ్యాయుఁడు.

శ్రీ గణాధిపతయే నమః.

శ్రీ వ్యాసేశ్వరాయ నమః.

భట్టమురారి విరచితమగు ననర్ఘ్య రాఘవమునకుఁ దెనుఁగు

మొదటియంకము.

క. శ్రీ నగజా గీర్వధు పం! చానన విధి సుమధను ర్గణాధీశ సురే
డ్భానుముఖగ్రహ గుర్వవ। ధాని సుధీమాళి కవివతంసులఁ దలఁతున్. ౧.

సీ. శ్రీ హిమగిరికుమారీ వరుఁ గేసినకుర్తి వ్యాసేశ్వరుఁ గొలము వేల్పు
ప్రముఖుల, పాణిన్యాదిమునులఁ బతంజలి ముఖభాష్యకర్తల మొదటికవిని
వాల్మీకి శుకు శక్తిపౌత్రుని గాళిదాసుని భారవిని మాఘుఁ జోరు నమరు
నమరు బాణు మయూరు హర్షుని భవభూతి భావకు శూద్రకు దండి భోజు

తే. గీ. ధర్మరాజాధ్వరి మురారి ధర్మసూరిఁ
కృష్ణమిశ్రుని బండితేట్కీర్తివిదిత
ధీ జగన్నాథు నప్పయ దీక్షితు జయ
దేవు గీర్వాణకవుల నుతింతు నెంతో.

సీ. నన్నయభట్టుఁ దిక్కన్న యజ్వను నెఱ్ఱాప్రెగ్గడ భాస్కరు భీముఁ బోత
నామాత్యు శ్రీనాథు నమరేశుఁ బెద్దన రంగనాథుని రామలింగ సుకవి
వేంకటకవిఁ బినవీరన మారన సూరనఁ దిమ్మన సోమనాథు
రామభద్రయ రామరాజభూషణు మూర్తికవి నప్పకవి జగ్గకవిని కృష్ణ

తే. గీ. రాయు వెంగన వెంగళరాజు కృష్ణ
ణకవి నరసనకవి జగన్నాథుఁ గవిత
ఘనుల గురుకుల వాసాధిగత సురాంధ్ర
భాషులమనీషులను జాలఁ బ్రస్తుతింతు.

తే. గీ. బాలచంద్రకళాధరా! పాలితసుర
జాల? శ్రీ వ్యాసముని హృదబ్జాలయ? నగ
జా లసద్వామ? కరుణాలవాల? ఏల
బాలవాల్మీకినాటకం బాలకింపు. ౪

మ. ఎవి నాభీ సరసీరుహంబు దరసాదృశ్యంబు నొందించె న
ర్ఘవికాసార్థసమీలనంబుల గదా భార్యత్వము; లూరార్ప జ
శ్క్రవల న్వెన్నెల పుల్గుల న్దనుప దక్షంబైన తేజొప్ప న
య్యవి మీకీప్సిత విష్ణుభూధర సురేంద్రాస్త్రంబులౌఁ గావుతన్.

వెండియు.

మ. ఘనకల్పాంతమునందు నాభి తెరువొక్కం డిమ్ముగా నీ త్రిలో
కి నవప్రస్థ యనుక్షణమ్మె వసికుక్షింజొచ్చె; నెద్దాని యం
దు నవెదౌ; నెట్టిదా దేనిరూపు; గనఁ జేతో విస్ఫురత్సంశయా
ఘ నిరాసమ్ముగ నా జగన్నిధి నమస్కారమ్ము గావించెదన్. ౨

నాంది తుదను సూత్రధారుఁడు (వచ్చి పలుకును)

అయ్యయ్యా? లవణవారాశితీరకానన నికరంబునం జీఁకటి ప్రమాని మొలకయు ముల్లోకముల బామిడిక జేజేరారతనమును, దమ్మియింటి కొమ్మ చనుపనఁ నందపుఁ గస్తురియాకు మొకయునై మహిమగల జగన్నాథదేవుని రథయాత్రయందు జేరిన సభ్యులారా? ఏదో ద్వీపాంతరమునుండివచ్చిన కలహకందళనాయుఁడగ కుశీలవాధముఁడు క్రోధభయ జుగుప్సాప్రధాన మొకానొక ప్రబంధ మభినయిం యీలోకము నెపుడు నలజడిపాలొనరించెఁగదా, కావున నేది యే నభిమతభా సంభావ్యము దృశ్యమాడ నానతిచ్చి, నాట్యవేదోపాధ్యాయునితో బహురూప ములం జదివిన యార్యావర్తనివాసి భరతసుతు సుచరితు నను మీరు రక్షింపుఁడు ఏల.

తే. గీ. ఒప్పు సభికులప్రీతి రంగోపజీవి
ప్రాణవల్లభ, యద్దాని నపహరించు
వాని నోడించి నే నతిప్రబలశక్తి
మరలఁ దెచ్చెద నీక్షణమాత్ర నిదిగో. ౩

(ఆకసమునఁ జెవియొగ్గి) నీవు పరదేశివి. పాత్రసామగ్రిలేదు. ఎట్లు లిట్టిప నేయఁజాలుదువని పలుకుచున్నారా? (నవ్వి. యడఁకువతోఁ జేతలుజోడించి ఆహా? పెద్ద లేమి యిట్లు సెలవొసఁగుచున్నారు. మిమ్బోంట్లు నలరించు పూనిక మాకుఁ బాత్రములం బూరించును. ఏల.

క. న్యాయపథవర్తనునకు । న్యాయము పశువులు నొనర్చు సహాయుండును న
న్యాయపథగామి విడుచుఁ ని । జాయుజ్జాయాత్మ భవధనాతిప్రీతిన్. ౪

(మరల మింటఁ జెవియునిచి) అట్లైన మేము చీటిపంపితిమని నుడువుచున్నారా?
(నటుఁడు వచ్చి చీటి యిచ్చుచున్నాఁడు) సూత్రధారుఁడు అందికొని చదువును.

మ. శతసంఖ్యమ్ముగఁ జిత్తశుక్తిఁ గొని సచ్ఛాస్త్రామృతమ్ము, లక్రియా
గతి వాంతాక్షరమూర్తి మౌక్తికముల న్గావింపఁగాఁ గూర్చు నే
ర్పుతగన్సత్కవి, హృద్యనాయకగుణ వ్యాహారపుంఖో దలం
కృతులు క్తి ప్రసజమ్ములౌ దృగ్గళములం గ్రేళ్లుబ్బ నే సత్కృతిన్.   ౫.

క. ఆ వీరాద్భుతకార్య స । మావేశాతి మహనీయమగు కథ జనమో
దావహ మఖిలపుమర్థ । స్రావి ప్రబంధమ్ము సత్వరము వినఁదగున్ (అని) ౬.

(అరసి చిఱునవ్వుతో) మారిషా? కవితాదేవత డిగు మొదటి రేవు మహనీయుఁడు నగు పుట్టపుట్టు నిరాబారికి భారతీస్వయంప్రసారము నిక్ష్వాకుపులకీర్తిశరీరమునైన రామాయణమను గ్రంథమును వినుచున్నావా?

నటుఁడు — అవును.

సూత్ర — సభవారియాజ్ఞ యాకథ ననుసరించిన ప్రబంధములను దెలుపుచున్నది.

నటుఁడు — (నవ్వి) ఔర. ఈ వాల్మీకి సత్కథయను మూలధనమెల్ల కవుల చనుపను సమానము గదా?

సూ — మారిషా? ఏటిమాటరోయి.

మ. దశకంఠరాజితఁ డేల ముజ్జగము లుత్తప్తమ్ముగావించెఁ; జెం
చెనదేలా? గరుడధ్వజుండు రఘుపృథ్వీనాథ వంశాంబుధి
న్జనీ! మానీంద్రుని దివ్యవాక్కులు ప్రకాశమ్మయ్యె నేలా తమం
త; నిమిత్తం బిటనెల్ల సత్కవుల పుణ్యమ్ము ల్సపక్వమ్ములే.   ౭.

వానిలోపలను నిపుడే రూపకము నిట్టిపనికిఁ దగినదిగ నిర్ణయించెదను. (నిముస మూరకుండి జ్ఞప్తికివచ్చినట్లు గనఁబఱచి యుల్లాసముతో) మౌద్గల్యగోత్రమున భట్ట శ్రీవర్ధమానునివలనఁ దంతుమతియం దుదయించిన మురారి మహాకవి రచించిన యనర్ఘరాఘవమను క్రొత్తనాటకముగలదు, అది యాడుచు సమాజమువారి నిపుడు దనుపుదము, (పరికించి, అరుసముతో) ఆహా? ఓలగము మెచ్చుగొనుట కీసామగ్రి చాలియున్నదిగా, ఎట్లు.

శా. నా వర్ష్య ప్రసపాతగీతిగతుల న్బ్రత్యేక ముత్కర్ష ని
స్సావర్ణ్యః లక్రవి ముద్గలాన్వయుఁడు ద్రాక్షా క్షౌద్ర జిద్వాక్యుఁ; డో
హో? వర్ణ్యం డినవంశమౌక్తికము ధీరోదాత్తుఁడై ప్పావుఁ డీ
దేవాద్యు న్రఘురాము నాదికవి గీర్తించె న్సపర్యోక్తులన్.   ౮.

ఈ శ్రోత్రియపుత్రుఁడు పెక్కండ్రు వర్ణించిన భూశ్రోత్రభవుని రా
చరిత్రమును వర్ణించుటయు నేరముగాదు. కనుము,

చ. మునుపటివారు వాడినదె, పో. యని వీడిన రాము సత్కథ
నూతనము లెసంగునే నరునకు న్భవి నన్యునకిన్నియెన్న; మూ
నినఁ దమ సాహితీపటిమ నేర్తు రెటుల్ప్రకటింపఁ గీర్తిచే
తను దివి నింపఁజేంద గుణధన్యపదార్థపరుల్ కవీశ్వరుల్. ౯

ఆ కవి యారంభమునఁ దనంత వెలువడిన శబ్దబ్రహ్మముగల యాచార్య
ప్రాచేతసుని వాగ్దేవిని వినుతించెను,

క. దివినుండి భువికి దిగువా | ణి విజనదూరంబుఁ దెరువు నెరసోఁపుయడం
చు విటపి సమస్తవిస్తృప | సువిదితు వాల్మీకి నాదిసూరిఁ బొగడెదన్. ౧౦

క. నలుమోములవేలుపు వెడ | నలువీనులనమ్మ విహారణము సల్పుట వా
కుల ప్రౌఢతనముగల వ | ల్కలుఁ వెలఁదుక శక్తిఁ గొలిచెద భక్తిన్

నటుఁడు—(ఆనందముతో) బావా? ఈ ముద్గగోత్రసంభవ శిరోమణియైన మురా
రియను బాలవాల్మీకి కృతి యమృతబిందు నిష్యందిని ననుఁ గండళిత కుతూహలుఁ
జేయుచున్నది. కావున నుపక్రమింపుము.

సూత్రధా— మారిషా? నీకు ముచ్చట యుక్తమె. ఇది యిట్టిదె

క. ఎద గానక వెలయు కవు | త్సాని కొలము నసంపుఁదావి సొబగొందు మురా
రి సుమపులు గాఁడి పరిదిం | ధనరుచి వాల్మీకి వాక్సుధారూపమునన్. ౧౨.

(తెరలో ధ్రువపాడుచున్నారు)

చ. కమల ముకుళాంకపాళిం | భ్రమదంబున నెవ్వ మధుకరము లాగను నే
ర్చ మరి యెదా జీవజాగర | మ మిహిర కిరణోత్కరమ్ము పుడమిం బొలుచున్.

సూత్రధా— (విని) ఇదిగో దశరథునియొద్దనుండి రామభద్రుని గొనిపోవు విశ్వా
మిత్రుని ప్రవేశమునకై ధ్రువపాడుచున్నారు. కాఁబట్టి యాటకాండ్రారంభించినార
యా రా. (ఎదుటఁజూచి భయముతో) ఓహో? ఇందె మహనీయుఁడు బ్రహ్మ
పుత్త్రుఁడునగు వసిష్ఠమహాముని యాశ్రమమునుండి యిపుడె వచ్చిన యాజకుఁడొ
కానొకఁడేమొ యాయన కలపియంపిన మాటలు చెప్పఁగా వినుచు మహా
రాజు దశరథుఁడున్నాఁడు. కానరమ్ము. ఇద్దఱుండ మూడవవాఁ డుండరాదు
మనమెల్లరమును దర్శింపనికి సన్నద్ధులమౌదము. అని వెడలిరి. ఇది ప్రస్తావన.

(తరువాతఁ గూర్చున్న దశరథ వామదేవులు గనఁబడుచున్నారు)

దశరథుఁడు— అద్దిరా? పలుమాఱు వినినదియు మహాత్ముఁడు వసిష్ఠుని యుపదేశము క్రొత్తక్రొత్తదివలె సన్నుతించుచున్నది.

వామదేవుఁడు— క. మేదిని యిది మధుకైటభ
మేదో విస్రామిషంబె మెక్కుఁదడవు గో
ర్వ్యాధారులు దమ యాసముల
తో దీనికి వలపొసంగ దొరకొనవలయున్. ౧౪.

దశరథుఁడు— (మందహాసముతో) మహానుభావ? వామదేవా?

తే. గీ. వారియాజ్ఞనె మహి పరిపాలనంబుఁ
జేయ, నే, నీ ముదిమి చెవిచెంత నరలు
గలుగఁజేసెను; నేఁడును గలపునన్ని
పాలుభాతిని గురుఁ దలిపక్షపాతి ౧౫.

వామ— మహారాజా? సరితలఁ బుగలవానికి నెఱకానికని కొక్కొక్కనియందె దృష్టి మోహము ఆలాగున నేకాగ్రిష్ఠుఁడగు వసిష్ఠుఁడు.

క. దొరగ రఘునృపులకెల్ల । స్గురుడయ్యు; విశేషదృష్టి గూరుచు నీపై;
ధరణి నలరింపఁ జేది చం । దురుఁ, దలని కగునపెల్లలాగ నాత్రెల్లన్. ౧౬.

దశర— వామదేవా? గురువచనాకర్ణనాశ యంకుశమై నాహృదయ దిగ్గజము నితరేంద్రియముల వెంబడింపనీయక శ్రోత్రములయందె యాఁగుచున్నది. కావునఁ గొంచెమేనుండు చెప్పవలయునది కలదా?

వామ— మహారాజా? అంతయుఁ జెప్పితిని. కాని యీ సర్వసందేశ సంగ్రహ పద్యముఁ గడు జతనమున నామునీశ్వరుఁడు నిన్నుఁ దలఁపించుచున్నాఁడు.

దశర— (ఆదరముతో) పరాకులేకున్నాను. ఏమి సెలవిచ్చెదరు.

వామ— తే. గీ. నీగృహమునుండి కోరికల్పిండి యర్థు
లరుగుచుండుటయే ప్రేల్మి యజ్ఞమును ద
పమును మీ పెద్దలెల్లను బట్టువిడక
యాచరించెడి ధర్మమ్ము నగును జుమ్ము. ౧౭.

దశర— ఆచార్యుని వచనము చక్కఁగ శిరసున నునిచికొనఁబడినది. మఱియు,

ఉ. మమ్ము నరుంధతీపతియు మన్నెఁ దనంతన యింతపుట్టు; నేఁ
డిమ్మిహిరుంపు మాకుల మహిష్ఠుఁడు సర్వసురాదిముండు; జ

న్నమ్ములు నేఁ డొనర్చితిమి; నాఁడెపు రాజుగలట్టిదయ్యె నేఁ
డిమ్మహిఁ; తన్ను మెచ్చుకొను నింద్రుఁడు మేము సహాయులౌటచేఁ. ౧౦

వామ— సాజపుసత్తిఁ గడుగొప్పతనముగల మీరట్టివారె. మేమో బోధకులము.

ఉ. శారద రాత్రి శాశిపయి శాతుఁ డపేత తుషుండుగాకయు
నైరవము ల్వినిద్రములుగా నొనరించుఁ దుషారదీప్తి; యా
సారసగర్భుఁ డస్యుఁడు యశంబును జ్ఞానవిరక్తిలక్ష్ములు
న్స్వీర మఖండవైభవము పేర్చు వశిష్ఠుఁడు మేలొనర్చుఁడే. ౧౫

ఉ. యాజ్యులరైన మీకుల మిదయ్యెను నాఁడును నేఁడు విశ్రుతం;
బిజ్యమొనర్చుచు న్నగరుఁ దేత్తెఱఁ బూర్వమొనర్చె నంబుధి;
న్యాజ్య యిదయ్యె మీకొలపుఁ బూర్వుల పుణ్యపతాక గంగ; యీ
ప్రాజ్యవిభూతియెల్లనగు బ్రహ్మసుతుండగు నామహర్షి దే ౧౬
వెండియు.

తే. గీ. ఎతని యానతిమీఱుట కతమునం త్రి
శంకు భూపాలునకు గాధిసంభవుండు
పట్టి పల్లార్చినను ననుభవపదంబు
గాకపోయెను దేవలోకంబు భువియు. ౧౭

ద్వారపాలుఁడు—(వచ్చి) దొర యొసంగుత దొర యొసంగుత. జడదారి కౌశికుఁడు
గవని కెలంకకి వచ్చుచున్నాఁడు.

దశరథుఁడు— ఎవరెవరిక్కడ నున్నవారయ్యా? అయ్యా?

వామ— నేను జేరనరిగి, వేదోక్తవిధానమునం బూజించి తపోనిధి నిపుడు గొని
వచ్చెదను. (అని ద్వారపాలునితో వెడలెను.)

దశర— తే. గీ. తపములను టంకముల క్షత్రతనువుఁ జెక్కి
విప్రతనువుద్వహించిన విమలబుద్ధి
గాధిజుఁడు నేఁడు నీరజస్కస్వకీయ
గుణగణాగాధుఁ డిల్లుత్రొక్కుకొనివచ్చు. ౧౮

(తరువాత వామదేవుఁడు త్రోవచెలుపుచుండ విశ్వామిత్రుఁడు వచ్చుచున్నాఁడు.)

విశ్వా— చెలీ? వామదేవా? చెప్పుము. నీవు నేఁడె వశిష్ఠాశ్రమమునుండి వచ్చితివా
అరుంధతిపేరి తపోరూపపు జ్యోతితో విధులొనరించు పూజ్యుఁడు మైత్రావరు
ణిపును కుశలమా?

వామ— బహుకాలపుటనంగుఁ జెలి కౌశికుఁడు యాజ్యగృహము చేరు నేఁడె యతిశయమున (కుశలము).

విశ్వా— మిత్రా? వామదేవా? మాకుఁ దడవులంబట్టి దశరథుని గనవలయునను మనోరథ మన్నిటిపైనున్నది.

వామ— (అడఁకువతో) సామీ? కుశికనందనా? మీరు నిట్లనుగ్రహించు నీ సూర్యవంశపురాజు ధన్యుఁడుగదా?

విశ్వా— సఖుఁడా? యితఁడు ధన్యుఁడె.

మహాస్రగ్ధర. ప్రణమత్సర్వంసహాధీశ్వరమకుటమణీపాళీ రుక్చంద్రికామి
శ్రణశుంభత్పతిక్రోసాల ప్రతిపదకథిత ప్రాణదోర్దండుఁ డీరా
ణ్మణి నిర్మాణించె విశ్వంభర బహుసవబంభ్రమ్యమాణాశ్వరింఖా
ర్పణరాజచ్చంద్రకౌఘూర్ణవిషమగ నర్ఘప్రభావప్రశస్తిన్. ౨౩.

(ఎకుటఁజూచి యుల్లాసముతో)

మ. ప్రసభేంద్రారివధూకచగ్రహవిహారప్రౌఢ బాహాధ్యుఁ డిం
ద్రసహాయుండని బంతితేర్చ దొర భూద్యావ్యాళి లోకమ్ముల
న్వెసలంఘించెడి తేజువాఁడు మను పృథ్వీనాథవంశాంబురా
శి సుధాంశుండు చిరాక్షిమంది మఱి విచ్ఛిన్నమ్ము గావించెడిన్. ౨౪.

ఇదిగో నీ మధ్యమలోకపాలమౌళి తూరుపుగాలివలె సురాహరతుషారశీకరాసార ప్రసారిక సుజనసంవాదకౌతుకమేఘమాలికను వేలకొలఁదికొనలు సాగించుచున్నాఁడు.

వామ— పూజ్యులు ముల్లోకముల శాశ్వతగురువులునైన మీరు నీయేని నిట్లవేక్షించుచున్నారు, గాన దిలీపకుల కుశలక్రియలపేరి యీవిభ్రమాంకుల కొమ్మల ప్రశ్నల ముళ్లు చివురాకుల వెడలించుచున్నవి. (అని నడుచుచున్నారు)

దశర— (సంతోషముతోఁ ద్వరగాఁ బీఠమునుండి లేచి చేరియు) మహానుభావ? కుశికసంభవా? ఐక్ష్వాకుఁడు పఙ్క్తిరథుఁడు నమస్కరించుచున్నాఁడు.

విశ్వా— నీకు నీ పరివారమునకును మేలగుఁగాత.

(అని నందఱు తగుతెఱఁగునఁ గూర్చున్నారు)

దశర— వినయముతో? మహాత్మా? విశ్వామిత్రా?

చ. పరిభవముగ్రసత్వజము పాటిలెనో వనవాసులైన మీ;
కరయమి జన్నములెసడిన హవ్యములన్ సురలారగింపరో;

ధరయిడి యాజకావళికి దక్షిణ, జన్నము సేయఁగోర రాఁ?
వరమునివచ్చితంట, తగవా? రఘువంశతపంపుఁ బంట నే. ౨౪

విశ్వా— (నవ్వి)

తే. గీ. నిలువఁ దమయింటియొద్దనే నిజకుటుంబ,
మెలమి దిక్పతులును జెంద నేల నీవు,
పగతుఁడనుమాటయే వాస్తవంబు గాఁ; దిఁ
కేల గలిగెడు భయహేతువృద్ధిమాకు. ౨౫

మఱియు

మ. అభయం బింద్రుని కియ్యఁజాలు భుజమాహాత్మ్యంబునన్మించు నీ
ప్రభుతన్మజ్జగమేలు భారముడుగ న్స్వాంతాళి సంతోష సా
రభ కైతావ్యధిక మూర్పుగ్రోలి బలుపు న్బ్రాపించి యుత్తుంగమై
న భుజంగాధిప శయ్య నిద్రనెలమి న్నారాయణుం డొందెడిన్. ౨౬

దశర — (వెఱఁగుపాటు చిఱునగవులతో) సర్వజ్ఞా? విశ్వామిత్రా? మార్తు
మార్గాన శూరుఁడగు సునాసీరుని నాసీరముం బూరించుకాలర నలుసను నేన
నెకప్పుడు విల్లెత్తితిన, ఆ కతమునఁబుట్టిన కల్ల నానుడి నిన్నును దనుపుచున్నది.

విశ్వా— (మూదలించుచు నెలనగవుతో)

మ. భువనత్రయ్యభయార్పణ ప్రతిభువా పుంసింహ? నీచే సుప
ర్వవిభుం డబ్జముహూర్తమండన ధనుఃపాండిత్య మందించు కే
నవధానంబును మాని, జన్నముల హవ్యమ్మెప్పుడున్మెక్కు, కం
డ వలంబై మెయినిండుముద్దలఁ గనుల్ప్రప్పంగ, నెట్లుండునో. ౨౭

వామ— (నవ్వి) మహారాజా? భూమండలాఖండలా? కౌశికమహాముని పలికినట్లె
దేవసభలోఁ బలుమాఱు తాఁ గన్నది నేను నివు డించుక వినుపించెద.

శా. నీ వర్ధాసన మొక్కఁ గిన్నరవరు ల్నీకీర్తిఁ బాడ, న్మది
న్దేవేంద్రుండు సహింపమింగనియు, నెంతే, మాటికో నేర్పున,
న్మోవం గంపముఁ జెందు నీ పుడిచేయి న్బెల్పారురోమాంచముల్,
స్రావంబందెడు నీళ్ళకన్నులనె యుల్లాసంబుఁ గాన్పించెడిన్. ౨౮

దశర — (స్మితముతో) వామదేవా? నీవును మహాత్ముఁడగు విశ్వామిత్రుతో
నేకీభవించితివి.

మ. అడరన్మిక్కిలి, పైకి వెళ్వడెడు కోపాగ్ని స్ఫులింగాలి పై
వడిఁ గెంపెక్కెడు నాత్మదృష్టులనె పంపంజాలి యుగ్న్యస్త్రముల్
వెడలన్మంటలుచుట్టు, భూమిధరము ల్భేదించు దంభోళిఁ బూ
నెడి దోస్స్తంభము గల్గు, జంభరిపు వీని న్వేఁడ నిస్సారొగ్రనుల్. ౩౦.

విశ్వా— (దశరథుని మూఁపుఁ జఱచుచు) రాజర్షీ? వశిష్ఠశిష్యా?

ఉ. పాకవిరోధి యిప్పుడు భవద్భుజ యుగ్మము చాయ నక్షత
శ్రీకలితుండె యేని యిది చెందని కీరితి క్రొత్తదెట్టి ది
క్పాలకు స్స్వరాంగనల గండలసన్మకరీప శూత్కర
శ్రీకరవృత్తి యెంతయు వశీకృత. వ్రాసి పఠింపఁబడ్డదో. ౩౧.

దశర— మహామునీ? సర్వాద్భుతజ్ఞునీ? మిమ్మా నుత్తర ప్రత్యుత్తరములతో నేని యను
సరించుటకు మే మెంతవారము ? త్రిశంకుసంకీర్తనోపాఖ్యానపారదృశ్వలు
పౌరాణికు లిట్లు పలుకుదురుగదా ?

చ. ఉడుగని కిన్క నీభువన మొండువిధంబున నీవు సేయఁ బో
జడిసి సురాళి మౌళిమణిసారకరంబులఁ బాదపద్మము
ల్గడు వికసింపఁజేయ, శచికాంతుఁడు పాహి మహానుభావ యం
చెడ మగిడించె నూతన మహేంద్ర వినిర్మితి నీప్రయత్నమున్. ౩౨.

(నవ్వి)

మ. వడినిన్వేఁడుకొనంగ దేవతలు రాఁ, బద్మోద్భవుండయ్యెఁ దే
ర్నడుప న్మందములైన హంసముల, వెన్కంబడ్డవాఁ డట్టి నీ
కడువింతౌ చరితమ్ములన్నుడువ నాల్కన్నేను చాలింప; నీ
నుడులన్వేలుపు బువ్వ నెచ్చెలుల విస్ఫూర్తిద్రా నతీతం బహా. ౩౩.

(దోసిలిపట్టి) మహాత్మా? అనుగ్రహింపుము. నా చిత్తవృత్తి యిది నీ రాకచేఁ గన
నగు బహుమానాతిశయపు రంగమున గీతవాద్యములతో నాడుచు విధేయానుగ్ర
హము గోరుచున్నది. కావున మనుజుల హృదయము లెన్నఁడును పైఁబై మహో
త్సవములకుఁ దనియవ.

విశ్వా— ఇందుమతీనందనా? ఆజ్ఞాపింపవలయునది యన్యమేమియున్నది?

చ. తుబుసము నీడు శేషుఁ, దరిగొండ మథించిన పాల వెల్లిన
ద్మ, బహుళపక్ష సంక్షయముఁబొందు మృగాంకు కలాసమూహము
ప్రబలతమంపుఁ దెల్పనఁ బరాభవమొందఁగఁజేయునట్టి నీ
సొబగవు కీర్తుల స్ఫురణ శోభితమయ్యె ధరాపురందరా. ౩౪.

ఇంక నిప్పుడును.

ఉ. వెన్నెలపుల్గు బిత్తరుల పిండుల నాల్కలనేర్పు వెన్కకుం
దన్నెడు చందువెల్గులని తప్పకు తెల్వియొసంగు కీర్తు లిం
క న్నెరయింపు; తేజు లెసకమ్మున దిక్కులయిర్లడంపఁ జే
యు స్సభమందు వేవెలుఁగు నోపికతో సుఖప్రయాణముల్. ౩౫.

అయినను గొన్నిదినములు లాయోధ సహచరుడవు రామభద్రునిచే స్థాపించిన యజ్ఞ దీక్షగల మా తపోవనము సనాథమొనరింపుము.

మ. తనతోయంబుల వార్ధి దప్పె భువి మధ్యస్థుస్థును జేసి; యా
ర్చు విరుల్ వేయుచు మధ్యవర్తిగ ననూరు న్సార్యుఁ డాత్మాంశుల;
జ్జనుల న్బ్రోవుము నైజతేజముల నంతస్స్వంధుగా రాముఁ; డే
మి నిసర్గం బితరోపకారులకు నుష్ణ స్మి కిదో నిట్టిదే. ౩౬.

వెండియు.

మ. కనసాక్షాద రఘురాఘు నిక్ష్వాకు రఘురాఘుస్వామి; యెన్నిమ పి
న్నను దింట దైలియు న్ప్రచేతసునిదండ న్యాయమా నెట్టిదో;
యనిశంబద్దునను న్నదే యహిభయం; బల్లొటనో వీర మా
ఘనపుణ్యమ్మున మంచిరాజును మహాస్థానంగనయ్యె న్నినుల్. ౩౭.

దశర — (ఖేదముతో) (తనలో) అవుర. మనకు సకలలోకములకు శోకశంకువు నుద్ధరించుట శీతలస్వభావులగు కౌశికపాదులవలన నీరామచంద్రప్రవాస విషాదము నుత్పాదిల్లునా? పోనిమ్ము. ఎల్లర నింపువెల్లిముంచు నమృతసూతివెలుఁగు మొలకలకుఁ గమలినీ మొగుచుట నిందాహేతువు గనమె. (అరసి) ఏమిదిక్కు— (పైకి)

తే. గీ. నేటితో మేటితోఁ, గాలి నేవరిదార
తోఁ, గొలపు నేలతాల్పులతోడఁ, గడుఁ
యెమఁగులతోడ సరి బరువాను రఘుకు
లంబు సాఘుఁడ, హా, వినింక్యంబొనర్తు. ౩౮.

విశ్వా— రాచతపసీ? వసుధావరులకుఁ గుమారులపై మమకారము పలాలనక్లేశ కారణమో ఉపయోగమో? ప్రజలయది. దీనివలె.

తే. గీ. కలుగు నోర్వరాని యలజడి కుట్టుచే,
నధిక దుఃఖ మన్వహంపు మోఁతఁ,
జెవులఁ గగును, సొగసా చెక్కులకే మక
రముఖ రత్నకుండలముల చేత? ౩౯.

దశర— వినయ నిర్బంధములతో! మునిమార్గ న్యా? మమ్మునె తాము మన్నించుట

పరమానుగ్రహము. అయిన నీబాలుఁ డనభ్యస్తాస్త్రుఁడును బాలనోటివాఁడు ననియె యేమియుఁ దోఁపకున్నాను.

విశ్వా— (నవ్వి) చెలికాఁడా! ఆరాధ్యచరణుఁడు మైత్రావరుణి యాచార్యుఁడుగా బ్రహ్మచర్యనియమము జరపిన యితని కాధనుర్వేదోపదేశము లన్నియు భృశాశ్వ ననుగ్రహమున మాయొద్ద సిద్ధములు.

దశర— (వినయోపరోధములతో) అట్లె మహాత్మా! ఒక్క ధనుర్విద్యాసంప్రదాయ మననేల? రఘుకులపు రాచ బిత్తనముల బ్రతుకోను మీ యధీనమె ఒక్కవేవెలుంగు వంగడమునఁ బక్షపాతమునవె వేయేండ్లు సర్వజ్ఞు భృశాశ్వుం గొలుచుచుండి దివ్యాస్త్రమంత్రరహస్యముం జదివికొంటివని తలంచికొందును.

విశ్వా— ఈ రామభద్రుఁడు బాలుఁడనియు నీవూహింపకుము. వెన్నవలకన్న గడుఁ జిన్నయయ్యుఁ దనతేజున మిన్నుమన్నుల చీఁకటి తెరం దెరల్చును.

దశ— సర్వవేదీ! కుశికనందనా! యాచించుచున్న నిన్ను హీనోత్తరమున నెదుర్కొను తుచ్ఛజిహ్వగలవాఁ డెవఁ డే నగునా? (చేయొడ్డుపెట్టుకొని) వామదేవా! తపోధనుఁడు కౌశికుఁ డిట్లడుగుచున్నాఁడు.

వామ— రా జడదారి! ఇంకు దుష్కృ నడుగవలయునదియేమి?

తే. గీ. నియమి కుశికాత్మజుం డర్థి. నీవు దాత,
రక్ష్యము మహాక్రతువు. రక్షి రామభద్రుఁ,
డైన మేమేమియనఁ బనిఁ బూనువార,
మనమతింతుము సంతస మతిశయిల్ల. ౨౦.

మఱియు,

క. అడిగినయట్టుల దొరకుటఁ
గడుముదముం గాంచు యాచకగణము మొగముం
బొడగనుట యిదొక్కఁడె మీ
కడఁగించును బుడమి భార మానెడు నలపుల్. ౨౧.

(వెండియు విశేషించి)

క. తావకగోత్రగురుఁడు మై
త్రావరుణి వనీపకాళిఁ దనుపఁగ వార్త
ల్భూవర! నీకడ కనిచెను
భావించుట దివ్యదృష్టి భావ్యం బిదియే.

దశర— ఇది సత్యము.

తే. గీ. నిష్కళంకమతి ధ్యానమ దృష్టి వచ్చు
సమయమాన్నైన దేశాంతరమున్నైన
నప్రతిహతముగా సాగ నప్పుడెదుటఁ
గల పదార్థములనువలెఁ దెలియఁజాలు. ౪౩.

(పరికించి)

చ. కుశికసుతుండు సత్క్రియలకుం బరితుష్టి యొనర్చ వేఁడినన్,
దశరథుఁ డంపకున్న సుతుఁ, డాహసుఁ డప్పుడ యింటికేగి, వి
ఘ్నశమన మించుకేఁ దపము నాశమునం బొనరించి, జన్నము
న్వశి యొనరింపఁగానె, రఘువంశము వార్తయె మాయకుండునే. ౪౪.

(గాధినందను దపోధనుంగూర్చి) జగద్గురూ!

క. దీక్షింపఁ దలఁచి నీవు ని
రీక్షించెదు రామభద్రు; నీ హేతువుచే
నీక్షోణి మాయెడ సతీ
త్వాక్షీణ వ్రతముఁ బూన నాకాంక్షించున్. ౪౫.

(తెరవంకఁ జూచి) ఎవఁడెవఁడోయి యిక్కడ.

ద్వార— (వచ్చి) దేవర! ఏమి సెలవు?

దశర— రామభద్రుం బిలువుము.

వామ— లక్ష్మణునిని.

దశర— (ఇంచుక నగుచు) ఈవస్తువు వేరు జతనమాం గోరదు, వెన్నెల వదలి చలి వెలుంగుదయింపఁడు.

(ద్వారపాలుఁడు వెడలెను)

(తరువాత రామలక్ష్మణులు వచ్చుచున్నారు)

రాముఁడు— (ఆనంద మందహాసములతో) అవుర మనకు నేఁడు.

చ. కలిగింప జ్జగ మొండు చందమున నల్క న్దేవతాధీశుపైఁ,
గలిగించె న్నత తొంటిబమ్మలను లోకస్రష్టఁ; న్ప్రీతి య
గ్గలమై, వీరిని జిచ్చుదారికవల న్గావించె నిల్వ, న్దపో
బలధన్యుండు పురాణవేద్యుఁ డిటు విశ్వామిత్రుఁడున్ సేవ్యుఁడౌ. ౪౬.

(అని నడుచుచు నెదుటఁగని సంతోషాతిశయముఁ గనఁ జేయుచు) నిక్కము. వినయ వినతులు తాత వామదేవులకు మూడవది ప్రశాంతపావని యీ యాకృతి యీ మహానుభావుఁడు విశ్వామిత్రుఁడు గాఁగలఁడు.

లక్ష్మ— (విస్మయస్మితములతో) అయ్యా!

చ. ఇతఁడితఁ డిట్టియోరుపున నెంతయు విశ్వసనీయమూర్తి యే
వితమున లోకము ల్వడఁకు నెన్నినుక ల్పయి తమ్ముఁడా ల్పె నూ
ని; తనరు నొండె యిద్ది; కడునీటు మృదుత్వము చెల్వగల్గు రు
గ్వ్రితతులు గొబ్బునం, దమము పర్విన, మంటలు వెల్వరింపవే. ౪౭.

రా— తమ్ముఁడా! లక్ష్మణుఁడా! ఎఱుఁగ నలవిగాని గొప్ప చరితముగల ఘనులిట్లు వివిధరూపు లగుదురు. మఱియు,

తే. గీ. వ్రతవిఘాతకృదప్సరో వ్రజముతోడ
నాఁడ భువనము మాపు గిన్క యీరులు, వద
నమ దమర మకుటతట రత్నప్రభాలి
మొగుడు నీమునిచరితము ల్వొగడుచుండ్రు. ౪౮.

వామ— (చూచి, సంబరముతో) ఔరా! రామభద్రుఁడు వచ్చినాఁడు. (మునిం గూరిచి) సామీ!

తే. గీ. బ్రహ్మవర్చసమ్మువంట, నాలుగురీతు
లను శరీరమ్మొందు, ననఘకీర్తి
ఋశ్యశృంగమూని మృగరాజు ప్రేలిమి,
యాదిమాంశ మీ మహాభుజుండు. ౪౯.

విశ్వా— (సంతోషసంభ్రమములతోఁ జూచి) వామదేవా! ఏమిచెప్పను. ననేకసు ల్లలో ఋశ్యశృంగుని బ్రాహ్మణ్యమే మెకడు గొప్పయది. ఈ బాలుఁడు బ్రహ్మర్షి విభాండకు నొక్కనినె కాదు; రాజర్షి దశరథునిని బుత్రవంతుల బరువుపూనించె.

దశర— సర్వజ్ఞా! ఇది సత్యమె.

విశ్వా— వామదేవుం గూర్చి.

మ. మునిమైత్రావరుణిం బురోహితు మహాపుణ్యంబున న్జేయు నా
మనువంశంబునఁ బుట్టి, యారయఁగ యుష్మాదృక్షు లయ్యో క్రియల్
వినయార్థల్పను కేంద్ల కీ దశరథోర్వీభర్త యంత్యుండు, పై
జనన ప్రాప్తులు ఋశ్యశృంగనియమైశ్వర్యంబె యిక్ష్వాకువుల్. ౫౦.

(రామలక్ష్మణులు డగ్గఱుచున్నారు.)

వామ— బాలురారా! సకలలోకపూజనీయు సర్వవిదు మహాముని మ్రొక్కుఁడు.

రామలక్ష్మణులు— (చేరి) అయ్యా! విశ్వామిత్రా! సూర్యవంశ్యులు రామలక్ష్మణులు నమస్కరించుచున్నారు.

విశ్వా— బాలు రాయుష్మంతులవుదురుగావుత (అని చేతులతోఁ బట్టికొని సగు
పాటు నదురఁగని గారవముతోఁ దనలో)

మ. సిరిచన్గొండల సంచరించు కరి పోల్కె న్దేవుఁ డెవ్వారి మం
దిరమం దిప్పుడు రాముఁ డాదియగు మూర్తి ద్వంద్వయుగ్మంబున,
న్సరసీజాప్తకులు ల్మహీశులు వశిష్ఠప్రోక్తసూక్తంబుల
న్పరిపాలింత్రిల వార లెల్లరకు సంపన్నంబుగా భద్రముల్. ౫౧

ఇంకను,

శా. ఈ వైదంగములొప్ప ఋక్కులు తలంతీ వహ్నులానున్మదం
బారన్నీకు హవిస్సు యజ్వలిడ స్వాహాకారపూర్వంబుగా;
క్షీరాంభోనిధినుండి భూమికి దిగన్జేసె న్సురశ్రేణి ని;
న్వీరా! చంపుదు రావణప్రముఖ దుర్వృత్తాళి నీవీపయిన్. ౫౨

వామ— (చిఱునవ్వుతో) బాలురార! యీ మహనీయుఁడు మిమ్ము నిద్దఱను దోడి
కొనిపోవ వచ్చెను.

రామలక్ష్మణులు— మీకు నాయనగారికి నిష్టమయినట్లె (చేసెదము)

దశ— (వారిగారవమునం గొని) కౌశికా! (అని యరపలుకున శోకాతిశయమున
నెలుంగురాలుపడ వామదేవుమొగ మాలోకించుచున్నాఁడు.)

వామ— వీరు మీ రామలక్ష్మణులు (అని యొప్పగించుచున్నాఁడు.) (విశ్వామిత్రుఁడు
ప్రేమతోఁ జేకొనుచున్నాఁడు) (తెరలో శంఖధ్వని వినవచ్చెను.)

(వామ— సుశకునమును మెచ్చుచు దశరథు నలరించుచున్నాఁడు.) (మఱి తెరలో)

బట్టు— దేవరకు మధ్యాహ్నసంధ్య సుగమిచ్చుత. ఏల? ఇప్పుడు,

మ. నెరవ స్వేవెలుఁ గెల్లచో వెలుఁగు; లెంతేఁ బొట్టిదై యాడెడి
న్నరసంఘమ్ములమేనినీడ మెరకం దామేటిపోల్కి; న్వన
ద్విరదాస్యమ్ములనుండి వెల్వడెడి వార్బిందావళిచేఁ జల్వ ను
న్పనసాంపొందెడు కచ్ఛభూమితలము న్బెంచు న్మృగస్తోమముల్. ౫౩

వెండియు నిప్పుడు గందపుఁజెట్లతో ఱ్రాలసడుమ నున్నయవి.

మ. ప్రతివర్ణమ్ము సుధాద్రవమ్ము లుక, సర్పస్వామికన్య ల్విష
చ్యుతి సొంపొందెడి కోఱల న్ఫణలుమించుం జెంద, నిర్మోక ని
ర్గతమౌల్గా గరుపాటు చెమ్మటతరంగమ్ము ల్భవత్సద్గుణ
ప్రతతు ల్పాడును నేఁడు సంమదమున న్నాజేంద్ర చూడామణీ. ౫౪

విశ్వా— నెయ్యుఁడ! దశరథా! బట్టు ప్రియమైన సత్యము పలుకుచున్నాఁడు.

చ. వననిధితీరశైలములఁ బన్నగకాంతలు పాడు నేఁడు నీ
గొనములు రత్నభారమునఁ గొంచెమొగ్గియాడఁ దలల్ గుర్వు పెం
పునఁ దనరారుమేనియెడఁ బుట్టియు నిల్వఁగమోదఘర్మవా
హిను లిరునాల్కనోళ్ల పలుకింపిడ వర్ణసమత్వహానిచేన్. ౫౫.

(దశరథుఁడు వెలుఁగుపాటుతోఁ గొంచెము నవ్వుచుఁ దలవంచుకొనియున్నాఁడు)

విశ్వా— దీక్షాప్రవేశసమయము సమీపించుచున్నది. కాఁబట్టి యిట్టి యానందకారణ సంభాషణకు భంగించు కతిపులలో మొదటివారము మేమె కా నిపుడు గోరుచున్నాము.

దశర— (రామలక్ష్మణులను గనుగొని కన్నీటివఱద తరఁగల పొంగుతో మనింగూర్చి) మహాత్మా? (అని సగపలుకునసె వాకు రాకుండుట గనుపడుచున్నాఁడు.)

వామ— (త్వరతో) కౌశికమహాముని! విజయముచేయుము, మీకు బాలురు రామలక్ష్మణులకును దారులు తిన్నఁబడుఁగాత. (అని నందఱు లేచి తగు పనులు చేయుచున్నారు)

విశ్వా— మీరిందె నిలువుఁడు (అని రాకొమరులు తోడ రా వెడలెను.)

దశర— (వెచ్చగా నిట్టూర్చి) వామదేవా! బిడ్డఁడు రామభద్రుఁ డిపుడు మనలవలె నకారణప్రేమ భూమునిఁ గౌశిక మహామునిసైతముఁ బ్రేమింపఁజేయునో!

క. మనల యెడఁబాటునలజడి
ముని సిలుగులఁబెట్టునో? యపూర్వపదము
ల్గని యానందము నొందుచు
కునుఁగం జేయును? మునీంద్రుఁ డాదాంభోధిన్. ౫౬.

వామ— భూపాలతాపసా! రాముని మంచితనమునకు మనయందు విశ్వామిత్రుఁ డందే వేలుపాటెక్కుడిది, అరయుము.


మ. అగునంభోధికిఁ బాటు చంపుపడఁగా; నౌ వార్ధికి న్పొట్టు శీ
తగు పొడ్పప్పుడు; దానికి న్జనకజాతత్వంబె సంగు న్గతఁ;
బగు నిందెయ్యది; చందురుండు వాఁడువన్నార్షించెదు; న్గ్రొంకిన
న్నాగుడు నైరవము ల్విశుద్ధుల కగు న్బ్రాం దొంద కేహేతువున్. ౫౭.

దశర— విమర్శించి, ఇది సత్యము.

తే. గీ. తండ్రి రత్నాకరుఁడు; సహోదరగణంబు
నమృత కౌస్తుభ పారిజాతాదు; లేల
వారి వాక్రువ్వఁ? గైరవబంధుఁ డిందుఁ
డిం తెదో వేఱు కారణ మెఱుఁగరాదు. ౫౪

(ముందుచూచి) అవురా! రామలక్ష్మణులతో జడదారి కనుదారి గడచెను. తా
మనమును దనయప్రవాస ఖిన్న దక్షిణ కోసలేశ్వరు కన్నె రాణింజేరి యూఱడి
తము. అన నందఱు వెడలిరి.

గద్య. ఇది శ్రీమత్కేసినకుర్తి వ్యాసేశ్వరకృపాపాత్రాశ్వలాయనసూత్రాత్రేయసగోత్ర
సనామకన్యాపరిణేత్రా కుండివేంకటవిపశ్చిత్పుత్రసీతారామాగ్రజద్వివేదివంశమౌ
క్తిక సోమనాథదేశిక ప్రసాద సమధిగతాలంకారశాస్త్ర వ్యాసమూర్తిశాస్త్ర్యా
ంధ్రీకృత భట్టమురారి మహాకవిప్రణీతానర్ఘరాఘవ నాటకమున మునీంద్ర
సంవాద నామకము ప్రథమాంకము సంపూర్ణము.



ద్వితీయాంకము.

(తరువాత దర్భలు పట్టికొని యజమానధర్మపుత్రుఁడు వచ్చుచున్నాఁడు.)

ధర్మపుత్రుఁడు— దేశికుఁడు కౌశికుఁడు వేళ గనుగొన నన్ను శాసించె (ఎదుటఁ గని) ఓహో రాత్రి తెల్లవారినట్లే యున్నదే.

చ. వరుసను దప్పఁగా నమృతభానుఁడు మందఁగఁబోవు ప్రొద్దురా
ల్వారివెడలించునట్టి పొగలోయనఁ గ్రోలు నిరు ల్వాలంకోల;
న్నరసిజగర్భశల్య మళిసంజ్ఞము వెల్చుచు నూదియుంటురా
కరణి వెలుంగుచోఁడు వడిఁ, గాన్పడఁజేయఁడు దేజమిప్పుడున్. ౧.

శా. ఆయె న్పండిన వెల్లియుల్లిజిగి హృద్యం జల్లునాఁ దారకల్;
నేయన్మోల్వఁగఁ దూర్పుఁ గొన్నిరుచు లాజీవౌషధు ల్దమ్మికిన్;
బాయన్వెల్గులు సాలె గూఁడు గుడుసొప్ప న్బింబము న్దాల్చుచు,
న్బోయె న్జందిట మింటనస్త శిఖరమ్ముందాఁకఁగా వేకువన్. ౨.

(అంతటఁ జూచి)

తే. గీ. దెసల గుమి బొమిడికమునఁ దేజరిల్లు
కెంపు మొలకయినుండు కుక్షిగతుఁడైన,
నెలమి నిదుర యడుగు తేంట్లవలన వదరు
సరసిరుహముల కలిమిచే సరసు లలరె. ౩.

వెండియు,

ఉ. ప్రాచికిఁ గర్ణభూషలు నవాబ్జదళంబులు రెండుమూడు వై
రోచన భా ల్వియ త్సమధిరోహణ మిప్పుడు సేయు; సుంత వ్యా
కోచము నబ్జ ముత్సుకత గుంపుగ వెల్వడు తేఁట్ల సందడి,
న్గోచర మయ్యె వెల్తి యొనగూడదని విప్పన నొప్పనట్లు గాన్. ౪.

ఇంకను,

మ. కమలిం బొక్కఁడు రెండు మూడు మఱియొక్కండంచు లెక్కించు న
ట్లు ముడించె న్వాయి గ్రొత్తరేకు లినువెల్గు ల్గ్రింకు నక్షిప్ప డ
ట్లమర న్విప్పను రేకు లివ్వి యుదయం బంద న్గ్రమంబొప్ప; వే
డ్క మది న్బానెనా లెక్క సేయుటకు సంగాతంబు పెంపూనుటన్. ౫.

వెండి.

ఉ. చేరువ వేల్పుతేని కరి శీర్షము నందలి చెందిరంపుఁ గెం
పార ధరించి తేజుపరమాణులు దూరుపు మిన్ను దెల్పుటన్
సూరుఁడు, సానఁబట్టు నెరసు స్సెదర స్సుర శిల్పి, యష్ఠ బిం
బారుణిమంబు గాన్పడఁగ నభ్యుదితుండగు నంచు నెంచెదన్.

(మును గనుఁగొని) అపుర యీ పొడుపుగట్టు మకుటంపుఁ గెంపు ప్రొద్దుమండల మిపుడను మింటిపట్టు నందమొందింపదు. కావున జన్నమొనర్చుచున్న మా యొజ్జ కులపతి కుశిక సుతుని యానం జినుగులు దేరం బయలు దేఱితిని. కాన గడువడిగఁ బోదు(నని నడచుచున్నాఁడు) (భయపడిన వడుగువచ్చి) అయ్యా! వెఱఁగు వెఱపు నగునది యేదో యొకటి యిపుడు జరగినది.

పెద్ద— (చమత్కారముతోఁ దిరిగి) చెలీ! యేది వెఱఁగు వెఱపు నైనది.

పిన్న— రాముఁడను రాచపిల్లవాఁడు వచ్చినాఁడని విని వానిఁ గను వేడుకఁ బరువెత్తుచున్న నా మొగిమునకు సూటిగా నా తపోవనము దరిఁ బాఁతుకొన్న రాతిబొమ్మ నిక్కముగానె మానిసి బొమ్మయై వచ్చినది. దానిం జూచి పైపలు వయుం బాఱవైచి యీడఁ బాడితిని.

పెద్ద— (నవ్వి) మంచిపని చేసితివి. ప్రాణములతో మరల నీరాక గంటిఁగా.

పిన్న— కావున నయ్యా! యీ చెడు రక్కస నోటఁబడకుండఁ గావుము. (అని వడఁకుచుఁ గాళ్లపైఁ బడుచున్నాఁడు)

పెద్ద— (కొంచెము నగుచు లేవనెత్తి కౌఁగిలించికొని) మిత్రా! గౌతమమహాముని ధర్మపత్ని నహల్యయను ప్రోయాలి నాలింపుచున్నావా?

పిన్న— వినుచున్నాను. ఆమె జనకవంశ పురోహితుఁడు మహితుఁడునగు శతానందుని జననిగదా? తరువాతఁ దరువాత.

పెద్ద— ఆ యీమె గట్టుదాయ నడతఁ బెడఁగొట్టు నా తపోధనుని యాగ్రహమున నిట్లు మాఱిన తన యీ యింద్రియముల బలిమి లేమి ననుభవించుచు నిపుడీ రఘు రాజతనూజుని తేజున నాగాటపుఁ జీఁకటివలన విడుగడ గాంచెను. కనుక జడియకుము.

పిన్న— (కన్నులు తెఱచి కలయంజూచి) అపురపుర. అయ్య సాకతమున మరల జీవలోకముం జొచ్చితిని. అయిన భయసంతాప మిపుడును నన్ను విడువలేదు. కావున నన్నయ్యా! యించుక సేపు నిలుపుము.

పెద్ద— చెలీ! బ్రాహ్మణునికి భయమన నేమిటిది. కావున మనసు కుదురుపఱుపుము. (అనఁ గూర్చున్నారు)

పిన్న— (తడవు పరికించి నిట్టూర్చియు వెఱఁగుపాటుతో) ఔర. భోగపు టెండ మావుల నెల్లనం బ్రోడ వేలుపుఱేఁడును లేడింబోలెడి.

పెద్ద— ప్రియసఖుఁడా! మంచిమాటాడుచున్నావు. ఈజనము గడుహీనమె. ఔర యుండలి సుగము లనుభవించు మరగి యెన్నియే నిసులు గడపునుగాని రమ్యవస్తువులు నాఁచు కనుఁగవ యేనుంగును వివేకాంకుశమున నాఁగలేదు. నిరుపమ విభవముగల సురేంద్రాగార వేగన్నుల కెన్నసేల. కనువలపు జనించు చుండ దాని వెన్నుదన్ని తక్కిన విరివిలుతు వేదురులు నపుడ పొడమును.

పిన్న— నగి. ఈతపసి యిల్లాలి పున్నెముపంట రామభద్రుని ప్రవాసమునకుఁ గారణమని తలంచుచున్నాను.

పెద్ద— ఇదె మొదటిది.

పిన్న— (ప్రార్థనముతో) ఇపుడు నీ యూపలుకున రెండవదియు నుడువఁదగినది యేని వినఁ దహతహ పడెద.

పెద్ద— నెయ్యుఁడా! నీకుఁ దెలుపఁదగనిది యేదేఁ గలదా? కిష్కింధానగరము నందుఁ బురందర నందనుఁడు వాలియను వానరరాజు గలఁడు. అతఁడు రజనీచర ధురంధరుఁడగు దశకంధరునితోఁ జెలిమి యొసఁగింపఁ గాంచి కోఁతి యెలుఁగు కొండ ముచ్చులు లోనగువానికి నెజ్జ జాంబవంతుఁ డందఱు మంత్రులకు ననుమతి నిట్లు వక్కాణించె.

పిన్న— (అభిలాషముతో) తరువాతఁ దరువాతం.

పెద్ద— రాజా! రక్కసిజాతి పెక్కుమాయలుగలది. విశేషించియు నీరావణుఁ డింద్రుని మొట్టడించి మగఁటిమిఁ బేరుపడినవాఁడుగాన నీతండ్రి పగతుఁడు, మఱియు నీ బాహుమూలపు నలఁగుడునగం బడఁగుట జగజ్జేత యని తాఁదలంపఁ దగఁడు. వేలోకరాజును బట్టికొన నుంకించినపుడు గడలి నడుమనుండుట వడి నెత్తివచ్చి సాయపడువాఁడునుగాఁడు. కాన సురాసుర జైత్రుఁడైన బహుదేశ ద్వేషియగు నీ మానిసి దిండి ఱేనితోఁ జెలిమి కీడే మూఁడఁ జేయును. ఇంతె గాక యీ పులస్త్య సంతతిపై నెయ్యమెల్లవిధముల నిరర్థకమను నీయర్థమున సుదాగ్రణి హరిణాంక శిరోమణి యుదాహరణము. అట్లుకా

తే. గీ. ఎద్దు వాహము, భూషణ మెంపపేరు,
బూఁది పైఁపూత, కరితోలు పుట్టమొక్క
యింట నున్నను ధనపతి యిదియె మిత్రుఁ
డైన త్రిపురాంతకు నవస్థ యక్కటకట.

పిన్న— (పకాపక నగుచు) ఆహా ముసలి యెలుఁగు మంతనపు నడికారము నక్కవ్వ
లాట జాణతనమును, హైఁ హై.

పెద్ద— పిదప నతని పలుకును మదిమదిదప్పిన ప్రేలుడని హరులద్వార యుపహసింప
నేకాంతమున వాని యనుమతి గొని పెద్దమంతిరి కేసరికిఁ గొడుకు హనుమం
తుఁడు కుమారు సుగ్రీవుఁ దోడ్కొని ఋశ్యమూకమను గిరిదుర్గముం జొచ్చె.

పిన్న— (సాభిప్రాయముగా) అయ్యా అతఁడు సమీర కుమారుఁడు లోకత్రయైక
వీరుఁడనని సుప్రసిద్ధుఁడు గాఁడా?

పెద్ద— అవును.

పిన్న—(నిందతో) అయ్యా! ఎట్టివాఁడైనఁ గానిమ్ము. దొర దొరయే. ఆతని విడిచి
యట్టి మహాత్మునికిఁ బగతునిఁ జేపట్టుట యనుచితము.

పెద్ద— నగి. ఈ యాంజనేయుఁడు మున్నె మహిమగల వేవెలుఁగుతో వ్యాకరణ
శాస్త్రముఁ జదువునపుడు గురువు తలంపెఱింగి యాయనకు వానరియందుఁ
బొడమిన సుగ్రీవునకు సాహాయ్యమును దక్షిణ యొనరించెను.

పిన్న— హుం. గురుపుత్రు సహాధ్యాయి నాఁడెఁ బ్రోచుట యుచితమె. పిదపఁ
బిదప.

పెద్ద— పిమ్మట నెయ్యాని నిలయము నిజపక్షభయశ్లథ శిథిలమని విని రాకాసి క
న్నాకు ఖరదూషణ త్రిశిరులను నెర మంతిరులు నడుపు తన వాఁగు భాగమును
వాలి సహాయమునకు వారిధి యుత్తరతీరమున కనిపెను.

పిన్న— అవురా. రాక్షసుఁడును మిత్రకార్యమును గొదవఁబుపఁడే?

పెద్ద— సుహృదుఁడా! ఇది యెంతపని. ఇతఁడు రావణుఁడుగా,

చ. తునిమిన నవ్వుడే మరలఁ దోఁచి వికాసముఁ జెందు నాడల
ల్గిన దశమంబు సార్థకత గల్గమి నివ్వెఱ నెట్టొయున్న నో
ము, నలర నేతఁడో తనదు మూర్ధముల న్విదళింప సంతస
మ్మునఁ బులకించు సింహళము ప్రోపరి నేర్పరి కాక యన్యుఁడే. ౭౦

పిన్న— (మెచ్చుటపడుచు) తరువాతఁ దరువాత.

పెద్ద— సుకేతువు కూఁతురు వేయేనుఁగుల బలిమిగల తాటక యను రక్కసి యా
దండునుండి వచ్చి మనుజమండల విహారవాంఛవలన మన యీనేల నున్నది.

పిన్న— వేయేనుఁగుల బలిమిగల యాడుది యున్నది యను నీమాట నే మున్నెన్నఁ
డును విన్నదిగాదు. తరువాతఁ దరువాత.

పెద్ద— పిదప దీనివలన జన్నమునకు విఘ్నము నూహించుచుఁ గులపతి యీ రామ లక్ష్మణులను దోడి తెచ్చెను.

పిన్న—రాముఁడును నితఁడు రక్కసుల నణఁగఁ ద్రొక్కుటకు వెలసె ననుకొందును.

పెద్ద— మిత్రుఁడా! ఇది సత్యము. రామభద్ర అనునది యేదో నాలు గక్కరములు గలిగిన మంత్రము పునశ్చరణ మక్కఱ లేక యే రాక్షస భయముఁ దొలఁగించును. ఇప్పుడు మహానుభావుఁడగు కుశిక తనూభవునితో బ్రహ్మవర్చసఫలము వింతయు నవు దివ్యాస్త్రమంత్రములు సాంతముగఁ బఠించుట యను నతిశయమును గలిగినది.

పిన్న— మంత్రరూపలవు నస్త్రదేవతలతో బలాతిబలలను శక్తులను రాముం జెందె నని తలంచికొందును.

పెద్ద— అవును. అదియు నయినయదియే

పిన్న— నే నడిగెదను. మంత్రశక్తులు రెండును దనవియే. అస్త్రమంత్రములును దనవియే కదా? ఏల దేశికుఁడు కౌశికుఁడు తన యాగాంతరాయ శాంతికై రామునకు గౌరవము నప్పించుచున్నాఁడు, పోనిమ్ము. ఇది బిడ్డగానిచేఁ బాముఁ జంపించుటయె.

పెద్ద— చెలికాఁడా! ఎఱుఁగవు, తాము నభ్యుపకంఠుఁ దమ యంతేవాసులు నదుపఁజేయుట గురువులకు గొప్ప హెచ్చించును. కనుము.

ఉ. సమ్మదమార నేర్పుటయె చాలును. త్రాఁచి యిఁకేమి సేయఁ బా.
మిమ్మహి శిష్యవర్గము లహీనతతోఁ బ్రకటించు విద్దె నే
క్రమ్మ గురుప్రశస్తి యధికమ్మగ. వారిధి, సిల్లగ్రోలి మే
ఘమ్ములు రాల్చ శుక్తులను గాంచదె రత్ననిధాన మన్ప్రథన్. ౯.

పిన్న— అయ్యా చక్కఁగా నారసినావు. ఇంకను నొండడుగ నిపుడు గోరెదను.

పెద్ద— అది యేది.

పిన్న—అన్నివిధముల నతిరహస్యమును వానరుల యాలోచనము మీ రెట్లెఱింగితిరి.

పెద్ద— నెచ్చెలీ! ఇదియంతయు నయోధ్యా ప్రయాణమున ధ్యానలోచన గోచరీకృత లోకత్రితయ చరితుఁడు తండ్రి విశ్వామిత్రుని మొగమునుండి వింటిని. (నలుచక్కిం దిలకించి) అపర వయువాతి మజ్జగము సిరి. అట్లుతె.

మ. అపుడే వెల్గెడి సూర్యకాంతములచే నారాత్రి కల్గాంచుఁ దూ
రుపుఁ జైనేసెడుఁ గెంపుమొల్క లిను నర్చుల్లోక మన్దార్చుచు ద
ట్టిపిరుల్గ్రమ్మిన మేని నీడ మిహ పీడం గాంచి వైళంబ యే
వపు నిరోక మశోధితంబు నతిశుభ్రింబయ్యెడి న్బాపురే. ౧౦.

ఆ. గీ. విచ్చి మొగిచె మరల విమృతమ్ములలోనఁ
బొడగనంగరాని మొదటి విరియు
మొగడ వెలుఁగఁజేయు మొకరి తుమ్మెద దిమ్ము
మమ్మరమ్మగాను గ్రమ్ముకొంటి. ౧౧.

(ఆదిత్యమండల మాలోకించి)

తే. గీ. కటువు లయ్యును గతిన కోక విరహజ్వ
రాపహము శీత వీర్యములగు వెలుంగు
లను దిమిర హతలోక లోచనముల నిడు
చంజనము వేఁడి వెలుఁ గౌర యలరు నిదిగో. ౧౨.

కావున నన్నుఁ జిమురులు తేర నరుపుము.

పిన్న— నేనును రాచకొడుకులఁ జూడ వేడుకపడుచున్నాను. కనుక నడుపు మెం దిప్పుడు గందును.

పెద్ద—(నవ్వి)ఇదిగో వీరె జన్నపుటింటి వలకడ నాట చోటులఁ గ్రీడించుచున్నారు. కాఁబట్టి చేర నరిగి నిశ్చయముగఁ గనుంగొనుము. (అని నిద్దఱు వెడలిరి) (ఇది విష్కంభము)

(తరువాత రామలక్ష్మణులు వచ్చుచున్నారు.)

రా— మహాత్ముఁడు గాధినందను నివాస మీ సిద్ధాశ్రమము విచిత్రము.

ఉ. మేచుట సాటిలేని తృణ పూలకము ల్చిరవైరు లెత్తి పో
ట్లేనఁగ నవ్వ దిష్ట మడియింతురు వత్సతరీ ఘటన్వటు
ల్పాచుట వందు నావు పాల సొంపు గంపెగనూర్చు చాగతు
ల్దోఁచెడు తగ్గ యీ క్రతువు లొల్లటి శాలను బుట్టువాయువుల్. ౧౩.

ల— అయ్యా!

తే. గీ. హరి పయోనిధిఁ బుట్టు కెంపకరువుగల
నల్లతొగపూవు దేవుఁడు కల్లపొట్టి
వడుగుఁదనమునఁజేసెఁ దపం బదేమొ
తా నిచటనె యని మునివితానమంద్రము. ౧౪.

తే. గీ. ఇమ్మహాక్షేత్రమున భయ మేద నిట్లు
స్నాన సంధ్యా జపాగ్న్యుపస్థాన వేద
పఠన పితృతర్ప ణాతిథ్య వైశ్వదేవ
ములను షట్కర్మములు ద్విజన్ములు పొనర్తురి. ౧౫.

(ఒండువలనికిని జూడ్కి నిగిడించి)

మ. కనుసూదుం బరి తాఁకనొప్ప పసికిం గట్టుగుచు గ్లెప్పుఁ దె
ల్పిన గృహ్యాక్రియ చెయ్యాలొందు నిలుజేఁపందఁబు తోఁటుఁ; ల్సవా
నల దత్తాహుతు లిందు గేస్తులు పిల నాస్వారాజ్య సింహాసనం
బల దేవేంద్రుఁడు సారె కెక్కి దిగు చయ్యా లూఁపు నశ్రాంతము౯. ౧౬.

రా — (ఆనంద మందహాసములతో) తమ్ముఁడా! ఇపు డిందును గనుఁగల ఫల
మనుభవింపుదము. ఈ మునుల సమూహము ప్రసన్నము పావనమును.

క. ఒడలెల్ల నించి నాడులు
కడమవి పై జాల్చుకొన్న కరణిని గానం
బడు జడల నొప్ప శిరసుల
నెడపడ కీ ఋషిసమాజ మెలమి యొనర్చు౯. ౧౭.

మఱియు.

తే. గీ. సృష్టిసేయుట కాకృతి యేర్పఱిచిన
కరణిఁ గృశతరమైన యంగములతోడ
వేకువను మునిమాపున వీరు పావ
నమ్ము పాసింతు రగ్నిహోత్రమ్ము నియతి. ౧౮.

ర— (నగుచు) అయ్యా! చూడఁదగినది యిందున్నది.

మ. బలికై యగ్నుల యింట దాఁచినవి యా న్భక్షించుట న్గండుల
మ్ములు. గిన్క స్వహధర్మిణు ల్గడు భయమ్మం గొల్ప దుద్దెత్తఁగా
నలవా టిట్టిది లేమి యేదో తనకాయ్యా న్మైలెసేయంగ వా
రల యత్నమ్మని లేడి మూరుకొనఁ గోర న్నవ్వుచు న్నార్యునల్. ౧౯.

రా— (నడచుచుఁ గౌతుకానురాగములతో) తమ్ముఁడా ఇచటి నిప్రుడు గనుము.

మ. అపుడే యీనిన లేడి యంగణపు టిజ్యా వేది కెంతో సమీ
పపుదే మేయుచునుండియు న్దృణము సంబాళింపనే దాని మా
, నిపపుత్రు ల్గొనివచ్చి నివ్వరుల నందింప న్సగంబందు కం
దు పరాకొందక మాటిమాటికిని గన్గొంచున్న దాసక్తితో౯. ౨౦.

ఇంకను,

తే. గీ. ఎల్లెడఁ దపోధనకుమారు లిమ్ముగ నిడు
చాప బియ్యము దాలుచు చీమగములు

వహాని వనమార్గములఁ బ్రథమాన చిత్ర
వలయ పత్రావళులవలె నలరఁ జేయు. [౨౧]

ల— పౌర పశువులకును బిల్లలపై ననురక్తి. ఆహా. శిశువులకును దమ పసులయం దాసక్తి.

రా— (ఒండుకడఁ జూడగని.)

తే. గీ. మునులు నిజకర్మ వినియోగమునకుఁ గోసి
కొన్న మవ్వముగా గుబురొన్న పూరి
చేరువ జలాశయంబుల యొరఁ గణితి
పిల్ల గడుపారఁ దినుచున్నదల్ల యదిగో. [౨౨]

(అట నడుచుచున్నారు)

ల— (వేలు వలను గని) అయ్యా

క. వడిగ బిగియు నీ వెల్లువ
యడుగడుగునఁ జెట్లపాదులందుఁ గుటిల మ
య్యెడు కాలువలకు నడుమం
దడవు నిలిచి నిలిచి మరలఁ దనరం బాఱుఁ. [౨౩]

రా— కట్టా! చక్కఁగాఁ జూచితి.

క. వలయాకారములగు తరు
వుల పాదులనడుమ నడుమఁ బుట్టి నిలిచి కే
రళ లలనా చికురంబుల
వలెఁ గుటిలత జరుగు కాలువల నీర్గనా. [౨౪]

కావున రమ్ము. మహిమకునికి యగు కౌశికిం గనుచు నించుకసేపు తనువు పావనము చేసికొందము. (నడిచి కనియు) ఒక్కచో నంటువలనఁ గలిగిన యాశ్రి శయమును సాజమను మీఱును. పొఁగదా.

మ. విలసిల్లు స్సహజమ్ము లిక్కి గానము త్వేర్వేయ రా కాశ్రమ
స్థలమందున్న నదీప్రవాహముల శైత్యస్వచ్ఛతా మాధురు
ల్పిలువంజాలుచు నింద్రియంబులను; నా పెంపున్నదే; యిప్డు ప్ర
బ్బలి పూగుంపులతో పులే యనుపమ వ్యాప్తి న్బిసాళించెడిన్. [౨౫]

ల— అయ్యా! ఎదుటఁ గాశికి యొడ్డుపాడుగునఁ గనుంగొనుమా.

శా. ఆ మేధాజననార్థులై వటువు లత్యంతాస్థనాన్స్వన్మథు
   శ్రీమంతంబు లివెప్డు మోదుగులు రక్షించు న్గజద్విడ్నఖ
   స్తోమాకారములైన కోరకముల న్మందాల లీలాకరో
   ద్దామాకృష్టిం దపోవనం బవనిజ ధ్వంసంబు లేకుండఁగన్. ౨౭

(తెరలో) రామభద్ర! యెంత దడవు చూపునఁ దపోవన విహారావనుల సఫల పఱిచెదవు ఏల.

చ. వెలుఁగుల ఱేఁడు ధామముల వృత్తి యజుస్సుల మూర్తి నిష్ఠ; మా
   నులె దా యుపాస్తి సారము మనోగతిఁ జేయుదు రీ మునీశుఁడు
   న్నలుపఁగ మధ్యవాసరము జన్నము చేఁ తల నుద్యమించి ని
   ద్దలఁచుచు నున్నవాఁడు గడు దాపుననుండి మఘంబు గావఁగాన్. ౨౮

రాముఁడు (వినమి నటించి మక్కువతో)

చ. మునుకలు మూఁడుప్రొద్దులను, మూలఫలమ్ముల మెక్కులు, మృగా
   జినముల నిద్ర, గట్టుదురు చెట్టులనారలు, చర్మచక్షువు
   ల్గనని వెలుంగు గాంచెదరు కామతమోధికదూర వీరి చ
   ర్య, నుతిపదంబు, ధన్యులు మహాత్ములు సమ్మద కల్పవృక్షముల్. ౨౯

(మరలఁ దెరలో (వెలుఁగుల ఱేఁడు) మొదలగు నాపద్యము చదువుచున్నారు)

రా — (విని తత్తరపడుచుఁ బైకిఁ జూచి) ఆహా వేఁడి వెలుఁగు మింటినడిమి కెక్కెనాఁడు. కావున వత్సా? రమ్ము జన్నము నింటనుండి క్రమమున నాహ్నికము జరపిన గురువునకు సన్నిహితుల మౌదము. (అని నడుచుచున్నారు)

ల — (నలువంకలు పరికించి అయ్యా!

చ. బలుమిను మానికంబు జిగి పర్వట బగ్గునమండు ప్రొద్దు రా
   వెలుఁగుల గుంపు గ్రమ్మనటవీతటిఁ గూఁతలు వీడఁదిత్తువుల్
   వెలుఁగుల ఱేని వెల్లులిల వేఁడిమి మీఁదను దేల హంస్ర ధా
   నలు వవలింటి నమ్మ విజనంపు దెస ల్గనుజంటు యేర్చు నీ. ౩౦

ఈ యజ్ఞశాల నేలయుఁ గడు దాపు. కావున నీ మున్నీడ చవికం జేరి యాజకులం గనుపెట్టియుండి ప్రొద్దుతిరిగిన తరువాత మహామునిం జూతము.

రా — ఇట్లగుఁగాక. (అని నడిచి కూర్చుండుట నభినయించుచున్నారు)

ల — (కెలనికిఁ జూచి) అయ్యా!

ఆ గీ. వ్యోమమధ్యమున మయూఖము లాడించి
   క్రాలుచుండ వరుస భాను బింబ

మొకఁడు పట్టిపట్టి యుర్వీరుహములమూ
లములనుండి నీడ లాగు నెక్కొ. ౩౧.

రా— బిడ్డా! పట్టపగలు గడచినఁ బగలును గడచినదే.

ఆ గీ. ప్రొద్దుతేరి గుఱ్ఱములు గష్టమునఁ బాఱ్పు
గట్టునుండి మింటికడకు నెక్కె
నిపుడు గ్రుంకు మెట్టకెలమిని దిగుచున్న
వానిఁగమ్ముఁ గెలుచు నతిజవమున. ౩౨.

ల— అయ్యా! నిచ్చల మిపుడు రక్కసులు వత్తురు కావున ఘనుఁ డీ యొజ్జ పెద్ద ధర్మపుత్రుమొగమున నీకు జన్నపుటరంగు సేర నాజ్ఞాపించుచున్నాఁడు.

రా— (క్రోధదర్పములతో) నాయనా! యిట్లైన.

తే. గీ. క్రతువిఘాతకులైన యీ కట్టిఁడులను
బ్రలయ సమయ కృతాంత ఘోరముగఁ గెడపి
భూమి నిరసుర నొనరింపఁ బూను నాదు
విల్లు పుణ్యాహమంగళ విధియొనర్చు. ౩౩.

ల— (నవ్వి) అపుర రేద్విమ్మరుల సమయించు తమకమునఁ గలఁగిన యన్నగారి యెద వచ్చు కాలము సకలము గనఁజాలు కౌశికముని మాటిని సైతము మన్నింపదు?

తే. గీ. వేఁచి కామాది బీజ మవిద్యనియతి
జ్ఞానదృష్టిని గడియించు కారణమునఁ
గడచినది రాఁగలదియు నౌ కాలములను
వర్తమాన సమానతఁ బడయఁజేసె. ౩౪.

రా— పూజ్యచారిత్రువిశ్వామిత్రు నుతింపఁగలమా?

తే గీ. పరమపురుషార్థ కారణ బ్రహ్మతత్త్వ
వేది యయ్యు గృహస్థాశ్రమోదితములు
స్వర్గసాధనములునైన జన్నములను
లీలఁ జేసెడు నాచారపాలనమ్ము. ౩౫.

మఱియును

చ. అడఁకువ మ్రొక్కు వేల్పు దొర యాదల చాగపుఁ జెట్లపూల వెం
బడిఁ బ్రసరించు తేనెలను పాటల నార్ద్రిత, దేవలోక మ
ప్పుడు పసుపం ద్రిశంకు నరపు సృజియించిన వట్ల యుండగా
విడిచిన సన్నకుండలన వింత యొనర్చెఁ దపస్సమగ్రతన్. ౩౬.

ల— (ఎదుటఁ జూచి ముదముతో)

క. తన జన్మపుఁ జేఁతలచే
తను వేదార్థమును ఫలయుతముఁ జేయుచు వ
చ్చెను మన కులపతి యిదిగోఁ
గనుఁగవకుం బండువగుచుఁ గలుషము లడఁపన్. ౩౭.

(తరువాత దీక్షావేషము దాల్చిన విశ్వామిత్రుఁడు వచ్చుచున్నాఁడు.)

రా— (చూచి గౌరవముతోఁ దమ్ముఁడా! లక్ష్మణుఁడా! చూడు.)

క. మన గురుఁడు నేఁడు శ్రుతి చో
దన వత్క్రత్వంగ ధృతిని దద్దమెఱయ, నా
త్మ నియమపుఁ దేజమునఁ బు
ట్టిన సిరిఁ; యొసకం బెసంగు రీవిం దాల్చెన్. ౩౮.

విశ్వా— (కొన్ని యడుగులు నడిచి సంతసముతో) అపుర పేరు తలపెట్టిన కర్జము నెఱవేర్చినట్టె తలంపఁగంటిమి?

ఉ. జన్మపుఁ దిండులం దనుపఁజాలెడి యీవిధి యల్పశేష మ
య్యె; న్నిహత న్సుకేతు సుత నిష్ఠ సపుత్రక, రాముచే నొన
ర్చు; న్నలినాక్షి శంభు విలు దున్మి కరగ్రహణ మ్మొనర్చి యీ
సన్మతుఁ డింద్రకార్యములజాడ మెలంగ భజింతు సుస్థతన్. ౩౯.

(రామలక్ష్మణులు లేచి చేరుచున్నారు.)

విశ్వా— (రాముని గడుఁ దడవుగని గారవమును గోరికయుఁ గడలుకొన)

ఆ. గీ. ఈ మహానుభావుఁ డిట్టి దట్టిదనంగ
రాని మాయచేత రఘుకులాధి
నాయకుఁడయి విహృతి సేయుచు మా మది
మునుఁగఁ జేయు నమృతపూరములను. ౪౦.

(ఇద్దఱు నొద్దకరిగి) దశరథ నందనులు రామలక్ష్మణులు మ్రొక్కుచున్నారు.)

విశ్వా—(కవుఁగిలించుకొని) అర్భకులార? యొండేమి దీవింతుము.

ఆ. గీ. ప్రాప్తపాలనంబు నప్రాప్తలాభంబు
మీరొనర్ప వజ్రధారి యాయు
ధములు ఛత్త్రచామరములవలె నగు నై
శ్వర్య చిహ్నమైక ఫలయుతములు. ౪౧.

(ఇద్దఱు మాటాడక తలవంచుకొనుచున్నారు)

విశ్వా— (నవ్వి) అర్భకులార? యిచ్చోటంత పరికించితిరా! మా యాశ్రమ భూమి యింపు నింపుచున్నదా! జడదారుల సదారత నైన రోసగించుచున్నదా!

ఇద్దఱు— (వినయముతో) తపోధనా!

ఆ. వె. ఎవరికు చాలు? నిర్జయింప నియ్యది రమ
ణీయమగును యరమణీయమగును;
దీనిఁ జూచుచున్న మా నెమ్మనము రజ
స్తమము లుడిగి శుద్ధతమతఁ జెలఁగె. ౭౨.

(అని నందఱు తగునట్లు కూర్చున్నారు)

విశ్వా— (భావగర్భముగ నలఁతి నగవుతో) బాలురాలా!

ఆ. వె. ఈవనములఁ దపముఁ గావించె నాటకుఁ
బ్రాంత గుజ్జు తపసి వానిఁ బోలె
మిమ్ముఁ జూడ లోచనమ్ములు బహుకాల
మునకుఁ దెఱచి రిచటి మునులు నేఁడు. ౭౩.

(ఇరువురు నించుక సేపు తహతహపడుచున్నారు)

విశ్వా—(తనలో) ఓహో! హెచ్చరిక వెనువ వీరి మనమ్ము బూర్వజనన చరిత్రము మఱ తలఁపఁ జేసితిమి. ఇంతయె చాలును. వేఱువస్తువున నాకర్షించెదను. (పడమటఁ బొడగాంచి పైకి, వెఱగుపాటుతో) అపుర హాసముఁ గట్టు కాశ్మీరపుఁ గుంకుమపు పడి వలువాతి సంజతీవ మొదటి గుత్తి వేవెల్గుం గడ పడంతులు చేసేత నీళ్ల తొని కడ పరకం జేర్చిరి.

(ఏనుగుతో చనుచు) తే. గీ. ఆ. స్ఫురించుతఁ గైరవ మఖిల దిశలఁ
బీల్చుఁ గాత మా. వెన్నెలపెరుఁగుఁ బిండిఁ
బొట్టవోసికొను చకోరము లపరగిరి
కొన కిదిగొ జేరెఁ దమ్మి మేల్కొల్పు దివియ. ౭౪.

(కలయఁ గనుంగొని)

ఉ. గాడిదజోటిపీనునెఱ గల్గి, యుపాంతములందు నుంతపా
ఊమతమంపుటున్నిఁ దనుపా జిగి వెల్గుల కేఁడు నాఁచుచు
న్నాఁ డతెము త్తలౌచటక నారుల కాకుల మంగళంబులం
బాడు వసుంధరాజముల వాళి సమూహమునుండి చూచితే. ౭౫.

పెండియు.

తే. గీ. కడలి నీరులు మంత్రసంస్కార సంయు
తములు సేయుచు వేదత్రయమయాత్మైన
జ్యోతి యాదిత్యుఁడు మునుఁగఁజొచ్చె నిదిగొ
వేయు భువనము మోదాబ్ధి వీచిఁ దేల. ౪౬.

రా— (కలువఁకులు దిలకించి)

తే. గీ. గాటముగు తిగ్మదీధితి కరములఁ గడుఁ
గాలి చల్లారినట్టులు నీలరూప
మొందె దిక్కులు; నీరుల యొడయని దెస
యో? క్రమమ్మున నొందుల యోజఁ గనెడు. ౪౭.

ఇంకను,

చ. నెరసిరిగాంచు నాశ్రమపు నేలలు జన్నము నగ్నివంటవైఁ
బరఁగెడు ధూమము ల్క్రాణిగ పార్శ్వలెఁ బాలిఁగ దిక్కు గోడలన్
స్వరములు దీర్ఘమైనఁ దుది సంజను; బ్రాఁ బలుకుల్వతించు బా
లురు గడు హెచ్చఁజేయఁ దమలోఁగల పోటిని; దన్ను వీనులన్. ౪౮.

విశ్వా— బాలా? రఘుపాలా?

మ. పగలెల్ల న్నవదు నీడలే తమవి పర్వ న్నెవ్వు లన్నింట నీ
జగమిప్డొప్పెడు నీలకంచుక పరిచ్ఛన్నంబు నాఁ; బ్రక్కల
న్నగుల న్వారిధి, రత్నసానువు నెడ న్రాజిల్ల, గాఢాంధకా
రగతి శ్యామ ధరిత్రి చిత్రతనువై రంజిల్లఁగాఁ జేసెడిన్. ౪౯.

ల— (వినువుతో) క. ఎదియగు నెల్లెడ వెలుఁగే;
యదియే యొండుతలి తమమొ యవు దిక్చక్రం;
బిదియేమొ వింత విష్టప
సదన వినిర్మాత ధాత చాతురి యారా. ౫౦.

(ఎల్లెడంగాంచి)

మ. కడువెల్గు న్గణదీప్తరత్నముల నాగశ్వభ్రము; ల్వ్రాచ్చు ని
ప్పుడు గోకీహృది సూర్యకాంత దహనమ్ము; ల్రాపుసేయంగ ని
ర్గడల న్నాటకముగాఁ బవల్విసియుఁ జూర్ణంబైన సంధ్యాగ్ని పె
న్మిడుఁగు ర్లట్టు లడంచుచు న్దమము నెంతేవెల్గు దీపోఘముల్. ౫౧.

రా— (చూచి)

మ. కను విశ్వంబకటె; నుండెనిల్లె; దెస యొక్కండే, నిమిత్తంబు లే
మిని బ్రాహ్మ్యాదులు వాడరేరు; కనుబల్మిం జెందు కందే భయం
బెనయుం గాటపుఁ జీఁకటిం బడవుఁ దే లే నెంచుఁ బాముండె నం
చును; హేస్తుత్తిడఁ గానరామి సారమిచ్చు న్వీఁడట న్బాధముఁ. ౫౨.

క. జన నయన గోవులను దో
లొక్కనిపోయెన తనదు వేయిగోవుల తోడన్
దినకరుఁడు గలపి; యా కత
మున నే యీ గ్రుడ్డితనము; పో, గా దిరులన్. ౫౩.

మఱియు,

క. తినఁ గాష్ఠాఘుముఁ దద్దయు
ఘనమవు తిమిరంపుఁ బుర్వుగమి, చుక్కలు నాఁ
గనఁబడు చిల్లుల మొత్త
మ్మునమండి వెలుంగు లనెడు పొడులువడునొకో. ౫౪.

(తెరలో నలబలము. అందఱు వేగిరపాటుతో వినుచున్నారు.)

(వెండియుఁ దెరలోనే)

మ కనుగొలందెఱనేసి గ్రుడ్లు తిరుగంగాఁ జేయుచు, న్గొట్టుచూ
డను బల్సందున వర్ష్యనెంపమూడి నాల్క న్మాటికి, న్జీఁకటిం
దన నేఁత ల్దెఱనోటవెల్గు శిఖిమంట న్గన్పడ, న్గ్రిద్దల
న్వీను రౌద్రంబుగ నాడుఁ దాటక యిదే నింగి న్గడ ల్వాల్గిటన్. ౫౫.

ఇంకను,

తే గీ. కురియుచును నెత్తురి త్రేతాగ్ని కుండములు ము
నుంగ ధారలఁ జుట్టుకొనుచు రిపుదు సు
బాహు మారీచ ముఖ్యు లుత్సాహ విహిత
సాధు జంతువిహింస నోత్సవులు మమ్ము. ౫౬.

విశ్వా— (తలఁపుతో) ఆహా తాటకయా? నాయనా! రామభద్రా?

ఆ. గీ. మా నెలవుల వేదమాన్యక్రియలమాన్చు
మాను పొదిఁ జంపఁ మాను శంక;
వధవిధాయులగు సుబాహు ప్రముఖులతోఁ,
(గొనుము విల్లు) మన్నిగొనుము దీని. ౫౭.

రా— (కడురోఁతతో) మహాత్మా? ఆఁడుదానిని దీనిని (ఎట్లుహింసింతును)
(తెరలో, మొఱ్ఱో, మొఱ్ఱో, అయ్యా? విశ్వామిత్రా? ఎంతదడవుదానవులవలని పరాభవ మోరువఁగలము) శరాసన మెక్కిడిన దాశరథిం బనుపుము.
రా— (చిఱునగవుతోఁ దెరకెదురుగఁ జూచి) బాలకుని? ఇంచుక సేపు తాళుము.

తే. గీ. అయ్య గురువును బిలువ; కత్యల్పమిద్ది
విధి గురుతరంబు నీ సెలవే? కుశాత్మ
సంభవున కాత్మజుఁడు మధుచ్ఛందునకును
ధర్మపుత్రుఁడు నీకు భేదంబు గలదె. ౫౮.

విశ్వా— (ఇంచుకనగి) ఉక్తి ప్రత్యుక్తులు మానుఁడు. ఇదిగో నీ తపోవన విఘాతము మిక్కిలి దాసినదియ.
రా— (వెతతో) (తనలో)

క. అను శాసించుచునున్న
మ్మని కుశజుండన్న యేమి పొందును శంకన్;
బనిలేదు; శాస్త్రమే యీ
మునుల పలుకుల కనువృత్తిఁ బారయును గాదే. ౫౯.

రా— (తనలో)

ఆ. గీ. ఏను గురుపునాజ్ఞ నిపు డొనరించెడు
నింతి హతియుఁ బాప మిడదు; సిగ్గొ,
నేఁడు నిలిచి రేపు నీ రైడు మన మలఁ
తులము గనులుమూసి గెలిచినాము. ౬౦.

కాని

తే. గీ. ఎపుడు నీ జను లతికుతుకపరులగుచుఁ
జక్క నా నడి తప్పెటఁ జఱవ నిది, జ
గత్త్రితయసాక్షి నక్షత్రకాయధారి,
సిగ్గు వడుఁ గుల గురుపు వసిష్ఠమౌని. ౬౧.

(తెరలో)

ఆ. గీ. సూర్గులార! జన్నములు చేయనేల, మా
కత్తివాయి యిదిగోఁ గలదు. దారి
దూరతరము గాదు చేరుకో స్వర్లోక
మరయ లేక సుచిర మలఁత చనునె. ౬౨.

రా— (విని కినిసి తొందరతో లేచి) అడంకువతోఁ జేతులు దోయిలించి)

ఆ. గీ. దశరథునకు నేను దనయుఁడనై పుట్టి;
విల్లుపట్టి వేఁడి వెల్లుకొలఁదుఁ
గ్రొత్తకండు మొలక హత్తింతు నిదియేమొ
యని యకొంకు నెడఁద వనితఁ జంప. ౬౩.

క. తగు నరయమి; లోఁగొను మో!
భగవానుఁడ! గాధిసంభవా? నీపలుకే
యగు మాకు ధర్మశాస్త్రము
జగదఖిల హితోపదేశ సద్గురుమౌళీ. ౬౪.

(మొక్కి తెరవంకఁ జూచి) జడియకుఁడి సంయమధనులారా?

క. ఈ రజనీచరసేనల
దోలింపఁగ రాముఁడాగతుఁడు; నా చాపం
బారయుఁ డిది కౌశికజమఖ
వారి కణమ్మునకుఁ దుల్య బలవంతము గాదె.

(అని చాప మారోపించుచు వెడలెను)

ల— (ఊహముతో) (తనలో) పున్నెమున నన్నగారి చిన్నయీడు రాచబిన్నతోఁ
గూడిన దగును. (తెరకెలనికిఁ జూచి సంతసమును గనఁబఱచుచుఁ బైకి మహాత్మా!
కుశికజన్మా! చూడు చూడు మెదుట నన్నగారు విల్లు చేకొనఁగా.

తే. గీ. అనిల బాణము దాఁకి దిక్కులుటఁ జచ్చి
బ్రతికె మారీచుఁడు; సుబాహు మృతుఁడు; నలుకి
యిలను పైచినఁ గృప వింత, యేవ నగవు,
కనలు, జడుపూఁపఁ గనుదాటకను మానితత్తి. ౬౬.

విశ్వా— (చూచి) నాయనా! లక్ష్మణా! మే మద్భుతానంద పరవశులము; పలుకఁ
జాలము; పోనిమ్ము; పలుకవలయు నదిమాత్రమేమున్నది ఈ ప్రతిష్ఠ మీకు నేఁడు
గలిగినది కాదుగదా?

మ. విలు మౌర్వీరవ భీకరమ్ము దివిజద్విడ్జైత్రముం బూను మీ
రలు దేవేంద్రు శచీకుచమ్ముల లతల్ వ్రాయం గృతిం జేసి నా
రఘుపుత్రీ యశో విశోధిత సమస్తాశాంతరాళాం బర
స్థలు లిక్ష్వాకు మహాకులీనులు నతత్రాణ స్వభావోన్నతుల్. ౬౭.

ల— మహాత్మా? చూడుము.

తే. గీ. నేఁడు రేడ్రిమ్మరుల [illegible] నీల్గి చేఁల
యనెడి ప్రభాధికారి కాకుండ [illegible] నము
వైన యాధాన [illegible] వెంతు
నీదరికి నాయ్యఁ దేతఁడు [illegible] మిమ్ము న్బ్ర. ౧౮.

—(రంగముఁ జాొచ్చి వెలుఁగ నాటు నీలునగవులతో)

తే. గీ. అరవి వసిష్ఠ ప్రముఖ సాత్మజుండు
గురుల మున్వారు రఘుకుల నరపతులకు
నీ మహాముని యాజ్ఞతి నేనునర్చి
నట్టిదియు శ్రీవశము సుఖపెట్టు దకట. ౧౯.

(తపోవన మవలోకించి)

చ. దరిఁ తుహినాంశు వెన్నెల హతంపడు చీఁకటి తీవగుంపుల
స్ఫుటమగు జన్నపుం బొగల బాతులు గప్పఁగ నింటి పాత్రి; లం
బరములు చక్కఁగా నదికి చాలురు, గట్టఁగరే, పిచుక్క; ని
ద్దురగొన నాగవల్లులిపడు తోరణ నేయు మునీంద్ర గేహముల్. ౨౦.

(ముందు చూచి)

మ. కయిపట్టెఁ గడు వైపు వెన్నెల విహంగంపుంగనుంగుంపురు
క్కయు, మెచ్చె మనుపోఁచు వె; ల్గతిమనః కాంతాళ్ళి నీలాంబరు
డ్నయన ల్వీడక యుండ ప్రాద్దరి మరుం దాఁ బూఁటకాఁపోచు మా
నయన ద్వంద్వమున స్సుధాంజనమిదు న్నైత్యంబుఁ బెంపారఁగాన్. ౨౧.

పెండియు.

మ. తెలుపందింపఁగ భూధరాగ్రములకు దీపించుచు న్దమ్మిఱే
కులు నూత్నమ్ము లడంచు దీక్షఁ గొని వెల్గుల్గాన్ని సౌధాకర
మ్ములు దూఁడు ల్బలె, నీ తమోమయ మహాంభోరాశి సంక్షుబ్ధనై
వెలివుచ్చు న్నరుపు ల్వడి న్వెలయఁబో విశ్వంబు నా జానగున్. ౨౨.

విస్మయముతో,

ఉ. కనరాకుండినఁ జంద్రుఁ డిప్డు నుదయాగ్రమ్మందుఁ, బోగ్యమ్మునం
చును ముంజీఁకటి మొత్తము న్వెలుఁగుచే; చూడున్ల ల్మదంబందఁ జే
యుమన్; దిక్కుల్ వ్యాపించుఁ గల్వలన్; గం దొందింపఁగా వెల్లడి,
న్ననవచ్చు న్బయి కీతఁ డీయదనున న్నావ్య ప్రకాశంబుతోన్. ౨౩.

సంతసముతో)

ఉ. ప్రాయము గుంగుమంబున న[illegible], పెను[illegible]ండ్ల యేల్బడిం
జేయుచు బొట్లు మోము[illegible]కు, [illegible] శాశ్మ[illegible] నిట్రాణుల
[illegible]యుచు వేల్పు[illegible] రామ తెరుర్కొని యిచ్చు దూర్వల
న్మేయుట[illegible] సహస్ర[illegible] నించెదు జందురు[illegible]డంబిదే. ౨౪

ఇంకను,

మ. [illegible] దుంకుమంబు పోడుతో [illegible]బున [illegible]
[illegible] వెల్లు మ[illegible]ట్ల[illegible];
[illegible] హరించుచు, [illegible]వులు [illegible] క్వాకుల, న[illegible]ంపం
చపల, న[illegible] జేయునం[illegible] [illegible] మీ వ్యోమమున్. ౨౫

మ. బహుల [illegible] డిరుకోనుచే [illegible] నీ [illegible]యగా[illegible]ంచు స
[illegible] దొగలచ్చి గులు[illegible]క రము [illegible] న్మధించు; న్నిలో
చ్చయ [illegible] బుల నాగు; [illegible]కయొడ జాయ [illegible]హించు న్నిల
న్మయిం బ్రాణంబులు పట్టు వైవడి [illegible] న్మేషంబున న్గంపిలన్. ౨౬

(వెన్నెల వెల్లరసి)

మ. తమ [illegible] [illegible]ల్లగండములచేతం[illegible] [illegible]
ధ[illegible] [illegible]ండు కరంబు ల, [illegible] క్రిందం దేటెనో నీడవం
[illegible] జందు వెలుంగు [illegible] [illegible] [illegible]
[illegible]; నీడలసాకునం [illegible] [illegible]ంచంబులన్. ౨౭

([illegible])

తే. గీ. [illegible] తరుల క్రింద
[illegible] న్యాయమున వ్యా[illegible]
వెలుగు, [illegible] వెన్నెలపులుగు [illegible]
[illegible] [illegible] [illegible]యుకదసి. ౨౮

(అ[illegible])

తే. గీ. [illegible] చీకటి [illegible]
కాక [illegible] [illegible] జక్క[illegible];
[illegible]ములం [illegible]లోం [illegible] తలుము
కొనలుగోయని నెల [illegible]. ౨౯

మఱియు నిపుడు,

చ. జలజల నెల్ల సౌధముల నాఁగదు నీళుల చిన్నిగుత్తుల
న్నొలిచెను నిండు రత్నములు ప్రోవులుగాఁ బ్రతి కందరంబున
న్స్రొలుకడఁ దెల్లఁ గల్వమడి లోఁగిలి మొగ్గల తప్పుదీయు వె
న్నెల బలుజాలు చందురుఁడు నించి తటంబులఁ బొర్లఁజేయుచున్. ౮౦.

(నడుచుచుఁ బైకిఁ జూచి)

చ. తరుణలతాల కోమలము జూచ్చిన జంద్రుఁ డిపంచె నవ్వె; దం
డురు గద కందదంబును; దోఁచెను నసత్యముగానె యద్ది; ని
ష్ఠురుఁడగు రాహుకోఱలను జొచ్చిలు కాటుల గాయముల్ పడ
న్నరమరదైన బెజ్జములఁ గాన్పడు మిన్నె యిదేఁ దలంచెదన్. ౮౧.

వెండియు

చ. వెలుఁగులు సాన నెల్లెడలఁ బ్రేలెడు నబ్బుల యట్లు, పెద్దము
క్కలవలెఁ జుక్కలు న్నెరయుఁ గాన నభంబున; జన్మసిద్ధమా
మలినతగల్గు నీ నెలయు మానక పట్టుట సూర్యబింబము
న్బలమగుచేతి నేర్పుగల త్వష్టను యంత్రమునందు నిల్చెడిన్. ౮౨.

—— (కలయం గనుంగొని)

తే. గీ. ప్రచుర తమములు చీఁకటి రాత్రుల, నివి
ప్రవిరళములు వెన్నెల రాత్రుల నహ్నఁ;
గనుక మిగులఁ బూర్వ సంజ చిప్పుఁ గలవి
చుక్కలనె పోఁతపోసె నీ ప్రభాకరుని. ౮౩.

(నవ్వి)

స. కమలంబు లివిముఖంబులౌటను దశాగ్రస్తాదయకౌద్వయా
నమ్మృతిస్తేయమున నన్నధాకిని గిన్నాపాయముగను స్త్రీంచఁ జూ
చి, ముఖీశుండను నిట్లు మెచ్చి హరిణాక్షీ వక్త్ర సౌన్దర్య పు
ణ్యము శాస్త్రోక్తనిదానసారముగ సాక్షాత్కృతముం జేసెడిన్. ౮౪.

—స్వా—— అన్నికడల నవలోకించి, ఔరా! చేరి తప్పినా సత్యము స్వాంతముగఁ గానక మోసపోదురు. ఔఁగా.

తే. గీ. తెలివిదెసబంధుఁ గుముదము ల్తెలివిఁజెందుఁ
దినను పెన్నెలపెరుఁగు పిండివి జకోర
ము లుపరంభకు లభ్రిత న్నని సుధాంశుఁ
డనుచు నిది యొట్టి వగను విఖ్యాతరక్తి. ౮౫.

రామునిం జూచి యానందమందహాసముతో) ఔర యీ పోటుఁడు పిన్నతికపుఁ గలని గెలుపుతోఁ దిరిగివచ్చియుఁ దాటక గీటడఁచుట నేవపడుచు బిఱానఁ జేరఁడు (లక్ష్మణుం జూచి) కుమార లక్ష్మణా మన యీ చరిత మీ మాని మాపు సిరి దొరఁగుచున్నది.

తే. గీ. తోఁచు నిప్పుడు రామచంద్రుండు ధాత్రి
చరితమోహరుఁ డెటు; నీ స్థలము, మునుల
కన్నుల వికస్వరమ్ములఁ గలుపఁజాలు తఱి
చు గల యది వోలెఁ బొనరించుఁ జూడ్కికింపు. ౨౬.

(పరికించి)

తే. గీ. కడలి నుబ్బించు నితఁడు పాల్కడలిపట్టి
కన్నులకు ముదమిడు నత్రి కంటిపాప;
వేల్పులందఱకును సమప్రియుఁడు చక్క
నడరు సోముఁడు శచిగేస్తు సన్నపాత్ర. ౨౭.

రా— (సిగ్గుపడుచుఁ జేరి) మహాత్మ. కుశికాత్మజన్మా? మ్రొక్కెదను.

విశ్వా— స్నేహ బహుమానములతోఁ (కౌఁగిలించుకొని) నాయనా? రఘుకుల నందనా! ఇట్లే,

క. పరమఫలము యజమానుఁడు
పొరయు క్రియ ల్వేదమూలములు సేయుచు మే
మరి సంహరణ విచక్షణ!
పరిపాలించుటను నీవు బ్రతుకుదు మెపుడున్. ౨౮.

రా— గురువచనము శిరసుతో నేకరించితిని.

విశ్వా— (ఆలపు దమ్మంటిన రాముని కపోలము దుడుచుచు) కుమారా! గారవుఁ జెలి సీరధ్వజుఁ డొనరించుచున్న జన్నపుఁ జేఁత యిపుడు రక్కసి పెక్కువ యిక్కట్టుచేత నేమయ్యెనో యని నిక్కముగ నామెద వడఁకు వడువునున్నది.

రా— (మన్ననతో) నేఁడు నీయుల్లోకములకు నందరాని గారవుఁ జెలియనా వలుకేమియొ గొప్పతనముఁ జెందించుచున్న యీ సీరధ్వజ నామధేయుఁ డెతఁడు.

విశ్వా— రఘునాథ. వత్సా! విదేహదేశముల రాజధానిని మిథిలను వినుచున్నావా!

రా— ఇందెల్ల నేల యేఁడు లెక్కడలేని నెలతాల్పు విల్లును నాగటికొన దున్నిన మన్నె తల్లిగ నగర్భజన్యయైన కన్యయునని పవిత్రములవు రెండు విచిత్రములు జనులు పలుకుదురుగద.

విశ్వా— (నవ్వి) అవును.

రా— (అభిలాషతో) తరువాత. అందేమి.

విశ్వా— క. వినుకెంపువేల్పువలన
న్గనె నేతఁడు యాజ్ఞవల్క్యఘనమౌని ముఖ
మ్మున బ్రహ్మవిద్య యీ వర
జనపతి సీరధ్వజుండు సాధారణుఁడే. ౬౯.

అస్త్రసంన్యాసము చేసిన యీ ప్రాఁరాచతపసి దీక్షావిలోప వితర్కము నన్నుఁ గలంచుచున్నది. కావునం జిరంజీవులారా యీ మాజన్నపు మిగులు ముగించి వేగమె మిథిల కేగెదము.

రా— (సంతసముతోఁ జే యద్దుపెట్టి) తమ్ముఁడ! లక్ష్మణుఁడా! మాకును గొన్నాళ్ల తాలుపు చేతఁబూను వింటిపైఁ దడవులం బట్టి వేడుక గలదు.

ల— (పరియాచకముగ) పూజ్య యగర్భ సంభవయునవు రాచకన్నెయందును.

రా— (కినుక సేయునగవులతో) ఔర నీవు వేరె యేదొ ప్రహసనము ప్రస్తావించుచున్నావు. (మునిం గూర్చి) మహాత్మా! ఇక్ష్వాకు గోత్రగురూ! మీకిష్టమెద్దియొ (అదె మాకుఁ గరణీయము) అనఁ దిరిగి యందఱు వెడలిరి.

గద్యము. ఇది శ్రీమత్కేసినకుర్తి వాసేశ్వరకృపాపాత్ర ఆత్రేయసగోత్రాశ్వలాయనసూత్ర సనామకన్యావరిణేత్రాకుండి వేంకటవిపశ్చిత్పుత్ర సీతారామాగ్రజ ద్వివేదివంశమౌక్తికసోమనాథదేశికప్రసాద సమధిగతాలంకారశాస్త్ర వ్యాసమూర్తి శాస్త్ర్యాంధ్రీకృత భట్టమురారిమహాకవి ప్రణీతానర్ఘరాఘవనాటకమునం గౌమారవిక్రమ నామకము ద్వితీయాంకము సంపూర్ణము.

తృతీయాంకము.

(తరువాతఁ గంచుకి ప్రవేశించుచున్నాఁడు) ముదిమి నిలువలేం దొట్రుపడుచుఁ
గొన్ని యడుగులు నడిచి తన్ను వగపునం దిట్టుకొనుచు)

చ. కన వినఁ జక్కఁగా నడువఁగా నుడువ న్బని సేయ లేకయుం
టి, నవనిపాలకు ల్ప్రియపడ న్మహాస్యరసప్రధాన వృ
త్య నటు నొనర్చె దీర్ఘముగు నాయువిఁగ న్నరలన్నవన్నియ
న్బనుపడఁ జేసి యాటమెది బాగుగ నార్పఁ దలంచుచున్నదో. ౧.

(ఎదుటఁ జూచి) ఇదిగో సీతాపాదసేవిక కలహంసిక.

కలహంసిక— (రంగమున ప్రవేశించి) అయ్యా? మ్రొక్కెదను.

కంచుకి— అమ్మీ. కల్యాణివగుము.

కల— అయ్యా! బహుకాలమునకుఁ దమ దర్శనము. (అయ్యాను) తా మెచ్చటినుండి (వచ్చుచున్నారు)

కంచుకి—(ఆలోచించి) అమ్మాయీ? విశ్వామిత్రమహామునిసాటిలేని వింత వసివాండ్ర నిద్దఱిం దోడ్కొని యజ్ఞమొనర్చుచున్న సీరధ్వజ మహారాజునకడకు వచ్చుట నీ వెఱింగినదియేకా నడువనేల.

కల— అవును. అయ్యా! వారిపేరును మహిమయును విన వేడుకపడుచున్నాను.

కంచుకి— అమ్మీ. నుడివెదను.

చ. నిశితము లేని కైదువులు నిర్జరవైరిసరోజదృగ్వ్యథా
వశగత మూర్చ్ఛఁ గాఢ్చఁ బెనుప న్ప్రియ ఘుమ్కృలతోఁడు వజ్రమా
త్మశయమూతోడ నంటఁడు సమస్త సురాత్మక సూర్యవంశ్యుఁ డా
దశరథుఁ డొప్పఁ జెందు నయతత్పరత న్ధరయెల్ల నేలుటన్. ౨.

తే. గీ. వీరలిద్దఱు నా మహావీరు సుతులు
రామలక్ష్మణ నాము లగ్రజులు వీరి
తోడఁ బుట్టులు భరతశత్రుఘ్నులు, కవ
విడువ కెప్పుడుఁ జరియింత్రు వీరు ప్రకృతి. ౩.

కల—మనయింట రాచకన్నెలు సీతోర్మిళలు మాండవీశ్రుతకీర్తులు నుబలె. (అరసిహర్ష మభినయించుచు) ఔరా యీ కుమారులు మహాకులసంభవులుగదా! (ఇంచుక నేపు మిన్నకుండి వెచ్చని నిట్టూర్పుపుచ్చి) మన కిట్టి యదృష్ట మెట్టు గలుగును.

కం— భగవంతుడు. దేవబ్రాహ్మణానుగ్రహమువలన సమస్త శుభములు గాఁగలవు.

ల— తరువాతఁ దరువాత.

ంచుకి— ఆకతమూనం బెద్ద లంతిపురి నెలంతలు వేఁడ నా[illegible] వంగడపుఁ జిన్ని కొమరులం గని మరలి వచ్చుచుండం బురోహితుండు శతానందుండు నన్నుఁ బిలిచి రాజకన్యల సౌభాగ్యదేవతల నారాధింపఁ బనిచెను.

ల— (సంతసముతో) అయ్యా? భాగ్యంబగు శతానందుని వచనము నిక్కముగ నెల్లరకు సమ్మతము.

ంచుకి— అమ్మ? అంగిరసుఁ మనుమండు [illegible] పలుకండుగదా.

ల— కావున నయ్యన్న ముక్కంటి విల్లు మోపెట్టింపుచుట్టు[illegible] జనకుని ప్రతిన తెగువను రఘువంశసుందరుఁడు నెరవేర్చునని తలంచెదవా?

కం— పుత్రీ నమ్ము, నీ సంశయమడంగ యోచించుచున్నాను. అట్లైనా:

చ. సవనము [illegible], సురశత్రుల [illegible]
లి [illegible] కొలఁకుల సదేల [illegible], [illegible]
సవిత్ర [illegible] బిల్వసంగతిఁ [illegible]
సువిధుని [illegible] సినవచ్చెఁ జెప్పనా. ౪.

కల— ([illegible]) అయ్యా? వార్తావిశేషము దెలి యుటచే వ్యాకులపడుచున్న డెందమును బాష్పలోచనచే విసూదింపఁజేయుచున్న రాచకన్నెను జూచి పోవచ్చిన నే నిమ్ముఁ జూచి పరాకుపడితిని. మీ రిపుడు సురశత్రుల పేరెత్తుటచేఁ దెలఁపునకు వచ్చెను.

కం— (వంతతో) నీ [illegible] గలంచు నంత వార్త యేమయ్యది.

కల— సీతాదేవిని వరించుటకు రావణ పురోహితుఁడు వచ్చెనఁట.

కం— (దానియం దనాదరముఁ గనఁబఱుచు నానందమున మందహాసముతో) ఈ వార్తచే వ్యాకులపడుచున్నది [illegible] యిట్టి [illegible] నెఱుం గునా? నిశ్చయ [illegible] సంగీతములు [illegible] గావించి [illegible] దారిం గాలిడఁ జూచుచున్నది.

కల— అవునయ్యా? [illegible] మీరు [illegible] నానమానిని నే నిపు [illegible] గొన్నది యొకటి యేటఁ దెలిపెదను.

మ. నిరభిప్రాయము [illegible]
వరుల న్నిబ్బముల గూర్చుమంచుఁ బలుమార్ప్రార్థింపఁ గల్యాణి తాఁ
గరయుగ్మంబున [illegible]
మురము [illegible] యున [illegible] స్పందనమున్. ౫.

కం—(సంతసముతో) ఈపుత్రి ప్రతికేయున్న మేను వైదేహి జవరాలింజూచి యానం-
దింపఁ గంటిమి (చిఱునగవుతో) వైఁ వై.

కల— పిదప నావచనములు మూర్ధరాంద్రగుట మఱిమఱి నిర్బంధింప సిగ్గుపడుటకును
సిగ్గుపడుచున్నది.

కం— (నగి.) అమ్మ? యీను బాల్య యౌవనసంధియందున్నదిగదా,

క. ఈయాటోన బాలిక మన
నే యింతయును నమ్మలేక యితరుల కెఱుఁగం
జేయక మంత్రమ్మున న
త్యాయత జలము మదను మనుప నతి కుశలులుగా. ౯.

కల— (సిగ్గుతో) నక్కఁగ వర్ణించుచున్నావు. నీ పలుకందలి యనుభవమాన
కును సరిగ నున్నది.

కం— (మఱియు నవ్వి.)

సీ. అపుడు మొత్తందనమంది సుందరమగు సకలాంగములనుండి జవ్వనంబు
గట్టితనంబును గుట్టగాఁ గూర్చి సృజియించినట్టులు చెన్నుమీఱు
వక్షోరుహంబుల వైభవంబందుచు క్షణవర్తి వినయధార్ష్ట్యములు మిగుల
మధురస్మరోన్మేషమానితలగు జవరాండ్రు చందన మలయానిలేందు

తే. గీ. మధుసమాగమసమయసంపన్న కుసుమ
రససిషేవణమత్తాళి విసరఝంకృ
తి కమలాకర ముఖ సువిదిత పదార్థ
తతుల నెవ్వానికన్న సన్మతికిఁ దగరు. ౨.

కల— (నవ్వి) కావునం గానిందు మీరేదియు విననులేదు; నేనేదియుఁ జెప్పనులేదు.

కం— అమ్మ యీ వృత్తాంత మిప్పటికిని రాజునకు విశదముగాదా? అయిన నగునా.
ఇంతమాత్రమున నేమి మునిఁగిపోవును.

కల— వీని యాశ నాశమొందుత. రావణుఁడు దేవి పెండ్లియాడునా?

కం— (విహసించి)

తే. గీ. అధిక బలవంతులకును బ్రాణాంత మలిక
నయనువి ల్లిదియేమొ విఘ్నంబుగలుగ
నఖిల భువన విజిత్వరుఁడయ్యు నెవఁడు
పెండ్లియాడును? జనక భూవిభునిపుత్రి.

దశకంధరు ననుసరింప మహాక్షత్రియుఁడు విదేహరాజు తాఁ బ్రతినమార్చువాఁడును
గాఁడు. కాఁబట్టి యిది యించుకయు సార్థకము గాదు.

కల— (నిట్టూర్పుపుచ్చి) ఇట్లగుఁగాక. అయ్యో? ఇప్పుడా రామలక్ష్మణు లెందున్నారు?

కం— ఇదిగో వేలుపుటింటి యరఁగునందే.

తే. గీ. ఘనులఁ గౌశిక వైదేహ గౌతమాత్మ
సంభవులఁ గొల్చుచున్నారు స్వమతి మాను
ష తను ధారు లగుచుఁ జేరు జ్ఞానకర్మ
ఫలము లపవర్గ నిర్జరవసతులనఁగ. ౯.

కావున రమ్ము. మనము వచ్చి యెంతవడి మసలితిమి? రాజకన్యాగృహమునకే
పోవుదము. అని వెడలిరి. విష్కంభము.

(అనంతరము జనకుఁడు విశ్వామిత్ర శతానందులు రామలక్ష్మణులును
(రంగము) ప్రవేశించుచున్నారు)

జనకుఁడు— (సంతసముతో) మహాత్మా? విశ్వామిత్రా?

క. జామాత కలిమిగానమి
మామనమునఁ గొందలంబు మాన్పుచు రా నీ
వామోదం బొనరించెదు
నోముని యీ దినము సుదిన ముత్తమ నియమా. ౧౦.

మఱియు,

తే. గీ వెలయ నీ తేజు, మా దేశముల, వలగొను
సెగలొ నాహుతిగొను నగ్ని; చెఱుగు లడఁచి
నిరుల నుసగెడు క్రియల నాంగిరసుఁడు తన
కరమునను స్రుక్కు శిథిలము గా గ్రహించు. ౧౧.

విశ్వా— చెలీ? సీరధ్వజా? బహుకాలమునుండి నీదేశ మిట్టిదియె

తే. గీ. ఎందు వేదాంత దర్శనాస్పందమతివి
దండధారకుఁడవు నీ; వఖండ నిష్ఠుఁ
డంగిరసు మునిమనుమఁడు నగు పురోధ
యాతఁ; డం దెప్డు లగ్గ; యే యొగ్గులేదు. ౧౨.

(ఎల నగవుతో)

అల్లునిఁ గానమిం గలుగు నలజడియే మీ మడఁప మిగిలియున్నది. కాని నీవు సుఖ
దుఃఖము లన లోకముతోడి మాట. అవుఁగదా?

తే. గీ. యోగి యొకరుఁడు సూక్తములు ద్వయించె
తైత్తిరీయ యజుస్సు లుద్దామమహాని
యాజ్ఞవల్క్యుఁ డతండు నిన్నుపనిషద
శాస్త్రసిద్ధాంతవేదనశాలిఁ జేసె. ౧౧

లక్ష్మ — (రహస్యముగ) అన్నా? ఉపాధ్యాయుఁ డెపుడు వినుచుచుండు పవిత్రము నపరిమితము నాశ్చర్యమునగు సచ్చరిత్రముగల యా విదేహ మహీపతి యీతఁడా? యీతఁడా?

రా — (ప్రమోదానురాగములతో) నాయనా? యా బృహదారణ్యోపనిషదధికారి పురుషుఁ డితఁడే విరాగి శిష్యుఁ డీయనకు యాజ్ఞవల్క్య మహాముని శుక్లయజుస్సులు వాక్రొచ్చె. ఇంచుక నేను గనుంగొనియు)

ఆ. గీ. యతుల గెలుచునట్టి యా నిజగురునకు
గోసహస్రమిడిన గోసహస్ర
వల్లభ ప్రశిష్యు వైదేహు నాతిథే
యాగ్ర్యు నిపుడు గొలువనయ్యె మనకు. ౧౪

జన — (వినయముతో) ఎదో వేఱొకటి యిపుడు వలికితివంతుఁ డామె చాలినవారు మహనీయుఁడు సహస్ర మయూఖాంతేవాసి, శ్రీమంతుఁడు యోగీశ్వరుఁ డనన యాజ్ఞవల్క్యునొద్ద నధ్యయన మనునదియె మాకు గొప్ప కీర్తిపడగ.

విశ్వా — (నగి) ఓ మహాయోగీ

తే. గీ. కవులు నెఱుఁగరు యాజ్ఞవల్క్యముని యెట్టిఁ
డో జనక నరపతి యెట్టిఁడో యిటు మిము
నన్నెకరించి బ్రహ్మ నిత్యాత్ములఁ బ్రభుఁ
గాంచురు సహస్రశాఖ నిగమచయంబు. ౧౫

శతానందుఁడు — మహర్షీ? కౌశికా? ఇట్లు వీరు బ్రహ్మపదులు త్రిజగత్పావనీయ మహిమ లనుదము లె.

జన — (వైలక్ష్య మందహాసములతో)

తే. గీ. సాక్షి యగు చక్షుమర్ధనసంజ్ఞ బుక్కు
లకు, జగమ్ముల దురితజాలమ్ము లడఁచు
నీదు పలుకులు వేడ్కలు నిండ నేఁడు
విన్నవంతు దుఃఖపెట్టు నా విభూతి మఱియు. ౧౬

కాన మానుమని యాదవలయంబు దంజలి ఘటించుచున్నాఁడు.

విశ్వా—— (చిఱునగవుతో సీతని దోసిలి విడఁబఱుచుచు) సుహృదుఁడా? సీరధ్వజుఁడా? దోయిలి సడలింపుము; ఇదిగో మే మూరకున్నాము. ఇప్పు[illegible]తే యాద్రిజా ప్రాణనాయకుని విల్లు మోపెట్టఁజాలిన యల్లునిచేఁ బ్రతిష్ఠఁ జెల్లించుకొన్నవాఁడవగుదువు.

జన—— (చేయెత్తిపెట్టి) పవిత్ర మీ ఋషిసంఘ మొండొరుల మాఁటిమి పేర్మి పొగడికల నింపొనరించుచున్నది.

శా—— వత్సా? నీవు వాక్రుచ్చినట్లె.

తే. గీ. వీరు శ్రోత్రియులను లోకోపకారమునకయి
స్మృతులు సేయుదురని యశ మెన్నఁగలరు
వీర లొండొరు నుత్తమ విభవమెఱుఁగ
వలఁతు లౌదురయే; నది వశమె మనకు. ౧౭

జన—— (సంతసముతో) పరమానుగ్రహపాత్రుఁడనై యున్నాను;

సీ. కాయిక మానస కలుషంబు లడఁగించు సామగానముల సమస్య యిది యొక్కొ
ఋక్కులకు సమర్థ మెఱిఁగించు కృతియొ యజుస్సుల మొదలెదొ సామ్ములనెదు
దీపన బహు కార్యదృష్టఫలంబు నాకన్నెదు వరుఁ బురోగతునిఁబోలెఁ
దెలుపుచున్నది.

విశ్వా—— (సాభిప్రాయముగ, నించుకనగుచు) మిత్రకే హలకేతన? యిదిట్లె. కలశా
యనతిచిరకాలభగ్న

తే. గీ. వేదశాఖలములు, వెలుఁగెదో వేదవేద్య
మపథ మిందందు నిలుగుల కఖిలపావ
హారి శుచితకు సారము ప్రారతమును
లగ్రజన్ముల పలుకుల కర్థహాని. ౧౮

శతా—— (తనలో) నిక్కముగ రామభద్రునే యల్లునిఁ దలంచి యీ మహాత్ముఁడు వంకమాటలచే మఱిమఱి సీరధ్వజుం బరిభ్రమింపఁజేయుచున్నాఁడు. కానిమ్ము నేనీయనకు రుచి గలిగింప నెఱుంగనివానివలె నడిగెదను (పైకి) భగవతి కేతనునకుఁ గౌస్తుభ శ్రీవత్సములవలె నీ రతనముల జత యెతనియది.

విశ్వా—— (నవ్వి) (తనలో) మేలు నాయనా! శతానందా? మేలు. వక్కాణింపఁ దలంచిన వస్తువ్రశ్రమముగ దిగరే వానర్చితివి. (పైకి) వత్సా! గౌతమా! వీరు కకుత్స్థకుల సంభవులు.

శతా—— (ఆనవాలు పట్టినట్టు.)

చ. పవన హయమ్ముతోఁ దిరుగ సర్వజగమ్ము మహారయమ్మునం
బ్రబిమలకీర్తి, పౌత్రులకుఁ బంచి, చతుర్దిశలిచ్చి పుత్రకా
మ విధియొనర్చెఁ బఙ్క్తిరథమహ్యాధినాథుఁడు, వేల్పులెల్లఁ ద
ర్వ్యవితతి, యందు వెన్నుఁడు ఫలాశిఫలంబు ఫలప్రదాతయై. ౧౯.

కావునం దాటకామథనమంగళారంభమునం బ్రసన్నులైన మీరు సాంతముగ దివ్యాస్త్ర మంత్రము లుపదేశింప నేర్చికొని యజ్ఞవిఘ్ననివారణ దక్షిణచే గురువులఁ దనియించిన రామలక్ష్మణాభిధానులు దశరథసూనులు వీరె యగుదురా!

విశ్వా— (కోరికతో) అవును.

(జనకుఁడు వారిని గూర్మి చేర్ములతోఁ జూచుచున్నాఁడు)

శతా— కనుక వీరిలో రామభద్రుఁ డేతఁడు. లక్ష్మణు డేతఁడు.

విశ్వా— (రాముం గనఁబఱుచుచు) వత్సా! ఆంగిరసా

చ. నలువురు రాకొమారులు దినప్రభువంశ మహీశ్వర ప్రజా
జ్జ్వలలతవాడులేని ప్రసవమ్ముల గుత్తులమాడ్కిఁ బుట్టిరా
బలియురలోన నాద్యుఁడు విభాతము తాటక కంత్య రాత్రికి
న్నొలిచెను రాముఁ డీతఁ డతిపుణ్యకథాంకుర మూలకందమై. ౨౦.

శతా— (లక్ష్మణుం గాన్పించుచు) ఈ రెండవ యతఁడు లక్ష్మణుఁడు. ఆనందము! వరిష్ఠ వసిష్ఠానుభావమున క్షత్రకుల మెసఁగుచున్నది.

జన— (నవ్వి) మేలు మహాత్మా! మాబోఁటి జనులలోఁ గలసి క్రీడించెదవు.

మ. పురుహూతుం డదలింప హుమ్మని, పరాభూతిం ద్రిశంకుక్ష్మా
వరుఁ డందంద్రవ, దీప్తకోపశిఖి విశ్వంబాహుతిం జేయ నీ,
వరవిందాసనుఁ డేగుదెంచి వడి వృద్ధాలాపము ల్విన్పుచు
న్పరిహీణాక్షరము ల్పరిసాంత్వనమున న్బ్రారంభము న్మాన్పఁడే ౨౧.

అట్టి నీకును, యాగము చేయుచుండ, నొరులు రక్షకులా!

శతా— రాజర్షీ? ఇది సత్యమె ఇఁక నేమనిన దీక్షం బ్రవేశించువారు కినియ రాముని క్షత్రియుని రక్షకుం జేకొందురు.

జన— (సంతసముతో రామలక్ష్మణులం జూచి యితరులు వినకుండ) మహాత్మా! శతానందా!

మ. కని యీ పఙ్క్తిరథాత్మజద్వయము సౌఖ్యమ్మొందు నా నెమ్మన
మ్మునఁ బ్రత్యక్ప్రతిభావనమ్ము దిటము న్బోనాడు నే; ట్లర్క్రి

ష్యుని మద్దేశకుఁ గొల్చువేళను గుశాత్మోద్భూతుఁ డస్మద్గృహ
మ్మునకుం దాఁ జనుదెంచునప్డు దిటము న్బోనాడవల్లె మొకో. ౨౨.

శతా—రాచతపసీ? వైదేహా ఇది యిక్లె. నేను నీ రాకొమరులఁ గనుంగొనుచుండ
బాలికలు సీతోర్మిళలు దెదమునుండి దిగరు.

జన— (విశ్వామిత్రుంగుఱించి) మహానుభావా!

క. ఈ యూఁడీ యతి సుందర
కాయము, వీరాద్భుతములు కార్యము లివి, నీ
యీ యర్భకులను గనుఁ గోఁ
జేయ న్నామది యభీష్టసిద్ధి నటనము౯. ౨౩

విశ్వా— (ఎత్తి పోటుతో) మిత్రా! సీరధ్వజా! ఏల కృతార్థముగా నన్నానన
డెందము నె యడిగికొనుము.

జన— (ఖేదస్మితములతో)

ఉ. ఆదిమపూరుషుం డెవరి యన్వయమం దితఁ డంశుమాలి; స
ద్వాది వసిష్ఠుఁ డెవ్వరికి ధర్మరహస్యవిబోధకుండు; మీ
కాదరణీయ బాంధవులు నౌదు రెవం డ్రెకిమీంద్రు వారు; మ
ర్యాద మదీయ ముంకువకు నౌ నతిదారుణ మేమి సేయుదు౯. ౨౪

విశ్వా— (మందహాసముతో) రా నిరాబారి? ఓలి కట్టుపాటె యడ్డమైన నిది
యేపాటి యది.

జన— (వంతల్లో నరయుచు) (చేయడ్డుపెట్టి) సర్వజ్ఞా! ఆంగిరసా!

క. జనకసుతాపరిణయవిధి
ఘనమూల్యమటంచు నెఱుక గలిగియుఁ బలికె
న్మని కుశికజుఁ; డిట్లాకత
మున నామది తడవు మోహమున నురియాడు౯. ౨౫.

క పురదానవనిర్మంథన
కరణ ప్రథితమ్ము హరుని కార్ముకమె దృఢే
తరమో; యేతత్సుగుణా
చరణమ్మను నాపణమ్ము సాధారణమో. ౨౬.

శతా— (పాపము శాంతమగుఁగాక)

మ. హరు బాణాసన మా నలంఘ్యః మపహరించె నీయోలి యా
దరము; స్సర్వమిదట్లి యౌ; నిఁక నిమిత్తం బేమన, బ్రాహ్మణం

దిరుఁ డీతండు నిసర్గసిద్ధ మహిమాతిప్రౌఢి గాంభీర్య భీ
కర చారిత్ర విభూషణుం డనుట విఖ్యాతంబె కా యెల్లెడన్. ౨౭.

జన— (కౌశికుంగూర్చి) తపోధనా? ఎంత దడవునుండి యరయుచున్నను నిప్పటికిని నీమాటల యర్థమును నిర్ణయింపఁజాలకున్నాను.

విశ్వా— (నవ్వుచు) కావునం జంద్రశేఖరు శరాసనము గనఁబఱుపుము. రామభద్రుఁడె వివరించుఁ గావుత.

రా— (ఆనందముతోఁ దనలో) ఎట్టు లసత్యోహముల మన మలరఁ జేసికొందును. ఇదిగో నీ ఘనుఁడు నా యభిలాషమును బూరింపనె యీశ్వర చాపమును యాచించుచున్నాఁడు) (జనకునింగాంచి విమర్శముతో) అహహా.

తే గీ. కాదు సంభావ్య మీవని కందునందు;
నమ్మి పలికెదు నీ మునినాథుఁ డివ్వ
డనుచు నారయుఁ జాల నీ యవనిరమణుఁ
డేమి పలుకును యుత్తరమేఁ గలఁగితి. ౨౮.

జన— (ఇంచుకసేపు యూరకుండి వేఁడి నిట్టూర్పు వెడలించి) సుచరిత్రుఁడు విశ్వామిత్రుని ప్రాపున సీత రఘుకుల ప్రసూతున కియ్యఁగాంచి పెక్కునాళ్లకేని ధన్యులమగునట్టి యంత యదృష్టము మా కెక్కడిది.

రా— (సిగ్గుపడుచున్నాఁడు)

జన— మఱియు నో సామీ?

మ అమరేటాక్కార్ముకమయ్యె యద్ధనువులం దర్పించి లోకత్రయా
క్రమము ల్మానవు దీక్షయెక్కుడుట యేకాలంబు నన్లే కవ
క్రమె యారాత్తతి యీ ధనుస్సు గని భారంబంచు మున్సోచె వ్య
ర్థమె మూర్వీకిణకాళిమైణమద సారభ్యాఢ్యము ల్బాహువుల్. ౨౯.

విశ్వా— (నగవుతో) సుహృదుఁడ? సీరధ్వజా? ఏల యతి పుణ్యరాశివి. నను నిందించికొనెదవు.

తే. గీ. అంతకును జాలు నీభాగ్య; మగుదు మేము
నిట్టి యుత్సవములకు సంప్రేక్షితలము;
కలర భువనత్రయావనక్షమాబు; నైన
దొరలు నీ రేరు రామభద్రుండుగారు. ౩౦.

ల— (తనలో) అవుర నే నాడఁ దలఁచుకొన్న పలుకుపాధ్యాయుఁడె పలికెను.

జన— మహాశయా? మణిమంత్రౌషధులవలె రఘుకుల కుమారుల చిన్త్యమహిమలు, నిక్కము. ఇది యొండు నుడివేద.

మ. త్రిజగజ్జిత్వరమైన సర్వదివిషత్తేజంబులం గూర్చి య
బ్జజుఁ డెద్దాని సృజించె; నెద్ది గిరిశశ్లాఘ్యం; బెట నృమ్మళిక యం
బుజనాభుండు రగాధిరాజరి పురయ్యుల్యాదు లక్ష్యం; బిదే
మొ జగావిల్లు మహాద్భుతాంబుధి తలమ్ముం జిత్రముం జేర్చెడిన్. ౩౧.

తా— ఆ. మఱి మఱి యుక్కంటి వింటి స్తోత్రపాఠము చేయనేల. ఈ కొంకునె నమ్ముచు మన్నింతము ఇంకను రామభద్రున కసాధ్యమేది.

తే. గీ. ఒదవఁజేయుచు రాక్షస వ్యూహ హామ
మేదా తేజోగ్ని మండించు బుకొక్కనర్చెఁ
దాటకను బాలసఖివృషత్కయుఁ; నితఁడు;
సాలు దశయుఖుసైతము లీలఁగెలువ. ౩౨.

(తెరపై నగము గనఁబడు) పురుషుఁడు—రావణ పురోహితుఁడు శౌష్కలుఁడు మహారాజుం జూడంగోరెడి.

తా— (క్లేశముతో) ఆ. రానిమ్ము. (పురుషుఁడు నిష్క్రమించె)

రా— వెతతో (లక్ష్మణుఁడె వినునట్లు) వత్సా! అహా. ఈ దురాత్ముఁడు రాక్షసుఁడు కామారి కార్ముకాకర్షణ మహోత్సవమున కడ గావించె.

— ఇది యొకటియె గాదు (అని యరవలుదున నగుచున్నాఁడు)

రా— చనవుంగినుక సీఱునగవులతోఁ గడకంటం గాంచుచున్నాఁడు (రంగమును జూచ్చి శౌష్కలుఁడు వేర్వేరం గాంచి తనలో) అహహా యింతె జనక ంతా నందులచేఁ బురస్కృతుఁడై మాకందఱక మిత్రుఁడు విశ్వామిత్రుఁడున్నాఁడు) (విమర్శించి) ఉండుఁగాక. వీని నరకుసేయనేల (తనచేతి వలకడ దింకించి) ఈ రాచబొమ్మచారులెవరు.

తే. గీ. పుణ్యలక్ష్మిగలట్టి యీ భూవరాత్మ
సంభవులయందుఁ బొలిచేడు శాంతిపరత
మౌంజకృణకటి సూత్రము మొదలుగలుగు
వ్యంజనమ్ముల నుత్సాహవశత నిదగొ. ౩౩.

మఱియు,

తే. గీ. బుగ్యజుస్సామములకట్టు లీము పురకుఁ
బ్రక్క నైసర్గికాజో విభాస్వర మిది

భూవరార్భక యుగళంబు పొలుచును విధి
మంత్రరూపముల నథర్వతంత్రము వలె
 ౩౪.

(పరికించి) హా నిశ్చలము వాఁడె లక్ష్మణసహాయుఁడు రాముఁడు చెడుపీనుఁగు కౌశికమునిని వెంబడించుచు మిథిలం జేరినాఁడు. (క్రోధశోకములతో) అయో! బాలికా! సుకేతుకుమారికా! తాటకా! ఎట్టు నీకిట్టి మనుష్యడింభునిచే నట్టి దైవ వైపరీత్యము సంభవించె. అనరణ్య వంశమునఁ బుట్టిన రాచబిడ్డని యొడలు తెలుంగమి యెంత బెట్టిదము.

మ. వడుగీతండు కుశోద్భవాధ్వరముఁ బ్రోవ న్వచ్చి తద్విఘ్నమ
వ్వడు గావింపఁ దలంచు సుంద సుతు నింబోర న్వడి న్వ్రచ్చి వ
చ్చెడు క్రొన్నెత్తురుఁ గల్లు ద్రావి కడుఁ బిచ్చిం జెందు తాపుంగమిం
బడు గర్వంబునఁ బక్షికంతుని కుటుంబమ్మందె గీడ్పేయఁడే. ౩౫.

కానిమ్ము వీని భుజపరాక్రమము గనుపట్టవలె, (చేరి), జనకమిత్రులారా మీరు సుఖముగా నున్నారా?

జన — పౌలస్త్యపురోహితునకు మేలు రాకయా, ఇటఁ గూర్చుండుము. (శౌష్కలుఁ డట్లు చేయుచున్నాఁడు)

జన — నీరాజు రావణునకుఁ గుశలమా! పోనిమ్ము.

క. కలరాపదలకుఁ బ్రతిక
ర్తలు ధర్మోపాయములను ద్వత్సం నిభులా
ర్యులు పలువు రదుగవలదు స
కల పుణ్యజనాధిరాజు కళ్యాణమ్ముల్. ౩౬.

శౌష్కలుఁడు — (నవ్వి) ఛాందసా! సీరధ్వజా తన చేయిఁగమి కటకటాలు బలయు ఊామ్మేడ నెలకొను నీరేడు జగముల గెలుపు లచ్చి రాణిగల రావణునికిని నేఁడేనిఁ బ్రతికరింపవలయునది కలదే ప్రతికరింతుమ, అరయుము,

మ విముఖుండయ్యును భీతి యూర్ధ్వధరణి స్వీఁపంపు నన్నట్టి నే
త్రములం జేయును జాక్షుషం బెతని కృత్యంబు ల్సహస్రాక్షుఁ; డు
ద్యమవంతుఁడొకో నా త్రిలోకజయ యాత్రార్థంబు కైలాసమెం
త్తి మహామార్గము ఖడ్గి; వానికి విపత్తి ప్రాపకుం డెట్టిఁడో. ౩౭.

ల — (కోపముతో నేకాంతముగ) ఆయ్యా వెయి చేతుల యర్జునుఁడు వానియ శౌర్యసారము దిగ్గఁ ద్రావిన దురాత్ము రావణు నేల పొగడుచున్నాఁడు.

రా — నాయనా! ఇట్లనరాదు.

ఉ. వాలియెడఁ గాత్రవిత్య్యాఁడును దాని శరీరము సారమూరయం
జాలినఁ బఙ్క్తికంధరుని స్కంధమహత్త్వము సత్త్వ మప్పుడే
చీలిన కొంకు నెమ్ముకల చిందఱవందఱలారుదాని వే
శూలిగ జాజినంపు నన శుద్ధముఁ జేసె ముదంబు పెంపునన్. ౩౮.

వెండియు,

చ. సమరమునన్ స్వయంకరము శక్రుని వజ్రము మొక్కపుచ్చి లో
కములను మూటజెట్టి దశకంధరుఁడే భుజియించు దేవరా
జ్యము; సిరిఁ బెక్కు ధామముల సంచరణంబున నించు చాపల
మ్ము మరల నిల్ప నాత్మ భుజపుష్కలకాననన నిత్యవాసగాన్. ౩౯.

జనకుఁడు — (శౌష్కలుం జూచి) బాపఁడా! నిజముగ రాక్షసరాజిట్టివాఁడ.

శౌష్కలుఁడు — రాజర్షీ! జనకా!

సీ. త్రిపురారి సంతుష్టి దృగ్గోచరుండైన బలు తీఁటగల బాహుపటలి త్రెళ్ళ
దళితంబులై వెండి మొలచు శిరంబుల వీరుల తలకట్టు, గోరఁ దలఁప
వరము, యాచ్ఞాదీనభావ విముఖములై పదిముఖములు నీవు వరమునకు గొనుమ
నీ నడుమ గుమటంచు నిలుచును బోరాడ సిద్ధమై యాదశశిరుని మహిమ

తే. గీ. పొట్టు వర్ణింప నలవియా; నితఁడు నిపుడు
యజ్ఞ భూజాతఁ గన్నియ నడుగ గౌత
మాన్వయ పురోహితునిచేఁ గృతావనంబు
నీ భవనమున కనిపె నన్యాయ్యమనను. ౪౦.

విశ్వా — చెలికాఁడా! నాఁగటి పడగవాఁడా! చూచుచూచు బాపఁడు రాక్ష
భద్రుఁడు బలికలోచన శరాసనదర్శనోత్సాహ వ్యాకుల చిత్తవృత్తివలె నున్నాఁడు.

జనకుఁడు — (విహసించి)

ఆ. గీ. ఇదియె మఱియు మఱియు నేల యానతి యీయ
నప్రమేయమహిముఁడైన నీకు
భృత్యులనుచుఁ దలఁపు మిక్ష్వాకువులు విదే
హాన్వయ ప్రసూతులైన నృపులు. ౪౧.

శౌష్కలుఁడు — ఘనుఁడ! హలకేతనుఁడ! ఏమిది మే మాకాశము నడిగితిమా! ఒండేని యీకార్యమపరిహార్యమె కావుననె ప్రతివచన మొసఁగుము. ఇంకేమి
వుము.

ఉ. దానవముసర్వ సేవలయుఁ దప్పక కన్యక సేవికేని; య
ద్దానిన గోరుచుండె భుజదర్పవశంవద దిష్టపత్త్రయుం
డైన దశాననుండు విదితార్థుని పోలికఁ జూచెదే; ప్రా
చీన మరీచి ముఖ్యులు వసింపరె గోష్ఠుల నీదు సత్కథల్. ౪౨.

శతా— బాపనయ్యా, మేము బహుకాలముక్రిందనె బహులాసంగితిమి.
శౌష్క— ఆహా రాజకూఁతు నప్పన సేయుటకంటె నది వేఱెట్టిది.
శతా— ఆలింపుము.

క. మముఁ జెందఁజేయు నానం
ద మెతఁడు కందర్పవైరి ధనువెక్కిడి; యీ
కమలాయతాక్షి వానికిఁ
బ్రమదంబున నియ్యఁబడును బహుమతి గాఁగన్. ౪౩.

శౌష్క— హరహర, అక్కర, మీరు నీ యక్షరము లుచ్చరింతురా!

ఆ. గీ. క్రేళ్ల నూట నురయు చెంతికొండయె గఁత
పాతముగ వచించు పౌరుషంబు
కలుగు ఘనుఁడు సత్క్షేకఁపుఁడు మాహేశ్వ
రుఁ డెటు చేయు నట్టి రోఁతపనియు. ౪౪.

శతా— (నవ్వి) పాటుఁడా!

తే. గీ. ఉత్తమ క్షత్త్రియాన్వయాలంకృతంబు
జనక భూజాని కన్యలసంఘుఁ డితఁడు;
దశముఖుం డెక్క వెట్టఁడు ధను వటైన
మాన్యమగు నీకె మాన్వ నుత్తరంబు. ౪౫.

శౌష్క— (హాసముతో)

తే. గీ. అంగిరసుఁడు పులస్త్యుండు సజ్జనక్షని
సుతులు, కాలున నాంగిరసుండవైన
నీకుఁ బౌలస్త్యుఁడైన యీ నికషరాతి
నాథుపై జ్ఞాతి వైరంబు నాటె సుమ్ము. ౪౬.

(కోపముతోఁ దింటఁ జెవిమొత్తి నవ్వుచు)

తే. గీ. ఎసఁగు నదకంతుఁ డుగ్రమాహేశ్వరుండు;
మేన లిఁకర ధరాధీశులెల్ల నుర్వి;

శంకర శరాసనారోపణముం గువ; యనెు
యేమి కాలేదో! సీత భూమి జాత. ౪౭.

శతా—(కినిసి, యాకారము గానరానీయక) జన్నిగట్టా యిట్టి విన్నేదో వినయ ప్రసం
ఘము వల్లింపఁజేయుచున్నది. కాఁబట్టియే నేఁడు నీ రావణుఁడను మాహేశ్వరాగ్ర
గణ్యుఁడయ్యె.

తే. గీ. శంభు నాధారమైన యచలము నెత్త
నతి కుతూహలి; యెక్కడ నతఁడె చాప
మగును మాహేశ్వరుఁడు నీ దశాననుండు;
మాయికుల యాత్మపక్షపుమాట లహహ. ౪౮.

(శౌష్కలునికంటె నన్య లించుక నగుచున్నారు)

శతా—(కోపాకార గోపనములతో) రామభద్రా.
మ. శివు మంజేతి విభూతియఁటునరచేఁ జెన్నొందు నీ చాపము
న్భువన ఖ్యాతముఁజేయు సజ్యము; మొగిన్ముల్లెండె డింగాత పీ
రవితానంబుల యాత్మబాహువుల తీవ్రజ్యానమాఘాతజా
త విశిష్ట వ్రణరోరుహాల్కణ శోభాయమానచ్ఛాయయే ౪౯.

శౌష్క—(రోషముతో) ఓరోరి శతానందా? ఏల యిట్లు తెలివిమాలినవాఁడవై
మా యెదుటం బులస్త్యగోత్రజు మహారాజు ధిక్కరించుచున్నావు. మాశికముం
బాఱవైచి జేవుయుంజెకొంటవలె నీ కిట్లు దశాననునవమానించి మానవమాణవకుం
బ్రేమించుట యెట్లు, ఒండేని నీతల్లి యహల్యకు మాన్యతము గౌతము విడిచి
తామేక్షంబోని వేగన్నులు గలుగు నింద్రునిపై వలపెట్లు.

శతా—(క్రోధగర్వముతో) ఏమనుచున్నావు! ఓరీ! ఏమనుచున్నావు! మా యెదు
టనని.

విశ్వా—(చనవుతో నలిగినట్లు) వత్స! గౌతమా! వట్టి జగడము మానుగు ముడుగుము
ఈ బంతి తలల రాకాసిఁజేని యొజ్జ మనయింటికి వచ్చినవాఁడు. (చిన్నవోవుచున్న
రామలక్ష్మణులను జూచి నవ్వి) నాయనా! రామభద్రా! జనకవంశపురోధ నీవు
నింటి ఘంటఁ జేరననుమతించుచున్నాఁడు.

రా—(గురువు లానతిచ్చినట్లె) అని యడుగుల నీగ్రుకోరి కేలతోఁ దిగి లక్ష్మణునితో
వెడలెను.

శౌష్క—నృపతపోధనా? హాలకేతనా! ఘనపుణ్యుఁడవుగా నున్నావు. తొల్లి
పరమేశ్వర పరిచర్యా సత్కార్యంబునం దొల్లి తలలు నఱకఁగా.

మ. కనమిందాద్భుత చిత్రకర్మ సదృశాకాంక్ష్యంబు పూర్జైతకు
ర్జనసంబందు ననర్ఘనీయపు విలక్షత్వంబు వీక్షించి దా
ని నడంగింపఁగ నీ జగత్త్రితయము న్వేఁడె న్సురారాతి నా
ఘన యీయాసైదవమో మె దప్పుడదె చెందు న్నీకు నర్థిత్వముల్. ౫౦.

శతా— (లేచి తెరవంక చూపుతో హర్షమాశ్చర్యమును గదుర) చూడు చూడుఁడు.

శా. ఎంచేనేకధనుర్ధరుండు మహిమోపేతుండునౌ శూలిక
య్యొందర్పీకరనేత మార్గ్వయును నా కృష్టిస్వతంసంబు ము
క్తిం దాఁ జెందెడుఁ గంకణత్వదశనుం గేలన్

(జనకుఁడు తమిగనఁజాలుచున్నాఁడు)

శతా—

కకుత్స్థాన్వయా
ర్థింకుం జిష్టదె జామదగ్న్యగురు విత్త్రైలాగతి న్లోపిటున్. ౫౧.

(వెకలా) లక్ష్మణుఁడు.

సీ. అష్టశ్రుతులు గింగురన విధాతకు, మాటు నెలఁగంగ నష్టదిక్కులు, మహేశు
నష్టమూర్తులు వడఁకాడఁ, గఁ తృభృదష్టకము వగుల నాభుజంగ
మాష్టకులంబులు నక్షుల బధిరము ల్గా నొనర్చుచు నన్నగారి బాహు
దర్పమున నీఁగిలు దర్పకారాతి శరాసన కలకిల మడరు నిదిగొ

జన— (ఎఁమి వెత వింతయుఁ బెనంగొన) ఆహా ఫ్రీలినదియునా?

శతా— తే. గీ. విస్మయముఖమున వైదేహిపెండ్లిపనస,
సుజతుల మొలకచెక్కుల సొబగుసాటు;
వగలి నడఁప సుప్రశుతు ల్పలఁగు మింట
రామసంక్షుణ్ణచాప వజ్రస్వనంబు. ౫౨.

శౌష్క— (దుఃఖాశ్చర్యములతో) (తనలో) ఔరా దురాత్ముఁడు రాచ మిటుఁగుటలు
సర్వకర్మణ ప్రతాపుఁడు.

జన— (సంతసముతోఁ బాదముల పయింబడి) సంయమధనా? కుశికనందనా?

ఆ. గీ. ఈ మహీకుమారి రామభద్రుఁడు నిజ
శౌర్యముననె కొనియె స్వగృహసమయ
మున నొసంగువాఁడ నన యూర్మిళను లక్ష్మ
ణునకు భువన మహిత సూత్నచంత. ౫౩.

విశ్వా— (మందహాసముతో) చెలీ? హాద్వజా? నీ కిష్టమయినట్లె.

శతా— (జనకుని చెవిలో నిట్టిట్లని చెప్పి) సామీ? విశ్వామిత్రా. నెలతాలుపు విన్నా

కిప్పుడుట పేరి ప్రియవార్త మొదట వినిచిన నాకును బహుమాన మన్వయితి యినావు.

విశ్వా— (నవ్వి) నాయనా? ఇచ్చెద నేమి గోరెదవు

శతా— కుశధ్వజుం డాతుల మాండవిశ్రుతకీర్తుల భరతశత్రుఘ్నులకుం బెండ్లిసేయం బ్రార్థించెదను.

విశ్వా— ఇట్లగుంగాక (శతానందుని హస్తమునం బట్టికొని) మనమె యంతయుం గావింపవలయును, దశరథుం గుటుంబసనాథు రావింపుము.

జన— ఇప్పుడె ప్రియమిత్రు నుత్తరకోసల వసుధాకళత్రుం బిలిపించుకొనుటకై మహాతాపసు నాంగిరసునె పనుపుదు.

విశ్వా— ఈవిధమునం గావుతను

శతా— (లేచి) వేలు గొప్ప సందేశ మేదే నున్నదియా

విశ్వా— ఊహాపోహ సమర్థమాత వగుదువు నడువుము. (అన శతానందుండు వెడలెను)

విశ్వా— (హర్షముం గనంబఱచుచుం దనలో)

మ. వరబాహాబలభగ్న శంకర ధనుర్వ్యాఖ్యాత విక్రాంతి భా
స్కరకుల్యుం డొనరించె మైథిలుం బ్రతిజ్ఞావార్ధి పారీణుఁ; బ్రా
త్త రహిం జెన్నగు పెండ్లి సంబరముల న్ధన్యంబులౌ మిత్రముం
దిరము ల్గాంతు; మినేందువంశములఁ బండె న్నేఁడు మా దీక్షల్. ౫౪

శౌష్క— (నివ్వెఱ రోషమును గదుర నించుక నగుచు) ఓ సీరధ్వజా! మనుజునకు ఘనత గలిగించు విద్యావృద్ధ సంసర్గముకంటె వయస్సులు దుర్బల సాధనములు. కావుననె నాగటిచాలున దొరకిన నల్లపిల్లను వరింపవచ్చిన పుణ్యశ్లోకమును వదలుచుం గడు వృద్ధుఁడవయ్యు జడమతివగుచున్నావు. (మునిం జూచి) కౌశికా. నేఁడు నించుకయు మించి పోలేదు, నీకును లంకానాయకునైనం బాటకించి పించిన నేరము మాపికొనుట కిదియె సమయము. (విశ్వామిత్రుండు) ఆమాటయం దనాదరము నభినయించుచున్నాఁడు

జన— మహాత్మా! రమ్ము తాంజేరి రామభద్రుని మోము జాబిల్లి వెన్నెల జాలునం. గల్లవిల్లుతాలుపులు వేకొలఁదిగ మైథిలిం బ్రార్థింప మఱచిన మదిం బన్నాసైన. వేఁడి వేలుపు వెలుఁగులఁ గమలిన కలువల కొఱకి నవ్వుల భక్తి బెంపునఁ బండు మా కంటె వేఱు రోగహారి గలదా! (అన లేచి నడుచుచున్నారు)

కౌషు——(ఖేదముతో నాకాశమున) అయ్యో దయనీయా! ధరాతనయా! పౌలస్త్యుఁడును ప్రార్థించిన నాలోచించుచు నిన్ను హింసించుచున్నారు.

ఆ. గీ. అస్వతంత్రురాల హా సీత నిను సర్వ
భువన విజయలక్ష్మి సవతిఁజేయు
నెవఁడు నీకు స్వజను నెవనిని గనము జ
నించితేమొ ప్రక్కలించి భూమి ౫౫.

(కినుకతో జంకించుకొంచు సీరధ్వజా) ఏవి.

మ. బహుపౌరాణపరాక్రమస్తుతికథా వద్యార్థ్యము లుద్ధ ధూ
ర్వహరాత్రించర చక్రవర్తి భుజవజ్రస్తంభము ల్లోఁ దలం
చి హరింపించుచు దాన సీధువు వహించె న్భూషణ ప్రక్సము
స్పృహణీయత్వ మమర్త్య భృంగతతికి జ్జిష్ణుద్వీపంబు స్గటా. ౫౬.

అవియు నుండఁగా,

తే. గీ. వంచితుఁడవాట సుజనసంబంధమహిమఁ
గాంచఁ బున్నెంబు లేదయ్యెఁగాని నీకె;
రావణాసుర హస్తవర్తనముఁ జెందఁ
గలదు తప్పక వసుమతీ గర్భజాత. ౫౭

(ఆక్షేపముతోఁ దెర కెదురుగఁ జూచి)

మ. సురరామాతిలకంబు లెందు నిడ వీచోపు ల్తరంగించు త
న్మకుటోఘంబుల దోర్మహాపరిఘ గంధం బెల్లడం గ్రమ్ముటం
బరిపుష్టుండు జగత్త్రయానుభవ సంపన్నుండు పౌలస్త్యుఁ డీ
వరగాత్రిం గొనఁగోరె నోరి రఘుడింభా చేకొనంబోకుమీ. ౫౮

(ఆశ్చర్యముతోఁ దనలో) ఆహా యీ జరగిన గొప్ప కార్యమును దన్మంత్రియగు మాల్యవంతునిఁ బురస్కరించుకొనియె లంకాధీశ్వరునకు విన్నవించెద. (అని నందఱు వెడలిరి)

గద్యము. ఇది శ్రీమత్కౌశికకృతివ్యాసనైశ్వర్యకృపాపాత్రాత్రేయసగోత్రాశ్వలాయన సూత్రైన్యాయకౌస్తుభ పత్రానుకుండి వేంకట విపశ్చిత్పుత్త్రసీతారామాగ్రజద్విరవేది వంశమూర్తిసోమనాథదేశికప్రసాద సమధిగతాలంకారశాస్త్ర వ్యాసమూర్తి శాస్త్ర్యగ్రేకృత భట్టుమురారి మహాకవి ప్రణీతానర్ఘరాఘవ నాటకమునం గామాటికార్ముకభంగనామకము తృతీయాంకము.

చతుర్థాంకము.

(తరువాత మాల్యవంతుఁడు వచ్చుచున్నాఁడు.)

మాల్యవంతుఁడు— (ఆవులించుచుఁ గన్నులు తుడిచికొని) ఓహో రాత్రి తెల్లవాఱి నదియే. అట్లేకా.

మ. కననౌఁ జాల దెస ప్రథాంగ గృహిణీ గాఢవ్యథ ల్హ్నించి, మే
లొప్రానఁ దిగ్మద్యుతి తేజు లింత నెలవెల్గు ల్విద్దురం జెంద; ని
ష్ఠుతు గాకుల్గమ గూఁటి చెట్టుకొన నిబ్బ్రాం జెందుచు న్గూసి ని
ర్ధ్వనులై సారెకు గుర్తుపట్టు నిజయూథధ్వానము ల్బీతునన్. ౧

మఱియు,

శా. పొందందమ్ములవిండు దిక్ప్రియుఁడు దూర్పు న్సజ్జిక న్బ్రిద్ధరా
లం దగ్న్యుద్భవనాడు లూఁదురుచు లివ్వ వ్యాహతిస్నానపు
ల్బెంద ప్రాతిరిఁ గోరు పొందు నిదురల్బెర్చ ప్రథాంగద్వయీ
బృందేందీవరవల్లికావనముల న్వేర్వేర నిక్షేపముల్. ౨

(కలయం గనుంగొని యెలమితో) మేలు, బంతి కొత్తుకల దొరచేయి గడియలు ప్రోచు నీ రాజధాని నెల్లెడల నలరు పురజనులపొందు పోఁడిమి పొనరారుఁగదా.

మ. వరుసం జీఁకటి పర్మను ల్వగుల నీ పౌరస్త్య దిగ్గాత్రి నం
బరరత్నంబు మయూఖకోరకతతి న్వ్యాపింపఁజేయుః న్నవ
స్వరస గ్రామకళోపదేశకు గృహాంబంగుండి యుఁదేగు నుం
దరి తుప్పెంచదన ఱొమ్మున న్మాసలి చందంబైన కస్తూరికల్. ౩

వెండియు,

మ. అదిగో వెల్గెడు వేవెలుంగు సుకుమారాంభోజినీ నర్మకా
రి: దృశాగోచరము ల్విపర్యసితమూర్తి న్గాంతచక్షుస్థలా
స్పదము ల్కుంకుమపత్రమకరు ల్పాలిండ్లరోమాంచము
ల్పాదువంజేసెడు నుత్పలాక్షులకు సంపూర్ణంబుగా నిత్తఱిన్. ౪

ఇటను,

క. ఒండొరుల చెట్టపట్టుచు
మి డని యిలువెడలివచ్చు మొలఁతుక లేమో
గొండాడెదరు సఖిత్వత
ముండనిచోఁ జనులఁ బులక లొప్పారంగన్. ౫

(ఒండుకడం గాంచి) ఇందుఁ గడుబెడంగున్నది

మ. అలరంజేయదు క్రొత్తశోభనపు బ్రోయాలద్దఁగా నెచ్చెలు
ల్బలునాసందలవాంచి యేకతము రేవ్యాహారము ల్వేగఁ; జ
న్నులఁ బత్రాంకురము ల్లిఖించునపు డింతు ల్వీర లీకాంతకు
న్గలుగం జేయును దాఁగు గోటి గుటిజ్ఞప్తి న్జమత్కారముల్. ౬.

(ఇంచుక సేపాలోచించి) అయ్యో వైదేహిని వరింపం బంపిన పురోహితుఁడు నుడువు కకుత్స్థకుల కుమారుని మగఁటిమి పేరిమి విన్నకోలెఁ గష్టదశ ననుభవించు చున్నాను.

చ. నిరుపమ మెట్టుపుట్టు ధరణీస్థలి నద్భుతమైన తేజమే
యరయుకలేక పత్త్రికముఖు నా చరితమ్ము లవే విచారత
త్పరత యుసీ నిశీధిని సదా యని మీలిత లోచనంబుల
న్జరగెడు మాకు సాంతముగ శాంతి నభఃకమలంబు మంత్రికిన్. ౭.

ఇంకను,

మ. విన సైరింపఁగరాని వింత మిథిలావృత్తాంతమాలించి నె
మ్మనమందుం బను చింత మాటఁగ మొగంబం దాదెస న్మొల్కొన
న్వావర స్బిడ్డఁడు లంకఁ జేఁడిపుడు మాకుల్లాసము న్జేయఁడై
నను దేవకి చక్షుషి హస్తగతసంతానస్రగా మోదియున్. ౮.

(విమర్శించి) అయ్యయో ఈ, మా, చిరజీవనము భయోత్పాదనము.

చ. మును విని క్రీతుఁడైన తృణబుద్ధి నహంకృతి ధిక్కరించుచు
న్మనుజులఁ గోరుకొంటివి సమస్త జనమ్ములచే నవధ్యత
న్మనుఁ గడునెంచు మర్మమున నాటుట నయ్యది నేఁడయో శమ
మ్ముడు గను నెండెఁ గీడు గళము ల్పదియున్నవి నీకు బిడ్డఁడా. ౯.

(అరయికతో) ఓరా? మిథిలాధిపతి కార్యము నెఱుంగమి.

శా. కాకేహోయిన మేము గాధిసుత నిఘ్నంబైన చిత్తంబున
న్జైకొన్నస్మతనల్లు బంధులము; ప్రాచీనుల్పులస్త్యాదులే
నా కాంక్షం గన రెట్టి లింద్రమకుటప్రాంతస్ఫురద్రత్నభా
రాకారాజితఖుండు రావణుఁ డెట ప్రార్థ్యుండో యల్లుండు గాన్. ౧౦.

మిథిలావృత్తాంతము లారయ వెనుక ననుపఁబడిన యవ్వాయి శూర్పణఖ యెంత మసలెను.

శూర్పణఖ— (వచ్చి సంతసముతో) అమ్మరో చక్కని ముద్దుపెండ్లివేసము సింగారమున జిగి మిగులు రఘుకులకుమారుల మోముదమ్ములం గనంగాంచుట నేవపుఁ గల్లమూఁసితనంబుననుం బున్నెంబుఁ జూలఁగొంటిఁ, అమ్మ నిట్టనివారిచేయిపట్టినను సుఖపెట్టుట గొనములకుఁ బుట్టుతోఁ దట్టినయది

మాల్యవంతుఁడు— (కని నెనరుతో) అవుర యమ్మి శూర్పణఖయా? అమ్మాయి నే నిందున్నాను ఇట నిట నీవు (రమ్ము)

శూ— ఆహా యీ కోటబురుజుకొనకటకటాలనే మాతామహుఁడు (ఉన్నాఁడు) ఔరా పావకార్యముల దుస్స్వభావము. ఏలయన, నిపుడు గడు మేల్కొనుట గన్నులుమండం బ్రతిక్షణ మావులింతలఁ దెఱచు నోటితూఁటున నెడఁ దనుండు పెట్టినప్పుఁ బలువనులు గనఁబడ నెతఁడో పెఱవాఁడు బలెఁ గనఁబడెడు, ఒండేని సాధారణుని మంత్రిత్వమును దుష్కరముగదా, తెగువతమి మిగులు జతనమున పెట్ట నడతలుగల మనరాజు రావణుని మంత్రిరితన మెంతయు నొనరింప నలవి కానిది, నన్నే వేచియున్నాఁడని తలంచెద కావున నీతని యొద్ద కరిగెదను (అంగదతోఁ జేర) అయ్యా నమస్కరించుచున్నాను.

మాల్య— అమ్మీ! కళ్యాణివి వగుము ఇటఁ గూర్చుండుము. దశరథుఁడు భరతశత్రుఘ్నులతో మిథిలాపురముఁ జేరెనా?

శూ— (కూర్చుండి) దశరథుఁడు వచ్చి కొమారులకుఁ గన్నెవని జరపినతరువాత నేనే మిథిలానగరముఁ జెందితిని

మాల్య— (నిట్టూర్చి) సీతకుఁ బెండ్లియయినదియను నీయర్థ మతిస్ఫుటము.

శూ— అవును.

మాల్య— (పరికించి) ఔరా దురాత్ముఁడు కుశికాత్మజుఁడు రాచబాపనిచెడు నాటకము

మ. నరనాథున్ వృద్ధుఁ వేఁడె సుతు జన్నంబాద నిర్విఘ్నత
న్వరియార్పించెను నేర్పి యాయుధము లాపాలాశుల న్వల్లు శాం
కరము న్భగ్న మొనర్పఁజేసె ధరణీకన్యాకరస్వీకృతి
న్నొరపించె న్మఱి యేమి యీ కపటనిర్ణిద్రేయ శాసించునో ౧౧

శూ— అయ్యా, ఇది యెల్లె అందాబాపఁడు వసిష్ఠమహాముని కంటెను స్ఫురణగలవాఁడుగ నగపడెను.

మాల్య— (నవ్వి) తపములచేత నీతని క్షాత్రమునకు బ్రాహ్మణ్య మాదేశమైనను స్థానివంటిది యగుట రాచమాళతనము నుండువదు. మఱియు నిసర్గసౌమ్యుఁడను

గాఢతృష్ణాపటువు, పాడవఁటఁగాఁపు, వడుగున నేలతాలుపుఁ దపమునఁ బుడమి
వేలుపునని యీ ముప్పట్టాములు ముమునివలనఁ జదువుచుఁ గుచ్ఛితుఁడుగ మాటలను
అట్లైనా,

చ. మదమొదవించు సజ్జనులమాన్పిన సాజపుఁ డక్కులానితోఁ
జనువుట పెంపదేశులత, సర్వభయమ్ములు నించు చీఁకటు
ల్చదువుసుగాక చిల్వలెజానగు కెంపువెలుంగు; మోదమం
దద పథికాళి దాఁగినఁ దానభయంబె ప్రవృద్ధమయ్యెడిన్. ౧౨.

కానిమ్ము కడచినది త్రవ్వనేల, ఇపుడు తాఁ జని సీతం దోడ్తేఁ గడంగు రాకాసి
మన్నిని నెట్లు మానుపనగును.

శూ— బలవంతములు దక్క వేఱుపాయము గానరాదుగా

మా— అమ్మ అట్లు వాక్రువ్వకు వాక్రువ్వకు, అట్టి నయవిజయ వీరాంకురము
లైకొన్న విదేహమహీపదుహితం బలిమి నపహరించుట మహాపాపముగదా,
ఆరయుము,

మ. పరఁగం జాగఁడు బాహుదండయుగదర్పవ్యక్తి భీతాత్ముఁడై;
యొరుతోఁ జెప్పఁడు జానకీపరిణయోపోద్ఘాత మన్లజ్జఁ గుం
దరు రాము స్సగి మాచు లిట్టరసి యానంబెట్ట వీరుండు శం
కరు విల్లట్టిది యందె నెక్కిడియె నాకర్షించెఁ ద్రుంచెన్ వడిన్. ౧౩.

కావున నాతనియందు సనురపరిపృథుఁడా కతాయగా నెట్లియ్యకొందుముఁ.

శూ— (నిట్టూర్చి) తాతగారు నిర్ణయించినట్లె యగు. ఆహాహా కాలమహిమము.
ఇపుడు ముల్లోకముల గెలుపులచ్చి నవలీల బందికత్తెం గావించిన మహారాజు
రావణు నెడను నిట్లాలోచింతుము.

మాల్య— అమ్మ,

మ. దివిజాస్త్రంబుల కొజ్జయయ్యె మునియు న్దేవాళికి న్సంబరం
బవు నెంతే భవచాపభంగమున నౌరా! ముజ్జగంబిద్ది రా
ఘవు డాక్షీయగుణమ్ముల న్స్తోనియె నిక్కంబంచుఁ జింతింపు స్రా
భవ సంజ్ఞం జెడ మాటెడన్నఖిలత్వంబె ధరామండలిన్. ౧౪

శూ— సందేహమేమి; యీ వివాహమహోత్సవమున నంతయుఁ గన్నులారఁ గాంచితి.

మాల్య— కనుక బలిమి మైథిలి నపహరింపఁబోయిన రావణుని కొన్ని కనేకులు
విసరిన పెంకులచేఁ జావుమూఁడెనట్లగును. అట్లైనా, చిత్తరినెత్తికొనిపోవుచుండ
రాకొమరుం డెట్లు లోర్చునెందును. రాముఁడు యుద్ధసన్నద్ధుఁ డగుచుండ

మంత్రులు పురజనులు సేనానాయకులును దోడఁ బట్టుకొనిపోయెను. శరీరసంబంధు లకు చుట్టములం జెప్పనేల ఓరువరాని గోడు [illegible] తేజు గారుచిచ్చు వలెఁ బొగులుచు రాష్ట్రమునకు [illegible] నంద[illegible]రు.

శూ— (వెచ్చగ నిట్టూర్చి) అయ్యా! ఇప్పుడా తెగువని యేది.

మాల్య— అమ్మాయీ! విను, కార్యజ్ఞుఁ డాలకింపుము. జాంబవంతుఁ డనువానరుల మంత్రి కలఁడు అతఁడు మతంగాశ్రమమందున్న శ్రమణయను సిద్ధశబరిం జేరి వాలిసుగ్రీవుల విరోధము చే [illegible] లవకృతులును [illegible] [illegible] సుగ్రీవు నభిషేకింపఁదలంచి రామునకు సహాయము గోరు చున్నారు.

శూ— (వెతతో) అపురా రామచంద్రుఁడు వాలివధ [illegible] [illegible] బహుచున్నాఁడా! పయింబయి,

మాల్య— మఱియు నయోధ్యకుం కైకేయి భూతవార్త నంపినసంబంపిన మంథర యను ముసలిదాసి కడుచెడివేష [illegible] డమంట [illegible] మిథిలాప్రాంత దూరస్థకారణ్యమున [illegible] సత్పురుషు యాజ్ఞవల్క్యమునిని సేవించి యిపుడె నిమాసము [illegible] వచ్చిన [illegible] హనుమంతుఁడను నుడువుచున్నాఁడు. కావున నీవును మాయావివై హనుమ [illegible] కాయప్రవేశవిద్యచే మంథరాశరీరముం జొచ్చి నట్టి [illegible] నీవార్తను దశరథునకు విశదపఱుపుము ఇట్లు జరిగిన పిమ్మట [illegible] ప్రసంగమున నతును పలుకులు ముండ్లు మిట్టుపళ్లులు [illegible] ములు తెలు పగు మనుగానంబడి పరదేశి రాచకొమారుఁ డెల్ల [illegible] బట్టియె తప్పక వాలిసంహారముపకార మొనరించి [illegible] గోరుచు సుగ్రీవుం జేపట్టును, అని ప్రార్థించెను.

శూ— (ముచ్చటతో) అయ్యా అవార్త. యేది

మాల్య— (చెవిలో) ఇట్టిట్టు (అని చెప్పుచున్నాఁడు.)

శూ— (నగుచు) ఓహో ముసలి యెలుఁగు కపటము జాణతనమును, పైఁపై.

మాల్య— పిదప నా శబరయోగిని సుగ్రీవగుణానురాగమున నంతయు నట్లే యని యంగీకరించి యపుడె విదేహనగరి కభిముఖియై యేగెనని, జనస్థాన విహారులు రేద్రిమ్మరులు వచ్చి నాతోఁ దెలిపిరి కావున నీ జాంబవంతుని పన్నుగడ ఫలింప విరాధాదులు వసించు వింధ్యగిరిగవుల మెలఁగు రాముని చామ నపహరింప ననువు పడును మన మాయల్లా! సురాసురసమరయోధ ప్రథమగణ్యుఁడవు నాజిన్నందిత

దేవేంద్రదత్త మాయాహరణ మంత్రధారియు నగు దశరథ భూదారు చేరువ నిలువం జాలవు.

శూ—(సందియముతో) అయ్యా! ఇంటికి వచ్చినవానికి ట్లపకారము సేయఁదగునా

మాల్య— (నవ్వి) అమ్మ! మేలు, పెద్దలతో సమముగ నూహించుచున్నావు. దరిఁ జేరిన యతని భార్యాపుత్రుల నపహరించినవాని రాష్ట్రియు రేఁగి సరిపెట్ట సమకటు సందురు కాని, యీ సహజప్రతాపశాలి మనస్సాపున మనసైకొనఁడు.

శూ— ఊఁ. వేఱొకటి నుడివెద. రామభద్రుఁ డిట్లు చేయునా!

మాల్య— సందియమేమి, లోకోత్కృష్టమగు నేదో యొకదానిఁ బ్రకటించుచు మహా మహిములు రాచబిడ్డలు సుకములనుసు రోయుదురుగదా.

శూ— ఇంకను నేదో వేఱొండు కీసు నిట వచ్చెననుకొందును.

మాల్య— (సంతసముతో) అదియేది.

శూ— "ఒకటికొక విల్లువిఱిచిన దాశరథిపై రోసమున సకలనరపాలవిరాముఁడు పరశురాముఁడు వచ్చె" నని నేను జనకరాజధానినుండి వెడలునపుడు వింటిని

మాల్య— (సంతసముతో) ఇదియెల్లం బొసఁగియేయున్నది.

మ భుజసంఘప్రతిబద్ధ నార్మదనదాంభోగ్రాహ దంష్ట్రాంకుర
వ్రజఃబ్ధ వ్రణరాజికర్కశత నుగ్రం బేదో మే నొప్ప భూ
భుజు నా యర్జునుఁ గార్తవీర్యుఁ బరశుప్రోత్క్షిప్తునిం జేయు వా
నిజనాగ్రేసరుఁ డెట్టి శౌర్యగురు వి ల్విర్యాలముం జేసినన్. ౧౫.

కాని, యెల్లనేలఱేఁడుల కుత్సుకక్రోవుల నెత్తుటి తడి నదుసగు గండ్రగొడ్డలి దాల్చు నీతఁడును దాశరథి నోర్వఁజాలఁడు.

శూ— (ఓర్వలేమితో) ఔరా యీపాలనోటి రాచవడుగును మాతామహుఁ డిట్లు మన్నించుచున్నాఁడు

మాల్య— అమ్మ ఇది యెఱుంగవు

తే. గీ. సర్వరాజసమూహ దుస్సహము సర్వ
దేవతేజోమయమ్మును త్రిపురహరుని
చాపమును త్రుంచు శ్రీరామచంద్రుఁ డఖిల
భువనములుం గెల్చె ననఁ గొనఁబోలు నుమ్ము ౧౬.

ఇప్పుడో

తే. గి క్షత్రి రుధిరాంబురాశిక్వత త్రిషవణ
మజ్జనుండగు పరశురాముని యితఁడు

వచ్చె నేమగునో బుద్ధులకు చాల
దూహ సేయంగ రాముని బాహుశక్తి. ౧౭.

కనక, రమ్ము. రాజగృహమునకే పోవుదము (అని వెడలిరి) ఇది విష్కంభకము.

(తెరలో) అర్ఘ్యమర్ఘ్యం. జనకాగ్నిహోత్రపరిచారకులారా! పాద్యము. పాద్యము. పూజాద్రవ్యము. పూజాద్రవ్యము.

సీ. అజినబ్రహ్మచర్యవ్రతి, పృథుఘనవ్రతప్రస్తంభిత భ్రాజమాన
కింజల్కనిక్షిప్త క్రోధసంజ్ఞాభస్మధారుణీచక్రజైత్రప్రశస్తి
ఘనశస్త్రకిణగణకఠినవక్షఃపీఠసరభసజితవిపాకశాలి శరవ
శాటవీకరిమృగయా మహాహాలి మహీక్షత్రియకపోలఘునృగలిపిహితాశి

తే. గీ. భీమమగు చేతఁ జతురంత ధారుణీశ
విజయరౌద్రనినాదంబు విల్లు దాల్చి
యంపపొదులను గట్టుపుట్టంపుఁ గుశల,
వడి వడి బిగించుచు నేతెంచె భార్గవుండు. ౧౮.

(తరువాత కరకఠాసనములు కరయుల నమస్క్రోధగర్వములతో
జామదగ్న్యుఁడు వచ్చుచున్నాఁడు.)

జామ — (వితలో) అయ్యయో, మొదట మొదట మధురము భుజించు జనుఁడు నిరసముల బిరుదుల మ్రింగెను. వర్తమానము వినవో,

మహాస్రగ్ధర. ఎవి శస్త్రాశస్త్రిప్రయోగారకేఁ, బృథివి రణమహోత్సవ దేవీభక్తిద్యో
తదరప్రాభ్యాశవాస్త్రద్వయము లెరుపు త్రిగ్నిదోష్ణమి స్వా
దుది ధాత్రికాంత శౌర్యాధ్యర్యలఁ గనరు; కరిట్యుంజ గండమ్ము తేంట్ల
మ్మపకుం బ్రాపింప, దజ్జలవుటి తటకటికటాపుష్పలిట్పాణి శ్రియః.

(ఉద్విగ్నవిస్మయములతో)

మ. ధరఁ దేరంటిగానంబు నేర్పెఁ జెలిహార్మ్యగలుఁ, జ్యోతిం జెలఁగ
గ్గ విధూపోత్పలము వ్యరత్రిదశసురత్రద్వేషి కాంతాలికిఁ
బ్రవిఘాక్తిఁ బొసరింపదేవి సురయన్మింశాయ, యాబోట్లకు
న్పృథివభగ్నాగులు కంకణమ్ము లలరా భంజించె రాకొండదే. ౨౦.

(రోసమున నైగుడుఁ దిగుడిగ నడచుచు) ఓహోహో విదేహులారా దాశరథి రాముఁ డెక్కడున్నాఁడు.

చ. నలుకిన శాత్రవరక్తఘనసాగసమూహముల నింక మీఁదికిఁ
న్బలుఁగెడు రక్తధారల నైన బగు పాల్కొనె మున్గొడ్డటే

ర్జనచి యొనర్చితి న్నృపతిజాతినె యాహుతి; దాని కడ్డ్స క
ర్కుటిలికిం దొంటిత్రింశకి మిగు ల్నృపనీచుల నేఁడు రానెపన్. ౨౧.

(తరువాత ధైర్యసంతోషములతో దశరథరాముఁడు వచ్చుచున్నాఁడు)

రాముఁడు—

చ. చదివెం జక్క నిచాపవేదమును సత్యాపమ్ములు న్వాజకా
స్పదమా పర్వత కన్యకాధవునితో షడ్వక్త్రుఁడుం ద్రోణుఁగాఁ
జూచలె న్వారులకుం దపస్వులకు సంపూజ్యుఁ పుఁ దేశంబున
న్విదితుం డేభృగునాథుఁ డాఘుచని నే వీక్షింతుఁ బున్నెంబునన్. ౨౨.

జామ— (శేపనిందలతోఁ దన్నుఁ గుఱించి)

మ. గరిడీపోరున గాటపుం గనుక కర్గంబై కుమారుం దిర
స్కరణంబు ఁ బొనరింప భగ్నసియమోజ్ఞాతుండవంచు, గ్నిహా
పరమేశు ల్దనలోన నవ్వకొని నా వంక న్వలోకించి; రా
హరు బాణాసనభంగ మత్తుండనై యాలింతు నే నక్కటా. ౨౩.

(అరసి అదా నే నడఁకినుండునని విని సుబాహ్యుఁడు రఘుకులకుమారకుఁడు గడు
నూపిరి వెలువరించె (కొంచెము పైకి)

సీ. ఓరోరి కాకుత్స్థులార మీకెట్టులు గాదయ్యెఁ గర్ణయుగళవిషయమా
దుష్టదేశాధిపతు లానర్చు గోహత్య పిత్రుహింస నాదికా ప్రియముల నగు
కోపముఁ బాపమహోపకారక మిరువదియొక మాఱు సంప్రాదితలిపమ
బాహుజజాత్రిప్రరోహము రోషాతిభూమిసంఛిన్న గర్భమిషాస్ప

తే. గీ. గాంత్రమేదోవసలద్దైన యామగంధ
మున సుఘోరము జమదగ్ని మునితనూజు
దక్షిణభుజాభరణము విపక్షహరణ
దీక్షిత ప్రకుఠారము దఱితమము. ౨౪.

రా— (చూచి. సంతోషబహుమానములతో)

మ. దరమందీశుఁడు సంపె హైహయపతి ద్రోశ్శ్రేణి య న్నెచ్చె న
స్వరిగా నెక్కుఁ యురమ్ము నించు సకలబ్రహ్మభృజ్ఞయ శ్రీల నుం
దరుఁ బజ్జైర్భ్యన్నవిజేత; శత్రుము ఖము న్ద్రాంజూచె వెన్నెచ్చిన
న్నర సంఘాగ్ణత షణ్ముఖుండు భృగుగోత్రస్వామి ధన్యుండుగా. ౨౫.

(క్షణము గనుంగొని చిఱునగవుతోను) ఔరా యీయన మైవరవు, కదియువలు
తలఁపులకర్జములఁ దన్వయ నింపునింపుచున్నది. అట్లఁగా,

మహాస్రగ్ధర జడల న్మూర్ధంబు, బాణాసనపరశుల నంసంబు, కుంజేయి రుద్రా
క్షల పేర్పేయంపకట్టె ల్పమరభటమహాప్రవ్రణోద్యత్కిణౌఘ
మ్ములని మ్మానభ్యస్తతాత్యద్భుతభయకర మీ ఘోర దాల్పు న్నమ్రశ్రీ
చెలువం బొందించు కృష్ణాజినమును భళి యీ చిత్ర మస్యత్ర గానన్.

(అని దస్సుటచున్నాఁడు)

జామద— (కనుంగొని) ఔర యీ దాశరథి వినుగొనములకు సరియగు రూపున నలరించుచున్నాఁడు మే లోరి రాచకంద మేలు.

ఉ. వేళ్లలతోడ సర్వస్పృధివీవరవంశములన్ పెకల్చి న
న్నెలిగఁ జేరు నీవు సమదేభమహీధర కుంభకూటభి
త్కేళిసురూఢతైక్ష్ణ్యనఖకింశుకకోరకజాలు కేసరి
న్బాలకురంగమా, కలిపెదు పాటిలఁ జేయుదు తృప్తి యొంతయున్. ౨౭.

రా—(ఎల నగవుతో) మహానుభావ! భార్గవా! గురుతరుణుల కెంతయొ తారతమ్యము. దాని కేమి, (ఆలోచనీయమున్నది)

మ. కని చేసె న్వటుఁ గార్తవీర్యుఁ బంపఁడు; నాగస్వామిహారుండె యా
ధనురామ్నాయగురుండు; విక్రమమహాద్వారంబు; భూమండల
మ్మును సర్వమ్మును గశ్యపాదులకు కరమ్మున్ జేర్చి; తీ సాటి చెం
దని, యట్టిట్టనరాని వైభవము కందంబైన నిస్తోత్రకున్. ౨౮.

జామ—ఓరి రాచపాపఁడా నీ యీ శాంతిసౌజన్యశౌర్యాతిశయమున నెమ్మనమున నేమొ తనిసివాఁడను, కాని,

మ. కృతవీర్యాత్మజసుందరీనయనవారిస్రావవర్షర్తుసం
మితమౌ తూపులఁ బుట్టు రక్తజలధిన్ పిత్రాళికిన్ సంతర్పణ
మ్ము తగంజేసి, భుజించి యెల్లనృపులన్, నెవ్వానునన్నియో కిన
క్రుద్ధతి నీవిందుకలాపు విల్లుటుచు సిద్ధంబైతి హాహా మరల్. ౨౯.

రా— (సస్మితుఁడై) మహాభాగ,

తే. గీ. బాలశీలాదిసులభచపలత వృషభ
వాహు విల్లెక్కువెట్టితి వచ్చెనంత
నట్టి యశుభ మసంగతమైట్టో. యింత
నే హృదయమున నిను గణియింపనైతి. ౩౦.

జామ— (రోసముతో) ఆ. నీచ! రాచకూనా! ప్రథమనాథ ప్రథమశిష్యుఁ బరశు రాముని నీవు గణింపనైతివా?

మ. ప్రతికంఠంగాంచి, పదానమునందు యమదంష్ట్రాకల్పయూద్బ్యాగసం
తతియుక్తుండయి రెండుమూర్ల శరజన్మ బారిదన ట్లాయె; నీ
కృతి రాడ్గోర్వసదుర్ధర్షుడు జయించె న్నీవు డీతండు విం
శతివారమ్ములు నుక్కుమీఱపయి భూజానిక్షయాపాదియై. ౩౧.

రా— తాటకాభేత్తా! అనుగ్రహింపుము స్వామీ! అభయమిచ్చే గణేశవైనను గాని
గురువయినం గాదు.

తే. గీ. త్వాదృశుజనశిక్షితవిశాఖవదనయుం గని
నాన నైన ప్రశక్తికై కోరెద దానెయోహో
పుట్టు గిరిజ భవానియు నట్టి నీకు
జనని యే స్త్రీలలో వీరజననిగాదె? ౩౨.

జామ— (నగి) ఓరి రాచబిడ్డ!

క. కనుటః ఋషిసుత్రయా మా
వినతోన్నతః; కుశికజన్మవిదిత మ్యాస్త్రు
ష్మానాజేర్పు; మదభుగడవకు
గాని పరశువుల కలని కెత్తినా నీవా కలె. ౩౩.

రా— (తనలో) ఓహో మహాత్ము విశ్వామిత్రుని నిది దాచుచున్నాడు ఇప్పుడి తెల్లే! (తానిట్లు) (పైకి) (ధైర్యముతో నించుకనగుచు)

చ. ఇరువదియొక్కమారులు జయించితి నన్నను బోలు జెట్టి కే
ధరణియు యెంత యర్థవమితం బు గడించినదయ్య నాత్మవా
కరముల బాలుడ తగదశిక్షపుయు వీరుల దిట్టియా ప్రతం
బరసము మానుపూను దయనందెకు పూజ్యత మాకు జాతినే ౩౪.

జామదగ్న్యుడు— (క్రోధమున నదిరవడుచు తనలో) ఆహా యీ దురాత్ముడు రాచహాస్తైన వీరవుష్ట్రమార్గము తొలగని దరన ప్రతివచనముల చతురు! (పైకి) ఆ. పాపాత్మా! నీకు బరశురాముడు క్షత్రియజాతినేతనై పూజ్యుడా? ఏం యిప్పుడు నాయుధము చేకొనవలె.

తే. గీ. వినయముననే దూతి మాకెదో విశ్రమాను
వెలువరించెదు నీమవల్కుల కృతాంత
రదనకరపత్రకరి నేవరకు నిరీక్ష
గొల్పుచుంబయ్యె నిళ్ళము మాకు నత్తయిదిగా. ౩౫.

(బిగ్గరగను) అహాహాహాహ.

ఉ. జగములు మూటిఁ గావ నెఱజాణ పయోరుహగర్భుఁ బాహు జం
బగు నృపవర్గమేని కులిశాభ భుజద్వయమందడంగె ని
య్యగ సుత ధర్మవృత్తిఁ డయాగ్ని గ్రసించునో కీలజిహ్వల
న్నగమని దేవదానవులు చాల భయంపడమందు వెండియున్. ౩౬.

(తెరలో) భార్గవ! భార్గవా!

తే. గీ. క్షత్త్రపదమర్థహీనముగా నొనర్చి
యాగ మొనరించు నీకు నీ యవనితలము
సర్వమర్త్యోను దక్షిణ సముచితంబు
విడువు మిప్పుడు కైదువు విగతఫలము. ౩౭.

ను— ఈఁ డెవఁడో ప్రశాంత గంభీరస్వరుఁడు. కావున జనకుఁడు కావలయు. (ఆవంకఁజూచి) రాచతపసీ! సీరధ్వజా! మహాత్ముఁడు సూర్యశిష్యుఁడు ప్రాచీన వాజసనేయియనగు యాజ్ఞవల్క్యునితో వేదాంత సిద్ధాంతముఁ జదివి మహా వాక్యోపదేశ మొందినవాఁడ వౌదువు! కాని శిష్టుల ననువర్తింప నిది సమయము గాదు.

తే. గీ. పుడమి మర్త్యోడుమాఁబులు ముట్టడించి
యజ్ఞదీక్షాంత కారకు లైన భూను
రాళి కెడి సర్వ నృపవధవ్యక్తశక్తి
మచ్ఛరాకారము జంటపో ర్తానుసేట్లు. ౩౮.

(వెంచియుఁ దెరలో)

తే. గీ. భృగుతిలక నీకు దండంబు; విడువగ యిది;
హృదయు మొనరింపు సదయ మహీనమాన
త్రిజగదభయప్రద మయ్యె నీభుజము సంతు
మొదలు రామునిపై యస్త్రశస్త్రఁ గొనూనె కట. ౩౯.

మ— (రాముంగూర్చి) ధీర కర్కశస్వరుఁడు ఈఁ డెవఁడోయి.

మాఁడవు— సామీ! ఈయన మాతండ్రి రఘునాథుఁడు.

ప— (పెతతో) ఇస్సీ. ఎల్లెడ రాచమొలకలు వెలువడుచున్నవి! (తెరవంకం గాంచి) ఓ రాజా! దశరథా! మాకు నామకునసె మిత్రుఁడగు పుత్త్రునే మన్నింపఁదగుదువు గాని వీరవ్యవహార మెఱుంగవు.

తే. గీ. పురమథనచాపభేదప్రభూత, మహామ
రేయు దహించుచున్న యర్చిస్సు తీవ్ర
మార్పఁ గోరెదఁ గైదువు నేర్పుకాఁడ
రఘుజనకదారపుత్త్రినేత్రజలములనె. ౪౦.

(తెరలో) ఆ. జామదగ్న్య! ఏమి యిట్లు మేరమీఱి యాయుధసన్న్యాసముఁ జేసిన వారి సైతము బలిమిని విల్లు పట్టించుచున్నావు.

జామ— (రోషముతో) ఓరి విదేహకులహీనా!

శా. నీ కీవెల్లులసామి యొజ్జ యొకరుండే యంతరస్థుండు గాఁ;
శోకోన్నాఁడవు నేమ మీవు; వయసెచ్చె న్జాల నంచోర్చెద;
న్నాకోన్నాఁడవు వింటి పేరటులుగాన న్నిన్నిదే తీర్తు నా
స్తాకాశేషనృపాలసంహృతి ముఖాంచచ్ఛ్రేష సంకాశనిక్. ౪౧.

(తెరలో) భార్గవ భార్గవా! చ్యవనప్రముఖులు పెద్దలమాట పాటించి సారె సారెకుఁ బోఁడిగి పరబ్రహ్మపరుఁడవై మహనీయుఁడవైన నీకు బుద్ధులు మరలఁ జలించుచున్నవి. కాన మాను పిమ్మిఁదను నెంతదడవు నిన్నాయుధపిశాచి యాడించును.

జామ— (నవ్వి) అయో యాజ్యులపై నెయ్యము శతానందుని గలంచుచున్నది. కానిమ్ము. ఇతనిఁ జక్కనను నయించెదను. (అతని కభిముఖముగ) ఆంగిరసా!

తే. గీ. పశుపురోడాశరసికు నీ వసుమతీశుఁ
గావఁదగు నుర్వి రఘువులు గల రదంభ
ఘనభుజులు తత్కులమెదో సగర్వము నఖు
మాడి భృగుపతి నీ యిష్టమంత సేయు. ౪౨.

(తెరలో) ఆ పాపాత్మా! క్షత్త్రియాపుత్త్రా! క్షత్త్రియభ్రూణహత్యా పాతకీ! ఇక్ష్వాకుల యాయుధము బ్రాహ్మణులపైఁ బ్రకృతి దుర్బలము. వారు నీవెట్టివాఁడవైతివేనియు నోర్తురు. ఏల యిట్లు ఉల్లంఘింప మా బ్రహ్మవర్చసము వలనను వెఱవవు.

జామ— (క్రోధహాసములతో) ఓరి బ్రాహ్మణాధమా! చెడిపె కొడుకా! గౌతమ గోత్రాపకీర్తికరా?

సీ. మనువంగసమున నీ మానిసిమొలకలు కైదువుకతఁ జెప్పఁగలరయేని
యాకృతి విజ్ఞేయ మయ్యోనే బ్రాహ్మణగణమందు నీకిష్టి గలదయేని

సత్రమాత్సమిచ్ఛిదాసాధకతమమిది పూని లవనహేతువు కయి మామ
కము శింజినీకశకర్షణోల్బణకిణ గ్రంథి వినిందనార్హంబుగాదె
(తెరలో) మహాత్మా. భార్గవ! భార్గవా!
తే. గీ. వేదవి వసిష్ఠు జ్ఞాతివి; విధిసుతుండు
విదితుఁడౌ మహనీయుఁడు భృగువు నీకుఁ
దాత; యని కడుబత్తి మెత్తవడు నాదు
హృదయ మిపుడును దెగదు కుదృష్టివిడువు. ౪౩.
రామ— (అట్టహాసముతో) ఓరీ దశరథా! ఏమనుచున్నావు? ఏమనుచున్నావు?
ఇపుడును నీ హృదయము తెగదా! ఈ పరశు వాడకుండ నెట్లు తెగును.
(తెరలో) ఆ జామదగ్న్య! గురువులనును ధిక్కరించుచున్నావు!
ఉ. ఈదిన మూది రామునకు నే ననుజన్ముఁడఁగాను; బుత్రిపౌ
త్రాదినిగాను నే రఘువరాన్వయక్షితిపాలకోటి; క
త్యాదృతి నన్ను ధీరుఁడో యనాదృతి భీరుఁడో యందు రీజను;
ల్గా దనకేను గంకణము గట్టితి దుర్ద్విజఘాతదీక్షకుఁ. ౪౪.
రామ— (తిరస్కారముతో రామునిఁగూర్చి) ఈ లక్ష్మణుఁడు నీకుఁ దమ్ముఁడనుగా
ననుచున్నాఁడేమోయి.
రాముఁడు— (వెలఁగు సిఱునగవులతో) అనుగ్రహింపుమయ్యా, అట్టిఁడె యితఁడు
నేరము లేమి న్గానైన జవ్వనమునకు వెనుకటి యీడున నున్నవాఁడేవో కొన్ని
యక్షరములు చదువఁగాత.
రామ— (అ .త నగవుతో) ఎట్టున స్నిపాటిదానికే నోరువని వానిఁగాఁ దలంచె
దవు. ఇతఁడు నిన్ననుసరించువాఁడుగా, నీవు గ్రుంకుచుండ నీవెంటనె గ్రుంకఁ
గలఁడు. ప్రొద్దు చల్లారం బ్రొద్దురతనమును వెంబడిఁ జల్లారును. (తెరవంకగ)
మే లౌరి లక్ష్మణమేలు. కడుఁ జిన్నవాఁడవయ్యు నీ వించుక నామదికి మెచ్చు
గమరఁ జేయుచున్నావుగాని యిదిగో నీపెద్దన్న రాముఁడు వట్టివాఁడు.
మ. మను పుష్కర్షముఁ గ్రౌంచపర్వతగజమ్మౌ నవ్రిచ్చి బాణంపు గో
ళ్లను, హంసమ్ములపేరిముత్యములు చల్లన్బూర్ణమతౌ సింహావ్ర
త్తిని జంపెక్కెడు నాపయిన్మగఁటిమి న్నిండ్రించు నీవేమొ డీ
కొనునంతేనిఁ గుతూహలంబిడు భటాంకూరంబ వౌ దిమ్మఁక. ౪౫.
(తెరలో) భార్గవ! భార్గవా! పని యగువఱకు నిది డీకొను వేడుకయో
పైకొను వేడుకయో యెఱుఁగ నలవి గాదు.

రాముఁడు— (కోపముతోఁ జెరకెపరుగ) ఆ. వత్సా! యేమి నేఁడు క్షత్రియుల నుప నిరస్కరించు మిడిసిపాటు.

(తెరలో) అయ్యా! ఇదిగో నే నూరకున్నాను. క్షమింపుము జామదగ్న్య! అన్న నన్ను నియమించెను.

జామ— (నవ్వి) ఓరీ రామా! యెట్టు లిప్పుడును సత్రియవాక్యమునకై మాయా గ్రహమడంపఁజూచెదు. కవచధారివిగా నైనవులనై నైనవులం బ్రతికరింపుము. మఱియు నోరీ.

తే. గీ. పుట్టితివి సూర్యవంశభూభుజులవలన;
శస్త్రవిద్యఁగఱపెఁ గుశికాత్మజుండు
విడిచినను నీవు సుక్షత్రవృత్తి నిక్ల
టంకమువలెఁ గొలమును గళంక మంటు. ౪౬.

రా— (గరువము చిఱునగవు నెదవ) మహాత్మా! ఇది నిజము.

మ. జననం బందితి సూర్యవంశవసుధేశ శ్రోత్రియాగ్రోద్భవా
వని; దివ్యాయుధపారమందితిని విశ్వామిత్ర మౌనీంద్రుతోఁ;
జను లింకెంచుత దుర్యశంబో యశమో; శస్త్రంబు పట్టంగ వి
ప్రునిపైఁ బూనఁగరాని సాహసము సంప్రాపించె భీతి న్మదిన్. ౪౭.

జామ— (కోపముతో) ఆ. హాహా. వదరుఁబోతా! నీవుఁ బరశురాముఁడవు వసిష్ఠ విశ్వామిత్రులవలె స్వస్తివాచనమున జీవించు బ్రాహ్మణుఁడా! (వగతో) ఇసీ. అయ్యో. ఇట్టి రాచవాండ్ర పలు తెఱఁగుల పలుకులు వినుచున్నాను. (కోపాధిక్యమును గనఁబఱచుచు) ఓయీ నేను.

తే. గీ. దశరథునిగూర్చి నలువు రాత్మజులతోఁడ
జనకకులగళగళిత నూతన రుధిరస
టలను రణభువి నెలమి బెండ్లాలు గట్టి
రుద్రశిష్యుఁడు గావించు రౌద్రతరము. ౪౮

రాముఁడు— (రోసముతో) ఆ. జామదగ్న్య. ఏమి యీ వాకువెఱబొమ్మ నతి మూరముగఁ బఱచుచున్నది. అవసరమున నా కానొకప్పు డిక్ష్వాకువుబూను గిరీయు మరు,

జామ— (బొమముడి విఱుపుతో) అయ్యదనేమి;

రాము— (గర్వముతో) అటులై.

మహాస్రగ్ధర. ఎది నీచే గంబపుఁదోయిం నిరువదియొకండే మహీక్షిజ్జనంబు
ల్పాదలించె న్నవాగమాంత్యప్ర మతి యేది పయస్సాంద ద్వాపింశము నే.
మ్మదిఁ గోరు న్ధూను నీవి ల్లహీను మని గనంబర్ప్వమి నేఁడు చాలిం
పను నాచే యొక్క యా శాంభవము విలుకుణ ప్రాప్తముంజేసినంతన్.

జామ — (కోపముతో) ఓరీ ఏమనుచున్నావు! ఏమనుచున్నావు! ("చూతు నీ విల్మహీను మని గనంబర్ప్వమీ" మొదలు పద్యోత్తరభాగముఁ జదివి వెతతో) ఆహో! ఎల్లయెడల మండుచున్న భయంకర క్రోధపావకునకు విదేహదిలీపుల కొలములు నా నెన్నియాహుతులగును. (బిగ్గరగను) ఓహోహోహో సప్తద్వీప కులపర్వత నివాసులార భూపతులారా. బయలు దేఱుఁడు. బయలుదేఱుఁడు.

చ. కెరళి యసతల్లి నైతము వధించి నృపాస్రపు టిప్పకల్లు తీ
పుగను మెఱుంగు గొడ్డలెను బొల్చు నెతం డొనరించె భూస్థలి
న్విగత నృపాల; యచ్చరము జెజ్జమునం బడు నెంపచూరు గ్రాం
చగిరికి నేఁడు నంచలమిషంబున నా భృగుఁడర్గె వెండియున్. ౫౦.

రాముఁడు — (హాసముతో)

చ. ఎదుటనులేని భూపతుల నేటికిఁ దిట్టెదు; నేను బాలకే
లిదళితపూర్వవృద్ధుఁడ లేని సమక్షమునందు నీకు; దు
ర్మదకృతవీర్యనందనసమస్తభుజావనకర్తనక్రియా
విదితము నీదు బాహువుల బీర మెదో ప్రహరింపు నాపయిన్. ౫౧.

జామ — (కోపాటోపముతో) ఆ. పాప. వేఁడివెలుఁగు కొలముకందా మఱి మఱియు నా గట్టుదొరపట్టి చెలువునివిల్లువిఱుపునె వర్ణించుచున్నావు. ఆహా రాచవాఁడును కార్తవీర్య భుజములనఱకిన భార్గవుని భుజదండమును నెఱుకుచున్నాఁడు. ఔరా కాలమహిమాతిశయము. ఎన్నఁడు విననిది వినిపించును. కనని యది కనిపించును. ఇంకను నోరి రాచపురుగా.

మ. చదివించె న్నృపరాజసంఘహననస్వాధ్యాయముం దంష్ట్రి వే
ల్పిది యాఁపు న్హరియించు హైహయుఁడు నా మేల్విల్లు; బద్ధంబె యీ
న్నది మీపైరుష యాకతంబున నె; యెన్నంబోలు సాధారణం,
బది కాదెప్పు ప్రధాన; మాత్మగురుచాపాంతంబె మఖ్యాం బిటన్. ౫౨.

రాముఁడు — ఋషీ. జామదగ్న్య. ఈ తొంటికీర్తిపడగ పాఁతగిలినది గా. ఇదిగో నిపుడె గనుంగొనవలయు. (తెరకు నభిముఖముగ) తమ్ముఁడ లక్ష్మణుఁడ! విల్లు. విల్లు (తెమ్ము)

జామ— (తిరస్కారముతో) ఓరి తన్నెఱుంగని రాచబ్రహ్మచారీ!

తే. గీ. ఈశభుజదండపీడనపీతసార
మౌ ధనువు నుఱ్ఱె నిఱిగె; నీ వైతి పోటు
మాత్ర; మింత మాత్రము రాజకముధనసాధ
నమ్ము వెన్నని విల్లు దిజ్య మెన్నినర్పు. ౫౪,

ఎక్కిడినపిదప నీవింటితోఁ బని నాతోఁ బోరఁగలవు. క్షత్త్రియక్షత్త్రదీక్షితుల మగు మాకో, బహుకాలమునుండి యీ పరశువు పాత్రముఁ జేయుచున్నదియు.
(అని రామునిచేతికి విల్లిచ్చుచున్నాఁడు)

రాముఁడు— (అందికొని) భార్గవా! యీ నేల యొల్లెడఁ గాలు ప్రాఁతలఁ జేయుచున్నది. నావుణ్యరేణుసమర్దమును సహించుచుండుచోటికరిగెదము.

జామ— (రోషముతో నగుచు) ఓహోహో బ్రహ్మక్షత్త్రతేజముల నాత్మశ్లాఘాపరులారా? వినుఁడు నిందు.

తే. గీ. శరణమగు మీకు సర్వశస్త్రప్రయుక్తి,
కజగు మిదు మీకు ధరణీదివిజులవారు;
రిపుసు రేణుకకొడుకు కణకుపితుఁ డవని
తల నదశరథ రామ మైథిలి మొనర్చు. ౫౫,

(అని వెడలిరి) (తెరలో)

ఓహోహో పౌరులార! దేశవాసులార! మంగళవాద్యములు మ్రోయింపుఁడు. ఈవైదేహీవివాహమహోత్సవమును బరశురామవిజయోత్సవముతోడను గలుపుఁడు.

శా. ఇందుం గన్నియయోర్తు పండె నగుసం చీసొంది ప్రేఁగంట భూ
సుందర్యాత్మజ చూచుట న్బలుముఖజ్యోత్స్న వివిం బర్వ గో
విందేప్వాసన మెక్కువెట్టె రఘుపుష్ప భర్త్రవంశాంబురా
శీందుం డాపయి మల్లికఁగూర్చి గళమాయించె స్ఫుగాఢర్తకుట్. ౫౬,

(తరువాత రామజామదగ్న్యులు వచ్చుచున్నారు)

రాముఁడు— మహాత్మా! భార్గవా!

మ. అనివార్యమ్ములు విల్చిన స్మరల రాడంమ ర్ద్నయజ్ఞుగ్రహ
త్మని గోత్రంబున భూమిపాలం రక్పతాస్త్రిల్యాసురశ్రేణి; నే
చినరామండదె పెక్కునాళ్ల శానరించె స్నియెడ సత్తపో
ఘన విద్యాద్భుతశౌర్యశిక్షణమయాంగా నీవు నస్సైఁపుమీ. ౫౭.

వామ — (నగి) బాలుం డెట్లు నీలాపుటీ స్వాపరాధుండు.

తే. గీ. ఎది గనుంగొన నిను గినియించితి మిఁపు
డా జనార్దను తేజు నీయందుఁ గాంచి
బహుదినమ్ములకన్ని యాపదలు వదలి
నిర్భరంబగు సంతసమా నెమ్మనంబు. ౫౭.

రాముఁడు — ఇటు ఇటు రమ్ము మహాత్మా.

వామ — (రాముని చిబుకమెత్తి చిఱునవ్వుతో) వత్సా! యారణ్యకులకు జనపదములఁ జిరసంచారమప్రశస్తముగదా. కావున మము మరల నెంచని పెదవు.

రాముఁడు — స్వామీ. మహానుభావుఁడు యాజ్ఞవల్క్యుని గృహమున నతిథి సత్కారసముచితద్రవ్యములఁ గొని మా జనకుఁడు జనకుండును నిన్ను వేచియున్నారు.

క. రమ్ము విష్టరపాద్యా
ర్ఘ్యమ్ములుగొని చేరవచ్చు రఘుజనక కుటుం
బమ్ముల పూజలు గైకొని
సమ్మోదమునొందిన శుద్ధిసంపద లిమ్ము. ౫౮

వామ — వత్సా! క్షత్రియశ్రోత్రియుల యాతిథ్య మపరిహార్యమే. అయిన నిట్లు వానప్రస్థుల సదాచారముఁ బొలఁగుట నానగూరిన నేను ధర్మాచార్య యాజ్ఞవల్క్యుం జేరి దర్శింపఁజాలను. ఆచారమో! దూరమునుండి చేసినను జేసినదియగును. (ఇంచుక బిగ్గరగఁ దెరకు సంముఖముగ)

క. ఈశ్వరుఁ డు చతుర్వర్గ మ
పేక్షించె విబుధు లెఱుగ స్మృతి నా యోగి
శ్రేష్ఠత్వములకు ని
మోక్షప్రద యాజ్ఞవల్క్య మౌనికి ప్రణతిదిగో. ౫౯.

(తెరలో)

తే. గీ. అహమునఁ జేయఁ దావక మనుమఁ త్రిపద
[illegible] యుత్రి; పవమాన దేవతాక
[illegible] లొనరించుచునిను శుద్ధిఁ వృద్ధిఁబొందు
నీ [illegible] బహ్మము వాఙ్మయనిచయపరము. ౬౦.

వామ — నిగ్రహించుటు నీ దర్శనముఁ జేయ నుత్సాహపడను; గావున నా యర్ఘ్య గమన మనుమతింపుము.

(తెరలో)

మ. తెరువుల్ల్తీయని తిన్ననై నడచు మాత్రీయంపు టీ ప్పిడి మం
దిరమాత్రీయము మాకు నెల్లరకు నెంతే సద్గుణాంచచ్ఛిరో
వరమాల్యంబవు నీకిఁ కేమి త్రిజగద్వ్యాపారధుర్యుండు మ
ధ్వరకిర్మ్యాడవమూర్తి భార్గవకులం బందొందె దానందముల్. ౬౧.

జామ— నాయనా! రామభద్రా!

రా— సెలవిమ్ము.

జామ— ఆరుగుము. నిచ్చల మిప్పుడు నీయత్తవారు కళ్యాణమంటప మలంకరించు
కొని నీరాక వేచియుందురు. (అని కౌఁగిలించుకొని వెడలెను)

రా— (పితతో) అపుర మహాత్ముఁడరిగెను గావున నేనును దండ్రిగారి యొద్దకే
యేగెదను. (అని నడుచుచు ముందుచూచి) ఆహా జనకుఁడు జనకుఁడు నిటనే
వచ్చుచున్నారు. (అని చేరుచున్నాఁడు)

(తరువాత జనక దశరథులు ప్రవేశించుచున్నారు. దొరలొండొరులఁ
గౌఁగిలించుకొని)

జనకుఁడు— తే. గీ. ఎదవదలకుండు నీకొడు కితఁడు సుచరి
తాతిశయమిది యగు నైజహాసికులకు
సాజము విజయిరాజుల తేజుభృగుత
నూజు పరశువు నుదరము నుండికొనిరొ. ౬౨.

దశరథుఁడు — (ఎదుటఁజూచి మోదముతో) అపుర నాయన రామభద్రుఁడు
వచ్చినాఁడే!

జన— చెలీ! మహారాజా! చూడుచూడు.

మ. బహుకాలంబునకీ న్నగత్రయము మన్వజ్ఞేయుచున్నాత్రము
న్మిహిరున్సర్వకులాది పూరుషులకు న్మైత్సేయి గావించుచు
న్విహితంబేకొనవర్ణము న్నికషమై భృగ్వగ్ర్య విక్రాంతికి
న్విహరించు న్ఘనవీరుఁ డీతఁడు సుధన్నేత్రమ్ముల న్దుంచుచుక్. ౬౩.

దశ— (చూచి యెయ్యకముతో) మిత్రా! లాంగలధ్వజా! ఇతఁడు బాలుఁడయ్యు
రఘురాజధర్మపాలన సర్వభారవహనక్షముఁడు. కావున సీతనియందు మదిమిచే
మోవనలవికాని వర్ణాశ్రమభరము మోపి మేము నెందే నాశ్రమంబున దిలీప
కులానురూపమైన తపముచే శేషమాయువ్వ ననుభవింపఁ గోరుచున్నాము.

జన—సుహృదుఁడ! దశరథు మేలు నీహృదయ మసదృశము. ఇదిక్రమమునం జేయఁ దగుపని.

రాముఁడు—(చేరి) అయ్యలారా మ్రొక్కెదను.

జనకుఁడు—రమ్ము రమ్ము నాయనా! రామభద్రా! (అని సంతసమునఁ గౌఁగిలించు కొనుచున్నాఁడు)

దశరథుఁడు—(రాముం గౌఁగిలించి) మిత్ర! జనకా! రామభద్రు నభిషిక్తుంజేయ జామదగ్న్యవిజయ హర్షావసరమె ప్రశస్తతరము కాలహరణమునకుఁ గారణమేమున్నది.

లక్ష్మణుఁడు—(రంగముచొచ్చి) ఇదిగో మాననీయ మన్థర తెచ్చిన మధ్యమాంబపత్రిక (దొరలు వితర్కముతో నొండొరులఁ గనుఁగొనుచున్నారు)

రాముఁడు—(సంతసముతో) తమ్ముఁడ! లక్ష్మణా! అమ్మకుఁ బరివారమ్మనకు నేమమ్మ మన్థరమ్మ వార్త్రుచ్చుచున్నదియా?

లక్ష్మణుఁడు—అవును.

రాముఁడు—నిచ్చలు మనయెడఁబాటు నత్తలపా టమ్మనుమ్మలింపఁ జేయును.

జనకుఁడు—(లక్ష్మణుని చేతినుండి పత్రిక యందికొని చదువుచున్నాఁడు)

మేలు మహారాజు దశరథుతోఁ గైకేయి విన్నవించుచున్నది.

ఎట్లు. తే. గీ. పూర్వ మొప్పినవే వరమ్ము లవి రెండు
వేఁడుకొనెదను భరతుఁడు పృథ్వినీది
యేలు రాముఁడు పదునాలుగేండ్లు దండ
కనువసించుతఁ దమ్ముతోఁ గాంతతోడ. అని ౬౪

(భూవల్లభులు మూర్ఛిల్లుచున్నారు)

రాముఁడు—అమ్మ సెలవొసంగినట్లె (అని పత్రికశిరసున నునిచికొని) తమ్ముఁడ లక్ష్మణుఁడ మమ్ము సేవింపఁదోడుపడు మీవది నెనువెంటఁబెట్టుకొనిముందునిలువుము.

లక్ష్మణుఁడు—అట్లె (అని వెడలెను)

రాముఁడు—నాయనలారా! ఊఱడుఁడు. ఊఱడుఁడు.

జనకుఁడు—(ఊఱడిల్లి) అయ్యయ్యో,

తే.గీ. పెండ్లియాడెను రఘురాజవృషభుఁడయ్యె
నాదిదేవుఁడుమామయా ద్వాదశాత్మ;
జనకుఁడెన్నంగఁ గేకయచక్రవర్తి
యడిగెఁబోయిది యీదృశమా! యిదేమి. ౬౫

(అని సొమ్మసిల్లుచున్నాఁడు.)

రాముఁడు—(చేలచెఱఁగున వీచుచున్నాఁడు.)

దశరథుఁడు—(ఉపశమిల్లి) తే. గీ. ఇదియెదోనడిమెడఁదలపదవి మీఱు
నగ్నిమయమంధకారమయమ్ము భావ
మిందుశోకతృత్వమే నాది యిట్టినన్ను
వదలఁబూనెద వెట్లయో వత్స! రామ. ౬౬

(ఆరసి) అయో అమ్మాయీ: నాముద్దఁగూఁతురా! రేద్రిమ్మరుల నతిథుల సత్కా-
రింప దశరథునిల్లు సొచ్చితివి, (అని సొమ్మగొనుచున్నాఁడు.)

రాముఁడు—నాయనలార! ఉపశమింపుఁడుపశమింపుఁడు.

జనకుఁడు—(ఉపశమిల్లి యాకసమున గుఱినిలిపి.) మేలుసఖీ! కైకేయి మేలు. ఈ
భూనందనియగు నానందనికిఁ బెనిమిటినసుసరించి యుంటయె యనుగ్రహించితివి (వి
మర్శించి యడలుతో.)

మ. విలుదాల్పుల్మిశువు; దశాస్యభుజము ల్వేంద్రంబెసంగించుచో
టులవో; కూఁతురుకం; దభద్ర చరితాటోపమ్ములా కానన
మ్ములు; తీపోనుసుఱుల్లాలంగి యయశమ్ముం దుష్చు భూనేత; యె
ట్టులు నీపుట్టినయింట దుశ్చరిత పుట్టుం గైకయీ యో! సకీ. ౬౭

మఱి కష్టము. మేమునెట్టులీభరతు రాసిరెవీసురవణపుఁ జీఁకటిమ్రానిచివురు కైకదు
ర్యశము దేశములఁ దఱచగుచుండఁ దలయెత్తికొని లోకులమొగము గనఁగలము.

రాముఁడు—(లేచి) అయ్యా! జనకభూజానీ. తండ్రి సుగమున్నట్టు నేను వినులాగు
న నీవు యత్నింపవలయు (అని వెడలెను)

దశరథుఁడు—(ఊఁటడిలేచియు) నాయన రామభద్రా నన్నుంబ్రోవుము (అని జనకుఁ
డు పట్టికొనుచుండ వెడలెను) ఇట్లందఱు వెడలిరి.

గద్యము. ఇది శ్రీమత్కౌసికకుక్షి వ్యాసేశ్వర కృపాపాత్రాశ్వలాయన సూత్రాత్రేయ
.సగోత్ర సనామకన్యాపరిణేత్రాకుండి వేంకటవిపశ్చిత్పుత్ర సీతారామాగ్ర
జ ద్వివేది వంశమౌక్తిక సోమనాథదేశిక ప్రసాదసమధిగ
తాలంకారశాస్త్ర వ్యాసమూర్తిశాస్త్రాంధ్రీకృత
భట్టమురారి మహాకవిప్రణీతానర్ఘ రాఘ
వ నాటకమున దశరథ విప్రలంభ
నామకము చతుర్థాంకము.

అనర్ఘరాఘవము.

పంచమాంకము.



(తరువాత శ్రమణాజాంబవంతులు వచ్చుచున్నారు)

జాంబ——తరువాతఁదరువాత.

శ్రమణ——తరువాత మిథిలనుండి బయలుదేఱి మన్థరాకళేబరము వదలి మారుతి గాచిన నాశరీరమాశ్రయించి గంగయొడ్డున శృంగబేరమను బోయపల్లెఁజేరి యుంటిని.

జాంబ——సైసై.

శ్రమణ——పిదప నేనడుగుపెట్టఁగానె యందు వీరు రామలక్ష్మణులిదిగో సీతయను సద్దెల్లెడ వినవచ్చెను.

జాంబ——(ముదముతో) పిదపఁబిదప.

శ్రమణ——అనంతరము నీరామలక్ష్మణు లెవరని చుక్కానుకాండ్ర ఱేఁడు గుహుఁడు నన్నడుగ విన్నవించితిని.

తే. గీ. తనుజులను గోరికొనుచున్న దశరథుండు
మునియనుగ్రహమున నాదిపురుషుకళలు
నాల్గుగనె; నందుగుణనిధానమ్ము మొదటి
సుతుఁ డితండు; తృతీయుఁ డుద్ధతుఁడతండు. ౧

జాంబ——శ్రమణా చక్కఁగఁజెప్పితివి. పయిఁబయి.

శ్రమణ——సాగనంపవచ్చిన బంధువుల జలసమీపమున నిలువ వేఁడికొని తత్తఱపడుచు వచ్చిన గుహుఁడు చేరంబట్టిన నావ యెక్కి—

మ. తనతో నిద్దఱు రా నమర్త్యనది భూతస్వామి మౌళిస్రజ
మ్మును లంఘించి యితండు కేవిడి ప్రియమ్ముం దమ్ముతో నప్డునా
థనికి న్బారెడు ఱొమ్ము చెంచుయువతు ల్దమ్ముంగన న్వేడ్కవెం
టను గష్టమ్మున నడ్వ నంతఁజనెఁ గొండం జిత్రకూటాఖ్యమున్. ౨

జాంబ——అహాహాహా! అతి దుఃఖము.

శ్రమణ——అయ్యా దుఃఖభయములవలననే యందు గారచెట్టుక్రిందఁ గుమారులు జడలు దాల్చిన వృత్తాంతమును విడిచితిని.

జాంబ——శ్రమణా, ఇది యంతయుఁ దుదకు మేలునకె మూఱును.

శ్రమణ—నేనో బోయదొర సంతసింప నచటనె నిలిచితిని. మఱియుఁ బెక్కునాళ్లు గడచిన వెనుక మంత్రి పౌరపరివృతుండై రెండవ దశరథకుమారుఁడు తండ్రి స్వర్గారూఢుఁడయ్యెనని విని రామభద్రు నయోధ్యకుఁ గొనిపోవ నామార్గముననె చిత్రకూటముం జెందెను.

జాంబ—(సందియముతో) తరువాతఁదరువాత.

శ్రమణ—తరువాత నయ్యా! లోకములయందుఁ గేకయుల యకీర్తి మహాస్తంభ మా కల్పముం గాఁతు నేదియో తండ్రిని మోసపుచ్చెను. కాన నిపుడు రఘువుల మహారాజ్యముం గొనుమని మఱిమఱియుఁ దడ వారాముని బతిమాలి రాముఁడు శరీరము నిమిరి నిషేధింప జడలు దాల్చి భరతుఁడు శరభంగముని యిప్పించిన రాముని పావకోళ్ళ సింగపుఁబీఁటనిలిపి ప్రజలమేలు విమర్శింపఁదలఁచి యపుడె నందిగ్రామముం జెందెను.

జాంబ—(సంతసముతో) ఘోర మాయత్నమును శ్రమణ పరిశ్రమమును ఫలించినవి. పయింబయి.

శ్రమణ—తరువాత వృత్తాంతమువచ్చిన క్షత్త్రియునకస్త్రగ్రహణము నిషిద్ధమని యనరు నెమకు జనస్థానముననున్న ఖరదూషణాదులు విరాధుఁడను క్రూరరాక్షసు నచటికనిపిరి.

జాంబ—(నవ్వి) ఛీ మోఱకులార! మించిపోవుపనికి రాజులకుఁదక్షణమె శుద్ధిగదా. పిదపఁబిదప.

శ్రమణ—పిదపను విరాధవధ కుతూహలాకృష్టహృదయుఁడై యోరువరాని యలజడి వగలు పొడిగించు తండ్రి యపరక్రియ గడపి రాముఁడు నలుసంద్రములఁ బుడిసిలించిన దిట్ట వింజపుఁగొండ పెంపుకడఁకనమ్మిక నడఁచిన ప్రోడ వాతాపి దానవు పెద్దనిద్దరమేలుగరగ కుండపుట్టు నిరాహారి యరయు నరణ్యవీధికిఁ బయనించుచుండ దారిని ఘోరాఘరుండను కాకి సాహసమున వైదేహిని హవళిపాలుసేసెను.

జాంబ—(తనలో) ఇది యెంతయు నవశకునమే (పైకి) తరువాతఁదరువాత.

శ్రమ— తరువాతను.

ఉ. ఎవ్వఁడుచీరె రక్కసులనెల్ల వధింపఁగఁ జేయు హోమపు
న్నువ్వపనంటివంటి నిమిపుంగవు గాదిలిపట్టి దేవి చ
న్నువ్వులగుత్తి యట్టి బలిభోజికి రామవిభుండిషీకయ
మ్మువ్వుచమర్చి యస్త్రమరచూషానరించెను నేర్పుపేరిమిన్.

జాంబ— అనంతరమనంతరము.

శ్రమ—పిమ్మటను, తే. గీ. వరున సేవించి యారఘూద్వహుఁడుమహిత
దివ్యతేజుల మునుల సుతీక్ష్ణముఖుల
గుంభసంభవునానతిఁగొని వసించు
నంచితపరాక్రముండు సేఁడుపంచవటిని. ౪

జాంబ—(హర్షముతో) ఇపుడు మనకు హస్తగతుఁడె; ఋశ్యమూకమునకు జనస్థానమునకు నెంతదూరము.

శ్రమ—అయ్యా! ఇపుడును వినఁదగినది విన్నవాఁడవుగావు నా.

జాంబ—పరాకులేకున్నాను.

శ్రమ—అందును గామిని రామభద్రుంజేరి రసమొసఁగెదనని పతిద్రోహపాపముఁ దలంచిన చుప్పనాతి సౌమిత్రి కోపానలమునఁ జెవి ముక్కు పెదవులనుమూఁడాహుతులఁ బాచితము చేసికొనెను.

జాంబ—(భయముతో) హాహా! మహానర్థకారణము గలిగినది. పిదపఁ దోఁబుట్టున కట్టియవమానముఁ గని ఖరాదులేమయిరి.

శ్రమ—(నవ్వి) అయ్యా! యేమయిరి! రామభద్రుఁడు విల్లందినగునదియే.

జాంబ—(ఆనందమున నవ్వుచు) అయిననేమి వాలికిసాయపడనున్న వారును విరాధు పయనమున నలఁగిన దారిపట్టిరా!

శ్రమ—అవును.

జాంబ—శ్రమణా! ఇపుడు రామరావణులకు విరోధము ముదిరినది.

శ్రమ—(నగుచు) అయ్యా! ఖరదూషణాదుల మరణము వర్ణింప నూరక తననోరు నోవఁజేయునని తలంచెద; ఒక్క యక్కర మక్కఱలేకుండఁ జుప్పనాతిమొగమె దశకంధరున కెఱింగించును.

జాంబ—(చిరునగవుతో) తడవులేకుండ వచ్చుకీడు పొడగాంచి యొడలెఱుఁగకున్నాను

మ. పగయెప్పుడు నున్నదాల్చు రావణుఁడు విశ్వామిత్రయజ్ఞాదిగా
నగరోర్వీధవవంశ్యుతోడ; నిపుడుం జక్కాడె నీబంధుల;
న్దగు నుత్సాహ విభుత్వమంత్రముల నుద్దాముండు మాయావి ద
ర్పగుఁ డొండెట్లిదిసైఁచు శూర్పణఖకర్ణఘ్రాణవిచ్ఛేదముల్. ౫

అల్లనల్లన వీరిరువురకు వేరమురగులుచుండ నదియెడరున నందునహాయవిరహితుఁడ దాశరథి నూరకుమారునితోఁ జెలికారమొనర్ప సుసాధ్యుఁడగును.

శ్రమ—అయ్యా! ఇపుడు సేయవలయునది యేమున్నది? మచ్ఛాత్త్రపుత్త్రుఁడు బో

యు టేఁడు గుహుఁడు లక్ష్మణునికి మిత్రుఁడుగదా. ఈసోపనమున మనకు రఘునాథసౌధము సుగముగ నెక్కనగు.

జాంబ—(ఆనందమందహాసములతో) శ్రమణా! నిక్కము సుగ్రీవపక్షపాతిని వపుదువు. కావునం బొమ్ము నిషాదనాథు లక్ష్మణుసంనిధికనుపుము. (అన శ్రమణ వెడలెను. తెరలో, నొకవంక)

ఓహోబాలలక్ష్మణా! వైశేషికకన్దలిపండితుఁడ జగము గెలుచుకొనుచుఁ దిరుగుచున్నాను. నీరాముండెందున్నాఁడు! వానితోఁ బ్రసంగించెద. (ఒండుకడ) ఓహోహో సన్యాసీ! తేలుమంత్రి మెఱింగినవానికినల్ల ద్రాఁచును వెలపించుదురద సుఖకరముగాదుగదా!

జాంబ—ఆహా! లక్ష్మణపరివ్రాజకుల సంలాపము అంతయు వినెదను. (అని యవధానముఁ బూనుచున్నాఁడు)

(తెరలో మఱియు నొండుకడ) ఆ లక్ష్మణా! నేను సర్వవిద్రావణుఁడనుగానే నే వానినోర్చి గౌరవదూరుం గావింపను.

(తెరలో వెండియు వేఱుకడ) ఏమి! నీవు రావణుఁడవా!

(జాంబవంతుఁడు మఱింత యప్రమత్తుఁ డగుచున్నాఁడు)

(తెరలో మరల నొకయెడ) ఓమాటకారీ! (సర్వ + విద్రావణ) అందఱంబరువు లెత్తించువాఁడ నను సమాసోక్తిని (సర్వ + విత్ + రావణ) అని వేఱుతాత్పర్యమునఁ బలుకు నెపమున నెదురుకొను నిను నిగ్రహించితిని కాన నను భిక్షుకుఁ బోనిమ్ము.

(వేఱొండుచోట) సీతో నేమి; మఱి రావణునితో నేమి; నేనును నిష్టమునకై తడఁగితి. త్వరగనరిగెదను.

జాంబ—అవుర యేమిది పర్యవసాన మస్పష్టార్థమే. ఒండేని వీఁడు రావణుఁడే సన్యాసివేసమున వచ్చి రోసమునఁ దనపేరు సెప్పినదానిని మఱుఁగుపఱిచి సరగదప్పూగఁదొలంగె ననికొందును. (కలయంగనుంగొని) ఓహో మన మునుపటి యనుఁగుంజెలి దక్కినంపుదెసనుండి వచ్చుచున్న జటాయువువలె నగపడుచున్నాఁడు కావున నిపుడితనికై నిరీక్షించెద. గ్రద్దలు దూరదృష్టిగలవిగద. ఇతఁడెపుడేని సింగళపుదీవి వృత్తాంతమును నెఱుంగును. (రంగమునకువచ్చి) జటాయువు. ఇదిగో మనము పంచవటింజేరినాము. ఏల. గోదావరి యలల చినుకులతడి నవకము బలుపును హెచ్చుదరియడవులవరుసలుగల యీజనస్థానభూములు గననయ్యెడు. వెండియు.

మ. మధుమత్తాన్యభృతాంగనల్గులువు నామ్రింపుంబొడిస్వర్గము
ల్స్వధునీతీర భువుల్గనంబడు ; జిఘాంసువ్యాధభీతిన్మృగు
ల్వ్యథతో వానినిదాఁటి పాఱి సికతాభంబౌ రజంబద్దె క
ప్ప ధరన్వారలదృశ్యులైన నభయభ్రాంతాత్ములై యూఱడుల్. ౬

జాంబ—(ఇంచుక దరికరిగి) చెలికాఁడు జటాయు వింతవేగముతో నెక్కడనుండి?

జటా—(చూచి) ఆహా జాంబవంతుఁడా! నెయ్యుఁడా పైరింపుము. ఇపుడు నిన్నల రింపను నేను గంధపుఁగొండగూఁటినుండి యన్న సంపాతి యడుగులకెరఁగి మరలి వచ్చుచు మారీచుఁడు వెంటరా నీపెనుగాన నెల్లడందిరుగు రక్కసుల శ్రేణిం గనుంగొంటిని. కావునఁ గడునలజడి నెంచునన్ను బిడ్డఁడు రామభద్రుని నెయ్యము తొరపెట్టుచున్నది.

జాంబ—(తనలో) మేము నిదె యెఱుంగఁగోరికొనుచున్నాము. (పైకి) మిత్రుఁడా! త్వరపడుము. (అని వెడలెను.)

జటా—(చని చూచియు) ఇదిగో నెదుటం బంచవటి. (అరయికతో)

మ. చనఁజేసెన్దవులన్హిరణ్యహరిణచ్ఛద్మంబునన్రాముని
న్వెనుకంబోయెడుఁ బిన్నతమ్ముఁడతనిన్జేరంగ వేగంబున
న్మనమందెంతొ భయమ్ముతోడ దళవేశ్మంబిష్ట సన్న్యాసి చొ
చ్చెను గాన్పించెడు రావణుండిదిగొఁ జీ. ఛీ. కష్టమాత్మాకృతిన్. ౭

అహాహా. తే. గీ. అడలు లకుముకిపోలిక నార్యపుత్త్ర ౩
యార్యపుత్త్ర ౩ యనుచు సారెకఱచుచున్న
జనకరాజన్యకన్యక స్యందనంబు
నెక్కఁజేయుచు నీపాపుఁడెందుఁబోవు. ౮

(ఔద్ధత్యముతో నడుచుచు) ఓరోరి రావణా.

శా. ఈయిక్ష్వాకువధూటి నాత్మకరసంస్పృష్టింగలంగించు నీ
కోయీ డెందమునందు లజ్జయె యొహోహో లేదు యద్వంశప
ర్యాయంబందు జనించితీవు సత్రబ్రహ్మల్సర్వధర్మోపదే
శాయుష్కారకులాపులస్త్యముఖులేనైరెట్ల సంభావితుల్. ౯

(మరల నాకాశమున) పదిమోముపుట్టలు గల్లయట్టహాసంపుం బాఁగం బూడిదరంగువాఱ నేమనుచున్నావు. ఓరీ రాక్షసాధమా! ఏమనుచున్నావు.

క. జగములకు నాసగొలిపెడి

జగతీసుత పేరి యామిషమ్మిట నాపా
ణిగతముఁ దన్నుకొని చను
న్నగఁటిమి నీముదిమిగ్రద్ద మదమయ్యారే. ౧౦

అనియా!

ఆ. పాప! ఇట్టులనెదవెట్టు! నిలు నిలుము.

తే. గీ. వ్యర్థముగఁ గ్రుడ్డివగుచు బాహామదమున
దుష్టుఁడనితిట్టఁ బరసతిఁ దొంగిలించి
నీ తొలంగెదు నీయెదఁజెలఁగి చేయు
వంకగోళులఁ జీరుదు వగజటాయు. ౧౧

(అని వెడలిరి. ఇదివిష్కంభము.)

(తరువాత లక్ష్మణుఁడు వచ్చుచున్నాఁడు.)

లక్ష్మణుఁడు—అయో యడఁపరాని వెఱపు నెఱపు కినుక సిలుగుసిబ్బితియు పొచ్చు నీ దెస మాఱుపూహింపరానిది ఇందు మనమిది చేయఁదగునని చెప్పటయు నొప్పదు.

అక్లైశా.

చ. పొగయుచుఁబోల్కిలేని దశమూర్ధబవంతము నల్కనన్న నా
నగపలుకన్తవర్ణ మరనమ్ము వినందు జటాయుబాబు పే
ర్మగులుటచే రగుల్కొనుచు మించెదు కిన్క విషాదమాంద్యము
న్దిగవిడకుండఁ దాఁపవడి దృష్టిథనుస్సున నిప్పుడూఱడుక్. ౧౨

(తెరకెదురు మొగమై) ఇటనిటనయ్యా మారీచ సంహారీ! వలకడగఁ బెరుఁగు నీ వింధ్యవనవీథీ ప్రదేశములఁ గనుంగొనుము.

రాముఁడు—(వచ్చి యాకాశమున గుఱినిలిపి)

శా. కానీవంశమునం, బరాక్రమమునం గానీ, భుజాసంపదం
గానీ, నిష్ఠనుగాని, నీకు సదృశుల్గాలేరు పూర్వాపరు;
ల్నీ నీకెట్టులు పెక్కునాళ్ళకిటు పొచ్చె న్మోహమాహాదశా
స్యా! నీవేగిలిదేన నాతెరుపు వీరాగ్రేసర శ్లాఘ్యమే. ౧౩

(అరసి ఖేదమందహాసములతో) ఓహో పౌలస్త్యా!

మ. మలయన్నిర్ఘుల కర్ణపఙ్క్తి మునిమన్మందైన నీయాపను
ల్లలుచక్కన్నగ సుంతనిర్జరమును ల్వర్జించి నీతాతనా
శలనెందుంటను వంపరాక యతిలజ్జన్వాడి యాబమ్మకు

న్నలుమోముంగమి యెట్టులుండునో కటా ; నాశక్యమే యెన్నఁగన్. ౧౪

(ఇంచుకసేపారసి) అయ్యో చెలువా ! విదేహమహీపతి దుహితా (అని చాటుపటు
చుట నభినయించుచున్నాఁడు.)

లక్ష్మ—(చేరి) అయ్యా ! యేమి యీయుమ్మలికము నీయట్టివానిని నాక్రమించెదును.

తే. గీ. భీషణంబగువిధి ప్రేల్చువిధముదోఁప
గోడుపైఁబడ బోధాధికులమనంబు
ధైర్యమను వజ్రకవచంబుదాల్చి మేన
నించుకేనియునొగులక యెలమినొందు. ౧౫

రాము—(తడపువెచ్చనూర్చి) నాయనా !

తే. గీ. సాజమగు తేఁకువకు బానిసలయి మనెదు
కినుకలును వగలును నడఁగించితిమది,
నితరుఁలెఱుగుదురనుసిగ్గు దేమొ యేచి.
యేమిసేయుదు ననులోఁచియేలుకొనెదు. ౧౬

లక్ష్మ—(ఎదుటంగాంచి) అన్నా! యిదిగో నిదె తండ్రిజటాయునకు వీరలోకమొ
సంగు సిద్ధక్షేత్రము మహారణ్యప్రదేశము కనుము.

మ. ఇదిగో రావణు తేరు భగ్నమెటులిందిందాయు ధాంహారపు
న్పదనై వ్రచ్చెదు తండ్రిగోళ్ళముకునన్బంధంబులెల్లన్దెగన్

రాము—(వంతతో)

కదనంపుందటి ధన్య ! హా జనకజా ! కంటీవుపక్షీంద్రుని
చ్చదశగ్రీవమదాంధసింధుర శిరస్సంచారిపంచాననున్. ౧౭

(అని లక్ష్మణునానుకొని ధ్యానముఁగాఁనఁ జేయుచున్నాఁడు)

లక్ష్మ—(తనలో) బలిమి నన్నమ్ముఁగ్రమ్మ నీయుమ్మలికమ్మనువికార మత్యంతా
నర్థమ్ముగద. కాన నొండువలని కాకర్షించెదను. (పైకి) అయ్యా. కనుకనుము.

తే. గీ. సారెకును వింధ్యధరణీధ్రచక్రవర్తి
యంతిపురికన్నెలు తరంగసంతతిమలు
లేఖ లివిప్రబ్బలలమిన నీళులసరి
నృత్తవాదిత్రగీత సమృద్ధిఁదనరు. ౧౮

రాము—(కన్నులుదెఱచి వెచ్చ నిట్టూర్చి) తమ్ముఁడా ! దర్శనీయమిమ్మది.

తే. గీ. కుముదములుసిద్రిహోఁ, బ్రిబోధముఁగొనుచుఁ బ

యోరుహము లారెకులయంద మూరఁజేయఁ
బ్రిమదసింధురకర్ణతాళములఁగేక
లెసఁగ నాడెడు నెమిళుల నేళులలరు. ౧౯

(అని నడుచుచున్నారు)

లక్ష్మ—అయ్యా! ఇట మాల్యవంతమ్మను సానుమంతమ్మిదిగో.

మ. ఎనుపోతు ల్పడుకు ల్విషాణముల నందిందుంబడన్జిమ్మఁ జు
ల్కనఁ గాల్జాఱుట చూలుజింకలకుఁ గల్గంజేయు గర్భచ్యుతు;
ల్పెనుభల్లూకము లిందుఁ గందరమహీలీలాచరమ్ము ల్పొన
ర్చినవెక్కుల్విని తద్భీతివిడుతు ర్సెంచుద్ధనుర్బాణముల్. ౨౦

రాము—(తడవుపొడగని వంతగన్నీళులతో)

చ. దరినెటఁగన్న బెంచియముచారుల యగ్గువ యెంతో మెఱుట,
న్డొరఁకొనుట న్స్ఫజింపఁగ మధువ్రతపాళి కదంబుపున్నిరు
ల్లురియును మాల్యవంత మురగుల్గొనఁ జూలనువైన నీళులి
ష్టు రసిలుఁడై నవాభ్యుదయయోగమనోహరవారిదాళిచేఁ. ౨౧

నాయనా! లక్ష్మణా! నన్నుఁబట్టికొనుము మేనునిలుపుకొనఁజాలను.

ఉ. వన్నెఁదొఱంగెమే; నవయవంబులసత్తియలంతచేఁజెడె;
న్నైన్నఱెసోము; గద్గదికచేకుఱె; నూర్పులుదట్టమయ్యెడి;
న్గన్నులనీరుగ్రమ్మెఁ; బాడకట్టెజడత్వము; హెచ్చెడిన్జ్వరా;
కెన్నిదినాలకైతి మిథిలేశసుతావిరహార్తివశ్యుఁడన్. ౨౨

(అని లక్ష్మణుఁడు పట్టికొనఁ గన్నులుమూసికొనియే) అయోచెలువా! దండకార
ణ్యావిహారసహాధ్యాయినీ! (అనిమరల నాకారముఁ జాటువఱుచుచున్నాఁడు.)

లక్ష్మ—(వగతోఁ దనలో) ఈభావమే వేఱొకభావముచేఁ దిరస్కరింపఁబడును
(తెరలో) ఆ. హాహా. కబంధా! చెడుపీనుఁగా ఇదిగోనీవుండవు.

రాము—(విని త్వరతో) నాయనా! లక్ష్మణా! కూళయగు కబంధాసురునితో జగ
డమాడుచున్న నీచెలి గుహునిమాటలవలె వినవచ్చుచున్నవి. రక్కసులకుఁ గపట
ములుపెక్కు. కావున వేగంగాపుము.

లక్ష్మ—అట్లె (అనివెడలెను)

రాము—(కెలనిఁగని వగతో) దేవి! రమ్యశీలా! జనకమహారాజబాలా! ఇదిగో నీ
విశ్వాసవిహారము లన్నిటి తత్త్వమెఱిఁగిన యెఱ్ఱగన్నేరు పొదరులవరుస. ఇందే.

ఉ. తానొనరించి మైనఖపదమ్ము పొనర్చితిపీవటంచు నేఁ
గానఁగఁజేసెదం జమరుగల్గు నఖీలతికంచు నిర్జన
స్థానమునందనన్యయవశంబునఁ గంటుని కేలి యంకిలి
న్మాని విమర్దమంతయును మానుగనోర్చు చెలింపలంచెదన్. ౭౩

(అని విల్లానుకొని లక్ష్మణవృత్తాంతమున డెందమునిచి యట్లేయున్నాఁడు).

(తరువాత లక్ష్మణుఁడు గుహుఁడును వచ్చుచున్నారు)

గుహుఁడు — జయముజయము సామీ!

మ. తొలఁగ న్దానవజన్మహేతుదురితస్తోమమ్ము యత్నాయక
మ్ముల నాత్మీయములొందె లోకములు సంపూర్ణమ్ముగ్రవ్యాశి; యా
ఖలసంశిక్షణనైపుణుండ భయదుర్గం బింద్రముఖ్యామరా
వలికి న్బిన్నకకుప్పగోత్రిజుఁడు విశ్వస్తుత్యుఁ డొప్పారెడిన్. ౭౪

రాము — మంచిపనిజరగినది. అతఁడు సురలోకమున కరుగు దారులుమేలుగావుత. నా
యన! గుహా! చదలందిరుగుచున్న యేదొకొండవలెఁ గన్పడిన యిది యాయోజ
నబాహుఁడె యాయుధమొనరించెనా!

గుహు — దేవరా! ఆ. గీ. దుందుభియనుదానవుందునుమాడెను
వానరేశ్వరుండువానిమేని
మెంపగుట్టయిదిచలింపఁజేసెఁగుమారుఁ
డిదిభ్రమమ్ముమీదుమదికొనర్చె. ౭౫

ఆకతముననిపుడు వాలికెఁగడుఁబోరు జతనముపొడమునని తోఁచెడిని.

లక్ష్మ — దానసేమి.

రాము — తమ్ముఁడా అట్లుగాదుకాదు. ఈపాఱెజెట్టి గట్టుదాయపట్టి పొగడంబట్టుగా (గు
హుంగూర్చి) బిడ్డఁడెందుండి వచ్చుచుండ యోజనబాహుండడ్డమయ్యెను

గుహు — సామీ! విమానమెక్కి రావణుఁడు నెవ్వడినివప్పుగఁ దొలఁగుచుండఁగా సీ
తాదేవియది.

రాము — (భయముతోఁ దనలో) ఈమెకేమియో?

గుహు — హనుమంతుండెగిరి యందికొనిన యుత్తరీయమిదె దొరగొనములఁగూరిమిం గు
మారుఁడు సుగ్రీవుఁడు సేవింపవచ్చు నాచేత తేనికిఁ గానుకయిడెను. (అని రాముని
చేత సీతబయిరవాస మప్పించుచున్నాఁడు)

రాము — (చేకొని మొదమునిడికొని కన్నుల నీరుపెట్టుచు) అమో దేవీ విదేహభూజానిన

ననీ ! అకట యుక్తిరీయము మిగులంగా నగపడుచున్నావు ? (అనికనులుమూసికొని ల
క్ష్మణునాసకొనుచున్నాడు)

లక్ష్మ—నిట్టూర్చి. చెలీ ! పోయవేవ ! సుగ్రీవునకుం గుశలమా ?

గుహు—నీవు సేమమరయుచున్న నేడు (కుశలము)

రాము—(లోనలో) చ. అపహృతయయ్యెమత్ప్రియ దశాననుచేమతిపూర్వమొండె ; భూ
తపతిభజింపఁడానెతలదండయతండసిఁగొసె; నీనికి
న్నపిరను కంపమూర్తిఁ దెగవేయుటకున్నోపింతలేదు ; నీ ;
యిప్పుడసురాసిపాశకృతమే సునరించెనునాడుచిల్కు—లుక్.

లక్ష్మ—అయ్యా ! క్రూర! మనయందుఁ గోనమనుకులును మంచితనముఁ గోరుచున్నారు?

రాము—ఏమనెదవోయి. సుగ్రీవుఁడు మనకుస్వజనుఁడు. ఈతనికి జనకుఁడు మహాత్ముఁ
డిక్ష్వాకురాజన్య వంశాదిమునుఁడు నేవెలుంగెకదా ! (ఎడఁదనున్న సంవ్యాసముంగాం
చి) నాయన ! గుహా ! సుగ్రీవ హనుమంతులఁ గముంగొనఁ గోరుచున్నాను. కావున
ఋశ్యమూకముం జేర్చుదారిం గాన్పింపుము.

గుహు—(సంతసముతోఁ దనలో) అప్పుర జాంబవంతుని యాలోచనశక్తి తడవులేకయె
ఫలించినది.(పైకి) ఇటునిటు మతంగమునిన తపోవనమార్గమున దేవరా (వేంచేయుము)
(అన నంచఱు నడుచుచున్నారు)

గుహు—ప్రభూ ! వీక్షింపుము వీక్షింపుము.

మ. కనుదోయింపనయించు వింధ్యవనరేఖల్లాంతనానూపనీ
పనాపహారిహనసాంగసారనరతోపకాంతినృత్యన్మయూ
రనివాసంబులఁ, బంప్లిచేంగసుకుపున్నాపించునేరేడుగు
న్ర్నసంబందు స్నకిదాగకాంతలకు భిక్షీపాకయింపొందునటక్. ౨౭

రాము—(ఎల్లయెడం పరికించి యుడిలుతో)

శా. ఎంచంజూడదు వెక్కువెల్లునల నెంతేవేలంఘించు వి
న్నంచిరొందిన సంపయన్మాఁటి యీపన్వెచ్చునేలాసుమం
పుందాడిన్నోండొందు నీవనభుపుల్పొందించుఁ గైదండఁద
ప్పుండెన్నిక్కిఁరితేశుకాంతులకలిమ్ముర్నాన్ప్రియు నాథులకుక్. ౨౮

లక్ష్మ—అయ్యా ! ఇందు

సీ. భయమున నూడనిఁబాడిన వల్లభువిరహమోరువలేమి గరువముడుగు
హరిణహామలవనావలోకనమున నెనఁగుపెన్వగఁగుంది మేయవలదు

వలవని యవ్యక్తభాషిణీసహచరిగని మునుదిరముగ నునిచిన మృగ
యులహృదయము గుఱిసుండితప్పెను గాని ములుకులానేరముఁబూనవమ్మొ

రాము—(కనులనీరుగ్రమ్మఁగ) అయ్యో దేవీ! జానకీ!

తే.గీ. నీచుమారీచు వేఁటాడనేనరిగిన। నపుడుదానవనాథుఁడు నరుగుదేర
నీకురంగాంగనల వానియొనవహించు। నీవిలోచనములనినేదేవి తలఁతు. ౨౯

లక్ష్మ—(తనలో) అన్నయెదకు వినోదదాయి యుపాయమేది. (తెరలో) ఓహో వానరులారా! మాకీర్తికాంత యెపుదు నాటలాడు చక్కనిగట్టు కబంధు నొడలి యెంపగుట్ట యెవఁడుమీటె. మీరు వక్కాణింపుఁడు.

గుహు—(చూచిదరత్వరలతో) దేవా! కనుకనుము బంగరువేయిరేకుల వెలిదమ్మిజం దెపుఁబూదండ వెలుంగుల మండలమున దుందుభిమేని యెమ్ము సిమ్ముటంగ్రమ్మ కెను కకెంపునమ్మమ్మదుఁగెఱ్ఱనయిన తనువు దాల్చుచుఁ గోనద్రిమ్మరితేఁడిల్లై డీకొను చున్నాఁడు.

మ. దలదంభమ్మున నిత్యదర్శన నితాంతప్రేమముం జెందు క
న్నులువేయింటినిజేసి రాసులనుకోందమంగానకాంభోరుహ
మ్ములమాల్యమ్మిడె శక్రుండీబిరుదు బోర్మ్మలంబునందిర్కిసిం
హళినాథున్దివికన్దివ్యరాజతనమూలాపాస్తగానించినక్. ౩౦

మఱియు నీమహావీరసంవాదగోష్ఠి దేవర ఋశ్యమూకయాత్రకు క్షణము విఘ్నము సేయఁగలదు. కనుకనే ముందునడిచి సూరసూనునకుత్సవముఁజేయుచున్నాను.

రాము—ఇట్లగుఁగాక.

గుహు—కుమారసుగ్రీవుఁడు విన్నవింపుమన్నపలుకో "మిత్రనామధేయచ్ఛన్నమైన దేవరదాస్యముఁ గోరుచున్నాను" అను నింతయె.

రాము—(చేయెత్తు పెట్టి) తమ్ముఁడ! లక్ష్మణా! నీచెలికాఁడు గుహుఁడిట్లు నుడువుచున్నాఁడు. మఱియు మన్త్రోత్సాహములుగలవారికిని గోశదండములు వినా జఁములభింపదు. కావున నేను వాలిరాజ్యమున సుగ్రీవునభిషిక్తుంజేసి తత్ప్రభుశ సంపూర్ణుఁడనై చలము తలపోలముంజేరఁ గోరుచున్నాను.

లక్ష్మ—(చిఱునవ్వుతో) ఇట్లైన నిపుడక్కఱకువచ్చు నింద్రపుత్త్రువిడిచి యుపయోగింపఁగల సుగ్రీవునితో సంధియను నిది చుట్టుదారిగద.

రాము—(మందహాసముతో) నాయనా! నీవాడుచున్నది మేలుమాటయే, కాని.

సీ. దృప్యత్సులస్త్యసూతిసమితికండూతిసాంతత్యహరభుజోష్మాయితుండు

కపినాథుఁడితఁడే కార్యమందును సాయమింతయేఁ గోరని హేతువునను
మనతోడ సంధింపననుమతింపఁడు వీనిదునుముట సుగ్రీవుతోడిచెలిమి
బలపడఁజేసి యాపయింబరదారజనూనుహాని శిథిలశోకు శక్రు
తే. గీ. ననునయింతము

లక్ష్మ— కార్యజ్ఞ యార్యబుద్ధి
శాపముక్తుఁడై దేవతారూపమొంది
నట్టి యొండెపురక్కసి యిట్లు చెప్పె
గుహునివచనముమెఱమిమహితమనుచు. ౩౧

రాము— కావున గుహుఁడె యెదురురాయబారము చేయఁదగును.

లక్ష్మ—(గుహుంగూర్చి) నెయ్యుఁడా! యిట్లు మామాటగ సుగ్రీవుతో ననుము,

ఉ. నీకగుఁగన్నతండ్రి నలినీపతి మాజనకాద్యుఁ; డో విమా
తాత్రికలితోర్చ్ఛపుందు మను; వైనను సాజపుసంగడీఁడవే
మాకయినం గపిప్రకృతి మానెదవే నిజమైత్రియున్నవే
కాకయివాలినల్లచవిగన్నవి రూపులు పూఁటకాఁపులై. ౩౨

రాము—(నవ్వి) నాయన! గుహా! ఈలక్ష్మణుఁడు రావణునిపైఁ గోపమునఁబోఁగ
యుచున్నాఁడుగా. ఏమేనో మాటాడసిన్ను. రాముని డెందమో, యెపుడు మండుచున్న
సీతవలవంతకత్తె, సాకిరిగ సుగ్రీవుని చెలికారమియ్యకొన్నదియ

గుహు—(సంతసముతో) దేవరవారీ సూర్యపుత్రుం బరమానుగ్రహపాత్రుం గావించితి
రి. (పరిహాసమందహాసములతోనును)

మ. క్షితిపా! ప్రోవఁగఁ బక్షపాతమున సుగ్రీవుం, దలంతేని; మా
కితవేమయ్యెను; దీననింపునలనీ హేలావతీవల్లభుం
డతులంబందెడు నూతనాత్మజవిభుత్వావాప్తి పూర్వాధికో
ద్ధతతేజంబిఁకభావికాలమునఁ జెందద్దనస్సహత్వస్థితిన్. ౩౩

లక్ష్మ—(నగి) ఔరచెలికాఁడు మను దినకరతనయునికి రాజ్యమీయ నొప్పించెను.

రాము—(చిఱునగవుతో) వత్స! గుహా! ఇపుడిట్లు స్ఫుటముగఁ బ్రతినయొనర్ప నామ
దితలంప.

గుహు—(వినయముతో నించుక నగుచు) సామీ ఘనులరీతి యిదియే.

క. మనమునఁదలంచియే, స

జ్జనులు దొరంకొంద్రు సేయసనుచితమగు కా
ర్యనిచయ మెవ్వానికిఁ జే
సెనురవి యంభోజములకు సిరి యీఁద్రతినన్. ౩౪

(తెరలో) ఓహో హో హో కోనమనుకులారా! దుందుభి యెంపగుట్ట యెగఁజిమ్ముటం దెల్లమగుచున్న మహాగర్వమున మునింగిన యెవఁడు తడవులకు మాచేకంజముల యీతీఁట దీర్పఁగలఁడు!

గుహు—(తనలో) తే.గీ. తలఁతు నే సెప్డు మదపుఁదెపులునుగొన్న
బాహుయుగితో నమర్ష స్వభావుఁడు హరి
విభుఁడు చెందెను జాంబవత్ప్రేషణమున
దీప్తుఁడయి మన యంతిక దేశమిపుడు. ౩౫

కావున నేను నించుక తడవు వీరవ్యవహారదర్శనానంద మిపుడనుభవించెదను.

వాలి—(వచ్చి యెదుటఁజూచి) తేటచక్కని రూపుగల వీరిరువు రెవ్వరు! తప్పక వీరిలో నొకఁడు రాకాసి తేని యొడలియెమ్ముగఁజిమ్మినవాఁడు కావచ్చును. (స్మరణముం గానిపించి ఊహముతో) ఆ. అనుఁగు సెచ్చెలి దివితేఁడు వేగం పెను. ఎట్లు.

తే.గీ. తండ్రివిడిచిన దుర్భగాత్మజుఁడుం గాంచి
కాననమ్మున బాలసఖ్యమ్ము భూమి
జానిసుతుఁడు నిషంగిసహానుజుండు
వానమొనరించు దండకావనమునందు. ౩౬

మఱియు వాండ్రందు విహరించు మన శేద్రిమ్మరుల దోఁచికొని మనుచున్నారు, మీరు మఱిందిఁపఁదగుదురు, అని. కావున నితఁడీతండును వాండ్రౌదురో.

రాము—వత్స! లక్ష్మణా! ఈమహావీరుఁడేమనుచున్నాఁడో వినుము.

లక్ష్మ—(ఇంచుక దరికరిగి) మేమిందున్నాము. అయ్యా! ఇటనిట (రమ్ము.)

వాలి—ఓయీ! ఈమీ రెవ్వరు.

లక్ష్మ—మహాత్మా! రాఘవులము. రాజులము మేము.

వాలి—ఆయుష్మంతుఁడా! ఆకారభేదములె జాతిభేదములం దెలుపును. రాజులలో మీ రెవ్వరో వక్కాణింపుము.

లక్ష్మ—ఓయి! మేము రాఘవులమని పలుక లేదా!

వాలి—(ఇడుగడతో వలె) ఆ!

తే.గీ. ప్రకటమొనరించు క్షత్త్రియత్వమ్ము నొడలు

న; మఱి పలుకుడు రాఘవులమని తద్వి
భేద; మెట్టులు నేఁ గోరు పేరునామ
కరణికము తద్ధితమ్మునఁ గందు నహహ. ౩౭

లక్ష్మ—(ధైర్యాటోపములతో) ఓయీ మే మా రామలక్ష్మణులము.

వాలి—(విమర్శతోఁ దనలో) ఔర ఆ రామలక్ష్మణులమని సర్వనామ పదముసంబ
సిద్ధులమని నుడువుచున్నాఁడు. కావున నేమి వీరిద్దఱిలోనె యొకండె జగవధసుర్భం
గకారియగునా! ఆ రామభద్రుఁడును రాముఁడనఁబడునా! కానిమ్ము. ఇపుడిట్లు
నుడివెదను. (పైకి విహసించి)

మ. అగు వేసంబు సమంబె; చైదువులు తుల్యంబే; యభిన్నంబె పై
సొగసు; న్నెందవు గుట్టు శట్టె; సకలక్షోణీశ హత్యావ్రతు
న్భృగునాథున్హతదీక్షుఁ జేసిన మహావీరుండు మీలోన వేఁ
డుగన న్వేఁడుదుఁ జెక్కు నాళ్ళరిగె నీ ద్యున్నామ భద్రాహ్వయుౝ. ౩౮

లక్ష్మ—(అడఁకువతోవలె) అయ్యా! సంక్రందననందనా! లక్ష్మణుఁడనె నేను.

వాలి—ఇతఁడు వేఱొక దశరథకుమారుఁడు విశ్వామిత్రచ్ఛాత్త్రుఁడు రాముఁడా!

లక్ష్మ—అవును.

వాలి—(సంతోషాతిశయముతో కొంచెము బిగ్గరగ) ఓ రామభద్రా!

సీ. జగము త్రివర్ణమే సలిపిన భార్గవు శస్త్రగర్భమునుండి క్షత్త్రజాతి
యాకర్షణముఁ జేసినట్టి నీవుంటివి వాక్పథమున; సుప్రభాతమయ్యె
నేఁడు మాకు, దశాస్యుని సమరకండూవికారవు కక్షోష్మఘర్మమునన
యాక్షణమడఁగించినట్టి వీరశ్రద్ధగల నాభుజము చిరకాలము నినుఁ
గొలుచుఁగాక నేత్రములు దడవులనుండి
కాంక్షపడెడు శూరుఁ గాంచుకతన
నమృతపూరసేచనానూన సుఖమున
నలరి సఫలజన్మములగుఁగాత. ౩౯

రాము—(కనుఁగొని సంతసముతో) ఆ మహాబాహుఁడు పురుహూతపుత్త్రుఁడీతఁడు.

క. ఏ వీరుఁ డేలు కిష్కిం
ధావరపురి నీవసుమతి తానెల్లపుడు
న్రావణపరిభవ దుఃఖము
హావేశ శ్రాంతపొందు నాశ్వాసనముౝ. ౪౦

(అని నడుచుచున్నాఁడు.)

లక్ష్మ—మహాత్మా! అన్న యిందు (ఉన్నాఁడు) అయ్యా! ఇటునిట (రమ్ము)

వాలి—(చేరి) రామభద్రా!

తే. గీ. ప్రాణములజూదమాడు సురాసురులకు
సభికుఁడగు దివ్యతాపససత్తముండు
నారదుఁడు నాఁడుచెప్పి నానందమందు
నేఁడు భుజగోచరుఁడవౌట నీవు రామ. ౪౧

రాము—మహావీరా! పలుక నేల. యుద్ధప్రసిద్ధులలో మూర్ధాభిషిక్తుఁడవు. అట్లుగా.

సీ. పగతురువినుప్రోలిపడతులక్రొమ్ముడుల్పట్టి యీడువఁగానఁబడుటనడరు
పగవెసకమెసంగుబవరంపుజగజెట్టి విఱిగినయలుఁగుల వెడలఁబుచ్చు
గండులగమివోలెఁ గడునెత్రునైతద్దవంకరబొమల భయంకరంబు
లైనవేగన్నులునదరునంగములొప్పవేలుపునీతండ్రి వెఱఁగుపడిరి
విశ్వవిజయిభుజస్తంభవిషమురాక్షు
సపత్నిసైతమిఱికినీవు సందెవార్వఁ
గార్తవీర్యునిచరితముఁగన్నరేవ
విడిచియెల్లరాణులతోఁడఁగడలులెల్ల. ౪౨

వాలి—(నవ్వి) తే. గీ. పెక్కునాళ్ళకునిశిచరవీరచక్ర
ఘాతవిశ్రుతకౌశలుఁ గన్నులారఁ
గనుచునినునీదువాక్సుధవినుచునున్న
మదిమదీయము తృప్తిసంపదఁబడయదు. ౪౩.

ఇంక నేమియనిన.

మ. కొనిబల్మిన్నిఖిలావనీక్షణబలాకుంఠంబు విల్వీరదే
ననురాముఘ్నృగులెల్లఁబట్టుసుగ్రీవమున్బట్టించితో వెండియూ
న్ననినీతేజదియూర్ధ్వలోకములహృన్మర్మంబుగాయంబుమా
న్పనుమందున్బలునాళ్ళనుండి యివినాబాహుల్గదున్ప్రిక్కెడుఁ. ౪౪

రాము—(అలఁతినగవుతో) క. ఇదిగోగొనయమ్మెక్కెడి
కదనపుధనమెల్లనొసఁగఁగట్టాయింతమై
పొదలుపొలదిండిసిరివే
ర్వదళింపన్నాదుకేల విల్లున్నదియే. ౪౫

కావునమహావీరుఁడు నీవును నైదువుసేకొందువుగాక.

వాలి—(నగి) మేలు. ఓదొడ్డరాచబిడ్డా! తగవుమీఱక నడుపుచున్నావు కాని.

తే.గీ. న్యాయమిదిపోర బాహుబలాధికులకు
నాత్మజాతికిఁ దగుశస్త్రమందికొనుట;
కపులకినుపవి దైదుపుల్గాపు ; మాకుఁ
దలములుపిడికిళులు నఖములును గలవు. ౪౬

లక్ష్మ—అయ్యా! మహామహుఁడు నుడివినది న్యాయ్యము. తిర్యగ్జాతి నిత్యసిద్ధస్వాభా
వికాయుధమేకా.

రాము—(నవ్వి, విల్లుమ్రోయించుచు) అహహా.

మ. నడిపాల్నైనమహేంద్రుగౌతమమునీట్ఛాపాస్త్ర దోస్సారుని
న్నడమొక్కుమ్మడి సర్వమున్నడపియాపై త్వేంద్రజుం; డల్లద
ప్పదుఁదోమ్మ్రాలపులాగ సెండ్రివిభముం బొందించి పాలస్త్యువే
ల్పడఁగాఁజేసితివారపేరసుత సంపన్నుల్పగందీర్ప లే. ౪౭

ఆ నిన్ను నిపుడు మాకు దైవము గుఱిసేసెను.

వాలి—(కోపముతో) ఆ. కాకుత్స్థా!

శా. మాపోత్రాలమువంచనొంచుచునసామ్యంబొందు చేకీళ్ళప
శ్రైపంగుయ్యాడుసోఁకుముల్లగము గప్పిన్నిత్రుతంబియ్యదాం
జేదోశౌర్యము కార్తవీర్యసహృశంపేకాన హీనంబెకా
మోదంబెయ్యుడు జాగ్రత్తంగెలుచు నిన్బొందింపకేఘోటముగా. ౪౮

కావున సంమర్దమునకు సహింపునవసికేఁజనువము (అనవెడలిరి)

గుహు—(తనలో) పుణ్యమున మనకోరిక ఫలించెను.

లక్ష్మ—(తెరకెమరుగఁజూచి) ఇదిగో వేఱుకడంగోనత్రిమ్మరిజోడు వెనుపగఱవలె యా
న్నను పత్తరమున వెంబడించుచున్నది. కాన నేను నిపుడెవిల్లుమోపెదైద.

గుహు—(కనుఁగొని యానందముతో) కుమార కుమారా! తత్తరపడకుము. ఇతఁ
డు రామభద్రుని గొనముల గారమున వాలిపై వేరమునను నినుమడించు హెచ్చరిక
తో సమరభరణికి వచ్చు సుగ్రీవుఁడు

లక్ష్మ—ఆనందము. అటుమీఱకోమరుఁడితఁడా! సరి యితరుఁడెవ్వాఁడు?

గుహు—కిష్కింధాధిపతికిబిరమున నెక్కటిబిరుదు, ప్రశంసనీయుఁడు ప్రభంజనునకుఁ
గేసరికిఁ అంజననయనకంజనకు నందనుండు హనుమానుండు.

లక్ష్మ—(హర్షముతో) ఓర యితఁడా యాంజనేయుఁడా!

తే.గీ. బ్రహ్మశాపమునను దనబలమెఱుంగమి
బద్ధుఁడైయీతఁడోరులును బ్రథనజయన
వృద్ధమానులై యెంతయో యుగ్గ్రరాత
లమ్మఱిమినసుసము పేక్షణమ్ము సేయు ౪౯

మానక యీ చెలికాండుసునమది నాఁటిన యలుఁగు కెల్లగింపఁగలఁడు. ఊజరగుచు న్నయదియో యన్నగారికొకరికి సరిదురము. గెలుపులచ్చి కెంజ్లియరణమగుననమున నే నే, నితండే, సుగ్రీవుండేసియుంబాలికిఁ దగువారము కాము.

గుహు — (త్వరతో) కుమారా! కను కనుము.

క. వాలిప్రయోగించిన సత
సాలములనుగూల్చి యమునినదనమ్మునకు
న్వాలిననిచి శ్రీరాముని
వాలమ్ముమరలి నిషంగవర్తనమందెకా. ౫౦

అహహ.

తే. గీ. పాణి, కనకాబ్జకంఠమాల్యములరాము
నకలిధికిఁబూజకుండుదెసకడలొత్తు
ననపు జేటికిఁజనిగిరియగుచుఁబండె
నిపుడుబిరుదులసెజ్జను గపివరుండు. ౫౧

లక్ష్మ — (వంతతో) ఓ దేవరా! దేవరాజా! మఱియెందిట్టి మహావీరతల్లజునాత్మజా వేగన్నులతోఁ గనుఁగొనఁగలవు!

(తెరలో భేరీధ్వానమును మంగళగానమును)

గుహు — (అనందముతో) ఔర యిదిగో నీలుఁ డయ్యాజాంబవంతుఁ డభిమంత్రించిన శాతకుంభకుంభాంబువులఁ గుమారుసుగ్రీవు నభిషేకించుచున్నాఁడు. దేవర దాశరథియుఁ దానితనికంఠముం గనకపుండరీకమాలచేఁ గైసేయుచున్నాఁడు.

లక్ష్మ — మాకుమఱియింపు.

(తెరలో) ఓహో యెలుఁగుగోఁతిగొండముచ్చుబింవమునొడయలారా! ఈమహారాజు సుగ్రీవుఁడు మిమ్మందఱుంజక్కనాదేశించుచున్నాఁడు. "ఇదిగో నేను సీతాదేవియువంతమారయ హనుమంతుంబంచి యిరుగడియలమీఁదిలగనమునఁ గుమారునంగదునభిషిక్తుం జేయఁగలను గాన మీరు యౌవరాజ్యమునకు వలయువస్తువులని సిద్ధపఱుపుఁడు" అని.

లక్ష్మ—క. మనకుత్సవమియ్యదినె
మ్మనములరంజేయునెల్లమాద్కులు ; నిcకనే
మన, నష్టుcడైనయీనా
లి, నెగులుగలిగించునెంతొలేఖవిభునకుc. ౫౨

(ఆకసమునc బూవులవాన గురిసినపిదప) జయముజయము (అగుcగాక) జగతీంద్ర! రామభద్రా!

శా. వాలింజంపుటమాటులేమినెలమింబ్రాపించి కిష్కింధని
ష్ఠేలుస్వాశ్రీజూcడంగదుండు మనుమండేపిన్నరాజౌటవిం
చాలేఖేశుcడునాత్మనేత్రములు వేయానందబాష్పంబుము
త్యాలంగూర్చిన భూషలందనర నత్యంతంబుశోభించెడుc. ౫౩

లక్ష్మ—మాకుcబ్రియముపై నతిప్రియము. చెలికాcడా! గుహుcడా! కాపునరస్తు. మనమును మహోత్సవమునం బాలివారమిపుడగుదుము. (అనవెడలిరి)

గద్య. ఇది శ్రీమత్కౌశికకుర్తివ్యాసేశ్వరకృపాపాత్రాత్రేయసగోత్రాశ్వలాయనసూత్ర నామకన్యాపరిణేత్రాకుండివేంకటవిపశ్చిత్పుత్ర సీతారామాగ్రజ ద్వివేదివంశ మార్తిక సోమనాథదేశికప్రసాదసమధిగతాలంకారశాస్త్ర వ్యాసమూర్తిశాస్త్రి ప్రణీతకృత భట్టమురారి మహాకవిప్రణీతానర్ఘరాఘవనాటకమున సుగ్రీవాభిషేక నామకము పంచమాంకము.

అనర్ఘరాఘవము.

షష్ఠాంకము.

(తరువాత మాల్యవంతుcడు వచ్చుచున్నాcడు)

మాల్య—(కలయంగనుంగొని యలజడితో) అక్కటకటకష్టము.

మ. హనుమంతుండుతక్షణమ్మునల్లడలc దోcకాడించిపైకెత్తిక్రిం
దనటింపింపcగనంటియగ్గిపెనుమంటల్గడ్డకట్టెన్నువ
ర్ణనికాయ్యంబులుగాలిలంకc ; దెలియన్రత్నంబుటిండ్లన్నని
ర్ఘనమావింతలు రంగులున్నతులు నిమ్నంబుల్నిజాంశుచ్ఛటన్. ౧

క. కనరాకుండినెటుcగం
గనగుస్వాహమునcబావకజ్వాలలు ; సా

ఘనములు, సాధ్యముఁగాకుఁగని
వనవరతము, గంద్రుగాదె న్యాయనయజ్ఞుల్. ౨

(ఆరసి) ఆహాదైవము నాఁగరామి !

శా. చేతండమ్మునలోఁచిముజ్జగములచ్చిం, బొంగిసర్వద్వీప
ద్వ్రాతంబొత్తుచు, నెత్తువెండిగిరి నుద్దామప్రతాపుండుద
గ్నైతృభావితవసించుఁదానెపుడు నెందే ; దేవతారాజధా
నీతుల్యంబదెకోఁలిపుర్వ్వదెసఁజెందించెన్విక్రాంతిసీ. ౩

ఒండేని రావణుని దుర్నయమున కిదియంతయు నింతయుంగాదు. (వగపుతో నాక్ర
నమున) ఆ. పౌలస్త్యా.

చ. నలువనిజాననంబులను నాల్గిట నిర్నతవిద్దలిర్కు నెం
జిలి నెలకొంటఁగాంచిపదిచే సెను మోములు నీకునొక్కఁడొం
టనవసియించిసౌఖ్యముపడన్జడచిత్తుఁడవైతివేట్టులా
జలజభవుండు గూర్చుతనుజన్మునిమన్మఁడయోవశాననా. ౪

(నిముసమరసె వెతతోను) ఏమి మనకులమిది యిట్లు విరివాయుచున్నది.

తే. గీ. రాముఁడువధించె ఖరముఖరాక్షసులను
మారుతాత్మజుఁడక్షకుమారుఁజంపెఁ
దానెవెడలంగఁగొట్టె దశాననుండు
ప్రీతిమాలి విభీషణుఁ బిన్నతమ్ము. ౫

ఒండేని ప్రతికూలదైవమునఁ జెడినవాని దూఱనేల. ఇపుడు నంద్రమునుత్తరతారము
న దండువిడియించిన దాశరథిచేయుకర్జమేదిరో యెట్లైయుంగురుము. (ముందుచూ
చి) ఔర, రామచరితముఁదెలియంబనిచిన శుకసారణులలోసారణుఁడు (వచ్చి నాఁడా)

సారణుఁడు—(వచ్చి) పిన్నతాతగారికి జయము జయము (అగుఁగాక)

మాల్య—(మెచ్చి చేరువంగూర్చుండఁబెట్టుకొనియు) నాయన సారణా ! ఈచెప్పలువి
డువని యడుగులతోడనె సుగ్రీవస్కంధావారమునుండి వచ్చితివా ?

సార—అవును.

మాల్య—కావున నీవుచూచినట్లంతయు వాకొనుము.

సార—కోనమనుపుల బలములెక్కయుఁ బెక్కుసాగ్లు మామొగమునుండియె మాతామ
హుఁడాలకించె నడువనేల ! ఇపుడో ! నడవకట్టఁబోవయిన కోఁతిబంటులలో నే
ను వానరరూపముదాల్చియున్నను మహారాజు విభీషణుఁడు (అనియరపలుకునభయ

ముతో) అయ్యా! తడవుండుట రాముఁరాజధానియందలివాడుకనన్నువిడువకున్నది.

మాల్య—(సాభిప్రాయముగా) రాఘవుఁడు పిన్నవసుజునభిషేకించెనా!

సార—అవును.

మాల్య—(నిమునమాత్రమాన్పడియుండినిట్టూర్చి) నాయన! సంధియపువిడిచి నుడువుము.

సార—కుమారుఁడు విభీషణుఁడెఱింగి కట్టి నన్ను రామునకుఁగానిపించె.

మాల్య—(భయముతో) తరువాతఁ దరువాత.

సార—పిమ్మటను రాఘవుఁడు నన్నుఁ దనమంత్రులతో సరిగఁగైకొనిగారవించియుఁ బంపెను.

మాల్య—(సంతసముతో) వాక్రుచ్చనేల, గెలువఁగోరువారికి ఘనతయనుగొనము యావజ్జీవముండునదిగద. విశేషించి యితండో! రామభద్రుండు. ఏల.

చ. కుముదముతేనెతెండ్లఁ దనకుక్షివసించినవానినేనివే
రముగలతమ్మినుండి తనప్రాంతముఁజెందినవానినేనభే
దమునభజించునాత్మపరతత్పరభావముసాదులందనం
తమునిమిత్తమెయ్యదొముదంబొనరించెదునెల్లవారికిన్. ౬

శుకుఁడేమయ్యెనో!

సార—నేను నెఱుంగను.

మాల్య—(విమర్శించి) బిడ్డఁడు విభీషణునకు రామాశ్రయమునఁ దనకులమునకు నిలుగని కలంగెదను.

సార—అయ్యా! అట్టినచ్చరిత్రుఁడు మహావంశప్రభవుఁడునైన కుమారుఁడు పెద్దయన్నను విడిచి యెట్లుశత్రుపక్షముం జేరెను.

మాల్య—అబ్బ! దశగ్రీవునదుగుము. (ఉచ్ఛ్వసించి) లేక దైవమునడుగుము.

సార—అయ్యా! వినఁదగుదునేని తెలుపుము.

మాల్య—వత్సా! ప్రభంజనాంజనానందనుండశోకవనభంగ మొనరింపఁ జూచి యానీరాజు విభీషణుంబలికెను ఎట్లు! "నరదారకులిట్టులవలంబించిన తులువకోఁతిపురువెట్లురేఁగెనో" అని.

సార—వయింబయి.

మాల్య—తరువాత విభీషణుఁడుమ్రొక్కి విన్నవించెను. దేవా!

ఉ. మానవజాలిగౌరవము మానకు; సంముఖమందుహైహయున్
గానవె! వాలిబాహులమునంబున నూనినదూఱఁజాలెదే

వానరుల ; న్పులస్త్యముని పౌత్ర ! మహాధ్వరి ! నిన్ను వేఁడెద ;

జ్జానకి నిమ్ము ; వీడు చెఱసాలనుగాఁ బురమున్న వేప్పులన్. ౭

సార—(బహుమానాశ్చర్యములతో) అహహా, వాలిబాహుల ననిపలుకుచున్న తాత న

న్నేదియో తలంపించెను. అయ్యో !

స్రగ్ధర. ముంజేతన్నేతు శైలమ్ములయొరయిక నిర్ముక్తరోమమ్ములంబ

ల్కుంజాలన్నోర్గ్యవన్క్రర్కటబలములచే కంబపున్నంపులన్నె

రుంజూడన్నాథ మాత్సర్యుఁడనతిచిరసంరూఢస్పృద్వాత్రశీర్షం

డుంజాలండయ్యో వింధ్యుండును యదలిభరాటోపము న్మ్రోవ నేనిన్. ౮

(భయముతో) తరువాతఁ దరువాత.

మాల్య—పిదప నుగ్రోధాంధకారమున మునింగిన రాకాసి ఱేఁడు తమ్ముఁడును శత్రువు

ననుసరించునట్లు ప్రవర్తించెను.

సార—(వంతతోఁ దనలో) అయ్యో దేవరా ! పులస్త్యపౌత్రా ! నీవె వైధర్మ్యదృష్టాం

తమై మూలచ్ఛేదహేతుకమగు ననుమానప్రమాణమున లోకులంబరదారహరణాది

పాపమువలన మరలింతువు (ప్రార్థనముతోడను)

క. సిరియును భ్రమరికేఁ దండ్రి

యరిషడ్వర్గమిది కావె యాఱుపదములౌ

యిరుమూటిలోన నొకఁడే

జరణము ఖండించి కుంటిసేయుము దానిన్. ౯

(మంతిరింగూర్చి) అయ్యో ! రాఘవుఁడు దీర్చిన వానరసేనం గాంచి " మనకోలమున

మిత్రులుండు నేనె విభీషణుండె " యని నిజముగ నూహించెద.

మాల్య—(నిట్టూర్చి) నాయనా ! రెండువంశముల సారమెఱుంగుదువు. కావున నిపుడు

తగిన యుపాయ మేది.

సార—అయ్యో నేనిట్లు తలంతును, రాజకుమారుఁడు బాలుఁడు నవభాజనసమానహృద

యుఁడీయంగదుఁడు వచ్చికుండవలెఁ దనయందుంచిన దాని నెల్లనానును.

మాల్య—దాననేమి !

సార—కాఁబట్టి నీతండ్రి పగతుర రామసుగ్రీవులం దెగటార్చి కిష్కింధాపురమున నిను

దొరనానవంచి వాలిచెలిమి యప్పుదీర్చికొనఁ గోరెదమని దాఁగువేగరిచే దశకంధరు

నానతిఁ బలికించి సుగ్రీవసేనానివేశమునుండి తొలఁగించినఁ దనగృహమహిభయభేద

శిథిలముగఁ దలంచుచు వలిముఖపతి రఘుపతి కర్జముజ్జగించును.

మాల్య — (మందహాసముతో) నాయనా ! బాగుగనారయుచున్నావు, గాని తానంగదుఁ
డు మేలిచాలుఁడు మఱియుఁ గ్రొత్తపిన్నదొరతనపుసుగముల బుజ్జగింపఁబడువాఁడు
తలంగఁదలంచె. మఱియు నితనితల్లిదండ్రులచుట్టములు సుగ్రీవునకును బందుగులు.
ఇతఁడు వెడలఁగడంగ నెట్లియ్యకొందురు !

సార — అయ్యయారసెనట్లైయగు. మఱియు రాజకార్యారంభము సముచితసమయసఫల
ము. ఇంతవడికి రాముండు వెనుమున్నీటిందాఁటి సువేలశైలసమీపభూమిఁ జెందు
నంత మెచ్చఁదగిన దిట్టపుహెచ్చరికలతోఁ గొండముచ్చులు కట్టఁగట్టుంబూనిరి.

మాల్య — (విమర్శాశ్చర్యములతో) అహహ.

క. నరుఁడే దాఁటిననీసా
గరమద్దిరనందియంబుగలదేలంకా
పురదుర్గవాసిదశకం
ధరునిప్రతాపమునులంఘితమెజగములచేత. ౧౦

(ఖేదముతోనను)

మ. జలధిన్రాముఁడుగట్టసేతువు పలాశస్వామిపాదాంబుజ
ద్వయులు నిర్మాల్యమొనర్చుచున్నరదితిప్రోద్భూతశాణ్మస్తక
మ్ములకు, స్వేదలరించు నాత్మకరగమ్ముందమ్మిసూర్యుండురా
జిలి ; ప్రత్యాప్తరసబ్బుఘారుచికళల్జేజేలకున్నచ్చలో. ౧౧

(పరికించి) వత్స ! సారణుఁడా ! వాలిసంహారమున వెనుకటి శత్రుబలమడంచినాఁ
డును, దనవలన మేలొందినట్టిఁడు, పెక్కండ్రుకుక్కుతునియలుకోనత్రిమ్మరులుగొలు
చువాఁడు చెలికాఁడు సుగ్రీవుఁడు మహాసహాయుఁడు గలాఁడును, హనుమచరితమున మ
నజతనముగన్నయతఁడును, మాస్త్రరమార్కొనువానిచెయ్యువెల్లఁ జక్కనొనర్చినవాఁడు
నగు రామునకు డీకొన సమయమిదియె.

సార — అయ్యా ! ఉత్సాహముపకరణము లుపజీవులుబలియు పోటుబంటు జయమొన
యునను వచనమునకు దశరథనందనుఁడ మొదటియుదాహరణము.

మాల్య — (ప్రూనుపాటు కానిపించి)

సీ. ఆవాలిఁజంపిన నథములమగుమనమట్టులేయుండుట వ్యక్తమయ్యె
నానిమిత్తమున బాహాబలమ్మునకంటె దుర్గమ్ముసత్త్వమెదుర్దమమని ;
మర్త్యుఁడయ్యును జగన్మహనీయగుణరాశి రామునకోనముద్రిమిదియెంత
యున్నాఁబుగవ్వాతులేకవతీర్ణమె,

(వెచ్చనిట్టూర్చి యాకసమున)

యమ్మా ! కైకసి ! యఖిలవీర
మాతృసీమంతమౌక్తికమా ! పదిమొగ
ములవరుసఁగ్రోలెనేకందు, మొకములేనిమి
దేఁవ్వమటిముద్దునాల్కల నెంతొదప్పి
నాకుచొండొండ, నీదుచన్నంటుపాలు. ౧౨

తే. గీ. అట్టినీవెట్టు సకలగుణాఢ్యుఁడయిన
కొడుకు వీనికినేయవొయిడుమలడరఁ
గన్నులారఁగనుంగొనఁ గాంచితింత
దీర్ఘమాయువు నేనెటుదేర్తునిన్ను. ౧౩

సార—ఓఁటడిల్లు మాటడిల్లుము. అశుభము ప్రతిహత మగుఁగాక, బంధువుల డెందము లెగ్గుదలంచుట సాజము. వెండియు నయ్యా !

ఆ. గీ. బాహుచయపు వెదురుబద్ద ప్రేలుచు సాంద్ర
గుణగణముల బలముకొనియుఁ బజ్జ్క-
కంధరుండు మోవఁగాఁ బోవుకావడి
పడిన దీని కగుచు బాటు ప్రకృతి. ౧౪

మాల్య—(కన్నీరొఁగుచు) నాయనా !

తే. గీ. ఆత్మభాగ్యము తొలఁగిన బ్లొకెట్టిఁగియుఁ
దెలిపికొన నిష్ట నన్నె నీ కులమునందు
నన్నుఁ బితృతర్పణంపువిత్తొక్కఁడేని
విశ్రవస్తాపసోత్తము విభవమునకె. ౧౫

(తెర తెరలించికొని తొరతోవచ్చి)

శుకుఁడు—తే. గీ. హతమొనర్చి ప్రహస్తధూమ్రాక్షులనుమ
హోదరాదుల మంత్రిసేనాధిపతుల
రాముఁ డితఁడు లంకాపురమ్ము ముట్ట
డించి కన్యైకజలధి గావించు నిపుడు. ౧౬

మాల్య—(వగతో) ఇది నేము మున్నె కనుఁగొంటిమి. విదేశమున, వచ్చుకాలమున, వేద్యములగమి కభిముఖ మగపఱుచు నష్టముగా పెద్దలబుద్ధి, (విమర్శించి, యాకాశమున) మేలు. రామభద్రా ! మేలు. గెలుపు గోరువానికి నచిరకారిత్వ మవశ్యము కార్యము నెఱవేర్చునదిగా.

సార — చెలీ ! శుకా ! రాక్షసనాయకుఁ డేమిపని చేయుచున్నాఁడు !

శుక — (వగసిఱునగవులతో) మిత్రా ! వాని కేమిపనియున్నది !

మ. వినిసీరాము సువేలపర్వతతటోర్వి న్విస్ఫృతాటోపుని
గ్గొని చేతు ల్విలునారిటంకృతుల దిక్కుల్నించుఁ ; బట్టెంబుల
గ్గొని హస్తంబు లాఱల్వెలార్చు ; నటులే కొన్నిన్ని చిత్రంపుఁబ
ల్కులను సీతాకుచపత్త్రిభంగరచన ల్గావింప నేర్పొందెడున్. ౧౭

మాల్య — (నిట్టూర్చి) అయ్యో ! నాయన! రావణా ! ఔర నేఁడునదియె ముదఁరువేదు
రు. (శుకుంగూర్చి) వత్సా ! వీటిగవని గుల్మపుమొనయేలికబిడ్డ నరాంతకుఁ డే
మి యొనర్చె.

శుక — (నిశ్వసించి) కుమారుఁడు గవనిమఱియాదఁ జెరపినాఁడ. కాని వాఁడు నంగదుని
చే (అని కనుల నీరుపెట్టుకొని తలవాంచి యూరకుండె)

మాల్య — అయ్యో ! స్తనంధయా ! దశగ్రీవతనయా ! ఔరా యిది చూచుటకా మేమిం
తకాలము మనుట !

(తెరలో) ఓహోహో మహాపార్శ్వాదియోధులారా !

సీ. మరలుఁ డస్త్రాకారమాతనుద్ధురశరజ్వాలాముఖిని దేవి శరణు సొరుఁడు
మీవీఁపు వీక్షింతు రీ వానరపశువు ల్హృదయమునం బూన్కి నింద్రజితుఁడు
డాల్చె లక్ష్మణుఁజంపఁ దా మధ్య పౌలస్త్యుఁడును నాయుధంబును గొనియెనీది
నమున సైతము రామనరపాలువలని భయమ్ము పొలగుట హాస్యమ్ముగాదె !

సార — (ఆలించి యానందముతో)

ఆ. గీ. అయ్య ! కల్గెఁగల్గె నవలంబనము మన
కు నిపు డీ కుమారకుంభకర్ణుఁ
డట్టె మేలుకాంచి యగ్రమునం దిడి
కొనియు మేఘనాదు దనికెఁ బగఱ. ౧౮

మాల్య — (నిశ్వసించి) మేలు గెలుతురుగాత రామలక్ష్మణుల కుంభకర్ణమేఘనాదుల.

శుక — (వగతోఁచనలో) అనర్థము, శాంతమగుఁగాక శాంతమగుఁగాక. ఏదికర్తయో
(లు + అ. అను నవధారణార్థకావ్యయాంతప్రథమాబహువచనము) ఏదికర్మమో
(ద్వితీయాబహువచనాంతము) వేఱుపడకుండ రెంట లాంతము, నపుర ! యయ్యో
ప్రయోగించె.

మాల్య—(వగపుతో) నాయనలార! శుకసారణులారా! నేఁడీ రాకాసిలచ్చి యెల్లవి ధములఁ గుంభకర్ణు నవలంబించి యున్నది.

తే. గీ. ఎఱుఁగరా దిది యొక్కఁడే యితఁడు బ్రతికి
యన్న దశకంఠునో, యమునతిథి యగుచు
ననుజుని విభీషణునినో యెవ్వని విభుపద
పట్టభద్రునిఁ జేయునో బలిమికాఁడు. ౧౯

(తెరలో) చ. జడియకుఁ డాదికచ్ఛపభుజంగపులార మఱేమి హెచ్చు పైఁ
బడ దిపు డుర్వి బర్వసురపాలుఁడు మీకిటు లానతిచ్చెడిన్

శుక—(సంతసముతో) నిచ్చలు మనవాండ్రు కడు మగఁటిమి నెరపిరి.

మాల్య—(పరాకు లేకున్నాఁడు- మఱితెరలో)
పడభుజశైలమొక్కొకటి పైకెగయం దలగొట్టు రాముచేఁ
గడుసులువై పడున్గలశకర్ణకళేబర మాకతమ్మునన్. ౨౦

మాల్య—అయో నాయనా (అని సొమ్మసిల్లి పడుచున్నాఁడు)

ఇద్దఱు—(కన్నీళ్ళతో) ఊఁఅడెల్లుమూఁఅడిల్లుము.

మాల్య—(ఉపశమించి) నాయనలారా! రాముఁడు బ్రతికియుండ మైథిలిం దెచ్చుట నిది మనము లోనిచూపున గన్నారమ. ఇపు డుపశమింపకపోరాని దేమియున్నది.!

శుక—ఛీ. కష్టము. కుంభకర్ణునోడలు పడుచున్నది యను నిదియును దేవర యానతీయ వలసిన యదియే!

మాల్య—నాయనా! నేఁడును రావణు నానతియా! నిచ్చ లూరులు హాస్యకారులు వానరులు దశకంఠు నెత్తివేయుచున్నారు.

సార—ఆ. నీచులారా!

క. మగఁటిమి యుండిన నున్నదె
నిగదితమగుఁజరితమునసె నీరదనాదుఁ
డగునింద్రజి గెలువకయే
పొగరున నపహాసపు వెఱబొమ్మతగదు సీ. ౨౧

(తెరలో) ఓహెూ హెూ యూథనాథులారా! లంకాపురప్రాకారద్వారతోరణములు త్రెంపుఁడు.

మ. ప్రతిబంధించె బిగాదిగో మెవఁడు గీర్వాణాస్త్రవర్షంబు నం
గతశక్రియుధ మావృతాంతర నుపక్రాంతంబు ;

మాల్య — (భయముతో) ఆః. ఏమి దీనిచే వినవలయువాఁడనో ! (అని వీనులు మూసికొనుచున్నాఁడు)

(వెండియుఁ దెరలో)

హరిణి

శితుఁ డాయింద్రజి యయ్యె నస్త్రమయి నిష్టి స్వీరుఁడే సోమయా
జితనం బంపెదు దానినల్పి విజయశ్లాఘించు సౌమిత్రిచేన్. ౨౨

మాల్య — దుంపతోఁ జెంపుచున్న యీ యాపద వచ్చినను నా విధముననె బ్రతికి యున్నాము గాసఁ బెక్కుదుఃఖములు వచ్చినఁ బక్కున నవ్వుమను నీసామెత సత్యము.

శుక — (మీఁదికిఁజూచి) విబుధస్త్రీముఖరుల విమానపఙ్క్తులు కదలమొగములు గ్రమ్ముచుండుటంబట్టి యాఁగరాని బెడిదంపుఁ గినుకవార్వపుటగ్గి యడలునంద్రముం ద్రాపుచుండ దేవర దాశరథి గెలువఁ గడంగుచున్నాఁ డని తలంచెదను.

సార — (కోలాహలముతోఁ దనలో) అయ్యయ్యో, దాశరథి గెలువనను చెలికానిమాట (దాశరథి, దాశరథిన్) కర్తృకర్మకారకార్థములకు సమప్రమాణముగఁ దోఁచుచున్నది ఆహా !

మాల్య — (లేచి) కావున మాకును ముసలితనమునఁ బసచెడిన యొడలు గడిగికొన శస్త్రధారాతీర్థము దొరకినది. (అని శుకసారణులతో వెడలెను)

ఇది విష్కంభము.

(తరువాత విమానమెక్కి యిద్దఱు విద్యాధరులు వచ్చుచున్నారు.)

ఒకఁడు — ఔరా ? బహుకాలమునకీ యాకాశవీధిని భయము లేనియట్లు విహరించుచున్నాము. (క్రిందికిఁజూచి)

సీ. దేవేంద్రుఁడోడ్డకుఁ దెచ్చి యీఁదగు నందనవనంపుఁ బువుల దండలఁ జెలంగు
వెలుపలిగవనుల వినుతింపఁదగు లంక దశముఖౌజస్సిద్ధి తనరు నిదిగో ;
నీమహాపురమున నెందు నాలముఁజూడ వేడుక దలలెత్తు చేడెగముల
క్రీడారథములు సంకీర్ణమౌ వీధుల నేమి సెప్పుదు ; మింట నియుడు నిందు
వేల్పులవిమానములు ;

(వంతవింతలతో) సుహృచ్చంద్ర ! హేమాంగదా !

వీటివృషవాటు

లమరవిభు చాప్పలహరుల నందమొందు ;
నన్నిజాతుల కందులు నాట నిందు

దళము గెలిచెడి పలుకులఁ గులుకుచుంద్రు. ౨౩

ఒరుఁడు——చెలికాఁడ ? రత్నచూడ ? వకాణింపనేల !

సీ. మునుపును రక్కసు లని వినియుండమే ; యిట్టివీరుఁడు మాత్ర మెవఁడు వెలసి
యెల్లజగమ్ముల నిడుముల పాల్సేయఁ జాలిన భుజబలశాలి యగుట
నెపుడు దువారంపు టిల గీర్తి ప్రకటించు నక్షరంబులఁబోలు నతిపరుష్క-
లడరు గట్టులదాయ యను గెల్పుకంబము గడనఁజేసిన దశకంఠుభాతి
నలినభవకృప, యమునిదండమునఁ జెడక.
యలకనాయకు పుష్పక మపహరించి,
వినవుమేంతరియిల్లెత్తి వెన్నుచకి
మున నలరి యెండ సెనలేక మనఁగఁ గనియె ౨౪

రత్న——నెచ్చెలీ రత్నాంగదా ? చూడు రావణపట్టణవీథులఁ బోరి కాయి
తపాటు దెలుపు తప్పెట చఱవఁగా.

సీ. ఎందు ద్వారతోరణబృందము దిగ్గజదంతమౌక్తికనిర్మితత్వవినుత
మెందు జేజేదార కిచ్చు సంకెల యాఁగు నితరబందిశోకవృద్ధియంత
యెందు బీరపులచ్చి కిమ్ములఁ బాంసుకేళిసుఖావాసము వాసిఁ జెందు
నెందు మందోదరి బందుగులగు సోఁకుసుందరు లామికఁ జెందుచుందు
రట్టి పొలదిండి యిండులు, దిట్టలార
ఖండనంబున కేతెండు బరవసమున
ననుచు సూచించు పటహవాద్యంపుమ్రోఁత
నిందు కలగుండు పొందెడు నేఁడు చూడు. ౨౫

హేమా——(విహసించి) నిచ్చలిపుడిందు——

మ. కని సీరాముని దైత్యశాసనఘనాంగారాయమాను న్నృపాం
గన యందున్నిజకాంతుఁ డొందు నతిరాగంబు న్విలోకించి తెం
పున మందోదరి యున్న దాత్మవిజయమ్ము న్భంగము న్నారెకు
స్తనలోఁ గోరుచుఁ బర్వులెత్తు చెడముగ్ధత్వమ్మున న్ప్రేక్షచుచున్. ౨౬

రత్న——(వగసిఱునగవులతో) నెయ్యుఁడా ? వేల్పుటొడయని గెలుపుబీరము గొన్న
చిత్తముతో ముత్తాతతండ్రి నిక్కపుజగమునేలిక తా నిడిన యింద్రజి యను
పేరఁ చిక్కనయట్టి కొడుకు నలజడిఁ బొరలుచున్నపగతు మగువను నయిత మిట్లు
గెలిగొనుటతగవుగాదు, (ముందుచూచియు) చేతివలకడ నవుర యేల యీజనసంఘ

మిరుమెట్లుగులఁ బాయపడుచున్నటె ? (పరికించి భయకౌతుకములతో) మిత్రా ! క
ను కనుము,

సీ. వసుధ సారెకు దిగఁబడు చదుగులబరు వూన నన్నిభుజమ్ము లొక్క-పూన్కిఁ
జంద్రహాసము పట్టఁ జలియించు చోకమాత్రె యాక్రాంతములు సేయ నఖిలదిశలఁ
గినుకచే వెలుఁ గలిగించు కన్లెంగల్వలను దోరణములు మింటను నొనర్చు
పదిమొగములతోడఁ బగలుఁ మార్కొను నుబ్బు ప్రబ్బ రావణుఁడిప్డు బయలు దేఱు.

హేమాం—(వీక్షించి) ఆహా యీ జెట్టి పోటుమగఁటిమి మున్ను గన్నది యుగ్యు
నెన్నఁడు నెఱుంగని యదివోలె వెలుపించుచున్నది. రత్న చూడా ?

తే. గీ. ఇంద్రు వజ్రముచే తృణాసె, కడువడఁకు
సుర ముదగ్రస్వభావ మంబరము మ్రింగ
బలిమివేల్పులసిరి భుజవనపుఁగరిణిఁ
జేయు నీ బిరుదెటులయ్యెఁజెలి ? తలంతె ? ౨౭

రత్న—వయస్యా ? యేమిపొగడఁగలమోయి. ఈ రావణుఁడు మహిమాఢ్యులకు నేమి
పైవాఁడు.

చ. సురతరుసంభవమ్ములగు సొమ్ములు ఖిలి నదంభుఁడై నిరం
తర మిడునింద్రుఁ ; డొండుగలదా ! యన దీనతతో నదీనుఁడా
కరములలేమిఁ జాటు చతికష్టమున న్మణులంసవాహ్యము
ల్త్వరపడి తీవ్రదండతను దాఁ గొని వచ్చి యుపాంతమం దిడున్. ౨౮

హేమాం—(వెఱపుతో) ఔరా ? యీ మహావీరుఁడు సరిలేని దురమునంతనమున స
కిలించుచున్న వనాయుదేశజవాజిరాజులు జమునిదున్నచెవులు దెవులుగొలుపు కడు
వడిగల తేరెక్కి విల్లుచేపట్టి వచ్చినాఁడు.

రత్న—(భయవిస్మయములతో)

సీ. మొగములు విష్టపవిగమఘస్మరసహస్రకరనికరభయానకతరములు
గా, నరష్వంద్వసంగ్రామకేళిరతిఁ దీఁటవెట్టెడు చేపదేరిన తన
వింశతిభుజముల వీక్షించి కమువిస్మయంబునఁ బారవశ్యంబు గనుచు
దుర్వారగీర్వాణదోర్వీర్యనికషప్రతీకాశుఁడగు కైకసీకుమారుఁ
డెనసి రేఁగుచున్న యిరువాఁగు పెను కైదు
పులమొరయిక్కఁ జెవరు బలుమిడుఁగుఱు
గముల ధారుణీతలము రౌద్ర మొనరించి
మిగులనీఁడు పెక్కుమేటిమగల, ౨౯

హేమాం—(వేడుకతో) చెలీ! దక్షిణమున నిపుడు గనుంగొనుము.

సీ. కుంభసంభవునాజ్ఞఁ గుఱింగి యాతుణ మెత్తుచెడి యెగుడుదిగుడై సేతువునకుఁ
గుదురని వింజముకొమ్ము లెత్తికొనుచుఁ దలల లెక్కిడుట సత్యముగ వీఁడు
రావణుఁడనుచు దర్శనరభసమ్మున నభిముఖముగనేగి యతిభయమునఁ
జపలతఁదొలఁగు దుర్గపు లవ్వలికి నిప్డు,

రత్న—(హాసముతో)

చెట్టుఁద్రిమ్మరులు శస్త్రీకరింప
వచ్చు చందనతరువులఁ బ్రమదముననె
పలభుజులు విక్రమంబునఁ బట్టికొన్న
నందు లగ్నము లహులే తదవయవముల
నిముస మొనరించుఁబాశబంధమున నెగులు. ౩౦

హేమాం—(నగుచు) ఈవైపునను గనుము.

తే. గీ. వేల్పువెలఁదులు రాకాసివ్రతు నొనర్ప
వెక్కిరింత్రిని విముఖులై విరులు గురియ
కున్నఁ గపికైదువు తరుననున్న కుసుమ
బృందమే, కప్ప వీఁడొంరుఁ బెద్దనిఁదుర. ౩౧

రత్న—(తడవుపరికించి) చెలికాఁడా చూడు చూడుము.

మ. దివిషుందుం దమ దేహకాంతులఁ బవ ద్దీర్ఘంబుగా వించుచు
న్నవిరాజిల్లెడు వానరాగ్నులకు నీ క్రవ్యాదు లంగచ్ఛవి
ద్ధవులంజేయం చకాలతామసిగతాత్మశ్రీకు లుద్ధూమమై
భవముందాల్తురు చూడఁజూడ ; నహహా ధావ్యర్థసిద్ధ్యర్థ్వముల్. ౩౨

హేమాం—(మందహాసముతో) వయస్యా! వీక్షింపువీక్షింపుము.

మ. ద్రుమచారు ల్పొనరింత్రు వింతచెయు వేదోకొంచుఁ బెంజెట్టు శ
స్త్రముల న్నిక్కము కూలు రక్కసులచే సంత్యక్త మాకాశమ
ధ్యము బూరింపఁగలేక వెండియును, లంకాధీశకీర్తు ల్నితాం
తము లజ్జంగొని పీడి దిక్కులకడ, ద్దొల న్నథావింపఁగాఁ. ౩౩

రత్న—(భయముతో) అహహా, దారుణము దాపరించినది.

తే. గీ. అడరఁదోఁచుచు రోషాట్టహాసహావ
కప్రిసరముల మెఱుఁగులు కపివిముక్త

దైత్యపిష్టద్రుఘూళి సాంద్రశరవృష్టి
నేఁగా చీఁకటు లెసఁగించు దీవి కేఁడు. ౩౪

హేమాం—(క్షణమువీక్షించి) అపుర మ్రుక్కడులును జెక్కండ్రుగలసియొక్క కడిం
దిమగనిఁ జిక్కువఱుపఁ జాలుదురు ఏల.

సీ. దృప్యద్దాశాధిపద్విరదబహుమదవర్ష ప్రతిబంధనోగ్రములఁ దార
కల మెఱసెడు దశకంఠు నేమూలను దలలెత్తఁజేయుచుఁ దరుచరాగ్ర
సరులు వీ రతిబలస్ఫురితులు నిశ్శేషసేతుసంగ్రథనావశిష్టశైల
పాదాయుధమ్ములు పట్టుచు నిశిచరపురి కుత్తరమున నెగురుదు రిపుడు

రత్న—(ఖేదముతో) ఆహా మిగుల నెగులు కలుగునట్లు తలంచెద. ఏల.

తే. గీ. శత్రువక్షఃకవాటము ల్జాలిమాలి
వ్రక్కలించుటఁ బులకింపఁ జెక్కుగోడ,
లవిరతసరచ్ఛమారుధిరవిహితమధు
పానగోష్ఠిమహులు యాతుధాను లిదిగొ. ౩౫

ఎల్లెడం ప్లవంగయూథనాథులఁ దఱుముచున్నారు.

హేమాం—(సంతసముతో) చెలీ ! ఇదిగో నితఁడు.

తే. గీ. పఙ్క్తికంధరశరపీడఁ బాటిపోవఁ
గడఁగి లోఁకలుద్రిప్పెడు కపిబలముల
హర్షమునఁ దేర్చుచును వానరాధిరాజు
పగతు నెదిరించు నిపు ; డడ ల్వాలవ దడుగు. ౩౬

రత్న—(సంతసగర్వవింతలతో) ఆహాహా.

మ. ప్లవగేంద్రుం డోసరించు నస్త్రములఁ జెట్లన్ రావణోరస్తట
ప్రవిఘట్టాగ్ని, పవానలాపదను దాప్పంజేసి పోకార్చెడున్
రవిపుత్రుండు పెకల్చివైచు నచలాగ్రంబు, న్నపిష్టంబుదా
నవమూర్ధన్యక రాళి. నాత్మరథుకుల స్జంబాలపిండంబగున్. ౩౭

హేమాం—(నవ్వి) దశకంఠుఁడుపట్టిన నిది యేపాటిదియుఁగాదు.

తే. గీ. ఎత్తిపటికపుగిరినైత మెల్లమెడల
వసుధఁబాఁతగిలించుట వలననితఁడు ;
దానినేఁడును శివుని నృత్తంపుటపరు
నగము లన్యములకు మును పెగురఁజేయు. ౩౮

మఱియు నూహించెదను.

తే. హరివరుం డాయుధ మొనర్చు తరువరంబు
లంకరా యని మొదఁ దూఁడు లాగునఁ బఱెఁ
దద్గతంబుల విరుల సీతావియోగ
విధురు నితని సుమేషుఁడె బెట్టు నొంచె. ౩౯

రత్న—(విహసించి) మిత్త్రుఁడా? యీ రావణుఁడు మహాబలవంతులకు ను పైవాఁడు
గా. అట్లౌ కదా.

సీ. తనతల ల్దునిమి వేల్వను వేగ లోఁ జేలి వెలిఁజెదరిన నాసభుల నమరెడు
దివ్యాక్షరంబులు దెలియుట రామునివలన భయము గానఁబడిన మదిని
జలముగానీక మిక్కిలి తొంటికంటెను నలువఁ దన్పినమానికులశిరోమ
ణికి మహావీరున కకలంకకీర్తిందుధవళితభువనున కెవఁడు వైరి

సోమాం—వయస్యా? వీక్షింపువీక్షింపుము. వెఱపు వెఱఁగును గలిగించుచున్నది.

గీ. చెదర శరనికరములఁ బెన్నిలలు, తరులఁ
బిండిగా శక్తితోమరబృందములును
మారినిశాచరరాజుల కనవరతము
దొమ్మి నొండొరు నఱచేతిదురము శ్రీబలు. ౪౦

నొచ్చ లిప్పుడు.

సీ. వంగి వానరవీరపుంగవపాదవిక్షేపభరంబునఁ జెలువ చేఁడు
శ్వాసవీచిప్రతిబంధమునం దోరమైన గళంబుల హారసూత్రి
ములుదెగ మాణిక్యములురాలి పడగల వలయము దగులునన్న్రభము మిడంగఁ
గర్ణహీనత సాంద్రఘటితము ల్నిశ్చలములుసైన తలలతో మోచు ధాత్రి

(వగపుతో) అయ్యయో చేజంత్రమున నలఁగఁజేసి రావణుఁడు సుగ్రీవు నేమనుచు
న్నాఁడు.

గీ. దారకె నస్మద్భుజవిపినాందోళనమున
నిమ్ముల ఫలమ్ములనీకిప్డు కొమ్మమొకమ ?
పరఁగు బాహాప్రధనలాఘవమునఁ జాల
నలంతఁజెందితి వింక సౌఖ్యమ్మునపడుము. ౪౧

రత్న—(హర్షముతో) నెయ్యుఁడా వెరవు నెరవునఁ దను వదలించుకొని పగతుని చె
డునుడు వెడఁద గోయుచుండఁ గోనమనికెకన్నా కింపుగ మూపలించు చున్నాఁడు.

సీ. ఒకవాఁ డెలాఁగ నఱకంజాలు నిరువదిచేతులచేతనచ్చిన్నమైన

పదియవతల లెల్ల వరుసగా నెవికోయఁ బడె నని యామహేశ్వరుని దనిపి

నట్టి సీతలలు తుల్యమ్ములు గాఁ బదియును బదిగోళ్ళ మఱియును బ్రచ్చెనేని

కొమ్మనొకమ్ముల దిమ్ములయెకిమీఁదు సాక్ష్యమ్మపడును నిస్సంశయమ్ము

మఱియు నోరోరి కేద్రిమ్మరీ ?

గీ. పఙ్క్తికంఠవధాభిధప్రకరణమున

కీరఘూద్వహుండగు సూత్రధారుఁడేను

పారిపార్శ్వకుఁడను బీజఫలవిభావ

కమ్ము నలరింతు మమృతాశిగణము నివుడు. ౮౨

అని నడుపుచునె యెగసి యక్కటికము పక్కి యాదలందన్నఁ దేరిసిడపుఁగంజముగా నుకొని యెట్టులో రావణుఁ డూఱడుచున్నాఁడు. (కలయంగనుంగొని యెలమితో) చెలీ ? అవలోకింపు మవలోకింపుము.

సీ. దండలుగ్రుచ్చ నెద్దానికి మిగిలిన నలఁగిన వెల్లమాంకులయలరుల

స్వర్గాలికులు రహస్యముగ శిరోరుహమధ్యధార్యమై నైన మాల్యమొకటి

రచియింతు రీ నిర్జరరాజున కాదశాశ్యునితల నేఁడు నూతనపుదానఁగు

గమికిఁ బ్రస్తావనఁ గను చరితమ్ముపత్రాసమ్ములై మనరథము లఱచు

హేమాం—(విషాదముతో) ఆహాహా దశకంఠుఁడు నూఱడిల్లి పిడికిటఁ బొడువ పొమ్మసిల్లిన యా వానరరాజును కెలఁకు హనుమంతుఁడు నూఱడించుచు నొండుచోటి నొందించుచున్నారు.

రత్న—మిత్రుఁడా ? జోరియాకంభఘుం బిబ్బమున పేరులు నూఱుమాఱులొత్తు రోడుదురు దానికి వగవనేల.

హేమాం—(ఎందుకడంగాంచి) సుహృదుఁడ ? రత్నచూడుఁడా ? పున్నెమునఁ బొంపిరివోవుచున్నావు. ఇదిగో రామభద్రుండు.

తే గీ. గాధినందనసేవాధిగతమహాస్త్ర

వితతి, భృగుపతిసహాయోద్ధ. వీరభోగ

హితభుజుండినకులపతాక, కమకశికర

తాళుండునుతాటకీకృతి, ధన్వియరుగుదెంచె. ౮౩

రత్న—(రాము నవలోకించి రావణుంగూర్చి) రక్కసిఱేఁడ ?

సీ. బాలుఁడయ్యును భగ్నపార్వతీపతిధను స్తంభుఁ డేఁడు భుజాపత్రముల భృగుజు

సస్వేదుఁ జేసి యార్ద్రవమును బొందించె రమణీయముగ నట్టి రఘుకువరుఁ
డరుదెంచె నొండేలయరఁడిప్డు నినువాలితుల్యకర్తృకవధస్తోత్రపాత్రుఁ
గావించు ధన్యతఁ గంటి

హేమాం—(ముచ్చటతో) చెలీ యిపు డూరకుండి (రావణుఁ డేమనుచున్నాఁడో) వింటము (చెవియొగ్గి) ఓౌరా యిట్లు పలుకుచున్నాఁడు. మే లౌరా రాకొమరుఁడ మేలు.

కోరుచు సీత నుగ్రగిరి యెత్తి యాఁచి డింపఁ
జాలు దోర్బలిగలిగి యు శైవధనువు
ఖండితము సేయనైతిని గాన నింద్ర
కరిమదాసారహరులై కనలునంబ
కము లి వీ వెంత వాఁడైతో గాంచు నిపుడు. ౪౪

(అచ్చెరుపాటుతో) ఆహా నేఁడును ముల్లోకముల నరకుగొనని వీని యాగరువపుముడి యంతియ.

రత్న—(చిఱునగవుతో నెత్తిపొడుచుచు) వయస్యా? ఓౌర నీవు దీనికై యరుదంచుచున్నావా? (ముఖవికాసముతో)

తే. గీ. చెండి తనమూర్ధములబంతి శేషమైన
యొకశిరమ్మున నభిమానము కలిమి నర
మేన మానిని వంచించి మెలఁకువ దగ
భవుని యొకచరణమునందె పడియెనుగద. ౪౫

(నైకిఁ జూచి యూహతోడను) మహానుభావుఁడు వానప్రస్థము దాశరథిని దాయుచున్నట్లున్నది.

హేమాం—(అవలోకించి హర్షముతో) చెలీ అదియె యిది కానవా! వేసన్నలెరువులు నెమ్మిపురికన్నుల చెన్నొందు బొందళము చేకొన్న మాతలిని (క్షణము వీక్షించి విహసించియు)

తే. గీ. వివిధమణికాంతిమంజరీవిహితశక్ర
కార్ముకసహస్రమేళనకలితమైన
యీవిమానమునందు సురేశ్వరుండు
పంపెఁ ఘనచాపమును సమరంపుమహికి ౪౬

(ఆకసమునం జెవియునిచి) రావణుని గవని కాపరి యేమనుచున్నాఁడు. ఓరోరి పురుహూతసూతా?

సీ. నీదర్పమియ్యది నిర్జరాసురభుజస్తంభకండూవిషజ్వాలికాహి
తుండికుండగు దశాస్యుండు నడంపని కతమున నీరఘుసుతున కీవు
వాసవు నరదము వర్మముంజేర్చితి తెగిచేసి రాజవిద్విష్టమిద్ది
మనఁగలఁ డాశకుఁడును నెట్లు

రత్న—(వినికినభినయించి) రాముఁ డేమనుచున్నాఁడు. ఇట్టి దుంపదెంపు దుర్నయంబును ను బాగడుకొనుచున్నారు గాన యథారాజాతథాప్రజా యను సామెత సత్యమె.

హేమాం—(ఆకాశమునవినులాని) రావణుఁ డేమనుచున్నాఁడు. ఓరి జడదారివటూ?
కినుక నించుకవడి మండి యింద్రుకనులువెయి

గీ. ఆత్మపౌరుషహీనతోత్థాశ్రువీచి
కలనె యాఁగఁగన్నవి కలవ యిపుడు
నీభుజమ్ములు భువనత్రయీవిజేత
లోరసియన్ని, నయానయముద్ధరించు. ౪౭

రత్న—(చెవియొగ్గినగి) రాముఁ డేమనుచున్నాఁడు.

సీ. త్రిభువననిర్జయశ్లాఘ యిది నీచేయికంబములకు వాస్తవంబనేని
కోసి మస్తకములఁ గోరితి వేల యాధూర్జటి; మూర్ధముల్ దుర్లభములె
నీకు జగచ్ఛిల్పి నీరజాసనునకు మునిమన్మనికి; భుజమ్ము లివిపుడును
గలవంటి యిప్పుడే కందు

హేమాం—(చెవిమొనఁగి) రావణుఁ డేమనుచున్నాఁడు. ఓరోరి రాకంద?
నీముత్తాత కనె ననరణ్యుఁడు మునుపుచాల

గీ. శివా! కనె దిష్టు చిత్రము నియతిశక్తి
మానిసియుఁ బూనుఁ గనుఁగొన మానుపాద
రాజు భుజబల మ్మవ్వల రాలుదేలె
వానరులు మన్నిగొనెదరు దానవులను. ౪౮

రత్న—(ఆలించినవ్వి) రాముఁ డేమనుచున్నాఁడు. ఓరోరిరక్కసకొడుకా!

శా. ఒందందాషముమాకుఁ బూర్వ ననరణ్యుం ద్రుంచి తీవంచుఁబో
రందంగెత్తురు నత్తు రొండె బిరుదు ల్న్యాయంబె లేదోటమో
డం దన్నట్టుచు నర్జునుండు నిన్నుఁ గారాగారమందున్నఁ బొ

త్రుం బైన్యంబున పీడవేఁడెను బులస్త్యుం డస్త్రి కుంఠించెడిన్. ౪౯

హేమాం—(చెవియిడి) రావణుఁ డేమనుచున్నాఁడు. ఆ. రాచపడుగ! వదరుఁబో

తా? అపుర క్రొత్తముచ్చిలి! రేదిగ్విమ్మరితేనినడవడిచందుకందును గంమ వాగ్రియు

చున్నావు. కావున నీవిపుడు నిలువవు. (త్వరతోఁగాంచి) అపుర మందోదరీమనో

హారుఁడు శరముల వేనవేలఁ గురియింప దొరకొన్నాఁడ.

రత్న—ఆహా మైథిలీప్రాణనాథుఁడును మాఱుసేయుచున్నాఁడ (నగి)

తే. గీ. రామభద్రుండు నఱకిన రావణశర

జాతములు ప్రవిదారణభూతలమున

ఫలులఁ బూర్వార్థముల వేగఁబడును బత్తు

లైన చరమార్థములచేత నాలసించి. ౫౦

మఱియును. తే. గీ. ఇరుసున సిడంపుఁగంబము నెడను సార

థిపయిఁ వారువములమీఁదఁ దెఱపిగనక

యసురనాయకు నరదమునందు నాడు

రామపత్త్రిలు కడువిచిత్రమ్ముగాను. ౫౧

హేమాం—(భయముతో) ఆహహ.

తే. గీ. ఆకసమ్ము తమోమయ మాచరించు

బాణవర్షమువలన రావణుఁడు గ్రమ్ము

రాముఁడెక్కిన యరదమైంద్రమ్ముఁ బ్రావృ

డంబుదము రోహణక్ష్మాధరంబుఁ బోలె. ౫౨

(తడవుగఁ బోడగని యచ్చెరువుతో)

క. పలుతెఱఁగుల కైదువులను

బలుదెఱఁగుల కైదువులను బ్రతిహతముల వీ

రలొనర్తు రిపుడు సామ్యో

జ్జ్వలముగ నించుకయు నెక్కువగనంగలదే. ౫౩

రత్న—ఇదియొక్లై. తే. గీ. ఎదిప్రయోగించు రావణుఁడిరువదిభుజ

ముల నదుపసంహరించు రాముఁడిరుగేల

సమఫలమొ దైన వీరులజంటచెయిపు

దశగుణము మర్త్యశిల్పము దైత్యకృతికి. ౫౪

హేమాం—(నగి) చెలీ! క. ఇరుసేతుల కేదుటంపన

యిరువదిభుజములను బోరుసీపదశకంఠుం
డురహితదూషణయుగళం
గరమర్యాదుండె కాఁడె కను మనుఁగుఁజెలీ. ౫౫

(వగపువెఱపులతోనను) తే. గీ. అకట యీరావణుఁడు దర్పమడరఁగత్తి
వాలియమ్మునఁ బరచమూభయద మమర
నాథునరదపుఁగేతుదండమ్ము లాంఛ
నమ్ముగు మయూరపింఛము నఱికెఁ బైచె. ౫౬

రత్న—(ప్రమోదముతో) ప్రియసఖా ! ఆలోకింపు మాలోకింపుము. నూఱంచులవాలు
దాలుపుడాలుడీలు పేయుట విన్నపై కినిసి.

సీ. వృష్ట్యగ్నిశాపతిద్విపదానపూరసౌరభ్యగర్వానిలశ్రీజితముల
గఱుల నేనిఖిలరాక్షసకథాలయసూచకములు పౌలోమ్యంబకజలవృష్టి
రోధకములు కొన్నిరోషము రాముఁడు పౌలస్త్యుని కిరీటపాళి నాటె

హేమాం—హా ! హా ! విదేహకన్యాకుచకుంభాగ్రకఠినతాసాక్షిత్వకారియన్య

గీ. జన్మకౌస్తుభరత్నానుషక్తము నగు
రామభద్రుని బాహాంతరమునఁ గ్రుచ్చె
సాయకంబిది హా రాత్రిచరవరుండు
మనుటపరిభవమోర్వ కంపజడిగునిసి. ౫౭

(చక్రాంగమంగోని) చెలి కాఁడా ?

సీ. ఎవా జగదారోగ్య మిదు రాముపై సింహాశాఢీశుఁ డేసిన యంబకంబా
కటిమె నాటి యభేద్యకవచంబు వ్రచ్చిన వేయికన్నులవదపీవమూహ
మునజట్టునన్వాలిఁజనరక్తధారలగుమి నఘూంకారమా నమరచక్ర
వర్తివర్మమ్మునఁ బ్రకటించు నీజెట్టి గాయములేవోయి యక్కట

రత్న—(హర్షముతో)

రఘూద్వహ

గీ. హుఁడును సీతాస్తనస్తబకోపరచిత
కుంకుమాంకవిలోపనకుతుకపాత
కి యగు రావణునెద ములికి సురకరిర
దహతి చతురర్బుదకిణమధ్యమునఁ బాఁతె. ౫౮

హేమాం—(చెవియిడివింతతో) ఒకడా కేలనె కోలయునార్త్రలించి రావణుఁ దేమ

నుచున్నాఁడు. మే లోరి మానిసికూనా ? మేలు.

తే. గీ. అసురజీవనవిద్యాసమాప్తిలిపియె
వామనునిచుట్టువాలు నావతమందుఁ
బడుటఁ దన వేయిచంచులు భగ్నములయి
హారమయ్యెను దేజస్త్రపరమయము ౫౯

అంఁదున నెత్తురు గనఁబడఁజేయుచున్న నీవు సురాసురవీరుల మించు చేసుటకు గావించితివి.

తే. గీ. స్వకరనిక్షిప్తఖడ్గవ్రణకిణవలయ
హాసితహారములవు దశాస్యగళములను
బడువిపక్షుని గరువపు నడుల క్రక్కు—
నఁ గడుదీపించు రామబాణముల గములు. ౬౦

హేమాం— (చమత్కారముగ) సుహృదుఁడ ! చూడుచూడు. తగుశూరుఁడు సమకాడు సంతసపుటుబ్బున రెట్టించిన గరువమున ముజ్జగము గెలుచు రాకాసిరాయని కెడ తెఱపిలేకుండఁ బఱఁగించు నంపపంజరము నడుమనుండి రామభద్రుఁడు వెంపు డుపిట్టముచ్చట నించుచున్నాఁడు నిచ్చల మిప్పుడు

సీ. భుజకేలికై దశముఖుఁడు దాఁటుచు నద్దలూను ఘోరమున నిట్టూర్పు లెచ్చ
నెగయుచు దిగఁబడు నిఱఁచేటపడ కప్పఁబడిన పడగలపై నడరు మణుల
మెఱుఁగులక్షణము రూపఱఁజేయు శేషుఁడు పాతాళతిమిరము

రత్న— (భయమానంగని)

బాగు, మిత్ర

రక్కసు కదలికరయమున నెగసిన కదలిఁగాన్పడ జలగజము లెలక

గీ. మొనఁగి కడమేనుఁగులు మహీమెత్తకుని—
నతిభరమ్మున నంగములడఁగ నంద
మొడపడనిముడుతలగుజ్జు కడుంవలయమ్ము
మోన ఫణములు మాటుచుఁ బాముఁ బడెను. ౬౧

(మింఁటికిఁజూచి) ఏల వైమానికులు మింటినుండి యిటనటఁ దొలఁగుచున్నారు. ఆహా మహావీరులు లోకత్రయభయంకరము సమరము దొరఁకొనిరి. అట్లేకా.

తే. గీ. ఈనృపసుతుండు గాధిజాధీతమూలఁ ద
లంచు దివ్యాస్త్రమంత్రముల ; నడరించు

నిష్ఠుఁ డట్టులె యీ రాక్షసేశ్వరుండు
వసిష్ఠుచే నుపదిష్టమా శస్త్రవిద్య. ౬౨

కనుక మనము దొలఁగెదము. (అని యోసరిల్లియున్నారు)

హేమాం—(ఎల్లయెడలం బాడఁగాంచి) చెలీ యింద్రుఁడు జగముల కలఁజెడికలుగు ననితలంచెద. ఏల, పులస్త్యకకుత్థ్సకులవీరశిరోమణులు చీఁకటియస్త్రము ప్రొద్దుబాణముచే తను దాని రాహుశిలీముఖమునను నద్దాని విష్ణువిపాతముతోడను నాదాని ఫలరాచ నారాచముచే నదిఫాలాక్షుకోలనుం బ్రతీకరించుచు దొమ్మికయ్య మొనర్చుచున్నారు.

రత్న—వయస్యా! ప్రయోగోపసంహారముల హెచ్చుతగ్గు లేకున్నను రాముఁడు గెలువవలయునని, రావణుఁడు పిలుతుమాలవలెనని యు నిర్ణయము పూర్ణముగ నన్నియస్త్రములఁ బ్రయోగించుచున్నారు. నారసముల దోరమునం జేరు సురల యడరు మాత్రము బలవత్తరము గాదనందగు. అటులెకా.

తే. గీ. దైత్యరాజశరక్షిప్తదైవతమ్ము
రాముపై నెయ్యమున నతీవ్రముగఁ జేరు;
దశరథసుతప్రహితదైవతమ్ము దశకు
ఖభయమున మెల్లగా నంతికమ్మునఁ బొందు. ౬౩

(తెరలో)

మ. అగుఁ గృత్తంబు దశాస్యశీర్ష మదియే దమ్మై తలంగాననో
జిగియే యంటుచునుండ హెచ్చుగనియె న్నేషాననాభిఖ్య; చే,
యగు నేదేది నికృత్త మయ్యెయి భుజంబందుండు శౌర్యంబు పూ
ర్తిగఁ దామే వహియించి తక్కుభుజము ద్దీపించు దర్పోద్ధతిన్. ౬౪

(తెరలోఁగోలాహలము)

(ఇద్దఱు నానందమున మేను గగురుపొడువ నాలించి) ఓహో ముల్లోకములకు శబ్దజ్ఞానము కలిగించు కర్జమున సృజించిన యింద్రియములఁ దనియించు నిదియేమి.

(మఱియుఁ దెరలో నలజలము)

(ఇరువురు వెఱపు వెఱఁగులతో) అహో యీమహాధ్వానము కుహకసింహదేహహరికరినకంఠకాహలకోలాహలసబ్రహ్మచారియై యకాలమున బ్రహ్మాండభాండభంగము నకుఁ దొడంగుచున్నది.

క. ఘనకాలకూటలిప్తము
లనఁ గంఠధ్వనులె జగములామూర్ఛితము

లొప్పనరించు ఖైరవుం దలఁ
చును భీతి స్నేఁడు పద్మజుఁడు నిక్కముగాఁగ. ౬

(వెండియుఁ దెరలో)

సీ. పోరించి దివ్యాస్త్రముల భూర్భువస్స్వస్త్రితయభయంకరములఁ దఱిగి మొగురఁ
దట్టిన తన పదితలలఁ గనంజేసి గగనమునఁ బలనొకంద్ర రవుల
రాముచే నాత్మమార్గణశిఖాహ్వాయ మగు మోగివీరమున నాహూతమైన
బ్రహ్మాస్త్రమున మహీపాతితమై రాక్షసపతిమొండెము వీరశయ్యఁజెందె

(ఇట్టులు విని మొలమిని దత్తరంబునం బైకి నవలోకించి వెఱుగుపాటుతో నొండొరులం
గూర్చి) కనుకనము జగదంతకాలభయానకపావకకీలాకలాపఘనానరములు రావణుశి
రములు (త్వరగఁ గ్రిందికిఁ జేరియుఁ జూచుచున్నారు)

హేమాం—(కనికరముతో) హా మహాసీరాగ్రేసర! లంకేశ్వరా! కడచనిలివి.

తే. గీ. శిల్ప నిందుశ్రీమదకరిశిరము, రాలు
ముత్తెముల విశ్వవిజయప్రబోధకాష్ఠ
రావళీశిల్పి, త్రిదివశుద్ధాంతగండ
భూషణాపహారో స్తంభ మొక్కనీవు. ౬౬

(వీక్షించి) మిత్ర! రత్నచూడా!

సీ. పడిన రావణునట్టిబరువు నెంజిలిని దానెంత వంగిన నంతమెత్తుఁజెంకు
చుట్టుగట్టుగలుగు క్షోణిమండలమును జిలువతేఁ డర్థకుండలెతపగ్రి
హా ఘారమున నాని యాత్మఫణామండలము మోచు నిజము

రత్న—నెయ్యుఁడా! రావణుని వృత్తాంత మంతయు నగ్గలమె.

పూర్ణము నిలంపుఁ

జగములు గెలువంగఁ జరియింపఁ దనసాఁపజెట్టిజట్టులచేతఁ జుట్టఁబడిన
పెద్దమొయికంబము గలిగి బిట్టుగినలు
నెల్లకొండలమొదలితా లెంతొ మొరయఁ
దద్దమెఱయు పడగలు వదర వహించు
నవనివలయభరమ్ము సహస్రఫణుఁడు. ౬౭

ఇపుడో ప్రాణముతొలఁగిన యీకళేబరపుఁబొట్ట కడుమోవఁ దరముగానియది.

హేమాం—(బండుకడం బొడగని) బొర యిదిగో దశకంధరకబంధముమీఁదఁ బడి
సురవశయపు మందోదరిని రేద్రిమ్మరికొమ్మ లోసరించుచున్నారు! (పెక్కుమొనల

యాకసమున) అయ్యో వెకలులు కోఁతిమూఁకలు తనజాలిబెదరునగదురు నేడుపు కెలుఁగుల వెక్కిరించుచుండ మహావీరమత్తకాశిని యేమనుచున్నది.

సీ. ఓదీవిఫ్వేఁడ మందోదరి పతిదేవతావ్రతనిర్వాహధన్యయయ్యు
ముద్దిడుఁ బదిమొగముల నిరువదిబుజములఁ బరిరంభముఁ బొందు నీవు
కాంతుఁడగుట; నేకదంతు కుంభస్థలమందలి ముత్యము లన్నితెచ్చి
మొంటిపేటసరమ్ము నొనరింతునని పల్కి హా! యాఋణముదీర్ప కగునె నిదుర
పోవఁ దమకము :

ఇద్దఱు (వగతో) కనను వినను గదు నలవికాని యీమటు కీడుగనిన సూడులయు గోడుకడు నెడఁద నెఱఁకుల నఱకుచున్నది (అరయికతో) అహహ దైవమునకు సుకరముగానిది యేదియు లేదు.

వందారుదేవబృంద
బందిమందారమాల్యమరందబిందు
వుల నిజపదారవిందపుఁబొడులగముల
గట్టిపడఁజేసెఁ గద యీ మృగపతిమధ్య. ఈర్ష్యా

(తెర లో.)

సీ. వనపాలకులు సురవసుమతీరుహముల నాటిరి కొనిపోయి నఁదనమున
నిక్కువీనులజక్కి నిజమందురను జేర్చె వల్లభపాలకుం డుల్లమలర
దనుజులును విభీషణునిచెలు ల్నిర్జరకాంతలచెఱ వీడుగడయొనర్చి
వారిమోములచూడ్కి వాసవుఁ గడుసిగ్గుపాలు సేసిరి

రత్న—(సంతసముతో) అనుఁగుఁజెలీ! కనుక, రమ్ము లంకారాజు కారాగృహమున నుంటంగనఁబడని బందువులబిందము గనుగొందము. (అనినడచుచుం బొడగని యానందముతో నొండొరుంగూర్చి) చూడుచూడుము సంగడీఁడా! నఱకుల నందఱునైన కోఁతియెలుగు కొండముచ్చులఁ దేఱుప సుగ్రీవు ననిపి లక్ష్మణునికి విల్లందిచ్చి విభీషణు నైదండగొని రామభద్రుఁ డేమొ గెలుపులచ్చిచే మెఱయుచుఁ గనులపండువు సేయుచున్నాఁడు.

దశవదనముక్త

శక్తి సవ్రణమైన లక్ష్మణునురమ్ము
నుండి నిర్లజ్జుఁడయి విరుల్ద్యోవనితలు
గురియ నొండు మనుమని రక్షోవిభుత్వ

మునఁబులస్త్యుఁ డలర మించు భూజవిభుఁడు. ౬౯

(అని నిష్క్రమణము వెడలిరి)

గద్య. శ్రీమత్కేశనకుర్తి వ్యాసేశ్వరకృపాపాత్రీభూతేయ సగోత్రాశ్వలాయనసూత్ర రామద్రావిడశ్రోత్రియ బ్రాహ్మణాకుండిపేంకటవిపశ్చిత్పుత్ర సీతారామాగ్రజ, ద్వివేదివంశమౌక్తిక సోమనాథదేశిక ప్రసాదన మధిగతకావ్యమీమాంసాశాస్త్ర వ్యాసమూర్తిశాస్త్రింధీకృతమురారి మహాకవిప్రణీతాన ర్ఘరాఘవనాటకమున దశగ్రీవనిగ్రహనామకము షష్ఠాంకము.

శ్రీవ్యాసేశ్వరార్పణమస్తు.



శ్రీవ్యాసేశ్వరాయనమః.

అనర్ఘరాఘవనాటకము.

సప్తమాంకము.

(తెరలో)

సీ. తిమిరసంమూర్ఛిత త్రిజగద్విషక్కరుఁడును రఘున్నృపకులజనకుఁడు రవి
దేవుఁ డెదుట నుండ దిక్పాలకులతోడ వైదేహి పరగృహవాసదోష
భీత యై దహనప్రవేశము గావించి పిదపఁ బవిత్ర యై వెడలె నితఁడు
నాత్మతేజోనలమందు నొక్కొక్కటి వేల్చి నిశాచరప్రతనతలఁ
నసురపతిమూర్ధరచితపూర్ణాహుతియయి
నేఁడు జగదభ్యుదయహేతునిష్ఠముగియఁ
జేసి విడిపించి రావణుచెఱను సీత
రాఘవుఁడు ముగ్ధ రథసత్రపాఘుజలధి. ౧

(కాలక్రమమునను)

తే. గీ. వెంట రాఁ గపిరాక్షసవిభులు లక్ష్మ
ణుండు సీతయుఁ బ్రక్కల నిండుకొలువఁ

బుష్పకం బెక్కెరా, మనుమూలవంశ
వృత్తమేధ్య కయోధ్య కాపిరవరుఁడు. ౨

(పిదప విజయాభిరాముఁడు రాముఁడు సీతాలక్ష్మణులు సుగ్రీవవిభీషణులును విమానారూఢు లై వచ్చుచున్నారు.)

సుగ్రీవుఁడు—(రాముంగూర్చి) సామీ!

మ. తడవ న్సేవకుఁ డై పయోధినదనోద్యానమ్ము లె చ్చోట నో
ప్పెడునీలంక దశాస్యవిక్రమకథాబీజాంకురక్షేత్ర; మిం
దొడయం డాసురనాథశీర్షపశక మ్మచ్ఛిన్నముం జేయ నిం
పడరించె న్జటి నూటినూటికి శతేజ్యాష్వాళి కొక్కొక్కఁడే. ౩

రాముఁడు—రాణీ! విదేహమహీపతిదుహితా! ఇటు లంకకుఁ దూర్పునను సువేలాచలమునకుఁ బడమటను గనుఁగొనుము.

సీ. నీకయి పోరెడు రాకాసి కోఁతిమూఁకలఁ గరాళము పొలికలను నేఁడు
నెసఁగించు భువనభీ; నిందు నంభోధికి యువతులు రక్తమయులు సహస్ర
మప్సరోవధువుల కైరి వేల్పకొలంది నాథులు; నిటమేఘనాదుమాయ
నిరులు గ్రమ్మిన నహీశ్వరమణులే కన నగుచందనతరుల నస్త్రములుగ
నెత్తికొని పైని దిరుగుచు నెసఁగఁ జేసి
రి, దివి ఖద్యోతమయము హరిజలపతులు.

సీత—ఆర్యపుత్రా! యిచటనీసీతకోసముమీరుత్రాఁచుత్రాటి కట్టనుభవించితిరా ?

రాము—ఔను మైథిలీ! ఔను.

స్మరణమాత్రమునం గృతసంనిధానుఁ
డైనపక్షీంద్రుఁ డస్మదీయమగు నాజ్ఞ. ౪

ఆ. గీ. నమలి మ్రింగి యహిగణమ్ము గణిల్లని
పడగమణుల వెలిని బడఁగఁ జేయు
చించు మాకు నాగబంధనక్లేశమాఁ
దత్క్షణంబ నిర్ధుతం బొనర్చె. ౫

(అరసి చిఱునగవుతో) ఔరా యీజాతి పెద్దతనము?

మ. ఇరునాల్కల్పవుల న్గ్రహింప, వినఁగా నీక్షింప నున్గన్నులే,
చరణమ్ముల్గనరా, పురమ్ము నడవ, న్సర్వంబు నొండుం డఁధిం
మరు మేతాల్పులఁదూర్పు, లోజనని! కద్రూదేవి పుత్రౌఘముం

బరముం గాంచిన నిట్టివారలనె కా భావింతు కం దీ వహా. ౬

(అందఱు నవ్వుచున్నారు)

సీత — (స్నేహస్మితములతో లక్ష్మణు నీక్షించి రాముగుఱించి) ఆర్యపుత్త్రా! సౌమిత్రి కీరితిమూలక పాదముపాలమేవలననున్నదియో!

రాము — (ఆమోదరోమాంచములతో) దేవి! మైథిలీ! యిదిగో నిటఁ జేతికి వలపల రామరావణుల దండులమేటిమొంటరులగులక్ష్మణమేఘనాదులయొక్కటికయ్యపునలఁగుడుదండిసాకిరిసువేలగిరిదరితిప్ప. ఇందే

క. వలపునఁ జుట్టుగగుర్ములు
వలనను, జెమ్మటజలముల, వల్లభునిచితా
నలముఁ గనలించు చార్చుచుఁ
బాలదిండిపాలఁతి యెవతియొ పొందు నను మ్రతిక్. ౭

రాము — అవుజానకీ! యవును. ఇదియె లక్ష్మణునిగెలుపులచ్చితావరించిన క్రీడాగృహము.

క. హనుమంతుఁ డిందె ద్రోణా
ద్రిని దెచ్చి సుమిత్రపుత్త్రిహ్యాదిశల్యంబుం
బొనరించి యుద్ధృతంబు భు
వనములె నిశ్శల్యసౌఖ్యభాగులు సేసెన్. ౮

సీత — (తలంపుగానిపించిగారముతో) ఆర్యపుత్త్రా! కిష్కింధేశ్వరశిబిరధురంధరుఁడు రఘుకులకుటుంబాపద్బంధుఁడు నగునాహనూమంతుం డెందున్నాఁడు.

రాము — రాణీ! నిమిరాజకుమారీమణీ!

తే. గీ. రాక్షసేంద్రవధానంతరమున ద్యుమణి
మండలార్ధుఁడు గనఁబడి మాజనకుఁడు
తానె శాసింప రఘురాజధాని కనిచి
తే నతని నభిషేకవిధానకృతికి. ౧౦

(విమానవేగాభినయముతో) దేవీ! పార్థివీ! ఇం దీమహనీయునంబురాశిని మ్రొక్కుము

తే. గీ. హరిభుజాంతరమందిర యయ్యె సుభట
భుజవసతి, లక్ష్మి, మృడశిరోభూష యయ్యె
జగదలంకార మిందుఁడు నగుదు రితని
జలమున జ్జనియించెడు జంతు లె కద. ౧౧

(అరయికతో)

తే. గీ. తగున యూసేని జల మమృతంపుఁబ్రకృతి;
గాదు గడువింత యిది మాకుఁ; గాదె జలధి
కృతిరమాచంద్రధన్వంతరిసురభిసుర
వృక్షకౌస్తుభము లనఁగా వింత యెంతొ. ౧౨

మఱియు దేవి యిందు

తే. గీ. కంఠపర్యంతమును దలగానఁబడఁగఁ
బృష్ఠపాథోజ్వోదరంబు లనేద్యములు గ
నాభినలిననివాసి యై నలువ గొలువఁ
జిరము బుక్కుల, వాంజోదరుఁడు పండు. ౧౩

(సీత మ్రొక్కుచున్నది)

లక్ష్మ — తపోధికులకు సిద్ధి నొచ్చునను పలుకు సత్యము.

మ. ప్రలయంబందు జగంబు ముంచు; నినుచు న్బాథోధరంబు; ల్మహా
నలము న్బాడబసంజ్ఞ మూను నడుమ; న్దన్ను న్సుధాంధస్సులు;
న్బొలుచు న్గాపుత మీపయోనిధికి నెంతో యంతమే; న్రోలెనీ
జలధి న్లీల నగస్త్యుఁడో తపము లస్మద్వందనంబందుఁడీ. ౧౪

రాము — (బహుమానముతో) తమ్ముఁడా! చెప్ప నేల.

సీ. కుంభసంభవముని గాంభీర్య మెదొ మించు గడలియు వీనిచేఁ బుడిసెఁ డయ్యెఁ
దెలుపఁ దమన్నతిఁ దలమొ యావింధ్యశైలము న్గను దీనఁ దుంగమ్ము గాదు
వెండియు నాయనా! ఘనుల చరితములు చొరరానిసహజమహిమ గలవి.
అర్ణవం బిది జగదంతదినంబునఁ దిండిపోతుసహస్రదీధితిరుచి
కడునుడికించుట గడ్డకట్టుచు ముహూర్తంబున లవణఘటంబె యయ్యెఁ
బిదపఁ గాలభయానకవీతిహోత్రుఁ
డుద్గతార్చిస్సమూహుఁడై యురవణింపఁ
బెటిలి చటచటయం చతివేగముననె
శశవిషాణాంబరాంబుజసామ్యమందె. ౧౫

సీత — ఆర్యపుత్రా! యంబునిధిమధ్యవర్తి యగులంక మోడను నేరేడుదీవిని గట్టుసంతె లవలెఁ గనఁబడు నిది యేది?

రాము — దేవీ! మేదినీనందనీ! పడినరావణజగద్విజయధ్వజస్తంభమును బోలునిది కకు

త్ప్రకుటుంబముగోడువిభజించుకొనఁ బాలివాఁడైన పాఁర్థచూలికీర్తిమూర్తిమహా
సేతువు.

సీత—(సంతసముతో) పుణ్యమున నార్యపునర్దర్శనమహీరుహము మొలపించుమందు
కడిందినడవగన్నదానను (చేతులు దోయిలించి) మహాత్మా! నీకు నమస్కారము.

రాము—దేవీ! విశ్వంభరాసంభవా! అవలోకింపు మవలోకింపుము.

మహాస్రగ్ధర. ఎటుగూరాపాతిదైత్యాహితకమలముఖీదృక్పథప్రాప్యముక్తా
ఘటితాంచద్ధారసమ్యగ్వలయనిభయొనంగం దనర్చు న్సముద్రం
డటులీసేతూత్తమం బాధ్యము మణికనకాహార్యసంమిశ్రితాచ్ఛ
స్ఫటికాగాగ్రంబుల న్గోచరమధితరళస్ఫారసాదృశ్యధీకిన్. ౧౬

మఱియు సీతనింగట్టునపుడు

తే. గీ. పొంగి కల్లోలగణములు భూధరప్రి
వేశమునఁ దట్టి మరల భూభృత్సమీప
గామిను లపునదులకు సాగరమె జనన్మ
కారణం బయ్యెవిపరీతఘటనమార. ౧౭

(సుగ్రీవుంగూర్చి) చెలీ!

శా. ఈపాథోనిధి సేతుబంధవిధిసంవృత్యత్కపిక్షిప్తశై
లాపాతంబునఁ బొంగుచింతవడి నవ్యద్వంబున న్విప్రతీ
పాపత్తిం బ్రవహించి యుద్ధృతమహాహార్యోల్లసత్కందరా
ఘాపూర్త్యార్తిమపం బడంపఁ జెపుమాహా? యెవళంజెందెనో. ౧౮

సుగ్రీ—దేవా! మీచరితచిత్రరుపలకయగుమామది వ్రాయనిది యేదే సున్నదియా?
మఱియు

మ. లవణాంభోనిధిమధ్యవర్తితిమిజాలంబంబుల న్నాఁటికి
న్జవితీపు న్గనఁ జేయుచు న్నడవ సన్నాహంబున న్దీసరె
న్నివహం బద్రినిపాతనోచ్చలితవార్ణీరూప మోవార్ధిఁ బా
టవ మెచ్చ న్బడె నెల్లచోటులను జూడ న్దామె నై పర్వుచున్. ౧౯

విభీషణుఁడు—దేవ మనువంశమౌక్తికమణీ!

సీ. పడునపుడే పీల్చి కడలిఁ గంవరముల, నాపయి బాంధవు నద్రిరాజు
సులుఁ జెక్కనాళ్ళకుఁ జూచుట నెలమి నొకన్నిటివఱపలఁ గలసి యెసఁగు
పెను సెలయేళుల నినుచుచు మును సేతువునఁ గట్టుగట్టులు గనఁబడి నసి

నిసి మందునోషధీనివహంపుగుబులుల నాయదనున నున్నహారులనందు

విడపలఁపెలంపఁ జేసెదు

సీత—(మందహాసముతో) ఆర్యపుత్త్రా! గౌరీజనకుఁడు గిరిరాజునకు యువరాజు జ

లనిధిగర్భవర్తి, మైనాకశైలము ఱెక్కలు దక్కించుకొని యు స్థావరమె యయ్యె.

రామ—(నగి) ఔ. జానకీ. ఔ.

విడిచికొడుకుఁ

క్రౌంచు, దండ్రిని హిమగిరిఁ, గడలి చొచ్చి

పక్షములు రెండు రక్షించుభాగ్యముఁగను

చితఁడు శౌర్యముఁ బరనుసిందిత మొనర్చె. ౨౦

సీత—(నవ్వుచుఁ బుష్పకముంగూర్చి) విమానరాజా! గగనమార్గమున విహరింపనెడం

దమి యొసంగుచున్నది. కావున నెగయుము.

రామ—(కుతుకస్మితముతో) రాణి! రత్నగర్భాగర్భరత్నశలాకా! కనుకనుము.

మ. దివిపైపైకి విమాన మెక్కుకొలఁది న్దిక్కు ల్దగం బ్రాఁకు వె

దపుల; స్వేఁడవెలుంగు దాఁపగుట నూర్ధ్వం బింతశుష్కంబులై

నవి యాకాశసముద్రజంతులు విమానం బట్టె పీడింపఁడే

మ వెలార్చు న్ప్రనయిత్ను లంబుధిపయోమాధుర్యకృద్గర్భముల్. ౨౧

మఱియు.

మ. ఘనగర్జారవరౌద్రము ల్జలదము ల్గాఢేతర మిత్త్రగ్లలో

చనయుగాత్రయురపాకృతిత్వము విస్తారమ్ముఁ జెందించుఁ, జం

ద్రుని వెల్గు ల్ప్రసరింప పీనిపయినే తోఁచె న్విరోధంబు లే

మిని జ్యోత్స్నాతిమిరౌఘము ల్మిలుచుట న్మిత్రన్నెంతొ చిత్రంబుగాన్. ౨౨

సుగ్రీ—(క్రిందికిఁజూచి ముచ్చటతో రాముంగూర్చి) దేవా! యిప్పుడు దపుల నవలో

కింపుము

తే. గీ. ఎత్తుపల్లులవేఱుపా టెఱుఁగరామి

వస్తువులు తమ తమరంగె వ్యక్తపఱుఁప

గడలి, చుట్టును గుడికొనఁపుడము చిత్రి

కుట్టిమమువలెఁ గనులకుఁ గుతుక మొసఁగు. ౨౩

వెండియు దేవరా!

తే. గీ. ఈమహోపధి పన్నగస్వామికృతవ

లయము వసుధాఫణామండలము, భువనము

నందమూల్యముఁ బ్రాదృశ మైనరత్న
మేదొ తాలిచి కడుగర్వ మిప్పు డెనయు. ౨౪

సీత — (ఎదుటఁ గనఁబడుచుచు) ఇదిగోఁ బ్రళయకాల కీలికీలాకలాపము లుడికించుకడ యుష్ణగుత్తులవలె యుచ్చంబులై యాకసమొరయు శిఖరముల వేనవేలఁ గనుఁడను వు నిపుడమితాలు పెయ్యది?

విశ్వా — దేవీ!

క. ఎదుట న్హిమవసుధాధర
మిదిగో మకరధ్వజునకు మృతునకుఁ బ్రాణం
బొదవించినయట్టిమహా
మధిదుర్గానంజ్ఞ యిందు సంభవ మందెన్. ౨౫

సీత — ఇందే మహాత్మ్యుఁడు మన్మథుఁ డిందుశేఖరనయనానల మంబాహుతి య య్యెనా?

విశ్వా — అవును దేవీ యవును. ఇదిగో వలకడదేవదారువనముల వరుస శేఖరమప జో డుబూదియగుటకు సాకిరి.

తే. గీ. పురవిభేదనుముక్కంటి మొగమును గ
నలిగి యున్నసమున్నిందు, నందు నొకటి
మండె బగ్గునఁ దక్కిన రెండు నైఁప
వయ్యె దానిపొగం గల్గునలజడయును. ౨౬

రాము — నుడువనేల.

తే. గీ. ఎసఁగు నెయ్యదో శీలలోహితునినొసలి
చిహ్నముగులోచనమ్మునఁ జిచ్చు జొము
హానిఁ జెందింప దాఁచినదేని కిహహ
సంజ్వలన మయ్యె సంకల్పసంభవుండు. ౨౭

సీత — (రామునుఁజూచి) ఆర్యపుత్రా! అట్టిఁటెక్కటికము మక్కముక్కంటి యల్లు డే వికి సంముఖుఁడయ్యెను?

రాము — తే. గీ. స్మరతిరస్కారసిద్ధాతసాహ్యదీక్ష
ములఁ బ్రియమ్రే మహాపహిముల మహిమను
శ్రీమ యెునరించె శివుఁదీశుఁడు తన
దేహమందును నాల్రద్వితీయవ గన. ౨౮

విభీ—(పరిహాసముతో)

క. చిరకాల మీమె తపము
న్జరపి కపాలమ్ముఘనులెనఁపద గలయా
హరుమేన సగముఫలము ని
తర మర్థము తత్ఫలప్రపము నొనరించెన్. ౨౯

సీత—(నవ్వి యతనింగాంచి) యభిలాషముతో ఇంచెందు మహనీయసర్వమంగళకుఁ బాణిగ్రహణము జరగెనో?

విభీ—ఇదిగో యెదుట నోషధిప్రస్థమను నగాధిరాజునగరము ఇందె.

తే. గీ. తలఁచుగ మహౌషధులు గలధారుణీధ
రుం డోసంగఁగ శశిఖండమండనుండు
పెండ్లియాడెను సుఖముగ విముఖగాఢ
గాఢపాదింద్రనిర్భయుఁ గుధరతనయ ౩౦

రాము—అగును దేవి యిందె.

ఆ. గీ. జనకు డాత్మకుహీనసంపద హేమంత
విభ్రమం బొనర్ప విమచభుజగ
భూషణమ్ము గౌరి పొందె నక్షీషణ
మును బ్రియంకరముఁ బ్రియునికరమును. ౩౧

సీత—(చిఱునగవుతో) ఆర్యపుత్రా! యిందెకిందమై నీటు సేయుటఁ దనకులోఁగమిఁ దప్పినమ్మకగౌరి చంద్రశేఖరుని నిజశరీరమునఁ గూర్చుకొనెనా?

రాము—నగి ఔదేవి!

సీ. ఈవలిగుబ్బలి నింతి డాసామునఁ దనవలసగమునఁ దనరనట్టి
యీశ్వరుం డర్ధనారీశ్వరుండై గౌరిచెలికత్తె లపుడు శేషించినట్టి
ప్రియువలసగమునఁ బ్రియుని డాసగమున నవులాట కోరు నర్ధనారిశివుని
గావించి; రే, జతకలయిక యెలమికి నెడఁబాటుకమియును హెచ్చుగాదు
తీర్చుకొను సారె కామహాదేవుఁ డెడమ
యర్ధమున నిల్చుకౌతుక మద్దమునను
గుడియెడమయాచుఁ బ్రతిబింబమడరఁ దెలుతు
మిథున మది దివ్యమన్యోన్య మేలఘునము. ౩౨

విభీ—సాధు!

సీ. తనయిచ్చ నొకపయోధరమున సిరిఁగాంచి, యుభయసంపూర్తిపథ మెందఁ దూఁగి
చం, దనవ్యకరంబునందుఁ జిలువశేషునిజం దేముదాల్చు మైసాము వెలఁది
వేలుపు మీ కింపు వెలయించునీయనుపూడివకన్నెయనవు విశ్వ
దాహవ్యసనవిస్తృత్వరమహస్సహితముఁ బెట్టిసాముననుపెయహనిలనపెస్త
ము నయి యన్యోన్యరయసంశమన మానము
నాఁడి, దాచంటిపత్రముండినపుడె మటు
పూలఁజేసెడువలకేళిఁ బ్రేలిబూది
గలిగిపుత్రిసుప్రసూడులింగములమిగులు. ౩౩

క. కుడి మగచిన్నెలఁ గా ఒడి
పడఁతి యొడము నింతి విన్నె బాగెసరుఁడు నా
బెడఁగె నపుఁసక మనరెం
డడరుట నిదిప్రకృతినాల్గవది యన నె తగుఁ. ౩౪

(ఒండొకడఁ గనఁబఱుచుచును)

సీ. దనుతనూభవనిషూదనభుజాకేయూరవజ్రాంకురనికరోద్ఘృష్ణకషణవలి
మంచ మగునవయవచయమున, సాధారకమతఖర్పురఘుర్ణ ణముసఁచ్చ
యరిగినమొదలునవకులకిపుడు సంపద మొదవించునిమంచరాద);
కావున నూహింతుఁ గలశపాథోనిధిమథనమ్మునున్నతిమాత్రముంగ
మ్మనుచు

రాము—(కనుఁగొని చిఱునగవుతో)
తరికొండ యిది సహించెనెటు లహహ
చిలువరాతాత్రిరిమొనయిక నలఁచునున్నఁ
గాయగాచిన క్రొక్క ఱిగాయములను
గడుసు తననొప్పికే భయపడఁడు గాదె. ౩౫

తే. గీ. జలధి నీవు పట్టిచిత్తుఁడే గలుగఁ జే
పాప నీలక్ష్మి విరలుగాఁ గ్రమలు;
నిపరులు వెదమ్రి లమ్ముడి నెగుడుపెగుడు
గానొనర్చి జన్ముచు నెలచిప్రైచె. ౩౬

సీత—పాలకడలి మీఁగడమా మిగిల్చినరేఁడె తలికెలఁగుండ్లంచి విరిహంబలు లె
ణులపైఁ బగఁబట్టె (అందఱు నగుచున్నారు)

సీ —(రాముని యాపలుకె తలంచుచు) అహహా.

ఆ. గీ. త్రోయ మరల లక్ష్మిఁ దోయధి మది వ్రాసఁ
గానిపని యిది ఫలహీన మరయఁ
దోఁపఁబడినవాఁడె యీయమృతాంశుఁడు
మరల వచ్చుచుండు మాన కెపుడు. ౩౭

(అరసి యాకసమున)

మ. కపటంబే దొగ్రహింపదైత్యరిపువక్షఃపీఠదీర్ఘాలయం
జెపుడున్ వైభవమున్ హరించి నినుఁ గొంచెం బిడ్డ కోపింపవే
ని, పయోజాలయ చౌచు నీచువిడియున్నీచానుసారంపువి
ప్రపయోమాప గురూపదేశమున సాధ్యంబీవు గావించితో. ౩౮

లక్ష్మ—(హాసముతో) అక్కర సురాసురవీరసమరతూర్యతాళన రక్తి, సకలరాజసంఘుపతి భవనరాక్రమదాయిని, తెగువరుల వేల్పైకైదువుచీఁకటినాడు మిడుఁగురు, మధువిరోధిఘననాఘనమున మెఱయు మెఱుంగు నిట్లెల్ల నిందించెదరు. ఈమెయె

క. ఒనరించిగుణులతో జత,
సనమున్మైపదమున, గోరకముల, ప్రియాయో
ధనకరవాలనివాసిని
తనరం జేసెదు నో కాయస్ధారావ్రతముఁ గా. ౩౯

సీత—(ఈసుతోవలె) తనపాపప్రాతికూల్యమును విచారింపం బాలుమాలి జనుఁడు లక్ష్మీదేవిపైన ప్రతిష్ఠపదములు పాడును. (ఎదుటఁ గనఁబఱుచుచు) పవలుపోవ్రుచేసిన వెన్నెలవలెఁ గనఁబడు నిగిరియేది ?

విభీ—దేవి !

మహాస్రగ్ధర. ఇది యాకైలాసశైలంబటఁ బటికపుఁగాయిక్క పెన్వెల్గులన్న
న్నదియు న్వ్యక్తం బగుఁజాయ, తరులప్రతిబింబావళి; న్దోయజంబు
న్నదరం జెందించు నత్యంతిక తపనకరాన్నిద్రమేతత్ప్రభా నా
న్పదపూర్వధ్వంసిమూర్ధాభరణవిధుకలాభావ్రపంచంబుఁ బల్మిన్. ౪౦

రాము—ఔర నా అవిధములఁ గనుఁగొన్నం గన్నులకఱవు దీఱదు ?

తే. గీ. రావణాంధ్ర మండలరత్నరాజి
పత్రమకరాంకురవిమలస్ఫాటికాశ్మ
మద్రికైలాసమిది; దీనినధివసించి

కంద్రుయత్నులు చరితమహేంద్రపురిని. ౪౧

మాఱియు

తే. గీ. మనుజభుగ్రాజ భుజదండమండలకృత
గాఢపీడనశిథిలమేఖలము వలుగు
రాలగట్టిడి జలమందిరమ్ము నరఁగు
నెలములోనరించు ముక్కంటికలరు చలువ ౪౨

విభీ— (సీతంగూర్చి) దేవీ! దీనింగనుము.

సీ. కైలాసగిరితటీగణమున ధూర్జటి జడలకురవణంపుఁ జఁదుమొలక
వెన్నెలఁగరఁగిన వెన్నెలగుత్తిరానీటివెల్లువజననిగిన, దాది
గౌరి యమృతహస్తగావింపఁబోషణ, మామె చేచలువ నత్యంతవృద్ధి
గన్నమేనులచెల్లగమి; దిట్టతనమున నాయుమోముబెట్టఁడాటకెక్క
విఱిచినను గొమ్ములనుసైఁచి వెల్లడించు
భాతృమైత్రిము మఱియునీపర్వతంబు
నెత్తమునగిరిశుఁడు, సురనేత్రముక్క
వేగనుల యంగములచేత వెలయుతనువు. ౪ 3

క. నీలోత్పలములఁగుచ్చిన
మాలికవలెఁజేరుపను గుమారుఁడులాగం
గేలితమిఁదలఁపఁబ్రమథుల
తోలీలన్నవ్వ శివుఁడు తోడ్పడుమీకుఁ ౪౪

మాఱియు.

సీ. యత్రాంతవభ్రిమణాఘూర్ణమాన భూచక్రాధిరూఢము సరగజార్ణ్వ
వాసివాసర నిశావలయము సురగిరిశిరగిరదిరుగ గోచరములయ్యె
క్షణము తేజోమయచంచలత్తగు; నిదెట్టులోకా చీకటి మెఱుంగులును నిమాన
మాజగవ్రత్యేష్టియజ్వహారుఁడు మిన్నుమాస్థలనోనరించు
సొంపుఁజెందు

(లక్ష్మణుఁడు)
నిందుహరమాళివిధురేఖ, మృగవిరోధి
కరరుహాంకురకుటిల, శీకలితమగుచు
జింకచేరిమినోనిష్కలంక

సీత— (పరిహాసముగ) ఏల

పాపమే లేదె రోహిణీవల్లభునకు. ౪౫

క. మానిసి పులిసియుం జాముం
బూని, మననమున వసించు పుర్వైరి తల
న్నాక్రనికమగుటను నగుం బా
టౌను గళంకంబు సాదునకు నేమాఇక్. ౪౬

విభీ—(నగి) పరమేశ్వరుండును జింకతాలుపరి నలంకార మనోరథమునం దాల్చునని తలంపను. అట్లైనా.

క. పరివారమ్ము గుభాంతవి
సరమిచ్చం జయింపంగా బ్రసాదమ్మునరా
తిరం జేయనొకొ పులియతా
ల్పరి యితండు నిశాకరునిం దలపయింబూనక్. ౪౭

(అందఱు నవ్వుచున్నారు)

రాము—(బహుమానముతో)

సీ. కఱకంఠుజడగుంపు గట్టుటనలసిన చిలువలదొరగలచిన నెలకల
మకుటావతంసకలిక, మండలము నిండుగావింపంగాం బట్టుకాలుతోడం
బట్టి నొసటికంటి పావకు సెకలచేం గాంచంగంబడునట్లు తోంచుదాని
క్రొమ్మెకెక్కుద

(పుష్పకముం జూచి) విమానరాజా! మైథిలి మేరుశిఖరములు గనుంగొనెడు, నించుక యెగయుము.

విభీ—(సీతం జూచి) దేవీ! కనుకనుము.

మేరూర్ధ్వభాములుక్రింపనె చరియింపజ్యోతిర్వివరమునిటప
ముపయినుండినతర్వ నాతపముల, నెల
నెలమవరుసగం గ్రోలవేల్పులు నెలకళ
లను పడిగడాంటి దర్భములకలంకొనలం
గొఱుకునంకహరిణమునం గుతుకమొసంగు. ౪౮

లక్ష్మ—(సీతనుద్దేశించి)

సీ. కనకపునేలయాటను బండులనుమించు తరువులచేత భాస్వరము, సురల
భవనము చఱులపాపటయిది, పిచ్చుకకుంటునదుపు తేరు కొఱలుచుంజను
పెనుబాట, యిందుండల్పిదుగు టెండల సెకలనుములంగరగు కడానిపదుకు

టడుసునమునిఁగిన యురియంచున నతిగష్టమున వారువములెత్తుఁ; గనుముగిరిని
తంబములసందు హరిచందనంబుల వరు
సయిచి పట్టపగంటను జనుటవిన్న
మానికముప్రక్క నతిదీర్ఘమైనచాయ
కలిమిఁ గన్నులపండువై యలరఁజేయు. ౪౯

(హాళియుఁ బరికించి యానందమందహాసములతో) కౌరా పుష్కలావర్తకములపైపై
నభ్రము వల్లభుఁడు (విమర్శించి)

సీ. సురపతిచుట్టము ల్సుందరులును దాల్చ నీవిమాన్రికుల పూవులెత్తుఁ దరు
నమరావతినివిహారము సల్పునైరావతమ్మిద్ది నిర్విరోధమ్ము నేఁడు
లీలనెగరవైచి యాలమునన్నిని పారెకుఁబట్టుచు నారవంబు
నలిపించెఁ దనదశాస్యములతో సమముగ రావణుఁడాత్మకరములతోనె

సుగ్రీ—సత్యము దశకంఠవిహారములు వాకులకగోచరములు.

ఉండురొకరికంటె నొక్కరు భుజశాలు
లెవని సమరభీరు నెన్నవచ్చుఁ
గాని లంక కేనిఁబూనెడు నీవసుం
ధరను వీరభూమి పరిగణింప. ౫౦

తే. గీ. వాలిరాం, పిల్చువీనినిబట్టియేమి
సేసెనోయది ద్రిక్కులస్పష్టిఁగనుఁగొ
నుచునుపీమలకలిమి వినుచును మనెద
మనవలమువాకొనగనది మనతలంబె. ౫౧

రాము—(గారవముతో)

తే. గీ. భుజకులిశమూలమున దశముఖునఁదాల్చి
వాలి, వననిధులందెల్ల వార్చె సందె;
నేమియనఁదగు; వాలిసంహృతియెయయ్యె
వెరపుదశముఖుగెడప; నాబిరుదలతియె. ౫౨

సీత—(రామునితో) గగనాంగణమున విఱిగిన కర్పూరకణికల ముక్కలవలెఁ దెల్లని దిగాఁ దోఁచునిదయేది.

విభీ—(సీతతో) దేవి విమానరాజము చంద్రలోకాంతికమున కెగసె. నీమహాసీయునిం గనుము.

సీ. కడలకుఁదూరుపు పడమరవలకడ దాకడయను పేర్లు దక్కలుపుచు

జలజలఁ బాఱువెన్నెల వెల్లువల నెల్లకడలందుఁ గటికిచీఁకటి దలఁగుచు
నీరూప్యగిరియను నెల్లజగములవెలుఁగు విస్తరమున వెలువడుమొలక
హరిణాంకుఁ గనుఁగొంటయగు మనుజుని మనుగడమేల్పుల ; మిత్తెందుగరళకంధ
రమునట నిబద్ధభూమ్యాభరణపు దివ్వె
మొలక, తొవవింపు, కాఁడిర్లఁ బొట్టనించు
వలఁతి, హరిణాక్షులను దనవెలుఁగుముత్తి
యములపేరులఁగ్రైసేయు నదిదెచెల్వ. ౫౩

సీ. మానసాబ్ధారసుధపానసమున వారిగమికాఁడు, తమ్మిసంపునికి ముక్కు
మూఁతవేల్పెడునొజ్జ, ముజ్జగముల కలుకులకసులకుఁ జట్టిసూడు, మరుని
కాయంపుఁ బెనిచెడి యధ్వరమునఁ గర్త, తొగకన్నెమానను బొలఁచుజాణ,
పాయంపుఁ గ్రైపు విభ్రమగోష్ఠులకు సాహ్యకారి శృంగారైకసారవాది
యదిగొ త్రామంచుఁడీ యమృతాంశుఁడుదయ
మందె

లక్ష్మ — (చూచి కోరికతో)

పురుహూతపట్టణయోవతంబు,
భూషణము పీనులకు వరిమొలకఁ జేత
నునిచియన్యోన్యమును నవ్వుకొనుచువేడ్క. ౫౪

తే. గీ. పిలువనాఁకటి పెల్లునఁ గలఁతఁ జెందు
నిందు మండలమునసుండు కందు జింక
యేమియేమి యొనర్చునో యెపుడుఁ గూర్చు
కవలు నవదలు నెలయను కలలబోంత. ౫౫

సుగ్రీ — ఆ. గీ. తెవవినూతె, నెమరుగవలింపఁగరము సొ
ఖ్యమ్ము వొదలనంక హరిణశిశువు
కూరుచుండఁ గంద్రమకుతుకమున సిద్ధ
వనితలు తడ ; వపుడు ప్రక్కలింప. ౫౬

ఆ. గీ. కుండుఁ జలి వెలుంగు నోడ, లనుమానముఁ
గ్రొత్తకూర్పు నతుకులత్తనియది ;
విదపఁదాళములను బెదరింపలేఁగనే
నలుఁగువోలె నడలుగలుగఁ జేయు. ౫౭

మఱియు.

ఆ. గీ. పార్వతీరమణుఁడు ప్రతిమాననిర్మాణ
మొందు నీయమృతమయూఖకళల,
జడలఁ దాల్చె నొకటి సమయకళాదుఁడు
మెక్కకుండ మచ్చుముక్క వోలె. ౫౮

రాము—(మకుక్కవతో మ్రొక్కి)

ఆ. గీ. నీవు వేల్పుగమికి నిత్యమమృతభుక్తి
నీదు కాంతి గుల్మనీవితతికి
దాదిపని యొనర్చు చాదరు వగుజగ
ములకు నుసుఱు దాల్చుప్రాణిములకు. ౫౯

ఆ. గీ. మిత్తిగొంగవిసము మ్రింగి తచ్ఛలమునఁ
దగులుకొన్నజమునితాఁద్రిదు మెడను;
సోమ! నిన్ను శిరము సోఁకఁ దాల్పక యున్న
నేమి యగునొ పలుక నెవఁడు చాలు. ౬౦

(సీతనుద్దేశించి)

సీ. కనులపాల్వెన్నెయి తేనె గట్టిపెరుఁగుల సత్తరు, వుదధికి సర్వతనువు మొదదు
గలిగించువిందు, శృంగారము మేల్మందు, జన్నపుఁదిండుల సాధమధువు
గీము, దక్షసుతలగేస్తు, పాలకడలియాళువముత్తె మే మని పొగడఁగ
ముల మహేశ్వరశిరోలంకారరత్నాంకురము

సీత—ఆర్యపుత్రా! మహిమసాంద్రుఁడు చంద్రుఁడు రోహిణీరమణుఁడనియె ప్రసిద్ధుఁడు
గానఁ గులశీలరూపయౌవనముల సవతగు సవతులనెత్తి నడుగువెట్టె ధన్య, దక్షక
న్య, రోహిణీసుందరి.

రాము—(నగి) ఓ జానకీ!

దయితోపభోగ మెన నైన,

తే. గీ. రిక్క లిరువదాఱిటిపయి నొక్కటికిని
బండిరిక్క వహించు సౌభాగ్యమేమొ
వలపువలె

(స్పర్శమును గ్రహించుచును)

విరిగల్వమొగ్గలవలన వె
డలు సెకలయనువున సడలంగఁ జేసె. ౬౧

తే. గీ. వెన్నెలలు గ్రోలుచలి, విధువెలుఁగు లించు
వెన్నెలపులుంగులకుఁ, బ్రియునన్నిధాన
మునకు నేగుమ్మ గాత్తులమూఁగదూతు
లిందుమణ్యుత్థమకరందకందళములు. ౬౨

మఱియు జగపసుగ్రహముకై.

తే. గీ కుడి యెడమ గానిలోకచక్షుస్సు, క్రొవ్వి
కూసెదుచకోరులకు నీటికూలివాఁడు
కైరవముకుళకలితాంగహారుఁ డళిగ
శీరగళతాళములఁ దోఁచు వెలివెలుంగు. ౬౩

వెండియు.

సీ. సర్వజ్ఞ అగునభిసారికలవిలోచనమ్ములసిద్ధాంజనములో; సాంద్ర
ములు, ముజ్జగములకన్నులు గ్రుడ్డిపటిచెడుపటములో; యన నిరు ల్బతిసి క్రమ్మ
కొన్న భూవలయమునన్నికడలపయిఁ బాఱువెన్నెలవెల్లువలబలిమిని
శోధించు చిపుడు దోఁచు నిదిగో శర్వరీసార్వభౌముఁడు

(ఆనందమందహాసములతో) ఓప్రియా! ప్రియవాదినీ!

చందు జగముకంటె

తే. గీ. నధిక మానంద మందించునమృతబిందు
వులకు ననువాదములగు నీపలుకు లివ్వి
నన్ను,

శిఫ—(మక్కువతో)

ఆరామ నేఁడు పన్నగవృషభుఁడు
భూమిధరసూలసంఘర్షమున మెఱసెడు. ౬౪

తే. గీ. మాళిమణిబృందములకాంతిమండలములు
భోగిపురమునఁ జీఁకట్లు పొగ రడంపఁ
జెవుల లేమిని గుండలరవపుఁజెఱువు
నంద కార్చుచుఁ దలల నీయశము వినును. ౬౫

(నవ్వి)

మ. ఇరువేగన్నుల నింపు వొంగ విను భోగీంద్రుండు నీకీర్తిఁ బా
డ రహిం బన్నగకాంత; లేమి వినప్రోదామొల్లెడం బాడ ని
ర్జరనారు ల్గడుర క్తిఁ గర్ణయుగభారంబందు వేగంటి; నే

యిరువీనులన్వీను చూడ్కి దా నయిన నా; నెట్లు శ్రుతి నొచ్చెడిన్. ౬౬

రాము—(వింతమొలనగవుతో విభీషణునుడువు మెచ్చి చందురుని సీతమొగమును గనుఁ గొని తనలో)

ఉ. తాతసృజింప వీనిదయితాముఖసంనిభునిం దొడంగ, రు
ద్రాగ్వ్రాతము పుట్టునప్డె యడరం బొనరింపఁ దలంతు రోహిణీ
నేత నిజొపకారి, శయనీయము తన్మి మడింగిన స్వభా
వేతుఁడె యాట నాపని విజృంభణ మందక పోయె నంచెదన్. ౬౭

(సీతం గూర్చి)

తే. గీ. ఈభవద్వదనముతోడ నిందుఁ బ్రాసు
నందు నిడి తూఁపఁ దక్కువ యయిన నరసి
యిడిన వెనసేయఁ గనఁబడు నెత్తురాళ్లు
చుక్కలమిషంబున వరోరు నిక్కువంబు. ౬౮

మఱియు నిదియును.

తే గీ. తనయుఁడా మహిమాఢ్యుఁడు తమ్మిచూలి
తనువుఁ బవలెల్లఁ దేంట్లమేలొక్కనుటఁ దొట్టి
కొలుచు నతిభక్తి నహిమాంశు నలఘువిభవుఁ
గాన నీమోమునందముఁ గమలమందె. ౬౯

సీత—(ఇంచుకనగుచుఁ దలవాంచి) ఆర్యపుత్రా! యేల మహిమగల భూతతి యిట్టిపరి పూర్ణబింబు శుభ్రాంశు విడిచి యొక్కకలనె శిరోభూషణముగావించుకొనె.

రాము—(పరిహాసముగా) ఈ యమృతమయూఖుఁడు ముల్లోకములకు నుపకారి. ఇతని నిరవశేషముగఁ దలఁదాల్చిన నోహో శివనిర్మాల్యమగుట ననుపయోగియే యగును (అందఱు నగుచున్నారు)

రాము—నీవును నెలనెలకొలువు నీతనింగనుచున్నావ.

సీ. భువనత్రయీనేత్రముల కమృతనవాన్నయాగము, జగ మేర్చు నగ్గి యాఱు
కొఱవినిడువుతున్క, కుంచికయాశాకవాటము విఘటింపఁ; బ్రథమరేఖ
శూరులలోనఁ గుసుమధన్వసూచిక, మృగలోచనాముఖతులలకుఁ బ్రతి
రాజబీజము నవభ్రాజిశీతాంశుఁడు ఘనమోద మొనరించుఁ గన్నుఁగవకు

సీత—(సంమతించుచు)

తే. గీ. పొందుచురు శోభగుణపరిపూర్ణులెందు

నేనిహీనులౌతలపయి నెక్కుదురను
సామెతకు హరుజడముడిచందమామ
యే నిదర్శనమగు నాద్య మినకు లేన. ౭౦

రాము—(నగి) దేవీ! మహాక్షత్రియకులసంభవా! ఇదిసత్యము.

సీ. నడవయారంభము నాఁడు వేడుకఁ జెట్టుద్రిమ్మరు ల్గట్టులు దెచ్చి నైచు
వడి నీళు లెల్ల నంబరమున కెగసిపో నంతయు వెల్లడి యైన కడుపు
గవిలోఁతు గలుగుసాగరము మున్నావునద్దు ను బోలె దాఁటినయనిలజునకు
నెవ భయ మొదవించె; నెనఁగునధికు మిఱరామి కలిమికంటె లేమి తఱచె
మఱియు నీచంపు తే జది మండలమున
నుండి యెల్లెడఁ గ్రిమ్ము నిర్వ్యాప్యభపాద్య
ముదయభూధరశృంగచంద్రోపలముల;
నిర్యదాత్మద్యుతులచేత నిజతనువున. ౭౧

తే. గీ. అర్ఘ్యలాజాంజలులఁ దారలర్పణంబు
సేయ, లోఁగాంతి ఘనతచే మాయఁ గందు
మొలక, రాతిరి చీఁకటిమొత్తములను
దలఁగు, చెల్లర యత్నులు ఫలము జెంద. ౭౨

ఆ. గీ. సింహనఖము వంకఁ జెందు మోదుగువిరు
ల్లరభూషణములు గలుగువారి
జాక్షులు వెఱ నంకహరిణము ముదుఁగఁ గాఁ
గదు వెలుంగునిందుఁ గాంతు రిపుడు. ౭౩

లక్ష్మ—ఆ. గీ. ఇందుకలల నొకటి యెత్తి రుద్రుఁడు తల
దాల్ప రిత్త యైనదానిచోటు
నందుఁ గలుగుమిన్న కందురూపున మాఱఁ
గానిచో సితాంశుగార్హ్యమేమి. ౭౪

(నవ్వి రామునిఁగూర్చి) ఆ. గీ. నీదుకీర్తియెదుట నిజకాంతిమదమున
నఱుముచందు్రఁ డెంతయరుగుఁణుండు
విన్నుమన్ను నూతిపెనుకప్ప ధవళిత
త్రిపురవిజయికంఠదిగిభగంధ. ౭౫

సీత—ఆర్యపుత్రునికీర్తికాంతులతోఁబోటియొనర్చి యోడినమేటి, జింకతాల్పరి కళంక
నంపదసంపాదించెనని తలంచెదను.

(అందఱు నవ్వుచున్నారు. రాముడించుకనగుచున్నాఁడు.)

సీత—(రాముంగూర్చి రఘుపతీ! సకలజననిచయగేయమగునీయశము.

ఆ. గీ. కడఁగు నెడఁదమచ్చగలవానిచే బల్మి
వడిగఁ దిరుగుమన్థపర్వతమునఁ
గలఁగుపాలకడలిగర్భము, బహుళప
క్షమునఁ దఱుఁగునిందుకలలఁ బోలు. ౭౬

(తెరలో) దేవరా! త్వరపడుము త్వరపడుము. మహాత్ముఁడు వసిష్ఠుఁడు నిర్ణయించిన పట్టాభిషేకముహూర్తము దాయుచున్నదిగా.

రాము—ఔర యయోధ్యనుండివచ్చిన వాయుదాయాదుఁడు మనలఁ దొరపెట్టుచున్నాఁడు.

సీత—(సంతసముతో) ఆర్యపుత్రా! అంజనానందనుఁడు వేగిరపెట్టుచున్నాఁడా? కావున మహిమాధికా! పుష్పకా! దిగుముధరణిదరివింటితెరువునఁ జనుదము. (క్రిందికిఁజూచి, రామునుంగూర్చి) ఆర్యపుత్రా! నీరంధ్రనీలధరనీలమవు వసుమతీవలయమున విష్ణువక్షస్థలమునఁ గౌస్తుభగభస్తిస్తబకమువలెఁ గనఁబడునదియేది.

రాము—(చూచి విభీషణుంగూర్చి) ఆ. గీ. నఱకుసానమొనఁ దనరినఖరకరమం
డలమునుండి యెగయునలుసులగమి
కరణి మెఱసి విశ్వకర్మపనులసాల
యొక్కొ, యెండమాయలొ, యెదొ వెలుఁగు.

విభీ—దేవరా! యదిరోహణాచలము.

సీ. పుష్కరమ్మున జ్యేష్ఠమూలమ్మో దఱచినకాంతములుగఁ గార్తికమునఁ బున్న
మను సత్త్రిజాతరకు నరుగునరుల సరకుల మోచెడి ఖరులకు నను వగు
ముండ్లమే పులు గలపోఁడులదారులఁ బెను గాలిఁ బిడుగెండ బిట్టుడుకునె
డారులకలిమిని దూరమునుండియే కన్నులతే జడఁగం బొనర్చు
నెల్లెడల దట్టముగఁ గ్రమ్మనిందురుచుల
నూరు నెలరాలునురువుల నుద్వమించు
క్రొంగబుడగలుదమయూపమ్మమున మఱుఁగుట
రత్నములు మొలచెడియీధరాధరమున. ౭౭

(అందఱు విమానముదిగుటఁ గనఁబఱుచుచున్నారు)

రాము—(చూచిసీతంగూర్చి) దేవీ! దక్షిణమున.

తే. గీ. సింహళపుదీవియంబురాశినిజనించు
నల్లతీఁగ వలె మాణిక్యనగముకరువు
లవలెఁ గననందము +

సీత— + ఇందుమెలంగుచుండుఁ
గనుపపులుపూలఁ బోలునగస్త్యహంస. ౭౯

రాము—(ఎలనగవుతో) అవును మైథిలి యవును. ఈరోహణధరణీధరము దరినె లోపాముద్రావల్లభుఁడు ముని రెండవయాశ్రమము. ఆమహాత్ముఁడు.

చ. కులపతి కుంభసంభవుఁడు గుక్షి ధరించెను గొప్పపాత్రపు
న్బొలుపున విస్తృతావుని సముద్రుని గంటెఁడుఁ బోలె; వింజపు
న్మలతలయుబ్బుజబ్బునకు మంచి భిషక్కును వీనివేవెలుం
గెలయును గుజ్జు మెక్కుదిన పేగెడు నంతటిమింటి కెక్కునన్. ౮౦

వెండియు.

మ. ఎతఁడాన న్నడలి న్బడి న్బరువుచే నెత్తంగ రాకుండిన
న్జతతెక్కు ల్జతనంబుతో నెగిరి యజ్జన్సారెకుంగూలి యొం
డ్రిడితాలు ల్దూరుచు దిక్కుచూలి ధర ణీభృత్తు ల్క్షణం బయ్యె వీ
క్షితము; ల్స్వహన మామునీంద్రువినుతు ల్సేయంగ వా కొప్పునే. ౮౧

మఱియు శృంగారచక్రవర్తికి రత్నసింహాసనమగు నీసింహళద్వీపమునఁ గడసంజలయుపక్రమములందు.

సీ. చంద్రికాంతస్థలసరణులు ఉబ్బయు మందఁ గలసుధాకరువెలుఁగులను దేమ
కలిమి ఘనపదలాషోరసమంటుట నడుగడుగున వేగ జడిసి వెన్నె
లపులుఁగు లెగురుట నవగతవినయలవెలిచవి సంచారములను దెలుపు.

(ఒండుకడగనపఱుచుచు) ఇదిగో నిందు ముత్తెములుపుట్టు నీశ్యకాధారము తామ్రపర్ణీనది.

ఆశువల్లను గర్భ మంటుట ఘన మైననీటిచినుకు లీమె నిసుఁగు లరుగు.

తే. గీ. నంగనలయంకమందుండె యంకము; జవ
రాంద్రపాలిండ్ల భోగపుణ్యములపంట
వలన నీతామ్రపర్ణిసలిలములగును
బోనివడగండ్లు శుక్తిసంపుటధృతములు. ౮౨

సీత—ఆర్యపుత్రా! పెద్దదియను మోమోటముచేతనె మహాత్ముఁడు మున్నీటికి భాగి

రథిపై నెయ్యము. ఎల్లవలపుజాలునో సహజసూక్తిక సర్వాంగాభరణ రమణీయ
యగు తామ్రపర్ణి యందె కననగు.

రాము—(నగి వేఱొకచోఁ గానిపించుచు)

తే. గీ. ప్రమద మొసఁగు మలయపర్వత మిందుండి
గాలి వీవ దయితకపటవినయ
సాక్షిణులును సఖులు సాంత్వన మొనరించి
మరలఁ గూర్చఁగల రమానవతుల. ౮౩

లక్ష్మ—(ఎదుటఁ గనఁజేయుచు)

సీ. తనయఱచేతిమధ్యమునఁ బొంగెడు పెనుమిట్ట నీళులనె డామె నలఁగివడ
లెడుచోరగమిని డాల్చెనొ ఘనకృప యనఁ గడలి యెల్లనుగ్రోలి విడిచినట్టి
బ్రహ్మర్షి యైనలోపాముద్రచెలువుని యన్యాశ్రమము గన నయ్యె నిదిగో
(మఱియు నిందు)
చతురబ్ధిపానచేష్టను గనఁబడిన దాహము గలముని యుదయమ్ము నొందఁ

తే. గీ. దమ్ముఁ ద్రావించికొననొ సన్నద్ధమయ్యె
నిర్మలములయిన నీళ్లు

సుగ్రీ—(మందస్మితముతో)

మునివరుఁడు నత
యంబుధులఁ బట్టనాపోశనంబు వణఁకె
నేమొ సతజగములు నన్నమేమొ యనుచు. ౮౪

(అన్నియెడలు పొడగని యానందాశ్చర్యములతో) ఆహా బహుకాలమునను నేఁడుపదు
నాలుగులోకములకు నేకదండధారుఁడు రామదేవుఁడు ధర్మపీఠమునధిష్ఠింప దండ
కారణ్యము గేస్తులు జడదారులకలుములు (వెలయుచున్నవి)

రాము—(నానచిఱునగవులతో విమానవేగమా గానఁబడఁగ గ్రిందికిఁ జూచి) అపుర బంగ
రుహరిణము చెరలాడు కాంతారభూములపయి నేగుచున్నాము.

సుగ్రీ—(నవ్వులాటలతో) ఇదియామారీచు నైనెమొఱఁదన్నుఁ గాచికొన్న సోకుమన్నీని మా
య సన్యాసివేసము మోసపుఁగిటుకు దానొకఁడెయెఱిఁగిన పంచవటి (ఆదరముతోను)

సీ. కౌశికయజ్ఞవిఘ్నము సల్పి పతిసోమునం దుండి యును విదేహాధిరాజ
పుత్రీదృగంబుజములు ద్రిప్పి యును రెండుసారులు విభుని దాశరధిని విలు
సజ్యముచేయింప శక్తుఁడు మారీచుకంటె నెవ్వాఁడు రాక్షసకులమున

నానెఱమఁగఁటిమి యారసి యినుమారు మ్రొక్కెదనతనికి +

(సీత సిగ్గుపడుచున్నది.)

రాము—(ప్రస్రవణాచలముఁగనఁ జేయుచు సీతకు దెలియునట్లు)

+ ఈభూధరంబు.

తే. గీ. రేయిరతనంపువెలుఁగుల సాయమునను
మాలకాకులు చేరున ద్దాలకించి
వెఱచిగూబలు వీడుగవియిఁరులయది
యీపుణ్యాసనమునఁ దలంతే మృగాక్షి. ౮౫

తే. గీ. ఇందుఁ జయ్యంట లాగనే నీవు గినిసి
చీరపని సేయఁగూర్పఁబోఁజెట్లకొమ్మ
లెత్తెవనదేవతలు వేడ్కనే మొపత్తు
పాతమెంతయొనాపయిఁబడసినట్లు. ౮౬

సీత—(మందహాసముతోఁ జేతులుజోడించి) మహనీయలైనయో జనస్థానదేవతలా రా! ఇదిగో మీపరిచారికజానకి మ్రొక్కుచున్నది.

రాము—(వేలువలనుసూపుచు) దేవీ! యిందు మహామానుపమగోదావరికిఁ గేల్మోడ్పుము. (సీతయొయాలకింప)

తే. గీ. నెలఁత! యీనదియిసుకతిన్నెదరి ప్రేంక
నంపుదీవలపొదలకు నడుమ మోదు
గుమొగడలదండనే గ్రుచ్చి గోళ్ళయాట
యోరువనిచను లొప్పు నీయురమున నిడి. ౮౭

తే. గీ. తద్ద నవ్వితి నేనంత పెద్దనేర
ము నలిపినయప్డు కౌమారపునియమంబు
భగ్నమగుటను గనియుఁ గోపంబు, మంద
హాససుందర మయ్యె నీయాననంబు. ౮౮

సీత—(లజ్జాస్మితములతో మొగమువంచుకొని గోదావరికి మ్రొక్కుచున్నది)

రాము—(తిరిగిచూచుచు వగపుతో) దేవీ!

సీ. ఈమాల్యవద్భూమిభృత్తటిపొంత వారిదములగుంపు వర్షింపకున్న
ప్రవహింపఁ జేసెఁ గాలువలు నాకన్నీట; నావర్షధారల నవనిజములు
నానియు నీపెంచినవి యట్టివ న్గని పల్లవింపక పోయెఁ బాడఁ దొడఁగ
వయ్యెఁ గేకులు +

ర——(పగపుష్పకమున నెలుంగురాలుపడఁ బుష్పకముఁ గూర్చి) విమానరాజా! నేను సీతనుగా. నాయెడ వజ్రనిర్మితము. పగులదులే. అయినం ద్వరపడుము. ఈదండకారణ్యపఙ్క్తి నతిక్రమింపుము.

రాము——(విమానవేగము గానిపించుచు) సీతతో దేవీ! యిదిగో నెదుట మహారాష్ట్రమండల ముఖ్యమండనము కుండిననగరము. ఇందె.

+ఇతరానను భూతవైభవము చంపనగిరిభవము పవన

మిది విదర్భము నిలులయించువిలుతు
మొనలి యీఁదెడుచెమరుటంబువులు గ్రావి
ఘూరిదయితపరిరంభమున నవయువ
ముల నిమడించఁ జేసెడుఁ బుంకిరసము. ౨౯

సుఖించియారు.

తే. గీ. త్రైతకీవృత్తి పారభోగ్యాదరులైన
పలుకులు వహించు నీదేశభవ్యరీతి
నలవఱుచుకొంట్రను దూరదేశాంతరముల
యందు వసియించు కృతికర్తృబృందములను ౩౦

సఖి——(వలకిడగనఁజేయుచు) దేవా! ఈయాంధ్రవిషయలక్ష్మీ స్వగోదావరిహారాలంకార ప్రధాననాయకమణి మహిమాభ్యుదీమేశ్వరు నమస్కరింపుము ఇతఁడె

సీ. ప్రళయతాండవవిజృంభణాభయంబునఁ బోలె నెపమునా మొదల నవే మిగిలిన
కాల్గలభైరవకాయము దాల్చుచు నర్తనాయాసమున నెముకిలె మి
వులుమేనికిఁ దగఁ జాముల జీనివృఱియుఁ బలువరివరంబు చెలిమి నచుఁ
పరమేశ్వరుఁడు జగత్త్రయకర్త యొసంగు

రాము——(అంజలిఘటించి)

[illegible]

వదల గిరిసుత, రిత్తయాహాలుసింహ
దిరుగువగి నబ్బు జాబీశ! తెలుతు నిన్ను
మాళిఘూమణిభుజగోత్తమప్రభృతులు
కడుఁ దిరుగుచుండె నయనము. లగవయుఁ చాటి ౩౧

తే. గీ. కనక తెరుగుచు నున్నవి, గాంచు చునవె,
నిపు విశ్రాంతిఁ జెందిన నెఱుగ పమ్మొ.

నీలకంధరజగదంతకాలగాఢ
తిమిరములు నీలకంఠకాంతిని హరింప. ౯౨

తే. గీ. కోసికొని తనతల యను గులుకమునను
వేలు గా నట్టి యాడల వేలు గాఁగ
లీలఁ దాండవ మొనరింపఁ గాలరాత్రి
యతిభయమ్మునఁ గాంచె మహానటుండ. ౯౩

(అందఱు మ్రొక్కుచున్నారు)

రాము—(వేలుకడఁగనఁజేయుచు) దేవీ! యిదిగో ద్రవిడమండలము బొమిడికనుకెంపుగుత్తి కాంచియనుపురము మొసలిసిడమువాని కాపురము. (చేయద్దుపెట్టి సీతతో) ఇందె

ఆ. గీ. చెమటనీటియడుసుచే వదులైనవ
ల్లభులకౌఁగిలి యువలకు బిగితము
గా నొనర్చి పడిగఁ గ్రమ్ముచు గగురుపుఁ
జీలలగమి సురలఁ జేర్చు ముదము. ౯౪

మఱియు.

ఆ. గీ. అలఁతఁ బుట్టి మొగమునం దెల్లచో జాఱు
నళికఘర్మజలము లపనయింప
మకరపత్రముల, హిమద్యుతి మదహారి
చెక్కుమగువలమగచెయుపుఁ జెప్ప. ౯౫

సుగ్రీ—(డాకడంబ్రదర్శించుచు) ఇదిగో నిందు శృంగారదేవతకు నట్టిల్లవంతిదేశము పాపటసుప్పాణి యుజ్జయిని యనురాజధాని. ఇందు

తే. గీ. ధవళవసనమాల్యధారణగౌరశ
రీర లతివ లిందు గౌరనిశల
ననుపు కానిభవనమున కేగ నీడలే
వ్యక్తము లగు నెగురువారివి వలె. ౯౬

సీ. ఇందు మేడలక్రింద నించుకరములు చకోరవిహంగము ల్గ్రోలుచుండి
వెన్నెలరస ముంచుపిన్నసిద్దెలవలెఁ గౌతూహల మ్మధిక మ్మొనర్ప
నిదుతెలనోటిదొన్నెలలోచనము బుంచి కనుఁగొనుచుంద్రు జవ్వనులు తమను
దాఁచుట నెల్లెడఁ దెలు పగుకడుపు; నీపురవరమం దంతిపురములోని

తరుణులవదనకాంతులఁ దనిసి. పొట్ట
నిమురుకొనుచుఁ బరుండుచంద్రముకరములు
తిని తినక యుఁ జకోరము పెనిచినయది,
కదుపు నిండినపే ర మన్నుడి నిజముగ. ౯౭

విదూ—అలకాపుటభేదనము పేటయని యెన్నఁదగిన యిందె త్రిపురసంహారలబ్ధ ప్రతిష్ఠుఁడు మహిమనిధి మహాకాళనాథుఁడు. ఈయనయే

సీ. ప్రభురయభ్రమణవిస్తృతజటావల్లీప్రణాళీపతత్స్వర్గనదిజలముల
పేరియూఁచలు చుట్టు బెడ గగునాపంజరమ్ము నిర్మించి తోరఁ దిరుగుభుజ
దండములను పక్షమండలములజతఁ నంచ గోలుజగత్త్రియాంతనాటి
కానటుఁ డగుదొర గాచుత జగము;

రాము—(కేలుదోయి దోయిలించి)

దేవాసురమకుటమణ్యంశుధౌత
చరణ! లయవేళ త్రైల్యోయు జగము నొసటి
చిచ్చుకంటను మటి దాని సృష్టిమాన్పఁ
దలఁపుచేతనొ కాముని దహనముచు స
యిత మొనర్చినదేవ! నీ కేను నలుఁడ. ౯౮

వెండియు.

తే. గీ. వెడలె వేగమె మూడవవీక్షణమ్ము
నుండి యనలుండు విషమనేత్రుండ హస్త
మందు సంమోహనాస్త్రముఁ జెందు కాము
నందొ స్వాహాఁ దలఁచి తడవయ్యె జడుఁడు. ౯౯

(అందఱు నమస్కరించుచున్నారు)

సీత—(నవ్వి) ఆర్యపుత్రా! మహిమనిర్భరుఁడు శశధరశేఖరునకుఁ బదునాలుగుభువనములు భుజించినను గంటియాఁకలి తీఱదయ్యెన. కావుననె జగన్మోహనుఁడు మదనుఁడు, నకాలకబళము గావింపఁబడియె. (అందఱు నవ్వుచున్నారు)

రాము—(విమర్శముతో) ఈమహాత్ముఁడే

సీ. ములికి యాపురుషోత్తముని దాల్ప నతిభక్తి వడివచ్చి కనుచిచ్చుమిడుఁగుఱులకు
వడలుటఁ బరువెత్తఁబతగేశ్వరుఁడు ముడుఁగుచుసాఁగుచుండెదుకుండలేంద్రుఁ
డనుగొనయము గలధనువు నాకర్షించి యస్త్రముఁ గూర్చనే యనుపురారి

పదుషేద మింతని పలుకంగ శక్యమే

(బందుకడ గానిపించి) కలచురివంశనృప వసుధేశులందఱకుఁ బెద్దరాణి చేదిదేశమస్తక
మాణిక్యమాలిక మాహిష్మతీనగరి యిదె. ఇందె

సుందరులాశ్లేషచుంబనసుర
తోత్సవాదిక క్రీడాదురోదరపణ
మియ్యఁ జేసెడు పూఁటకాఁ డిక్షుధన్వ
సౌఖ్యమో యరయ జయపరాజయము లైన
నేమొ కోరెదు గెలు పందనే యువజనము. ౧౦౦

(విమానవేగము గానిపించి) దేవీ !

సీ. దవ్వెఁ దిరముగ నుండు నరులను గూరిమి పేర్మిచే బిలెఁ జిత్రపతి యను
భ్రాంతి హస్తమునుండి బలిమిని గొను నిరపాయముగాఁ జంద్రభానుబింబ
మును జనఁ జేయునవని దేవి స్వర్గమనుయమందనము సురాలయము వాఁక
కును సహచరి యీయమున మించుకో +

లక్ష్మ—(దవ్వుల వ్రేలితోఁ గనఁజేయుచు)

+ ఇ దిదిగో జాహ్నవి తోయగిజాలమో త్రిపుర
హరజటాజూటవిక్రీడనామృతకర
బాలమిత్త్రముల జగతీప్రమదనములఁ
బయసుల సగరసుతచితాపాపయిత్రి
మనవృజినములఁ దునుము నీదినమునందు. ౧౦౧

రాము—(సంతసముతో)

తే. గీ. గౌరి యప్పుడు పంచునగమ్ము గలియు
హరుని మూర్ధమునందు నోయంబ ద్విగుణ
మైనగాంభీర్యమునను నిధాన మవతి
బహుళభగీరథకృతతపఃఫలము నీకు. ౧౦౨

(సీతం గూర్చి) దేవీ నమస్కరింపుము.

సీ. వనరుహాసంభవభవనమునుండి యంభఃపతిఁ జేరుచు మహిమ గల్గు
భర్గునిమౌళికాభరణ మైనట్టిభాగీరథి యిది దీనితీరమందుఁ
దను పుజ్జగించి పైఁ జనినవారిని బ్రవాహప్రతికూలుల నైనఁ దీవ్ర
తరయత్పూరతతోర బ్రహ్మలోకమ్ము నరుగఁ జేయును

సీత—(చేతులెత్తి) తన వెల్లిననంతేల ముల్లోకములు నానందింపజేయుచుండు గంగానది! నీకు వందనము (అందఱు మ్రొక్కుచున్నారు)

లక్ష్మ—(వేలుకడ గానిపించుచు)

ధనేశ్వరుఁ డనఁ

ననుసరించుట రజతాచలాధివాస
సొంపుడు విడువక మించువిశ్వేశ్వరుండు
పుడమియ ఖట్వాంగముగ నేలఁ బూనువేలు
పెనఁగువారాణసీపురి యెదుట నిదిగో. ౧౦౩

రాము—(ఆనందముతో నవలోకించి)

తే. గీ. పారము గనంగ రాని సంసార మనెడు
వారినిధి నీఁదువార లీవారకాసి
చేరిదివిని విశ్రమ మారఁగాంచి
చేరుదురు మోక్షనామకతీరమునకు. ౧౦౪

మఱియు నిందు సర్వేశ్వరుఁడెపుడు నివసించును.

సీ. కంఠకాంతులు పన్నగపతిఁ గ్రోలుటఁ బడగలపయి మాణిక్యములె గినఁగు హారము, విగతభయహిమవన్నందనిభుజలతాబంధవిస్ఫురితకంధ ర్గాయుతుఁ డేకస్వరములఁ దత్సర్వాంగవిరమణవామనతరముల నప రతము సామము పాడుబ్రహ్మశిరమ్మును భరియించుమృగధరాభరణమాళి
మేలు జగముల కిడు

(వేలుకడగానిపించుచు సీతంగూర్చి) దేవీ! యిటుచూడు ఇందు

నహోన్నీలితగుణ

కిణపరుషతఁ గరుణ నాదు కేలు తొంగరు
చేయి గట్టిగ నలుపునీచే మహిమముఁ
జెందె నీపెద్దలపురి కన్పందుముందు. ౧౦౫

సీత—(ఇంచుకనగుచుఁ గనుమరలించి హారిమితో రాముంజూచుచుఁ బురింగూర్చి) తల్లీ! మిథిలా! మ్రొక్కెద. పెద్దలకును నానమస్కారము విన్నవింపుము

రాము—(సుగ్రీవ విభీషణులంగూర్చి) నెచ్చెలులారా! జానకింగన్న భూతధాత్రికిఁ బురటిల్లు మిథిల యిదిగో.

సుగ్రీవవిభీషణులు—(కుతుకస్మితములతో) ఇందు మహామనస్థుఁడు పార్వతీప్రాణ

నాథునిచాప మజగవమును ధాత్రీభార్గవుని భంగము నొందించుచున్న నీతోఁ దడ
పుగీరనగంజలాడు నకె యీవీరలక్ష్మి.

రాము—(స్నిగ్ధ సఱునగవులతో వేలోకనపైపుగనఁజేయుచుసీతతో) దేవీ! యిదిగో నం
తకంటె ముందట మొసలిసడమువాఁడు వడుగునోమునోచు తపోవనమువలె నిన
యరమణీయశృంగార విలాససంపన్నచంపయను గౌడరాజధాని. (చేయెత్తుపెట్టి) ఇందు

సీ. హరిణలోచనలు రోమాంచోద్భాసద్గాత్రసంధిసాంద్రాశ్లేషసంఘటనము
లను రేయి మిగులఁగా నొనరించి యప్పుడు కంబముపైఁ బ్రదీపంబు మొగ్గఁ
బోలుచుఁ గొంచెము గాలిచి వత్తిని బ్రమిదలోఁ జముగులో జ్వాలన మొంద
మొలబంటిచీఁకటి యిల గప్పుచుండఁగఁ బ్రకటింత్రు నిజరహఃపాటవంబు

లక్ష్మ—(ముందుఁ గనఁజేయుచు) ఇదిగో, నవనీటవిజుల మొదటినివాస మంతర్వేదికిఁ
దూర్పున నొండొంటి మైసిరిగిందము నల్లయగలును బూసకొనుచున్నవివలె మహి
మాసామాన్యలు మందాకినీకళిందకన్యలు గలయుచున్నవి.

తే. గీ. హిమవదుత్సంగచిరవాసహేతుజనిత
పాండిమస్ఫూను గనినట్లు పరఁగుగంగ
తండ్రివేఁడవెలుఁగునంకతలవిహ్వాలని
నలుపు గనినట్లు యమున గనంగఁబడెడు. ౧౦౬

అరసియు.

తే గీ. బలివిరోధ్యంఘ్రిపదనఖాభాపరంప
రల మనోజారిమౌళిచంద్రరుచివీచి
కల హిమాచలనిష్యందసలిలములను
బ్రతిపదంబును సురనది వన్నెహెచ్చు. ౧౦౭

మఱియు.

తే గీ. అఖిలతీర్థోచ్చతరమీప్రయాగ మిందు
వానమొనరించువారలు భవపయోధి
పారమీక్షింత్రు

రాము—(ఆదరముతో) వర్ణింపఁజాలుదుమా!
ముక్తిగవఁకనఁ గల్గ
గాదుగంగాయమున లిరుగడ నడరుట. ౧౦౮

(సీతంగూర్చి) దేవీ! మ్రొక్కుమిందు.

తే. గీ. సకలలోకప్రసిద్ధ మీశ్యామ మనెడి
వటము చిత్రచరిత్ర మీవసుమతీరు
హమ్ము బాయ వసించెడునట్టిజనులు
సయితమును బరతేజము సంశ్రయింత్రు. ౧౦౯

(అందఱు మ్రొక్కుచున్నారు)

రాము—(విమానవేగము గనఁబఱుచుచు హర్షముతో)

తే. గీ. ఒడ్డు పొడుగున నొప్పెడియూపములను
మొలకగమి మనకులయజ్ఞములపరిమితిఁ
దెలుపుచిక్ష్వాకుపులరాణి దేవిభూమి
పూనుపట్టమొ నా సరయూనది యిదె. ౧౧౦

ఇదిగో శ్రీకరమయోధ్యాపురమును.

క. జనలోచనములు మిన్నం
దినమనలం జూచువేడ్క నెఱి వెలికిలి వి
ప్పునఁ గదలకయు న్నాళ
మ్మును మెట్టతొాలవనమును బోలు స్టినన్. ౧౧౧

(అందఱు గేల్మోడ్చుచున్నారు)

సుగ్రీవవిభీషణులు—(చూచి)

తే. గీ. అమితయజ్ఞఫలములతొడిమలఁబోలు
యూపగణముల నొప్పనయోధ్యఁ గాంచి
యిందుఁ బుట్టెడు రాజులహొ చ్చరసియుఁ
గాఁడు మా కింపు విబుధలోకము దొరయును. ౧౧౨

రాము—(వారింగూర్చి)

తే. గీ. అట్టిరాజులు తొలుత నీయన్వయమునఁ
బుట్టుటకు హేతువు వసిష్ఠముని విధాత
కాత్మజుఁడు వేల్వ నింద్రబృహస్పతులఁ ద
నిపెడునన్నముమహిమ మోనెయ్యురార. ౧౧౩

(ముందుచూచి యానందాతిశయముతో) పౌర యీతఁడామహాత్ముఁడువసిష్ఠుఁడే మన యభిషేకమునకు వలయు సంభారముల నమర్చికొని భరత శత్రుఘ్నులతో నన్ను నిరీక్షించుచున్నాఁడు (పుష్పకముంగూర్చి) విమానరాజా! యాకస్థకుల ప్రధాన

సౌధమున దిగుదము (అందఱు విమానావరోహణమును నటించుచున్నారు)

[తరువాతఁ దెరతెరలించుకొని భరతశత్రుఘ్నులును వచ్చుచున్నారు.]

వసిష్ఠుఁడు—

సీ. బాలుఁ డీతఁడు జగత్ప్రథితు నాముని జమదగ్నితనుజుని యుద్ధమున శౌర్య
సారమంతయుఁ గొని సముఁ జేసెఁ దెలికపిండికిఁ గాన లంకనాయకునివలన
నగువంచన మడంచి యాత్మభుజావ్రజముల సానఁబట్టినయట్టి లోక
ములు మూఁడు నిర్దుఃఖములు సేసె నన మాకు వింత జనింప దావంత యేని

(రాముంగాంచి యానందముతో)

తే. గీ. శాంతసాయకహృతపిశాచసంగరపటిఁ
గడసనంజేసి భుజశౌర్యకర్త్రకాండ
మును జగజ్జయశుభకీర్తి గొన మటి గనఁ
బడియెమనవున్నె మారామభద్రుఁ డిదిగో ౧౧౪

రాము—(సంబరముతోఁ జేర వసిష్ఠుని పాదములు పట్టికొనియు)

తే. గీ. రఘుకులీనుల బ్రహ్మాదర్శముల గురువు
బ్రహ్మతనుసంభవుని బ్రాంతబ్రహ్మవాది
బ్రహ్మఋషి నేను రాముఁడఁ బరమభక్తి
మ్రొక్కుచున్నాఁడ నిష్టసంపూర్తి కిదిగో ౧౧౫

వసిష్ఠుఁడు—(ఆదరముతోఁ గౌఁగిలించుకొని) వత్సా! రామభద్రా! నీకు దీవనయేది.

మ. తనతేజమ్ముల గాఢదీప్తముల, వైధాత్రాండమూషోదర
మ్మును జెందించి విపక్షకీర్తినివహమ్మున్విఘ్నలేశమ్ముఁ జెం
దనియట్లూఁది పుటంబువేఁడిని విశుద్ధత్వంబు నొందించి చ
క్కనిపెను వృద్ధయసంపు వెండి విగళక్షారంబు ప్రాపింపనే ౧౧౬

మఱియు.

తే. గీ. త్రిజగదంగణలంఘనాతిజవము లగు
నీయశమ్ములఁ బూర్వావనీపకీర్తు
లమరసింధుజలంబుల నన్యపుష్క
రిణులవిధమున నతిపవిత్రితము లయ్యె. ౧౧౭

అయిన నిదియొకఁగాక.

ఆ. గీ. కమలబంధు శీతకరులపోలిక లోక

దీపనక్షమప్రతాపయుతుల
భుజములవలె గోత్రమునకు రక్షకులను
గనుము సుతులకనులకలవు దీఱ. ౧౧౮

(సీతమునికిమ్రొక్కుచున్నది) వసిష్ఠుఁడు అమ్మా! జనకవంశసువాసినీ! మీకెట్టి యున్నత మానమైనదీవనయె రామునకుఁజేసితిమి.

సీత—(సంతసముతోఁదనలో) అమ్మ? నేనార్యపుత్రునకు నవకులేని యిల్లాలౌదును.

లక్ష్మ—నగరగోత్రగురూ 3 మైత్రావరుణీ! సౌమిత్రిజోహారొనర్చుచున్నాఁడు.

వసి—వత్సలక్ష్మణా! ఆశీర్వాదపదమునుమీఱియున్నావు.

క. ఓరిచి ప్రవీరు నింద్రజి
నీరేడుజగముల కెలమి యొసఁగించెదునీ
వారసి యభయం బిడబ్బం
దారకనాథునకు నర్హాతం గనుదు గదా. ౧౧౯

గీ. అయిన మీరందఱు ను గనుఁ డాత్మభవుల
నిద్ద ఱిద్దఱ వీరినే నైనఁగి యీాథ
రాదిరాజకులాఖ్యసురావనీజ
మష్టశాఖాభివృద్ధివిశిష్ట మగును. ౧౨౦

రాము—(హర్షముతోనంజలిఘటించి) మహాత్మా! యిక్ష్వాకుకులముఁ జాలర క్షించితి.

భర—(రామునుఁజూచి) అయ్యా పాడింటి తొట్టికట్టునె గాచు కాలిబంటు భరతుఁడు ప్రణమిల్లుచున్నాఁడు.

రాము—(హర్షముతో నాలింగనముఁ జేసికొని) తమ్ముఁడ! భరతుఁడా?

తే గీ. సంతసించెద నీమేను చంద్రకిరణ
సాంద్రచంద్రశిలాస్తంభసమము నాయె
ద నిడుము నకౌస్తుభమ్మువెన్నునియురముఁజ
పలయు సిరిభ్రాతృసహవాసపరత విడదు. ౧౨౧

భర—(సీతంజూచి) దేవీయభివాదనమొనర్చుచున్నాఁడను.

సీత—కుమారా!-భరతా! వేఁడివేలుపువెలుఁగులగుమిదాఁకు తమ్ముఁడగుమివలెఁబడప్పు నాచూడ్కి యలరింపుము.

లక్ష్మ—(భరతునకెరఁగుచున్నాఁడు.)

భర—తే.గీ. కౌఁగిలింపుము నన్ను లక్ష్మణుఁడ నన్నుఁ
దడపుకలికము డీలు సోదరునియవయ
వములఁ సంస్పర్శసుఖమును బడయునరుఁడు
చందనంబులయందును జెందు నరుచి ౧౨౨

(గాఢముగఁ గౌఁగిలించుకొని) ఓరీ రఘుపుంగవుల వంశమువెలుఁగు యూపదండ
ము లక్ష్మణబాహువుచుట్టుకొనుచుండఁ బెక్కునాళ్లకుఁ జల్లపఱుపఁబడితిని.

తే.గీ. ఏకముగఁ జూచ్చి యిందుకలాకలాప
మునిధి బంతి వరుసఁ గడు సొప్పెడముగ
నఖిలదుఃఖాపనోదనమూడరఘున
సోదరభుజంబు లానరించె నాదికెగ్గు. ౧౨౩

శత్రు—(రాముం జూచి) అయ్యా! పాదకోర్కెబాననీని బానిసఁడు శత్రుఘ్నుఁడు
జాహో నమస్కరించుచున్నాఁడు
రాము—(గ్రుచ్చఁ గౌఁగిలించుకొని) ఓర! మరల లక్ష్మణు ననుభవించుచున్నాను (చే
యెత్తి పెట్టి సీతకుఁ గానిపించుచు)

ఆ.గీ. అహితచంద్రవిలంబ మనిపించులక్ష్మణు
నాముగన్న యిట్టి యమరహ
హస్తకర్కశమ్ము లాలక్ష్మణుభుజము
లే యిపుడును గౌఁగిలించుఁ జూడు. ౧౨౪

(శత్రుఘ్నుఁడు సీతను నమస్కరించుచున్నాఁడు)
సీత—యుల్లోకముల కల్ప ముఖ్గించు గారవముగల చారిత్రముల లక్ష్మణుం బోలుము
వత్సా! శత్రుఘ్నా! శ్వాత్రాంజనమెందు (ఉన్నారు)
శత్రు—మంగళోపచారములాచరించి మధ్యమాంబయింట నీకై నిరీక్షించుచున్నారు (పే
రి లక్ష్మణుని మ్రొక్కుచున్నాఁడు)
లక్ష్మ—(సంతసముతోఁ గౌఁగిలించికొని) తమ్ముఁడా! నీవు దీర్ఘాయుష్మంతుండ
వై వెలయుచున్నావు గాన నే నన్నభరతు ననుహాయుని విడిచి వెడలినవాఁడను గా
నైతిని.
రాము—(మునిం జూచి) మహాత్మా! ఈ లంకాకిష్కింధానాథులు విభీషణసుగ్రీవులు
మిమ్ము నమస్కరించుచున్నారు.

వసి— మీరు తడవు వికర్తనపులస్త్యకులముల కీర్తితోరణమాల కట్టుకొందము లెండు
రుగాత.

రాము—(భరతుంగూర్చి) తమ్ముఁడా! యీపౌలస్త్యసావిత్రుల మహాత్ముల మ్రొక్కుము.
(భరతశత్రుఘ్ను విభీషణసుగ్రీవు లాండ్గారులకు నొనర్పఁదగు కర్జములఁ గావించు
చున్నారు)

వసి—(ఆనందముతో) పున్నెమునఁ బదునాలుగేండ్లకు మరల నభివృద్ధి నొందుచున్న
దశరథకుంటుంబమును జూచుచున్నాము. (పకకించి యుంచుకనగుచు)

సీ. గెలిచెన దశకంఠు గెలిచినకార్తవీర్యుని భృగురాముఁ డాతని దశరథ
తనయుఁడు హూఁకటు ద్రాల్చినప్రాయమునందె జయించిన నంతనింపఁ
బడియె నీకథ, పయిబాలచరిత్రముకంటెఁ దత్త్రిక్కయా గౌరవమునఁ
గల్పింపఁబడిన దీకవిశిల్పమట్లును జగమున కానందము గలిగించుఁ
బరనపాతనములఁ బారాయణమ్ముల
హోమతర్పణములఁ గామితప్ర
దాంజనేయచరిత నవనిజాకళ్యాణ
రామపట్టబంధరససమృద్ధి. ౧౨౫

(రాముంగూర్చి) వత్సా! శుభలగ్నము మించిపోవుచున్నది.

క. ఇదిగో నారఘుసింహాలు
యదిసింహాసనముశోభ నందింపుము సం
మదమొదవించుచు రాజా
స్పదమౌత్తరకోసలములు ప్రజ కెల్లపుడున్. ౧౨౬

(రాముఁ డట్లు చేయుచున్నాఁడు వసిష్ఠుఁ డింద్రునికివలె మంత్రములతో మహాభిషేక
ము చేయుచున్నాఁడు. ఇతరులును నానావిధాభిషేకము గావించి వైదవయవ
ములు భవిదాఁకఁ మ్రొక్కుచున్నారు. తెరలో మంగళ సంగీతములు శుభవాద్యము
లును వినఁబడుచున్నవి)

వసి—(హర్షముతో) రామభద్రా! యిప్పుడు.—

తే. గీ. ధర్మధరణీరుహంబుకంపింబు బలియ
నంలిషంతకు నీవాన నవనిభరము
నెందు జనులకు దృష్ట మదృష్టము నగు
పరిభవమ్ములయెఱుక యంబరముదమ్మి. ౧౨౭

క. దేవుండగు పరమాత్మకు
జీవాత్మలపోలికను శచీపతిముఖది
గ్దేవాష్టకము విభీషణ
లేవలనను వత్స నీక యెపుడగుఁ జూవే. ౧౨౮

(రాముఁడు లజ్జించుచున్నాఁడు)

విభీ—(దోసిలిపట్టి నమస్కరించి మ్రొక్కి) దేవా!

తే. గీ. అన్నయక్షేశునిర్జించి యపహరించె
లంకఁబుష్పకమిదియుఁ బలభుగధిపతి
యొకటినావమ్మొనీకృపనొందిదనుపు
వడిగఁ జనుఁగాత నిధిపతి పట్టణమ్ము. ౧౨౯

రాము—(వసిష్ఠానుజ్ఞాతుఁడై పుష్పకముంగూర్చి) విమానరాజా! మొదటియధికారి పులస్త్యుమొదటికుమారు సేవింపుము.

వసి—(ప్రహర్ష ప్రసాదములతో) రామభద్రా! నీకింతకంటెను హెచ్చుమే లేదిచేయుదును.

రాము—మహాత్మా! యింతకంటె నెక్కువమేలేమున్నది యా? మీయనుగ్రహమున

చ. తల జనకాజ్ఞమాత్రమువిధంబునఁదాల్చి మహావరాహదం
ష్ట్రిలసితవింధ్యపత్రశబరప్రమద న్ధరఁ దప్పగంటి; వా
ర్ధులు లవణాపరమ్ములకుఁ దోరపుఁబాపటకట్ట గట్టితి
న్విలయముదాఁకఁ జేసితిని విశ్వము రావణబాధదూరముగ్. ౧౩౦

అయిన నిది యవుఁగాక.

మ. విరిపూగుత్తులతేనెజాల్విసుచుచు న్వీద్రోయి సత్కావ్యకర్తల
న్ధర నెందు న్గలికర్తలొప్పుదురు గాత న్గీర్తిసంపూర్తి న
న్నరులెన్న; న్గుణదోషము ల్గవినుడి న్గంభీరమం దెప్పుడు
న్స్వరమానందగు నుంతమూరొక్కనక శబ్దబ్రహ్మసద్గ్రంథముల్. ౧౩౧

మఱియు.

శా. ఆ మందాకిని గంగ భోగవతి నా నంభోజభూకుండికో
ద్దామాంభోలహరుల్పానర్చెడు విశుద్ధంబెంతకాలంబు ద్యో
భూమిపన్నగలోక; మంతదనుక న్బొల్పారు వీరాగ్రిణీ
రామాఖండయశోరసాయనము సచ్ఛాత్రవ్యార్థశబ్దాఢ్యతన్. ౧౩౨

(అని నందఱు వెడలిరి.)

సప్తమాంకము.

గద్య. ఇది శ్రీమత్కౌసినకు త్రివ్యాసేశ్వరకృపాపాత్రాత్రేయసగోత్రాశ్వలా
యనసూత్రారామదాద్రావిడశ్రోత్రియ బ్రాహ్మణాకుండి వేంకటవిపశ్చి
త్పుత్ర సీతారామాగ్రజ ద్వివేదివంశమౌక్తిక సోమనాథదేశిక
ప్రసాదసమధిగత కావ్యమీమాంసాశాస్త్ర వ్యాస
మూర్తిశాస్త్రిణాం ధీకృత మురారిమహా
కవిప్రణీతానర్ఘ రాఘవనాటకము
ననాయకానందనామకము
సప్తమాంకము.

నాటకమును సంపూర్ణము. శ్రీవ్యాసేశ్వరార్పితమస్తు.

చ. పలుకువెలందిఁ గొల్చెదరపల్వురు; భారతిసారమీతఁడే
తెలియుమురారిముఖ్యకవిదేశికగేహభృతశ్రముండు; జో
ములుకపులంతదాఁటినదెతోయధి; లోఁతొయెఱుంగవారసా
తలపరిపుష్టిమంథవసుధాధరమొక్కఁడె చాలునాఁదగుకా.

కువలయానందధృతము "దేవీంవాచముపాసతే" యనుమురారిస్తుతి శ్లోకమునకిదియు,
"వివస్వతానాయిషతైవ" అను సంధకారవర్ణన శ్లోకమునకు, "జననయన గోష్ఠు
లను," అను ౭ అంకము ౫౩ వ పద్యమును రచింపఁబడినవి.

కాకినాడ :—సుజనరంజనీ ముద్రాక్షరశాల 1900.